'గ్రామం ప్రగతిపథంలో ఉంటే ఎవ్వరూ మురా కక్షల జోలికి వెళ్లరు'

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 14 వెల: ₹ 6.50
సంపుటి: 18
సంచిక: 223

మంగళవారం 4-11-2025

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

సంబరాలు.. నజరానాలు

భారత మహిళా జట్టుకు బీసీసీఐ రూ.51 కోట్ల బహుమతి - 12లో

చిక్కుల్లో అనిల్ అంబానీ

రూ.7,500 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ - 13లో

పాక్, చైనా అణుపరీక్షలు

పాకిస్తాన్, చైనా అణు పరీక్షలు చేస్తున్నాయని.. తాము కూడా చేస్తామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు.
వివరాలు 6లో ▸



తేడా వస్తే మళ్లీ పిలిపిస్తాం!

తమ ఆదేశాల అమలులో తేడా జరిగితే రాష్ట్రాల సీఎస్‌లను మళ్లీ విచారణకు పిలిపిస్తామని సుప్రీంకోర్టు హెచ్చరించింది.
వివరాలు 6లో ▸



అఫ్గానిస్తాన్‌లో మళ్లీ భూకంపం

అఫ్గానిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతంలో భూకంపం సంభవించింది. దీంతో 20 మంది మరణించగా.. 500 మందికి పైగా గాయపడ్డారు.
వివరాలు 6లో ▸

ఎస్ఐఆర్‌పై సుప్రీంకు డీఎంకే

తమిళనాడులో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాల్ చేస్తూ అధికార డీఎంకే సుప్రీంకోర్టును ఆశ్రయించింది.
వివరాలు 6లో ▸

పరిహారం ఇస్తారో.. లేదో!

అర ఎకరా పొలంలో వరి సాగు చేశా. ఈసారి పంట బాగా పండడంతో సంతోషపడ్డాం. ఇంతలో తుపాను వచ్చి పంట మొత్తాన్ని తుడిచిపెట్టేసింది. పొలాన్ని చూస్తే ఏడుపొస్తోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పంట నష్టపోతే రూ.18 వేల వరకు పరిహారం అందింది. చంద్రబాబు ప్రభుత్వం ఇన్సూరెన్స్ ప్రీమియం కట్టలేదంట. పరిహారం వస్తుందో, లేదో తెలియట్లేదు. వైఎస్ జగన్ హయాంలో సకాలంలో విత్తనాలు, ఎరువులు, రైతు భరోసా ఇచ్చి ఆదుకుంటే.. ఈ ప్రభుత్వం రైతుల్ని అసలు పట్టించుకోవడం లేదు.

- డి.గురుమూర్తి, గిరిజన రైతు, కొత్తవలస, అల్లూరి సీతారామరాజు జిల్లా

'ఈ-క్రాప్'.. కటింగ్.. అస్తవ్యస్తంగా 'ఎన్యుమరేషన్'

పంట 'కోత'లు!

తూతూ మంత్రంగా పంట నష్టం అంచనాలు | ఈ-క్రాప్‌ను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

పక్కాగా ఈ-క్రాప్ నమోదు చేస్తే వైపరీత్యాల వేళ పంట నష్టపరిహారం, బీమా సాయం రైతులు ఎక్కడ అడుగుతారోననే భయంతోనే..!

ఉద్దేశపూర్వకంగానే ఈ-క్రాప్‌ను నిర్వీర్యం చేస్తున్న కూటమి ప్రభుత్వం

2 లో

- ప్రహసనంగా మొంథా తుపాను ఎన్యుమరేషన్ ప్రక్రియ
- పొలం దగ్గరకు వెళ్లకుండా.. టీడీపీ నేతల సిఫార్సు మేరకే, వారి ఇళ్ల వద్దే దరఖాస్తులు.. జాబితాల తయారీ
- తుది జాబితాల రూపకల్పనకు 24 గంటలే గడువిచ్చిన సర్కారు.. ఎగ్గొట్టే ఎత్తుగడ!
- రైతుల పేరిట నష్టపరిహారం కొట్టేయాలని టీడీపీ నేతల కుట్రలు
- ఏడాదిన్నరలో 5.50 లక్షల మందికి రూ.595 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీకి ఎగనామం
- పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులను గాలికొదిలేసి లండన్‌లో చంద్రబాబు షికార్లు..
- క్రికెట్ తిలకిస్తూ చిల్ అవుతున్న 'చినబాబు'.. ఫొటోలకు ఫోజులిచ్చిన పవన్ కళ్యాణ్
- రైతులను పట్టించుకోకుండా హైదరాబాద్ వెళ్లిపోయిన డిప్యూటీ సీఎం

గత ప్రభుత్వంలో పారదర్శకంగా ఈ-క్రాప్.. ప్రతి సర్వే నంబర్‌లో పంటల జియో ట్యాగింగ్.. పొలంలో రైతుల ఫొటోలతో అప్‌లోడ్

నేడు కృష్ణా జిల్లాలో
వైఎస్ జగన్ పర్యటన
తుపాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు
3లో

టిప్పర్ పడడంతో నుజ్జునుజ్జయిన బస్సు.. ప్రాణాలు కోల్పోయిన ఓ తల్లి, నెలల చిన్నారి

యమ 'కంకరుడు'!

తెలంగాణలోని చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర ప్రమాదం

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర టిప్పర్

19 మంది మృతి | **27** మందికి గాయాలు

3 లో

- మృతుల్లో 13 మంది మహిళలు, ఒక పసికందు
- రోడ్డుపై గుంతను తప్పించబోయి టిప్పర్‌ను కుడివైపు తిప్పిన డ్రైవర్.. 60 టన్నుల కంకర కింద నలిగిపోయిన ప్రయాణికులు
- టిప్పర్ అతివేగం, ఓవర్‌లోడ్.. రోడ్డుపై గుంతలే ప్రమాదానికి కారణాలు

రాజస్తాన్‌లో డంపర్ ట్రక్కు బీభత్సం
14 మంది మృతి..
6 లో

రహదారులు
రక్తసిక్తం
రాష్ట్రంలో వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో పది మంది దుర్మరణం
3 లో

న్యూస్‌రీల్

నాగవైష్ణవి హత్య కేసులో జీవిత ఖైదు సబబే 10 లో



విజయవాడ చిన్నారి నాగవైష్ణవి హత్య కేసులో నిందితులు మోర్ల శ్రీనివాసరావు, యంపరాల జగదీష్‌కు జీవిత ఖైదు విధిస్తూ విజయవాడ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టేసింది. అయితే మూడో నిందితుడు పంది వెంకటరావును నిర్దోషిగా ప్రకటించింది.

పోలీసులు వేధిస్తున్నారు 10 లో

పోలీసులు తమను వేధిస్తున్నారంటూ ఎస్వీ మెడికల్ కళాశాల విద్యార్థులు తిరుపతి కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. ఆస్పత్రిలో డ్యూటీలు చేసి వస్తుంటే లాఠీలతో కొడుతున్నారని.. తోటి విద్యార్థినితో వస్తే అసభ్యంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

నేటి గుడ్డు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹78	ఫారం దగ్గర లైవ్ బర్డ్	121 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	215 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	148 కిలో	స్కిన్ లెస్	244 కిలో

Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

వైఎస్ జగన్ హయాంలో
ఉపాధి కల్పన జోరు

వ్యవసాయ రంగం తర్వాత సేవా రంగంలోనే అత్యధిక ఉపాధి

2023-24లో జాతీయ సగటు 29.7 శాతమైతే.. ఏపీలో 31.8% మందికి సేవా రంగంలో ఉపాధి

- 78 లక్షల మంది సేవా రంగంలో ఉపాధి పొందారు
- హోల్‌సేల్, రిటైల్ వ్యాపారంలోనే 31.4 శాతం ఉపాధి
- ఆ తరువాత రవాణా, నిల్వ రంగంలో 15.7% ఉపాధి
- నీతి ఆయోగ్ నివేదిక వెల్లడి

- వివరాలు 14లో

పరిశోధనాభివృద్ధికి
పట్టం
ప్రధాని నరేంద్ర మోదీ

- పరిశోధన అభివృద్ధి రంగంలో భారత్‌ను అగ్రగామి శక్తిగా అవతరింపజేయడమే లక్ష్యంగా.. రూ.లక్ష కోట్లతో పరిశోధనాభివృద్ధి, సృజనాత్మకత మూలనిధిని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. ఈ మూల నిధిని అత్యంత క్లిష్టమైన, అత్యంత ప్రభావవంతమైన ప్రాజెక్టుల కోసం కేటాయించనున్నట్లు తెలిపారు.

6 లో

ఎమ్మెల్యేకు మామూళ్ల అమౌంట్
సెట్ చేశాం

బాటిల్‌పై రూ.10 ఎక్కువ అమ్మడంపై మాట్లాడతాం

- ఒక్కో షాప్‌నకు రూ.1.40 లక్షలు తీసుకుంటున్నాం
- ఎమ్మెల్యే దగ్గర ఒప్పందం చేద్దాం... డబ్బు చేర్చండి
- రాజమహేంద్రవరం టీడీపీ నేత, ఎమ్మెల్యే అనుచరుడు కిలపర్తి శ్రీనివాస్ ఆడియో బట్టబయలు
- మద్యం షాపు యజమానితో మామూళ్ల బేరసారాలతో అడ్డంగా బుక్
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వైనం
- ఇప్పటికే మరో టీడీపీ నేత మజ్జి రాంబాబు ఆడియో వైరల్

5 లో

మంత్రి లోకేశ్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుతో టీడీపీ నేత కిలపర్తి శ్రీనివాస్(ఫైల్)

టీడీపీ మద్యం దందా మరోసారి బట్టబయలు

అడ్డంగా దొరికిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసును ఎమ్మెల్యే పదవి నుంచి తప్పించాలి

వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్

5 లో

ప్రైవేటు స్కూల్ బాలికపై
అర్ధరాత్రి లైంగికదాడి!

- బలవంతంగా మద్యం తాగించి మరీ కిరాతకం!
- ఏలూరులో దారుణం
- ఓ వీధిలో అపస్మారకస్థితిలో పడి ఉన్న బాలిక
- స్థానికుల సమాచారంతో జీజీహెచ్‌కు తరలించిన పోలీసులు
- లైంగిక దాడి జరిగినట్టుగా వైద్యుల అనుమానం

3లో

హడ్కో నుంచి మరో రూ.5,000 కోట్ల అప్పు

- ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ ఉత్తర్వులు
- కార్పొరేషన్ల ద్వారా బడ్జెట్ బయట అప్పులు రూ.55,383 కోట్లకు చేరిక
- ఎడాపెడా అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

3లో

తిరుపతి కలెక్టరేట్ వద్ద పెట్రోల్ పోసుకుంటున్న మహిళ

బాబు పాలనలో ఆత్మహత్యలే శరణ్యమా?

రాష్ట్రవ్యాప్తంగా పలు కలెక్టరేట్ల వద్ద ఆత్మహత్యాయత్నాలు

- ఎన్ని అర్జీలు ఇచ్చినా సమస్యలు పరిష్కారం కావట్లేదంటూ ఆగ్రహం
- ఈ దుర్మార్గ పాలనలో బతుకీడ్చలేమంటూ ఆవేదన
- టీడీపీ నేతల వేధింపులతో తిరుపతి కలెక్టరేట్ వద్ద ఇద్దరు మహిళల ఆత్మహత్యాయత్నం.. బాపట్ల కలెక్టరేట్ వద్ద పురుగు మందు తాగిన వ్యక్తి
- కృష్ణా జిల్లా కలెక్టరేట్ వద్ద పెట్రోల్ పోసుకొని బలవన్మరణానికి మహిళ యత్నం

5 లో

జనసేన నేత వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- పురుగుమందు తాగడంతో ప్రాణాపాయస్థితిలో బళ్లారి విమ్స్ ఐసీయూలో చికిత్స
- డబ్బు పంచాయితీలో రాయదుర్గం జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్‌కు పోలీసుల వత్తాసు
- సిద్ధప్ప అనే వ్యక్తిని పిలిచి చితకబాది ట్రాక్టర్లు, బొలెరోలు స్టేషన్‌కు తెచ్చిన వైనం
- అతడి తండ్రి బంద్రావప్పతో ఖాళీ అగ్రిమెంట్లపై సంతకాలు, రూ.10 లక్షలు వసూలు
- ఈ పరిణామాలతో అవమాన భారానికి గురై పురుగుమందు తాగిన బంద్రావప్ప

10 లో

'ఈ-క్రాప్'.. కటింగ్.. అస్తవ్యస్తంగా 'ఎన్యుమరేషన్'

పంట 'కోత'లు!

తూతూ మంత్రంగా పంట నష్టం అంచనాలు ● ఈ-క్రాప్‌ను గాలికొదిలేసిన కూటమి ప్రభుత్వం

ఈ చిత్రంలో కనిపిస్తున్న రైతు పేరు బసిరెడ్డి జగన్‌మోహన్‌రెడ్డి. ప్రకాశం జిల్లా పొదిలి మండలం కంభాలపాడు స్వగ్రామం. దాదాపు రూ.10 లక్షలు అప్పు తెచ్చి సొంత పొలం 30 ఎకరాలు, కౌలుకు మరో 30 ఎకరాలు సాగు చేశాడు. పొగాకు 15 ఎకరాలు, కంది 30 ఎకరాలు, బొబ్బర్లు 12 ఎకరాలు, వరి 3 ఎకరాల్లో సాగు చేశాడు. వారం రోజులుగా కురిసిన వర్షాలకు పొలంలో నీరు నిలిచి ఆశలు నీటి పాలయ్యాయి. పెట్టుబడులు కూడా దక్కని పరిస్థితులు నెలకొన్నాయి. వైఎస్సార్ సీపీ హయాంలో పంట నష్ట పరిహారం కింద ఆ కుటుంబానికి దాదాపు రూ.7 లక్షలు అందాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులే ప్రీమియం చెల్లించాలని చెప్పడంతో సమయానికి డబ్బులు లేక పంటల బీమా చేయలేదు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి రైతు పూర్తిగా నష్టపోయారు.

గతంలో ఇలా పంట చేలల్లో రైతుతోపాటు పంట ఫొటో తీసే వారు... కానీ ఇప్పుడా పరిస్థితి కనిపించడం లేదు..

సాక్షి, అమరావతి: ఈ-క్రాప్ నమోదులో టీడీపీ కూటమి సర్కారు నిర్లక్ష్యం అన్నదాతల పాలిట పెను శాపంగా మారింది. ఈ-క్రాప్ పక్కాగా, పారదర్శకంగా నమోదు చేస్తే వైపరీత్యాల వేళ పంట నష్టపరిహారం, పంటల బీమా సాయం ఇవ్వాలని రైతులు ఎక్కడ నిలదీస్తారోననే భయంతో ఏకంగా ఈ ప్రక్రియనే నిర్వీర్యం చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు అత్యంత పారదర్శకంగా, ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఈ-క్రాప్ నమోదు ప్రక్రియను చంద్రబాబు సర్కారు మొక్కుబడి తంతుగా, తూతూ మంత్రంగా మార్చింది. అధికారంలోకి వచ్చిన మొదలు వైఎస్ జగన్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఈ-క్రాప్‌ను నీరుగార్చడమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వం అన్నదాతల జీవితాలతో చెలగాటమాడుతోంది. ఈ పంట నమోదు పారదర్శకంగా చేపట్టకపోవడం వల్ల పంట నష్టపరిహారం, బీమా సాయం అందే పరిస్థితి లేకుండా పోయిందని, పంట ఉత్పత్తులను అమ్ముకునే దారి కానరావడం లేదని మొంథా తుపానుతో పంటలు దెబ్బతిన్న రైతులు ఆక్రోశిస్తున్నారు. మరోవైపు పంట నష్టం అంచనాల కోసం చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ కూడా అస్తవ్యస్తంగా తయారైంది. టీడీపీ నేతల సిఫార్సులతో.. వారి ఇళ్ల వద్దే జాబితాలు తయారు చేస్తూ నష్టపోయిన రైతుల నోట్లో సర్కారు మట్టి కొడుతోంది!

ఈ-క్రాప్ నిర్వీర్యం..

వైఎస్సార్‌సీపీ హయాంలో ఏపీలో పారదర్శకంగా అమలు చేసిన ఈ-క్రాప్ స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం జాతీయ స్థాయిలో డిజిటల్ క్రాప్ సర్వేకు శ్రీకారం చుట్టింది. పొరుగు రాష్ట్రాలు ఈ సర్వేను ప్రతిష్టాత్మకంగా తీసుకొని అత్యంత పారదర్శకంగా అమలు చేస్తుండగా ఏపీలో మాత్రం మొక్కుబడి తంతుగా తయారైంది. సరిగ్గా ఖరీఫ్–25 సీజన్ ప్రారంభమయ్యే సమయంలోనే సచివాలయాల పునర్ వ్యవస్థీకరణతోపాటు రేషనలైజేషన్ పేరిట రైతు సేవా కేంద్రాల సిబ్బందిని అడ్డగోలుగా బదిలీలు చేయడం ఈ-క్రాప్ నమోదుపై తీవ్రంగా ప్రభావం చూపింది. బదిలీలపై వచ్చిన సిబ్బంది ఆయా ప్రాంతాలకు కొత్తవారు కావడంతో సర్వే నంబర్లను గుర్తించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కొత్తగా వచ్చిన అధికారులకు సైతం అవగాహన లేక కింది స్థాయి సిబ్బందికి లక్ష్యాలను నిర్దేశించి ఇబ్బందులకు గురి చేయడం మినహా రైతులకు మేలు జరిగేలా పారదర్శకంగా ఈ-పంట నమోదు చేయాలన్న ఆలోచన లేకుండా పోయింది. డిజిటల్ క్రాప్ సర్వే నిబంధనల ప్రకారం ప్రతి ల్యాండ్ పార్సిల్‌లో వివరాలను విధిగా నమోదు చేయాలి. సీజన్ ముగిసి నెల రోజులైంది. కానీ ఇప్పటి వరకు 60శాతానికి మించి ల్యాండ్ పార్సిల్స్‌లో వివరాలు నమోదు చేయలేని దుస్థితి నెలకొంది. రాష్ట్రంలో 2.94 కోట్ల ల్యాండ్ పార్సిల్స్ ఉండగా.. 2 కోట్ల ల్యాండ్ పార్సిల్స్‌ను నమోదు చేసి

ధాన్యం కొనబోమంటూ.. గ్రామాల్లో టాంటాం

చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఎన్యుమరేషన్ జాబితాలో పేర్లు ఉన్న వారి నుంచి ధాన్యం సహా ఇతర పంట ఉత్పత్తులను కొనుగోలు చేయబోమని గ్రామాల్లో టాంటాం వేస్తుండడం బాధిత రైతులను కలవరపాటుకు గురి చేస్తోంది. పచ్చనేతల కనుసన్నల్లోనే గ్రామ స్థాయిలో జాబితాలు సిద్ధమవుతున్నాయి. అర్హులైన వారికి పరిహారం దక్కకుండా చేయడం, నష్ట తీవ్రత తగ్గించి ఆర్థిక భారం తగ్గించుకోవడం లక్ష్యంగా ప్రభుత్వం ఈ కుట్రలకు తెర తీసిందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఉదాహరణకు వైఎస్సార్ కడప జిల్లా సి.కె.దిన్నె మండలం కోలుములపల్లి తదితర గ్రామాల్లో తుపాను, దానికంటే ముందు కురిసిన అధిక వర్షాలతో దెబ్బతిన్న చామంతి పూల తోటలను ఏ అధికారీ పరిశీలించ లేదు. ఇదే జిల్లాలో పోరుమామిళ్ల, బద్వేలు రూరల్, కాజీపేట, మైదుకూరు, బి.మఠం మండలాల్లో జరిగిన పంట నష్టాన్ని పరిశీలించిన పాపాన పోలేదు. కనీసం ప్రాథమిక అంచనాలు గానీ, తుది జాబితాలను గానీ ఆర్‌ఎస్‌కేల్లో ప్రదర్శించడం, అభ్యంతరాలు స్వీకరిస్తున్న దాఖలాలు లేవు. వాస్తవాలు ఇలా ఉంటే గతంలో ఎన్నడూ లేని విధంగా పంట నష్టం నమోదు, సామాజిక తనిఖీలు, విజ్ఞప్తుల స్వీకరణ, పరిష్కారం, ఉన్నతాధికారుల సూపర్ చెకింగ్, పునఃపరిశీలన అంతా సమాంతరంగా జరిగిపోతోందంటూ ప్రభుత్వం ప్రచారం చేసుకోవడం విస్మయం కలిగిస్తోంది.

నట్టు అధికారులు కాకి లెక్కలు చెబుతున్నారు. మరో వైపు రైతుల వేలిముద్రలతోపాటు ఈ-పంట నమోదును ధ్రువీకరిస్తూ ఆర్‌ఎస్‌కే, రెవెన్యూ అధికారులు వేలిముద్రలు వేసే ప్రక్రియను పూర్తిగా అటకెక్కించేశారు. ర్యాండమ్‌గా ఉన్నతాధికారుల క్షేత్రస్థాయి పరిశీలనను మొక్కుబడి తంతుగా మార్చేశారు. ఇక కౌలు రైతులు సాగు చేస్తున్న పంట వివరాలు ఈ-క్రాప్‌లో నమోదు కావడం లేదు. సీసీఆర్సీ కార్డుల జారీ మొక్కుబడిగా సాగుతోంది. రెవెన్యూ అధికారులు ధ్రువీకరిస్తే చాలు రైతులు పండించిన పంట వివరాలు నమోదు చేస్తామని నమ్మబలికారు. కానీ ఎక్కడా ఆ దాఖలాలు కానరావడం లేదు. దీనికి ఏకైక కారణం.. ఈ-క్రాప్ పక్కాగా నమోదు చేస్తే విపత్తు వేళ రైతులకు పంట నష్ట పరిహారం, బీమా సాయం ఎక్కడ ఇవ్వాల్సి వస్తుందోననే భయమేననే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రూ.595 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీకి ఎగనామం..!

ఈ-క్రాప్ నమోదులో నిబంధనలకు పాతరేశారు. ఈ-క్రాప్ నమోదు సక్రమంగా జరగని కారణంగానే గతేడాది ధాన్యంతో పాటు వివిధ పంటలను రైతులు కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధరకు అమ్ముకోలేకపోయారు. ఈ-క్రాప్ నమోదు అస్తవ్యస్తంగా ఉండడం వల్లే మద్దతు ధర లేక తీవ్రంగా నష్టపోయిన మామిడి, పొగాకు, మిర్చి రైతులతోపాటు టమాటా, ఉల్లి రైతులను గుర్తించడంలో అధికారులు నానా పాట్లు పడ్డారు. గడిచిన ఏడాదిన్నరలో అకాల వర్షాలు, తుపానులు, కరువు ప్రభావానికి గురైన 5.50 లక్షల మంది రైతులకు రూ.595 కోట్ల మేర ఇన్‌పుట్ సబ్సిడీని టీడీపీ కూటమి ప్రభుత్వం ఎగ్గొట్టింది. ఇలా పరిహారం ఎగ్గొట్టేందుకే ఉద్దేశపూర్వకంగానే ఈ-క్రాప్‌ను నిర్వీర్యం చేస్తోందని రైతులు, రైతు సంఘాలు మండిపడుతున్నాయి.

ఇప్పుడు పరిహారం ఎవరిస్తారు

గత ప్రభుత్వంలో అధికారులే దగ్గరుండి బీమా చేయించేవారు. ఈ ప్రభుత్వం సొంతంగా బీమా చేయించుకోవాలని చెప్పడంతో రెండుసార్లు రైతు సేవా కేంద్రాలకు వెళ్లా. సర్వర్ పని చేయడం లేదని చెప్పారు. తరువాత సమయం అయిపోయిందన్నారు. ఐదు ఎకరాల్లో స్వర్ణరకం సాగు చేశా. పంట మొత్తం పోయింది. పరిహారం ఎవరిస్తారు? కౌలుదారులకు ఆత్మహత్యలే శరణ్యం!

– గున్నం రామకృష్ణ, కొత్తూరు, రామచంద్రపురం రూరల్, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా

ప్రభుత్వ నిర్ణయం చాలా అన్యాయం

ఇన్‌పుట్ సబ్సిడీకి నమోదు చేసుకున్న రైతుల నుంచి పంటలను ప్రభుత్వం కొనుగోలు చేయకూడదన్న నిర్ణయం చాలా అన్యాయం. పంటలు నష్టపోయారు కాబట్టే ఇన్‌పుట్ సబ్సిడీ పొందుతున్నారు. ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకొని రైతుల నుంచి ఎటువంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలి..

– పోతిరెడ్డి భాస్కర్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, వైఎస్సార్ కడప జిల్లా

కౌలు రైతుకు పరిహారం ఇవ్వాలి

కౌలుకు ఏడు ఎకరాలు తీసుకున్నా. తొలుత నీరందక దెబ్బతిన్నా. ఇప్పుడిప్పుడే కోలుకుంటుంటే తుపాను పంటను దెబ్బతీసింది. ఎకరానికి రూ.25 వేలకు పైగా వెచ్చించా. నాలాంటి కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కౌలు రైతులను కూడా గుర్తించి నష్టపరిహారం అందించాలి.

– నాగరాజు, కౌలు రైతు, పెడన, కృష్ణా జిల్లా

జగన్ హయాంలో రైతులకు మేలు

మొక్క జొన్న కోత కోసి ఆరబోశాం. క్వింటా రూ.2,200 పలకాల్సింది రూ.1,600కు అడుగుతున్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ గురించి అవగాహన కల్పించేవారు ఎవరూ లేరు. గత ప్రభుత్వం స్వయంగా ఇన్సూరెన్స్ చెల్లించడంతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో రైతులకు మేలు చేకూరేది. – గుత్తి ఏసన్న, రైతు, కల్వటాల, కొలిమిగుండ్ల మండలం, నంద్యాల జిల్లా

దిక్కుతోచడం లేదు

రూ.ఐదు లక్షల వరకూ వెచ్చించి 15 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేశాం. పంట తొలగించే రోజు మొదలైన వాన తుపానుగా మారి పదిరోజుల పాటు కొనసాగింది. టార్పాలిన్ కప్పి భద్రపరిచినప్పటికీ మొక్కజొన్నలు మొత్తం మొలకలు వచ్చాయి. కష్టపడి పండించిన పంట కళ్లముందే పాడైపోవడంతో దిక్కుతోచడం లేదు. ప్రభుత్వమే మమ్మల్ని ఆదుకోవాలి.

– మధు, కదిరిపల్లి, గుంతకల్లు మండలం, అనంతపురం జిల్లా

ఈ ప్రభుత్వంలో బీమా గురించి చేప్పేవారే లేరు

నాకు ఎకరా పొలం ఉంది. వరి, మిరప పండిస్తా. గత ప్రభుత్వంలో ఈ-క్రాప్ నమోదు చేసి ప్రీమియం కూడా చెల్లించడంతో రూ.26 వేలు బీమా నగదు వచ్చింది. ఇప్పుడు ఇన్సూరెన్స్ గురించి చెప్పేవారే కరువయ్యారు. ప్రభుత్వం ఎటువంటి భరోసా కల్పించకపోవడంతో ఆర్థికంగా నష్టపోవాల్సిన పరిస్థితి నెలకొంది.

– వేణు, రైతు, బంగారుపాళెం, చిత్తూరు జిల్లా

దేశానికే ఆదర్శంగా 'ఈ-క్రాప్'..

ఎలక్ట్రానిక్ క్రాపింగ్ (ఈ-క్రాప్).. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఓ వినూత్న ప్రయోగం. వాస్తవ సాగుదారులకు రక్షణ కవచం. వ్యవసాయ రంగంలో వైఎస్ జగన్ ప్రభుత్వం తెచ్చిన విప్లవాత్మక మార్పు అది. ఏ గ్రామంలో.. ఏ సర్వే నంబర్ పరిధిలో.. ఎంత విస్తీర్ణంలో.. ఏ పంటను ఎవరు సాగు చేస్తున్నారో ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు కూడా.. ఈ-క్రాప్ ప్రామాణికంగా అర్హులైన వాస్తవ సాగుదారులకు పంట రుణాలు, ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ (పంట నష్టపరిహారం), సున్నా వడ్డీ రాయితీ లాంటి సంక్షేమ ఫలాలు అందించేవారు. రబీ 2019 సీజన్‌లో శ్రీకారం చుట్టిన ఈ-క్రాప్ నమోదు సాంకేతిక అనతి కాలంలోనే జాతీయ, అంతర్జాతీయ ప్రశంసలు దుకుంది. 2023లో ప్రతిష్టాత్మక స్కోచ్ సిల్వర్ అవార్డు కూడా వరించింది. నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ (ఎన్‌ఐసీ) సౌజన్యంతో ప్రత్యేకంగా డిజైన్ చేసిన యాప్ ద్వారా వెబ్‌ల్యాండ్, సీసీఆర్సీ (పంట సాగు హక్కు పత్రం) డేటా ఆధారంగా జాయింట్ అజమాయిషీ కింద వ్యవసాయ, ఉద్యాన, రెవెన్యూ సహాయకులు పంట వివరాలు నమోదు చేసేవారు. సీజన్ వారీగా ఏ సర్వే నంబర్‌లో ఏయే రకాల పంటలను ఏయే వ్యవసాయ పద్ధతుల్లో సాగు చేస్తున్నారో ఆర్బీకేల ద్వారా వాస్తవ సాగుదారుల వివరాలు నమోదు చేసేవారు. 15–30 రోజుల్లోపు క్షేత్ర స్థాయి పరిశీలనలో జియో కో ఆర్డినేట్స్, జియో ఫెన్సింగ్‌తో సహా పంటల ఫొటోలు అప్‌లోడ్ చేసి, రైతుల వేలిముద్రలు(ఈకేవైసీ–మీ పంట తెలుసుకోండి) తీసుకుని మొబైల్ నంబర్‌కు డిజిటల్ రసీదు పంపేవారు. గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారుల పరిశీలన తర్వాత రైతులకు భౌతిక రసీదు కూడా అందించేవారు. ఈ భౌతిక రసీదులతో ఉచిత పంటల బీమా వర్తింపజేసేవారు. నోటిఫై చేసిన పంటలకు (స్టార్) గుర్తుతో ప్రత్యేకంగా తెలియపరిచేవారు కూడా.. మీ పంటకు బీమా కవరేజ్ ఉందని, మీ తరఫున ప్రీమియం పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలియజేశారు. ఇలా ఏటా 1.65 కోట్ల ఎకరాల చొప్పున ఐదేళ్లలో 8.24 కోట్ల ఎకరాల్లో సాగైన పంటల వివరాలను నమోదు చేశారు. ఈ-క్రాప్ ప్రామాణికంగా 2019–24 మధ్య 75.82 లక్షల మందికి రూ.1,378కోట్ల సబ్సిడీతో 45.16 లక్షల టన్నుల విత్తనాలు అందించారు. 15 లక్షల మందికి రూ.14 కోట్ల విలువైన 1.36 లక్షల లీటర్ల పురుగుల మందులు సరఫరా చేశారు. 176.36 లక్షల టన్నుల ఎరువులు పంపిణీ చేయగా, 5.13 కోట్ల మందికి రూ.8.37 లక్షల కోట్ల పంట రుణాలు అందించారు. మరోవైపు వైఎస్సార్ రైతు భరోసా కింద 53.58 లక్షల రైతు కుటుంబాలకు రూ.34,288 కోట్ల పెట్టుబడి సాయం అందించి సాగుకు భరోసా కల్పించారు. వైఎస్సార్ ఉచిత పంటల బీమా పథకం కింద 54.58 లక్షల మందికి రూ.7,802.05 కోట్లు, ఇన్‌పుట్ సబ్సిడీ రూపంలో 30.85 లక్షల మందికి రూ.3,411 కోట్లు, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకం కింద 84.67 లక్షల మందికి రూ.2,051 కోట్ల రాయితీని గత ప్రభుత్వం అందచేసింది.

సేద తీరుతున్న ప్రభుత్వ పెద్దలు

పుట్టెడు కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వ పెద్దలు షికార్లు చేస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లండన్ పర్యటనకు వెళ్తే.. మంత్రి లోకేశ్ క్రికెట్ మ్యాచ్‌లు చూస్తూ చిల్ అవుతున్నారు. మరోవైపు ఫొటోలకు ఫోజులిచ్చిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ రైతులను పట్టించుకోకుండా హైదరాబాద్ వెళ్లిపోవడంపై రైతు సంఘాలు మండిపడుతున్నాయి.

అస్తవ్యస్తంగా ఎన్యుమరేషన్...

మొంథా తుపాను వల్ల నష్టపోయిన పంటలను, రైతులను గుర్తించేందుకు చేపట్టిన ఎన్యుమరేషన్ ప్రక్రియ అస్తవ్యస్తంగా తయారైంది. గత నెల 31వ తేదీ సాయంత్రంలోగా తుది జాబితాలు తయారు చేయాలని ఆదేశిస్తూ 30వ తేదీన సర్క్యులర్ ఇవ్వడమే ఇందుకు నిదర్శనం. అంటే 24 గంటలు కూడా గడువు ఇవ్వకుండా తుది జాబితాలు రూపొందించాలని ఆదేశించటాన్ని బట్టి ఎన్యుమరేషన్‌లో పారదర్శకత ఏ మేరకు ఉందో వెల్లడవుతోంది. వాస్తవంగా 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బ తినగా.. ప్రభుత్వం నష్ట తీవ్రతను తగ్గించేందుకు తొలుత 4.40 లక్షల ఎకరాల్లో పంటలు ముంపునకు గురైనట్లు ప్రకటించింది. ఆ తర్వాత దాన్ని 3.45 లక్షల ఎకరాలేనని బుకాయించింది. చివరకు తుది అంచనాల రూపకల్పనలో 3.70 లక్షల ఎకరాలుగా చూపించే ప్రయత్నం చేస్తోంది. అది కూడా క్షేత్ర స్థాయిలో పరిశీలన జరపకుండా, టీడీపీ నేతలు సిఫార్సు చేసిన పేర్లతోనే జాబితాలను తయారు చేస్తున్నారు. ప్రభుత్వ పెద్దల నుంచి వస్తున్న మౌఖిక ఆదేశాలతో జాబితాలను కుదించేందుకు యంత్రాంగం రేయింబవళ్లు శ్రమిస్తోంది. ఎన్యుమరేషన్ పెంచొద్దంటూ క్షేత్రస్థాయి సిబ్బందిపై తీవ్ర ఒత్తిళ్లు వస్తున్నాయి. కర్నూలు, వైఎస్సార్ కడప, నంద్యాల జిల్లాల్లో తుపాను ప్రభావంతో కురిసిన వర్షాల వల్ల ఉల్లి పంటకు అపార నష్టం వాటిల్లింది. కానీ దెబ్బతిన్న ఉల్లి పంట వివరాలు నమోదు చేయడానికి వీల్లేదని మౌఖిక ఆదేశాలు జారీ చేయడం నివ్వెరపరుస్తోంది. అలా నమోదు చేసిన ఆర్‌ఎస్‌కే సిబ్బందిపై చర్యలకు సైతం సిద్ధపడుతుండడం సర్కారు తీరుకు అద్దం పడుతోంది.



Certain instructions to the team members ...
Ref. 1) G.O.Ms.No.1 of the Rev (DM-II) Department, dated 07.01.2025
2) Preliminary crop damage report received from the concerned Mandal Agricultural Officers.
3) AGC02-26025/15/2025 Dt.30-10-2025 of the Director of Agriculture, A.P. Guntur
4) Office Note Rc No C4/ 325/2025 Dt 30.10.2025 submitted by the Joint Director of Agriculture, Krishna Machilipatnam.

considered for damage assessment. The details of these farmers and their crops must subsequently be recorded in Kharif, 2025 e-Panta before submitting the final lists for future reference and processing.
6. Enumeration of crop damage & social audit should be completed by 31.10.2025 & any grievances shall be redressed immediately.
7. The final proposals for input subsidy must be submitted to this office along with the list of beneficiaries through the approval of the District Collector by 01.11.2025

జాబితాల రూపకల్పనకు కేవలం 24 గంటలు సమయం మాత్రమే ఇస్తూ ప్రభుత్వం జారీచేసిన సర్క్యులర్

నాడు ఉచిత బీమా రక్ష.. నేడు అనుచిత శిక్ష

మొంథా తుపానుతో నష్టపోయిన రైతులకు దక్కని పంటల బీమా రక్షణ

ఈయన పేరు శీలం శ్రీను. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ఇంజరం గ్రామం. ఎకరం పొలం కౌలుకు తీసుకుని ఖరీఫ్‌లో వరి పంట సాగు చేశారు. ఇప్పటికే రూ.30 వేల వరకు పెట్టుబడి పెట్టారు. మొంథా తుపాను బారిన పడి పంట పూర్తిగా ముంపునకు గురై కుళ్లిపోతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో రూ.27 వేలు బీమా పరిహారంగా వచ్చింది. ప్రస్తుత ప్రభుత్వం ఉచిత పంటల బీమాను ఎత్తివేయడంతో ప్రీమియం భారం భరించలేక చెల్లించలేదు. గత 17 నెలల్లో దాదాపు మూడు సార్లు వరి పంట నీట మునిగి పూర్తిగా పాడైనప్పటికీ ప్రభుత్వం నుంచి ఒక్క రూపాయి కూడా పరిహారం రాలేదు. ఈసారైనా నష్టపరిహారం అందించి ఆదుకోవాలని శీలం శ్రీను ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు.

- ఖరీఫ్-2025 సీజన్‌లో రైతులు బీమా చేయించుకుంది 19.69 లక్షల ఎకరాలకే
- ఇక ఈ సీజన్‌లో సాగైన వరి విస్తీర్ణం 38.97 లక్షల ఎకరాలు
- రైతులు బీమా చేయించుకున్నది కేవలం 4.94 లక్షల ఎకరాలకు మాత్రమే
- నోటిఫై చేసిన ఏ ఒక్క పంటకూ 10 శాతం కూడా దక్కని బీమా రక్షణ
- నాడు ఐదేళ్లూ పైసా భారం పడకుండా ఉచిత పంటల బీమా అమలు
- నేడు ప్రీమియం భారమంతా రైతు నెత్తిన మోపిన కర్కశ ప్రభుత్వం
- ప్రభుత్వ నిర్వాకంతో బీమా పరిహారం దక్కే పరిస్థితి లేక తుపాను బాధిత రైతులు గగ్గోలు
- ప్రీమియం చెల్లించిన వారికి పరిహారం వచ్చేలా కృషి చేస్తానన్న చంద్రబాబు
- మరి ప్రీమియం చెల్లించలేని నిరుపేదల పరిస్థితి ఏమిటని నిలదీస్తున్న రైతులు
- సీఎం వ్యాఖ్యలపై మండిపడుతున్న రైతులు, రైతు సంఘాలు

సాక్షి, అమరావతి: 'పంటల బీమా ప్రీమియం చెల్లించి ఉంటే.. బీమా పరిహారం ఇప్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంది' అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిన ప్రకటనపై తుపాను ప్రభావిత ప్రాంతాల రైతులు మండిపడుతున్నారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఐదేళ్లపాటు పైసా భారం పడకుండా రైతులకు అండగా నిలిచిన ఉచిత పంటల బీమాను అటకెక్కించడం వల్లే తమకీగతి పట్టిందంటూ ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ప్రీమియం చెల్లించిన వారికి బీమా పరిహారం ఇప్పిస్తానంటున్నావ్.. మరి ప్రీమియం భారం కావడంతో బీమా చేయించుకోలేని తమబోటి నిరుపేద రైతుల పరిస్థితి ఏమిటి చంద్రబాబూ.. అంటూ నిలదీస్తున్నారు. కూటమి సర్కారు నిర్వాకంతో బీమాకు దూరమైన లక్షలాది మంది తుపాను బాధిత రైతులు తీవ్రంగా నష్టపోయి దిక్కులు చూస్తున్నారు. తుపాను బారినపడి దాదాపు 15 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతినగా, ఇందులో అత్యధికంగా వరి పంట 6 లక్షల నుంచి 8 లక్షల ఎకరాల్లో తుడిచిపెట్టుకుపోయినట్టు చెబుతున్నారు. పంటలు కోల్పోయిన రైతుల్లో నూటికి 90 శాతం మంది రైతులు ప్రీమియం భారం కావడంతో పంటల బీమా చేయించుకోలేకపోయారు. నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రీమియం చెల్లించని రైతులకూ చంద్రబాబు ప్రభుత్వమే సొంతంగా బీమా పరిహారానికి సమానంగా ఆర్థిక లబ్ధి చేకూర్చి అండగా నిలవాలని కర్షకులు డిమాండ్ చేస్తున్నారు.

ఖరీఫ్‌లో వరి సాగైంది 38.97 లక్షల ఎకరాలు.. బీమా చేయించుకుంది 4.94 లక్షల ఎకరాలకే..

ఉచిత పంటల బీమా పుణ్యమా అని గడిచిన ఖరీఫ్–2024 సీజన్‌లో 71.17 లక్షల ఎకరాల్లో పంటలకు బీమా కవరేజ్ లభించగా, 85.83 లక్షల మంది రైతులకు బీమా రక్షణ లభించింది. ఉచిత పంటల బీమా ఎత్తివేతతో రబీ–2024 సీజన్‌లో కేవలం 7.65 లక్షల మంది రైతులు 9.93 లక్షల ఎకరాలకు బీమా కవరేజ్ పొందగలిగారు. ప్రస్తుత ఖరీఫ్–2025లో కేవలం 19.55 లక్షల మంది రైతులు 19.69 లక్షల ఎకరాలకు మాత్రమే బీమా చేయించుకోగలిగారు. గత ఖరీఫ్‌తో పోలిస్తే 51.48 లక్షల ఎకరాల్లో పంటలకు బీమా కవరేజ్, 66.28 లక్షల మంది రైతులకు బీమా రక్షణ దక్కలేదు. నోటిఫై చేసిన పంటల సాగు విస్తీర్ణంలో 27 శాతం పంటలకు మించి బీమా కవరేజ్, 85 శాతం మంది రైతులకు బీమా రక్షణ లభించలేదు. దీంతో వారి పరిస్థితి ప్రస్తుతం అగమ్యగోచరంగా తయారైంది. ముఖ్యంగా మొంథా తుపాను ప్రభావం వల్ల వరి, పత్తి, మొక్కజొన్న, అరటి రైతులు ఎక్కువగా నష్టపోయారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో 38.97 లక్షల ఎకరాల్లో వరి సాగవగా, రైతులు బీమా చేయించుకున్నది కేవలం 4.94 లక్షలు ఎకరాలకు మాత్రమే. అంటే దాదాపు 34 లక్షల ఎకరాల్లో సాగైన వరి పంటకు బీమా రక్షణ కరువైంది. మొక్కజొన్న పంట 4.67 లక్షల ఎకరాల్లో సాగవగా కేవలం 15,638 ఎకరాలకు మాత్రమే బీమా కవరేజ్ లభించింది. ఇక పత్తి విషయానికి వస్తే 11.4 లక్షల ఎకరాల్లో సాగవగా, కేవలం 1.03 లక్షల ఎకరాలకు మాత్రమే కవరేజ్ లభించింది. అరటి 2.74 లక్షల ఎకరాల్లో సాగవగా, 16 వేల ఎకరాలకే బీమా కవరేజ్ పరిమితమైంది. దాదాపు 1.50 లక్షల ఎకరాల్లో టమాటా సాగవగా, కేవలం 2284 ఎకరాలకు మాత్రమే బీమా కవరేజ్ లభించింది. ఈ గణాంకాలు చాలు రాష్ట్రంలో ప్రస్తుతం చంద్రబాబు పాలనలో స్వచ్ఛంద బీమా నమోదు అమలు తీరు ఏ విధంగా ఉందో చెప్పడానికి.

వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా ద్వారా లబ్ధి ఇలా...

సీజన్	రైతులు (లక్షల్లో)	బీమా మొత్తం (రూ.కోట్లలో)
2014-19 బకాయిలు	6.20	715.84
2019-20	9.48	1,252.19
2020-21	13.00	1,739.00
2021-22	15.61	2,977.84
2022-23	10.26	1,117.21
మొత్తం	54.55	7,802.08

ఐదేళ్లూ పైసా భారం పడకుండా రైతుకు భరోసా

వైఎస్ జగన్ ప్రభుత్వం.. 2019–24 మధ్య ఐదేళ్లూ రైతులపై పైసా భారం పడకుండా ఉచిత పంటల బీమా పథకాన్ని అమలు చేయడమే కాదు.. ఏ సీజన్‌కు చెందిన బీమా పరిహారాన్ని మరుసటి ఏడాది అదే సీజన్ ముగిసేలోగా జమ చేసి అండగా నిలిచింది. దేశంలో మరెక్కడాలేని విధంగా ఈ-క్రాప్ నమోదే ప్రామాణికంగా నోటిఫై చేసిన పంటలకు యూనివర్సల్ కవరేజ్ కల్పించింది. ఏటా సగటున 1.08 కోట్ల ఎకరాల చొప్పున ఐదేళ్లలో 5.42 కోట్ల ఎకరాలకు బీమా కవరేజ్ కల్పించగా, ఏటా సగటున 40.50 లక్షల మంది చొప్పున ఐదేళ్లలో 2.10కోట్ల మంది రైతులకు బీమా రక్షణ కల్పించారు. ప్రభుత్వ వాటాతోపాటు రైతుల తరఫున రూ.3,022.26 కోట్లను ప్రీమియం రూపంలో కంపెనీలకు చెల్లించింది. 2014–19 మధ్య చంద్రబాబు హయాంలో ఐదేళ్లలో 30.85 లక్షల మందికి రూ.3,411.20 కోట్ల మేర బీమా పరిహారం అందిస్తే 2019–24 మధ్యలో వైఎస్ జగన్ హయాంలో 54.55 లక్షల మంది రైతులకు రూ.7,802.08 కోట్ల మేర పరిహారాన్ని అందజేయగా, వైపరీత్యాల వేళ పంటలు నష్టపోయిన 24.80 లక్షల మంది రైతులకు రూ.2,558.07 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని అందజేసి అండగా నిలిచారు.

17 నెలల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు



ఖరీఫ్‌లో ఎకరన్నరలో వరి వేశా. రూ.45 వేలు పెట్టుబడి పెట్టాను. పంట చేతికి అందే వేళ మొంథా తుపాను ముంచేసింది. తీవ్రంగా నష్టపోయాను. పట్టుమని పది బస్తాలు కూడా చేతికొస్తుందో లేదో తెలియడం లేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇలా పంటలు దెబ్బతిన్నప్పుడు పైసా చెల్లించకుండానే పంట బీమా పరిహారం ఇచ్చేవారు. నాకు కూడా పరిహారం వచ్చింది. కానీ ఇప్పుడు బీమా భారమైపోయింది. ఈ కూటమి ప్రభుత్వం వచ్చాక అకాల వర్షాలు, వరదల వల్ల పంటలు దెబ్బతిన్నా ఒక్క రూపాయి కూడా నష్ట పరిహారం ఇవ్వలేదు. ఇప్పుడైనా పారదర్శకంగా నష్టపోయిన పంటలను పరిశీలించి పరిహారం ఇప్పించాలి. –బచ్చల తమ్మారావు, గుమ్మరేగుల, కాకినాడ జిల్లా

జగన్ హయాంలో ఎకరాకు రూ.36 వేల పరిహారం అందుకున్నాం..

వైఎస్ జగన్ హయాంలో ఇదే రీతిలో తుపాను వల్ల పంట నష్ట పోయిన సందర్భంలో ఎకరానికి రూ.36 వేలు పరిహారం అందుకున్నాను. ఉచిత పంటల బీమా పథకం ద్వారా పైసా భారం పడకుండా క్రమం తప్పకుండా పరిహారం జమ చేసేవారు. నాడు ప్రభుత్వం రైతులకు ఎంతో తోడ్పాటు అందించింది. ఇప్పుడు కూటమి సర్కారులో అటువంటిది కనిపించడం లేదు. ఇప్పుడు పంట కోల్పోయి బీమా ప్రీమియం చెల్లించని మా లాంటి రైతులం అన్యాయం అయిపోయేలా ఉన్నాము. కూటమి సర్కారు ఆదుకుంటుందో లేదోనని ఆందోళనగా ఉంది.

– పిల్లా శ్రీనివాస్, కొత్తపల్లి అగ్రహారం, తూర్పు గోదావరి జిల్లా

ప్రమాదంలో మృతిచెందిన ముగ్గురు అక్కాచెల్లెల్లు

పూర్తిగా ధ్వంసమైన బస్సు

కంకరలో కూరుకుపోయి ఆర్తనాదాలు చేస్తున్న బాధితురాలు

యమ 'కంకరుడు'!

హైదరాబాద్ శివారు చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద ఘోర ప్రమాదం

ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన కంకర టిప్పర్.. 19 మంది మృతి

సాక్షి, హైదరాబాద్, నెట్‌వర్క్: ఉద్యోగానికి వెళ్లేవారు కొందరు.. కాలేజీకి వెళ్లేవారు మరికొందరు.. ఆస్పత్రికి వెళ్లేవారు ఇంకొందరు.. తెల్లవారుతుండగా టిప్పర్ రూపంలో మృత్యువు దూసుకొచ్చింది..! కంకర ఓవర్ లోడుతో ఉన్న భారీ టిప్పర్ ఆర్టీసీ బస్సును ఢీకొన్న దుర్ఘటనలో హైదరాబాద్ శివారులో 19 మంది మృత్యువాత పడ్డారు. 27 మంది గాయపడ్డారు. టిప్పర్‌లో ఉన్న 60 టన్నుల కంకర మొత్తం ఒక్కసారిగా బస్సుపై పడిపోవడంతో ప్రయాణికులు నలిగిపోయారు. సోమవారం ఉదయం 6.40 గంటల ప్రాంతంలో రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ వద్ద హైదరాబాద్– తాండూర్ రహదారిపై జరిగిన ఈ రోడ్డు ప్రమాదం తీరని శోకం మిగిల్చింది. మృతుల్లో 13 మంది మహిళలు, ఐదుగురు పురుషులు ఉన్నారు. మృతుల్లో నెలల పసికందు ఉండటం.. తల్లి తన బిడ్డను కాపాడుకునేందుకు పొత్తిళ్లలో పొదువుకొని అలాగే ప్రాణాలు విడవటం అందరి హృదయాలను కలచివేసింది.

హృదయ విదారక దృశ్యాలు..

ప్రమాదానికి గురైన బస్సు తెల్లవారుజామున 4.59 గంటలకు తాండూరు బస్‌స్టాండు నుంచి హైదరాబాద్ బయలుదేరింది. 72 మందితో కిక్కిరిసిన బస్సు మీర్జాగూడ సమీపంలోకి రాగానే ఎదురుగా వేగంగా దూసుకొచ్చిన టిప్పర్ బలంగా ఢీకొట్టింది. ఈ టిప్పర్ పటాన్‌చెరు లక్డారం నుంచి కంకర లోడ్‌తో వికారాబాద్ దగ్గర్లోని చిట్టెంపల్లికి వెళ్తోంది. రోడ్డుపై గుంతను తప్పించబోయిన టిప్పర్ డ్రైవర్.. ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టాడు. టిప్పర్ ఢీకొన్న వేగానికి బస్సు ముందుభాగం నుజ్జునుజ్జయింది. కంకర కింద పడి ప్రయాణికులు సజీవ సమాధి అయ్యారు. సీట్ల కింద ఇరుక్కుపోయిన మరికొందరు ప్రయాణికులు కంకర కింద చిక్కుకుపోయారు. క్షతగాత్రుల హాహాకారాలతో ఆ పరిసరాలు భీతావహంగా మారాయి. ప్రమాద సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక రెవెన్యూ, అగ్నిమాపక శాఖల అధికారులు, సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టారు. కొన ఊపిరితో ఉన్న కొందరిని బతికించేందుకు సీపీఆర్ సహా చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ప్రమాదంలో బస్సు, లారీ డ్రైవర్లు ఇద్దరూ మరణించారు. బస్సు కండక్టర్ రాధ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

- ఓవర్ లోడ్‌తో ఉన్న టిప్పర్ బలంగా ఢీకొట్టడంతో ప్రమాద తీవ్రత పెరిగిందని ఘటనా స్థలాన్ని పరిశీలించిన సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి 'సాక్షి'కి తెలిపారు. ఆర్టీసీ బస్సు సైతం ఓవర్ కెపాసిటీతోనే ఉంది.టిప్పర్ బస్సును ఢీకొట్టిన తర్వాత దాదాపు 50 మీటర్ల వరకు ఈడ్చుకెళ్లింది. టిప్పర్‌తోపాటు బస్సుపై కూడా ట్రాఫిక్ చలాన్లు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిసింది. ప్రమాద సమయంలో టిప్పర్ ఓనర్ లక్ష్మణ్‌నాయక్ తన వాహనంలోనే ఉన్నాడు. డ్రైవర్ వాహనం నడుపుతుండగా పక్క సీట్లో కూర్చున్నాడు. ఆయన కుడి కన్ను, తలకు తీవ్ర గాయాలు కావడంతో హైదరాబాద్‌కు తరలించారు.

మృతులు వీరే..

బోరబండ కార్మికనగర్‌కు చెందిన కల్పన (42), గున్నమ్మ (60), వికారాబాద్ జిల్లా దన్నారం తండాకు చెందిన హౌస్‌కీపింగ్ వర్కర్ తారీబాయి (44), యాలాల మండలం లక్ష్మీనారాయణపూర్‌కు చెందిన విద్యార్థిని గుర్రాల అఖిల (23), కర్ణాటక రాష్ట్రం గుల్బార్గాకు చెందిన బచ్చన్ నాగమణి (54), దౌల్తాబాద్ మండలం నీటూరుకు చెందిన రైతు మగ్గళ్ల హన్మంతు (44), తాండూరు ఇంద్రానగర్ కాలనీకి చెందిన ఎండీ ఖాలీద్ (43), తాండూరు బృందావన్‌కాలనీకి చెందిన గృహిణి తబస్సుమ్ జాన్ (38), యాలాల మండలం పెర్కంపల్లికి చెందిన విద్యార్థులు ఈడిగ నందిని (22), సాయిప్రియ (18), తనూష (20), బషీరాబాద్ మండలం మంతాటికి చెందిన బస్సు డ్రైవర్ దస్తగిరి బాబా, తాండూరులోని వాల్మీకినగర్‌కు చెందిన కిష్టాపూర్ వెంకటమ్మ (21), యాలాల్ మండలం హాజీపూర్‌కు చెందిన లక్ష్మీ(40), కె.బందెప్ప (42), తాండూరు ఇంద్రానగర్‌కు చెందిన సెలా (20), తాండూరుకు చెందిన జహీరా ఫాతిమా (40 రోజుల బేబీ), తాండూరు గౌత్‌పూర్‌కు చెందిన విద్యార్థిని ముస్కన్ బేగం (21), టిప్పర్ డ్రైవర్ ఆకాష్‌కాంబ్లే (24).

ప్రైవేటు స్కూల్ బాలికపై అర్ధరాత్రి లైంగిక దాడి!

బలవంతంగా మద్యం తాగించి మరీ కిరాతకం!

ఏలూరులో దారుణం

ఓ సందులో అపస్మారక స్థితిలో పడి ఉన్న బాలిక

జీజీహెచ్‌కు తరలించిన పోలీసులు

ఏలూరు టౌన్: ఏలూరులో సోమవారం అర్ధరాత్రి మైనర్ బాలికపై లైంగిక దాడి కలకలం రేపింది. బాలికకు మద్యం తాగించి మరీ దుండగులు కిరాతకానికి ఒడిగట్టినట్టు తెలుస్తోంది. 12 పంపుల సెంటర్ సమీపంలో పూలకొట్టు ప్రాంతంలో చీకటిగా ఉన్న సందులో ఒక బాలిక అపస్మారక స్థితిలో పడి ఉండడంతో స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఆమెను ఏలూరు జీజీహెచ్‌కు తరలించారు. ఆమెను పరీక్షించిన వైద్యులు లైంగిక దాడి జరిగినట్టుగా అనుమానం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో పరీక్షల అనంతరం నిర్ధారిస్తామని వెల్లడించారు. బాలిక మద్యం మత్తులో ఉండడంతో ఆమె చేత దుండగులు బలవంతంగా మద్యం తాగించి అకృత్యానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. బాలిక అపస్మారక స్థితిలో ఉండడంతో ఆమె ఎవరనే వివరాలు తెలియరావడం లేదు. ఆమె స్కూల్ యూనిఫాంలో ఉండడంతో ప్రైవేటు స్కూల్ విద్యార్థినిగా భావిస్తున్నారు. ఏలూరు టూటౌన్ సీఐ అశోక్‌కుమార్ ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఆమె స్కూల్ విద్యార్థినినా, చెత్త ఏరుకునే బాలికనా అనేది కూడా తేలాల్సి ఉందని చెబుతున్నారు. బాలిక అపస్మారక స్థితిలో పడిఉన్న ప్రాంతానికి సమీపంలోనే మద్యం దుకాణం ఉండటం, ఆ ప్రాంతంలో గంజాయి బ్యాచ్ సంచారం ఇటీవల పెరగడంతో ఘటనపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. బాలిక స్పృహలోకి వస్తేగానీ పూర్తి వివరాలు చెప్పలేమని పోలీసులు చెబుతున్నారు. కూటమి పాలనలో బాలికలకు రక్షణ లేకుండా పోయిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రహదారులు రక్తసిక్తం

రాష్ట్రంలోని వేర్వేరు ప్రమాదాల్లో పదిమంది దుర్మరణం

23 మందికి గాయాలు... వారిలో పలువురి పరిస్థితి విషమం


బలరామరాజు (ఫైల్)

బేతాళం లక్ష్మి(ఫైల్)

పుష్పావతి (ఫైల్)

శ్రీనివాసరాజు (ఫైల్)

కర్లపాలెం/యలమంచిలి రూరల్/నాదెండ్ల/నగరి/పెళ్లకూరు: రాష్ట్రంలో రహదారులు రక్తసిక్తమయ్యాయి. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో పదిమంది దుర్మరణం చెందారు. మరో 23మంది గాయపడ్డారు. వీరిలో పలువురి పరిస్థితి విషమంగా ఉంది. బాపట్ల జిల్లా కర్లపాలెం మండలంలోని సత్యవతిపేట వద్ద జాతీయ రహదారిపై ఆదివారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నలుగురు మృతిచెందారు. బాపట్ల టీడీపీ ఎమ్మెల్యే నరేంద్రవర్మ కుమారుడి వివాహం సందర్భంగా పాండురంగాపురంలోని ఓ రిసార్ట్‌లో ఆదివారం రాత్రి సంగీత్ వేడుకలు ఏర్పాటు చేశారు. కర్లపాలెం గ్రామానికి చెందిన బేతాళం బలరామరాజు తన కుటుంబ సభ్యులతో కలిసి ఈ వేడుకలకు హాజరయ్యారు. వారందరూ ఆనందంగా గడిపి రాత్రి 12 గంటల సమయంలో తిరిగి కారులో కర్లపాలెం బయలుదేరారు. కర్లపాలెం పంచాయతీ సత్యవతిపేట వద్ద కారు, నరసాపురం నుంచి వస్తున్న కంటైనర్ లారీ ఎదురెదురుగా ఢీ కొన్నాయి. కారులో ఉన్న బేతాళం బలరామరాజు(65), ఆయన భార్య బేతాళం లక్ష్మి(60), వారి వియ్యపురాలు గాదిరాజు పుష్పావతి(60), కారు నడుపుతున్న బలరామరాజుకు బావమరిది వరసైన ముదునూరి శ్రీనివాసరాజుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కారులో చిక్కుకుపోయిన క్షతగాత్రులను బయటకు తీసి బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే నలుగురు మృతిచెందినట్లు తెలిపారు. అదే కారులో ఉన్న గాదిరాజు పుష్పావతి మనవరాలు గాదిరాజు వైష్ణవి, మనవడు జయంత్‌వర్మకు తీవ్ర గాయాలయ్యాయి. వైష్ణవిని చీరాలలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి, జయంత్‌వర్మను గుంటూరులోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు.

ఆగి ఉన్న ఆటోను ఢీకొట్టిన వ్యాన్.. ఇద్దరి మృతి

అనకాపల్లి జిల్లా యలమంచిలి మున్సిపాలిటీ పరిధిలోని కొక్కిరాపల్లి కూడలి ప్రేమ సమాజం వద్ద సోమవారం ప్రయాణికులు దిగడానికి రోడ్డు వెంబడి ఆగి ఉన్న ఆటోను వెనుక నుంచి మినీ వ్యాన్ ఢీకొట్టింది. ఆటోలో ఉన్న 10 మంది, మినీ వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 8 మంది తీవ్రంగా గాయపడ్డారు. వారిలో నర్సీపట్నానికి చెందిన బాదంపూడి లక్ష్మి(65), కశింకోట మండలం తీడ గ్రామానికి చెందిన గొంది పెంటయ్య(56) మృతిచెందారు. మొత్తం 16 మంది గాయపడ్డారు.

అక్రమంగా రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనం బోల్తా పడి..

అక్రమంగా సేకరించిన రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనం బోల్తాపడి ఒడిశాకు చెందిన ఓ కూలీ మృతిచెందాడు. గుంటూరు జిల్లా ఫిరంగిపురంలో రేషన్ మాఫియా అక్రమంగా కొనుగోలు చేసిన 35 బస్తాల బియ్యాన్ని ఆదివారం అర్ధరాత్రి మినీ వ్యాన్‌లో పల్నాడు జిల్లా నాదెండ్ల మీదుగా చిలకలూరిపేటకు తరలిస్తున్నారు. నాదెండ్ల–తిమ్మాపురం రోడ్డులో జాలాది సుబ్బయ్యకుంట వద్ద వాహనం వెనుక టైరు పంక్చర్ కావడంతో రోడ్డుపై బోల్తాపడింది. వ్యాన్‌లో బియ్యం బస్తాలపై కూర్చున్న ఒడిశాకు చెందిన బఫున్‌మాలిక్ (25) అనే కూలీ అక్కడికక్కడే మృతిచెందాడు. వ్యాన్‌లో ఉన్న ప్రభాస్ మాలిక్, భీమాసేన్ దాస్, డైతిరిమాలిక్ తీవ్రంగా, సర్వేశ్వర్ మాలిక్, బాజ్‌పాయ్ మాలిక్ స్వల్పంగా గాయపడ్డారు.

ట్యాంకర్ ఢీకొని తండ్రీకొడుకుల కన్నుమూత

తిరుపతి జిల్లా పెళ్లకూరు మండలం చెంబడిపాలెం వద్ద సోమవారం ట్యాంకర్ ఢీకొని బైక్‌పై వెళుతున్న తండ్రీకొడుకులు మరణించారు. శ్రీకాళహస్తి వీఎం పల్లికి చెందిన సుబ్రహ్మణ్యం (31) తన కుమారుడు రూపేష్(9)తో కలిసి బైక్‌పై నాయుడుపేట నుంచి శ్రీకాళహస్తికి రహదారిపై వ్యతిరేక మార్గంలో వెళుతున్నాడు. వారిని చెంబడిపాలెం వద్ద ఎదురుగా వస్తున్న ట్యాంకర్ లారీ ఢీకొంది. సుబ్రహ్మణ్యం అక్కడికక్కడే మృతిచెందగా, అపస్మారక స్థితిలో ఉన్న రూపేష్‌ను చికిత్స నిమిత్తం శ్రీకాళహస్తికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు.

స్నేహితుడి పెళ్లికి వెళ్లి వస్తూ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృత్యువాత

చిత్తూరు జిల్లా నగరి మున్సిపాలిటీ పరిధిలోని నెత్తం కండ్రిగ వద్ద సోమవారం వేకువజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖాజా మొహిద్దీన్ (26) అనే సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ మృతిచెందాడు. తిరుపతి బైరాగిపట్టెడకు చెందిన ఖాజా మొహిద్దీన్ బెంగుళూరులో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. అతను మిత్రులతో కలిసి బైక్‌పై ఆదివారం చెన్నైలో స్నేహితుడి వివాహ వేడుకలకు హాజరయ్యాడు. తిరిగి వస్తూ సోమవారం తెల్లవారుజామున నెత్తంకండ్రిగ వద్ద బైక్ అదుపు తప్పి బారికేడ్‌ను ఢీకొని కిందపడిపోయాడు. తీవ్రంగా గాయపడిన ఖాజా మొహిద్దీన్‌ను స్నేహితులు నగరి ఏరియా ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

గౌరవ వేతనం కూడా ఇవ్వరా?

- గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల ఆందోళన
- పీఆర్ కమిషనర్ కార్యాలయం ఎదుట నిరసన

సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వం తమకు గౌరవ వేతనం కూడా ఇవ్వడంలేదని గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ, జెడ్పీ చైర్మన్లకు నెలనెలా ఇవ్వాల్సిన గౌరవ వేతనం ఇవ్వడంలేదని వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం ఆధ్వర్యంలో తాడేపల్లిలోని పంచాయతీరాజ్ (పీఆర్) శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ అడిషనల్ కమిషనర్ సత్యనారాయణకు వినతిపత్రమిచ్చారు. వైఎస్సార్‌సీపీ పంచాయతీరాజ్ విభాగం అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి మాట్లాడుతూ సర్పంచుల మొదలు జెడ్పీ చైర్మన్ వరకు గ్రామీణ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల గౌరవ వేతనం పెంచుతామని ఎన్నికల ముందు చంద్రబాబు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీ, జెడ్పీ చైర్మన్లకు గౌరవ వేతనాల పేరిట నిధుల విడుదలకు కూటమి ప్రభుత్వం జీవోలు ఇస్తున్నా.. ఆర్థిక సంవత్సరం ముగిసేలోపు నిధులు విడుదల చేయకపోవడంతో ఆ జీవోలు కూడా మురిగిపోయిన పరిస్థితి నెలకొందని విమర్శించారు. 'సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, మంత్రి లోకేశ్ సమాధానం చెప్పాలి.

నిరసన తెలుపుతున్న వెన్నపూస రవీంద్రా రెడ్డి, తదితరులు

ప్రజాప్రతినిధులంతా వైఎస్సార్‌సీపీకి చెందినవారనేనా ఈ వివక్ష? మీరు ప్రతి నెల 3వ తేదీ జీతాలు తీసుకుంటున్నారు కదా? మీలాగానే జెడ్పీ చైర్మన్లు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, ఎంపీటీసీ సభ్యులు ప్రజాప్రతినిధులు కాదా?' అని ప్రశ్నించారు. వారికి గౌరవ వేతనాలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

దాడులు జరుగుతున్నా పట్టదా?

స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులపై దాడులు, హత్యలు జరుగుతున్నా ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. అల్లూరి జిల్లాలో జెడ్పీటీసీ సభ్యుడు నూకరాజు దారుణ హత్యకు గురయ్యారని, గుంటూరులో ఎస్సీ సర్పంచ్ నాగమల్లేశ్వర్, ఆదోనిలో ఎంపీటీసీ సభ్యుడు నాగభూషణ రెడ్డిపై కక్షసాధింపు చర్యలకు పాల్పడ్డారని గుర్తుచేశారు. అసలు ఈ ప్రభుత్వ విధానం అర్థం కావటంలేదన్నారు. వైఎస్సార్‌సీపీ నుంచి ఎన్నికైన స్థానిక ప్రజాప్రతినిధులను అంతం చేయడం, భౌతిక దాడుల ద్వారా పైశాచిక ఆనందం పొందటమే మీ విధానమా? అని ప్రశ్నించారు.

హడ్కో నుంచి మరో రూ.5,000 కోట్ల అప్పు

- ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ ఉత్తర్వులు
- కార్పొరేషన్ల ద్వారా బడ్జెట్ బయట అప్పులు రూ.55,383 కోట్లకు చేరిక
- ఎడాపెడా అప్పులు చేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం

సాక్షి, అమరావతి: సంపద సృష్టిస్తానంటూ ఎన్నికల ముందు గొప్పలు చెప్పిన చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక అప్పులు చేయడంలో రికార్డులు సృష్టిస్తున్నారు. ఎడాపెడా అప్పులు తీసుకుంటూ ప్రజలపై భారం మోపుతున్నారు. తాజాగా ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్(ఏపీపీఎఫ్‌సీఎల్) సంస్థలకు అవసరమైన బొగ్గు, విద్యుత్ కొనుగోలు కోసమంటూ హౌసింగ్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(హడ్కో) నుంచి ప్రభుత్వం రూ.5,000 కోట్ల అప్పు తీసుకుంటోంది. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తూ సీఎస్ సోమవారం ఉత్తర్వులిచ్చారు. హడ్కో విజయవాడ ప్రాంతీయ కార్యాలయం నుంచి రూ.5,000 కోట్ల ప్రత్యేక టర్మ్ లోన్ తీసుకునేందుకు అనుమతి, రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ ఇస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇంతకుముందు ఏపీపీఎఫ్‌సీఎల్ తీసుకున్న రూ.710 కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారెంటీ ఇచ్చింది. దీంతో ఏపీపీఎఫ్‌సీఎల్ మొత్తం అప్పు రూ.5,710 కోట్లకు చేరింది. బాబు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు వివిధ కార్పొరేషన్ల పేరుతో ప్రభుత్వ గ్యారెంటీతో బడ్జెట్ బయటచేసిన అప్పులు రూ.55,383 కోట్లకు చేరాయి. గతంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేసిన అప్పులపై చంద్రబాబు, ఎల్లో మీడియా నానా యాగీ చేసి.. దుష్ప్రచారం చేశాయి. ఇప్పుడు ఏడాదిన్నరలోనే బడ్జెట్ బయట ప్రభుత్వ గ్యారెంటీతో భారీగా అప్పులు చేస్తున్నారు.

వివిధ కార్పొరేషన్ల పేరుతో బడ్జెట్ బయట చంద్రబాబు సర్కారు చేసిన అప్పులు (రూ.కోట్లలో)

పౌరసరఫరాల సంస్థ	2,000
మార్క్‌ఫెడ్	13,700
ఏపీఐఐసీ	1,000
ఏపీఎండీసీ	9,000
ఏపీ పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్	5,710
ఏపీ విమానాశ్రయాల అభివృద్ధి కార్పొరేషన్	1,000
ఏపీ జలజీవన్ మిషన్ కార్పొరేషన్	10,000
ఏపీఐఐసీ ద్వారా	7,500
ఏపీసీపీడీసీఎల్, ఏపీఎస్‌పీడీసీఎల్	5,473
మొత్తం	55,383

నేడు కృష్ణా జిల్లాలో వైఎస్ జగన్ పర్యటన

తుపాను వల్ల దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించనున్న వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు

సాక్షి, అమరావతి: మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మంగళవారం కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 9.30 గంటలకు తాడేపల్లి నివాసం నుంచి బయలుదేరి పెనమలూరు సెంటర్, ఉయ్యూరు బైపాస్, పామర్రు బైపాస్ మీదుగా పెడన నియోజకవర్గం గూడూరుకు చేరుకుంటారు. మోంథా తుపాను ప్రభావంతో దెబ్బతిన్న పంట పొలాలను వైఎస్ జగన్ పరిశీలించి.. రైతులతో మాట్లాడతారు. అనంతరం తాడేపల్లికి చేరుకుంటారని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం తెలిపింది.

చేవెళ్ల ప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

సాక్షి, అమరావతి: తెలంగాణలోని చేవెళ్ల వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత విషాదకరమని.. తనను తీవ్రంగా కలచి వేసిందన్నారు. మృతుల కుటుంబాలకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయం

మహిళల క్రికెట్ జట్టుకు వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి: వన్డే వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న భారత మహిళా క్రికెట్ జట్టుకు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ విజయం భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుందన్నారు. 'ఉత్కంఠభరిత మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న భారత మహిళా జట్టుకు అభినందనలు. భారత మహిళా క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. వారు చూపించిన టీం వర్క్, ఆత్మవిశ్వాసం దేశాన్ని గర్వపడేలా చేశాయి. ఈ చాంపియన్ జట్టులో కడప అమ్మాయి శ్రీచరణి భాగం కావడం సంతోషించదగ్గ విషయం. ఈ అద్భుత విజయం భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయంగా నిలిచిపోతుంది. భారత యువత పెద్ద కలలు కనడానికి ఈ గెలుపు ప్రేరణగా నిలుస్తుంది' అని వైఎస్ జగన్ 'ఎక్స్'లో పోస్టు చేశారు.

విద్యార్థులు గణితానికి దూరంగా ఉంటారు.
వాస్తవానికి గణితం మనిషికి మంచి నేస్తం.
కఠినంగా కనిపించే గణితం, జీవితాన్ని సరళం చేస్తుంది.
– 'హ్యూమన్ కంప్యూటర్' శకుంతలా దేవి

సాక్షి
మంగళవారం, 4 నవంబర్ 2025

రహదారుల మృత్యువేగం

మళ్లీ నడిరోడ్డు నెత్తుటి మడుగైంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలో సోమవారం తెల తెలవారుతుండగా ఎదురుగా దూసుకొచ్చిన టిప్పర్ 19 మంది బస్సు ప్రయాణికుల నిండు జీవితాలను కబళించింది. చదువుల కోసం వస్తున్నవారూ, ఉద్యోగాల నిమిత్తం బస్సెక్కినవారూ, ఉపాధి ఆశించి బయల్దేరినవారూ, వైద్య చికిత్స కోసం ఎదురు చూస్తున్నవారూ... అందరికందరూ మృత్యుదాహంతో దూసుకొచ్చిన టిప్పర్ ధాటికి ప్రాణాలు కోల్పోయారు. బాధిత కుటుంబాలవారు గుండెలవిసేలా రోదిస్తున్న తీరు ప్రతి ఒక్కరినీ కంటతడి పెట్టించింది. అది పేరుకు జాతీయ రహదారే కానీ, అడుగడుగునా గుంతలు. స్పీడ్ బ్రేకర్లు, ట్రాఫిక్ సిగ్నళ్లు మచ్చుకైనా లేక జిల్లా రోడ్డు కన్నా ఘోరంగా ఉంటుంది. పర్యవసానంగా తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయినా జడత్వం వదుల్చుకోని అధికార యంత్రాంగం తీరువల్ల ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయి. తెలంగాణ ఆవిర్భవించిన ఈ పదకొండేళ్ల చరిత్ర చూసినా ఈ రహదారిపైనే 300 మంది జీవితాలు ముగిసిపోయాయంటే ఎవరిని నిందించాలి? వేగాన్ని అదుపు చేయలేని స్థితిలో టిప్పర్‌లోని కంకర లోడంతా బస్సు ప్రయాణికులను కమ్మేసింది. అందుకే మృతుల సంఖ్య భారీగా ఉంది.

జాతీయ హరిత ట్రైబ్యునల్ కేసు వల్ల రహదారి విస్తరణ పనుల ప్రారంభంలో జాప్యం చోటుచేసుకున్నదని అధికారులు చెబుతున్న మాట పాక్షిక సత్యం. పదేళ్ల క్రితం రహదారిని విస్తరించాలనుకున్నప్పుడే అక్కడ వందలాది ఊడలు దిగిన మర్రి చెట్లున్నాయనీ, వాటి తొలగింపు వివాదమవుతుందనీ అంచనా ఉండాలి. ఆ వృక్షాలకు ఇబ్బంది కలగని రీతిలో రహదారి కోసం ప్రత్యామ్నాయ స్థలమైనా చూడాలి లేదా వాటిని వేరే చోటుకు తరలించి విశాలమైన రహదారి నిర్మాణానికి పూనుకోవాలి. అది వారి బాధ్యత. ఆ విషయంలో ముందస్తు కసరత్తేమీ జరగలేదని జరిగిన పరిణామాలు గమనిస్తే అర్థమవుతుంది. అనాలోచితంగా విస్తరణ పనులకు పూనుకోవటం, సమస్యాత్మకం అయ్యేసరికి నిస్సహాయత ప్రదర్శించటం దారుణం.

పర్యావరణ ప్రేమికులు జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించేవరకూ చెట్ల తొలగింపును అధికారులు నిజంగానే సమస్యగా పరిగణించలేదా? ఈ విషయంలో జాతీయ రహదారి ప్రాధికార సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) పాలకవర్గం ఇప్పటికే ఎంతో అనుభవం గడించివుండాలి. రహదారి డిజైన్ సమయంలో అదంతా మంట గలిసిందా? పర్యావరణంపై చైతన్యం పెరిగిన వర్తమానంలో చెట్ల తొలగింపును ఎవరూ అడ్డుకోరన్న భరోసా ఎక్కడిది? ఈ విషయంలో సంజాయిషీ చెప్పాలి. ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకోవటం, పనులకు ఆటంకం కలిగాక తీరిగ్గా హామీలిచ్చి ట్రైబ్యునల్‌లో స్టే తొలగింప జేసుకునే ప్రయత్నం చేయటం కారణంగా ఎంతమంది ప్రాణాలు కోల్పోయారో వారు గమనించుకున్నారా?

ప్రమాదాలు జరిగినప్పుడల్లా పాలకులు విచారం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే పరిహారం కూడా ప్రకటిస్తున్నారు. మంచిదే. కానీ దేశవ్యాప్తంగా వందలాది మంది ఉసురు తీస్తున్న ఈ వాహనాల అదుపు కోసం ఏం యోచిస్తున్నారు? ఇప్పుడొస్తున్న వాహనాల డిజైన్లన్నీ పాశ్చాత్య దేశాల రోడ్లను దృష్టిలో పెట్టుకుని రూపొందించినవి. మన దేశంలో అసలే రోడ్లు అంతంత మాత్రం. జాతీయ రహదారులు కూడా ఇలా అక్కడక్కడ సమస్యాత్మకంగానే ఉంటున్నాయి. అటువంటి రోడ్లపై రాకెట్ వేగంతో దూసుకెళ్లే వాహనాలను అనుమతించటం సబబేనా? కనీసం పెద్ద పెద్ద బండరాళ్లు, కంకర వగైరా లోడ్ మోసుకెళ్లే టిప్పర్‌ల వేగాన్నయినా పరిమితం చేయాల్సిన అవసరం లేదా?

సరిగ్గా చేవెళ్ల వద్ద ప్రమాదం చోటుచేసుకున్న రోజే రాజస్థాన్‌లోని జైపూర్‌లో ఒక టిప్పర్ పెనువేగంతో పోయి పలు వాహనాలను ఢీకొన్న ఉదంతంలో 14 మంది మరణించారు. మొన్న సెప్టెంబర్‌లో ఆంధ్రప్రదేశ్‌లో ఇసుక మాఫియా ట్రక్కు రాంగ్‌రూట్‌లో పోయి కారును ఢీకొన్న ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇసుక, గ్రానైట్, కంకర, నాపరాళ్లు వగైరా వ్యాపారాల్లో టిప్పర్లు అవసరాన్ని మించి లోడ్ మోసుకెళ్లటం, పెనువేగంతో పోవటం తరచూ కనబడుతోంది. వీటి నియంత్రణకు నిబంధనలు రూపొందించకపోతే, ఈ అరాచకాన్ని నిలువరించకపోతే జనం క్షమించరు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, శరదృతువు కార్తిక మాసం, **తిథి:** శు.చతుర్దశి రా.9.29 వరకు, తదుపరి పౌర్ణమి, **నక్షత్రం:** రేవతి ప.11.44 వరకు, తదుపరి అశ్విని, **వర్జ్యం:** లేదు, **దుర్ముహూర్తం:** ఉ.8.24 నుండి 9.09 వరకు, తదుపరి రా.10.27 నుండి 11.18 వరకు, **అమృత ఘడియలు:** ఉ.9.45 నుండి 11.16 వరకు, తదుపరి రా.3.35 నుండి 5.04 వరకు.

సూర్యోదయం: 6.04
సూర్యాస్తమయం: 5.26
రాహుకాలం: ప.3.00 నుండి 4.30 వరకు
యమగండం: ఉ.9.00 నుండి 10.30 వరకు

సోషల్ టాక్

భయాలు వద్దు

భయాల గురించి నేనొక్కటే నమ్ముతాను. మీరు వాటిని బయటపెడితే కనుక అవి నిజం అయిపోతాయి! ఇది మూఢ నమ్మకమే కావచ్చు. కానీ నా అనుభవం. భయాలను మనసులోనే దాచేయండి. మర్నాటికి అవి బయటికి చెప్పకునేటంతటివి కాకుండా పోతాయి.

– మెరిల్ స్ట్రీప్, హాలీవుడ్ నటి

డబ్బు కంటే..!

నా 13 ఏళ్ల వయసులో నేనొక వెబ్‌సైట్‌ను తయారు చేసి ఇచ్చి, 100 డాలర్లు సంపాదించాను! ఆ మొత్తాన్ని నాన్న ఖాతాలో వేయించుకున్నాను. డబ్బు కన్నా కూడా నాకు ఉద్విగ్నంగా అనిపించిన విషయం... స్వయంగా నేనే ఒక వెబ్‌సైట్‌ను తయారు చేయటం!

– సుహాస్ గోపీనాథ్, 'గ్లోబల్స్ ఇంక్' ఫౌండర్

చేసి చూడండి



35-40 ఏళ్లు దాటిన వారిలో నీరసం, లేదా బలహీనత ఎక్కువగా ఉంటుంది. కానీ నన్ను నమ్మండి, అది ఎక్కు వగా మీ ఆలోచనల్లోనే ఉంటుంది. క్రమం తప్పకుండా రోజూ రన్నింగ్ చేసి చూడండి. మనసు, శరీరం... రెండూ ఆరోగ్యంగా, ఉత్సాహంగా మారతాయి.

– మిలింద్ సోమన్, మోడల్

చివరి వరకు

నాకు ఎవరైనా ఒక నియమాన్ని పాటించమని చెబితే, ఉద్దేశపూర్వకంగా నేను దానిని ఉల్లంఘిస్తాను. నా కెరీర్ అంతా అలానే నడిచింది. మీరొక దారిని ఎంపిక చేసుకున్నప్పుడు, మధ్యలో ఎక్కడైనా దారి తప్పుతామేమోనని శంకించకండి. చివరి వరకు ముందుకే సాగండి.

– టబూ, నటి

తల్లి ఆదేశం

ప్రజల ఇష్టానికి వ్యతిరేకంగా నేను ఎప్పటికీ పదవిలో ఉండను. నేను అవలంబించే నీతి, నా హృదయం లోపలి దేశభక్తి నన్ను అలా చేయడానికి అనుమతించవు. ఈజిప్టు నాకు తల్లి. తల్లి ఆదేశాన్ని పాటించే కుమారుడిని నేను. దిగి పొమ్మంటే దిగిపోతాను.

– అబ్దేల్ ఫత్తా ఎల్-సిసి, ఈజిప్టు అధ్యక్షుడు

మొదటి అడుగు

ప్రపంచం తెలివైన వారికే కాదు, ధైర్యవంతులకు కూడా ప్రతిఫలం ఇస్తుంది. "నాలాంటి వారు ఎప్పుడైనా ఆ స్థాయికి చేరుకోగలరా?" అని మీరు అనుకోవచ్చు. కానీ, మీకు మొదటి అడుగు వేసే ధైర్యం ఉంటే చాలు... మీకోసం దారులు వాటంతటవే ఏర్పడతాయి.

– వైభవ్ తనేజా, 'టెస్లా' సీఎఫ్‌వో

50 ఏళ్ల శ్రమ ఫలం

సందర్భం

సి. వెంకటేశ్

ఇందిరా గాంధీతో 1975 నాటి తొలి భారత మహిళా క్రికెట్ జట్టు

2025 ఐసీసీ మహిళా ప్రపంచకప్‌తో హర్మన్‌ప్రీత్ జట్టు

అర్ధ శతాబ్దపు స్వప్నం సాకారమై క్రికెట్‌లో మన నారీమణులు సాధించిన ప్రపంచ కప్ విజయం వెనుక వారు ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొన్న పెను సవాళ్ళు, ఛీత్కారాలు ఉన్నాయి. అమ్మాయిల క్రికెట్ నిన్న మొన్నటి దాకా ఆటలో అరటి పండు లాంటిదే. 'పురుషుల క్రికెట్‌లో మీకు ఇష్టమైన ప్లేయర్ ఎవరు?' అని మిథాలీ రాజ్‌ను ఆ మధ్య ఓ జర్నలిస్ట్ అడిగాడు. 'ముందు ఆ పురుష పుంగవులను కలిసి వారికిష్టమైన మహిళా క్రికెటర్ ఎవరో అడిగి తెలుసుకుని రండి' అంటూ ఘాటుగా కౌంటర్ ఇచ్చి పడేశారామె.

చులకన భావం ఒక్కటే మన క్రికెట్ వనితల సమస్య కాదు. మన దేశంలో మహిళల క్రికెట్ చాలా కాలం పాటు ఓ మొక్కుబడి వ్యవహారంగానే ఉంటూ వచ్చింది. నిధుల కొరత, అరకొర సదుపాయాల వల్ల ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ లాంటి దేశాల క్రికెట్ ప్రమాణాలను అందుకోవడం మన అమ్మాయిలకు కష్టంగా ఉండేది. మన దేశంలో మగపిల్లలు క్రీడలపై ఆసక్తి చూపిస్తేనే అది తలిదండ్రులకు నచ్చదు. ఇక ఆడపిల్లల్ని ఆటలకు పంపడం గురించి చెప్పేదేముంది!

బ్యాట్లయినా లేని రోజుల నుంచి...

పురుషులతో పోలిస్తే చాలా ఆలస్యంగా మన మహిళలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. 1976లో మన మహిళా జట్టు మొట్టమొదటి క్రికెట్ టెస్ట్ ఆడింది. కొన్ని సంవత్సరాల తరబడి ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని సందర్భాలు 1980, 1990 దశకాల్లో ఉండేవి. అప్పట్లో నిధుల కొరత వల్ల మన జట్టు ఫంక్షన్ హాళ్ళలో, స్కూలు బిల్డింగుల్లో బస చేసేది. అక్కడ ఎలుకలు, బొద్దింకలతో సహజీవనం చేయాల్సి వచ్చేదని తొలినాళ్ళలో భారత మహిళా జట్టు కెప్టెన్‌గా ఉన్న శాంతా రంగస్వామి చెబుతోంది. టీమ్ మొత్తానికి కలిపి రెండు, మూడు బ్యాట్లు మాత్రం ఉండేవట! మిథాలీ రాజ్ ఆడిన రోజుల్లో కూడా సరైన టాయిలెట్ సదుపాయలు లేక పోవడాన్ని 'శభాష్ మిథు' బయోపిక్‌లో చూపించారు. ఇన్ని ఇబ్బందులున్నా అప్పట్లో శాంతా రంగస్వామితో పాటు, డయానా ఎడుల్జీ, నీతూ డేవిడ్, మిథాలీ, ఝులన్ గోస్వామి లాంటి మెరికల్లాంటి క్రికెటర్లు పుట్టుకొచ్చారు. 2005 ప్రపంచ కప్‌లో మన జట్టు ఫైనల్ దాకా వెళ్ళింది కూడా!

అప్పట్లో రైల్వేస్ వారు మన మహిళా క్రికెటర్లకు ఉద్యోగాలిచ్చి ప్రోత్సహించేవారు. 2006లో మహిళల క్రికెట్‌ను బి.సి.సి.ఐ. పరిధిలోకి తీసుకొచ్చారు. అయితే మన క్రికెట్ బోర్డు వారు ప్రేమ కొద్దీ చేసిన పని మాత్రం కాదది. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐ.సి.సి.) ఆదేశాల మేరకు మహిళల క్రికెట్‌ను బి.సి.సి.ఐ.లో విలీనం చేశారు. ఈ మార్పు తర్వాత పరిస్థితులు కాస్త మెరుగుపడ్డాయి. కనీసం రిజర్వేషన్ ఉన్న రైల్వే కంపార్ట్‌మెంట్లలో ప్రయాణం, కొన్నిసార్లు విమానయానం కూడా సాధ్యపడింది. ఆర్థికంగా కూడా మహిళా క్రికెటర్లు కొంత లాభపడ్డారు.

సీరియస్‌గా తీసుకోవడం మొదలైంది!

హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతీ మంధాన, దీప్తీ శర్మ, షెఫాలీ వర్మ లాంటి కొత్త తరం రంగంలోకి దిగాక అమ్మాయిల క్రికెట్‌కి కొత్త కళ వచ్చింది. ఈ తరం అమ్మాయిలు ఫిట్‌నెస్ మీద ఎక్కువ శ్రద్ధ పెట్టడంతో పాటు, తమ ఆట తీరులో కూడా దూకుడు పెంచారు. 2017 ప్రపంచ కప్ సెమీఫైనల్లో హర్మన్‌ప్రీత్ ఆడిన ఇన్నింగ్స్ భారత మహిళల క్రికెట్‌లో గేమ్ ఛేంజర్. ఆస్ట్రేలియాతో జరిగిన ఆ మ్యాచ్‌లో ఆమె కేవలం 115 బంతుల్లో అజేయంగా 171 పరుగులు చేసింది. హర్మన్ ఆడిన ఆ ఇన్నింగ్స్ మొత్తం క్రికెట్ ప్రపంచం విస్తుపోయేలా చేసింది. అప్పటి ఫైనల్లో కూడా మన జట్టు గెలవాల్సింది గానీ తొమ్మిది పరుగుల తేడాతో కప్ పోగొట్టుకుంది. ఆ ప్రపంచ కప్ తర్వాత మన క్రీడాభిమానులు అమ్మాయిల క్రికెట్‌ను కూడా సీరియస్‌గా తీసుకోవడం మొదలుపెట్టారు. ఫ్యాన్ ఫాలోయింగ్ బాగా పెరిగింది.

2022 నుంచి మహిళా క్రికెటర్లకు పురుషులతో సరిసమానంగా మ్యాచ్ ఫీజ్ ఇవ్వాలని బి.సి.సి.ఐ. నిర్ణయించింది. అలాగే మహిళా ఐపీఎల్ (డబ్ల్యూపీఎల్) కూడా ప్రారంభించడం మరో ముఖ్యమైన పరిణామం. కడప జిల్లాలోని ఓ మారుమూల పల్లెకు చెందిన శ్రీచరణి ఈ డబ్ల్యూపీఎల్ ద్వారానే భారత జట్టులోకి వచ్చింది. శ్రీచరణి లాగానే డబ్ల్యూపీఎల్ వల్ల గ్రామాల నుంచి, దిగువ మధ్య తరగతి కుటుంబాల నుంచి కొత్త క్రికెటర్లు వస్తున్నారు. అమన్ జోత్ కౌర్ తండ్రి ఒక వడ్రంగి. తండ్రి తయారు చేసిచ్చిన బ్యాట్‌తోనే ఆమె క్రికెట్‌లో ఓనమాలు దిద్దుకుంది. షెఫాలీ వర్మ మగవాళ్ల హెయిర్ కట్‌తో కనిపిస్తుంది. అందుకు కారణం ఆమె చిన్నప్పుడు మగపిల్లాడిగా నటిస్తూ మగవాళ్లతో కలిసి ఆడేది. గ్రామీణ వాతావరణం నుంచి వచ్చిన ఈ కొత్త తరం అమ్మాయిలు కసిగా, నిర్భయంగా ఆడుతున్నారు. మంచి ఫలితాలు తెస్తున్నారు.

మగవాళ్లతో పోటీ!

2022 కామన్వెల్త్ క్రీడల్లో మన అమ్మాయిలు క్రికెట్‌లో రజత పతకం గెలుచుకున్నారు. 2023 ఆసియా క్రీడల్లో మన దేశానికి క్రికెట్‌లో మొట్టమొదటి స్వర్ణ పతకం మన మహిళా జట్టే అందించింది. ఇప్పుడు ప్రపంచ కప్‌లో జయకేతనం ఎగరవేశారు. 1983 విజయం పురుషుల జట్టును అమాంతంగా ఎలా సూపర్ స్టార్స్‌ను చేసిందో, ఈ గెలుపు మహిళల క్రికెట్‌లో కూడా ఒక సువర్ణాధ్యాయానికి తెర లేపనుంది అనడంలో సందేహం లేదు.

2017లో హర్మన్ ఆడిన ఇన్నింగ్స్ లాగానే మొన్నటి సెమీ ఫైనల్లో జెమీమా రోడ్రిగ్స్ సెంచరీ కూడా భావి తరాలకు స్ఫూర్తిగా నిలిచిపోతుంది. ఇకపై సూపర్ స్టార్‌డమ్ కేవలం మగ క్రికెటర్లకే పరిమితం కాకపోవచ్చు. వారు అమ్మాయిలతో పోటీ పడాల్సి రావచ్చు. వై షుడ్ బాయ్స్ హ్యావ్ ఆల్ ద ఫన్!

> పురుషులతో పోలిస్తే చాలా ఆలస్యంగా మన మహిళలు అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టారు. 1976లో మొట్టమొదటి క్రికెట్ టెస్ట్ ఆడారు. సంవత్సరాల తరబడి ఒక్క అంతర్జాతీయ మ్యాచ్ కూడా ఆడని సందర్భాలు 1980, 1990 దశకాల్లో ఉండేవి.

వ్యాసకర్త జర్నలిస్ట్, స్పోర్ట్స్ కామెంటేటర్

ప్రాణాలు పోతున్నా పాఠాలు నేర్వరా?

మరోసారి తెలుగు నేలపై గుడిలో జరిగిన తొక్కిసలాటలో భక్తుల ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. శనివారం నాడు శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో కార్తిక ఏకాదశి సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. తొక్కిసలాటలో రైలింగ్ విరిగిపోయి భక్తులు ఒకరి మీద ఒకరు పడి అక్కడికక్కడే 9 మంది మరణించారు. తీవ్రంగా గాయాల పాలైన భక్తులు మరికొందరు ఉన్నారు యథావిధిగా పాలకులు జరిగిన దుర్ఘటనకు దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. ఎక్స్‌గ్రేషియా కూడా ప్రకటించారు.

ఆలయాల వద్ద పర్వదినాలలో భక్తులు ఎంతమంది వస్తారో అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోకపోవడం ఆలయ నిర్వాహకుల వైఫల్యమే. అంబులెన్సులు కూడా అందుబాటులో లేకపోవడం ఆందోళనకరమైన విషయం. అది ప్రైవేట్ ఆలయమనీ, నిర్వాహకులు భక్తులకు భద్రతా విషయంలో సరియైన చర్యలు తీసుకోలేదనీ స్వయానా ముఖ్యమంత్రి ఆరోపించడం గమనార్హం. సహజంగా ప్రైవేటైజేషన్ పాలసీని మనసా వాచా కర్మణా ఆహ్వానించి సమర్థించే మనిషి ఆలయం విషయంలో అది ప్రైవేటు వ్యక్తి నడిపిస్తున్నాడనీ, దానిలో భద్రతా చర్యలు కొరవడ్డాయనీ, అధికారులకు సరైన సమాచారం లేదనీ ఆరోపించడం వింతగా ఉంది. దేవుడి విషయంలో భక్తులకు అది ప్రైవేట్ ఆలయమా, లేక టీటీడీ నిర్వహిస్తున్న ఆలయమా అనే విచక్షణ ఉండదు. వాళ్లకు దేవుడు, భక్తి ప్రధానం కానీ ఆలయ నిర్వాహకులు కాదు.

ఈ సంవత్సరం ఏప్రిల్ 30వ తేదీన సింహాచలంలో కొలువై ఉన్న శ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కూడా వర్షాలకు తడిసి ఉన్న గోడ కూలి ఏడుగురు భక్తులు దుర్మరణం పాలయ్యారు. అక్కడ కూడా సరైన భద్రతా ఏర్పాట్లు లేవనేది సుస్పష్టం.

ఈ సంవత్సరం జనవరిలో తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టికెట్లు కొనుగోలుకై జరిగిన తోపులాటలో ఆరుగురు తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకొన్నారు. మరి తిరుపతిలో కొన్ని వేలమంది రక్షక భటులు భద్రతా పర్యవేక్షణ చేస్తుంటారు. భక్తుల క్యూలను ఎప్పటికప్పుడు నియంత్రిస్తుంటారు. అయినా భక్తుల తోపులాటలు తొక్కిస లాటల ముందు రక్షకభటుల పనితనం తెల్లబోయింది.

కాశీబుగ్గ ఆలయం ప్రైవేటు వ్యక్తులది కావచ్చు. మరి సింహాచలం, తిరుపతి దేవస్థానాలు ప్రభుత్వమే నిర్వహిస్తున్నది కదా! మరి అక్కడ ఎవరిని నిందించాలి? పోయిన ప్రాణాలు తిరిగిరావు. దిగ్భ్రాంతి, ఎక్స్‌గ్రేషియా, సంతాపం అన్ని యథా ప్రకారమే జరిగాయి. కానీ ఎవరు పాఠాలు నేర్చుకుంటున్నట్లు కనపడటం లేదు. అసమర్థతను కప్పిపుచ్చుకోవడానికి సమస్యను పక్కదారి పట్టించే ప్రయత్నాలు కూడా మనం చూశాం. అధికారులు కూడా తాము చేయాల్సిందంతా చేశామని చేతులు ఎత్తేస్తే జరిగే ఘోర ప్రమాదాలు ఇలాగే ఉంటాయి. ఇవి ప్రకృతి విపత్తులు కావు, మానవ తప్పిదాలు మాత్రమే అని గమనించాలి.

– శ్రీశ్రీ కుమార్ । కవి–రచయిత

భవిష్యత్తుకు బంగారు బాట

ఇన్ బాక్స్

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అంతరిక్ష ప్రయోగాల పరంపరలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో ముందుకు దూసుకెళ్తోంది. తాజాగా ఇస్రో ఒక ప్రతిష్ఠాత్మక బాహుబలి రాకెట్ ప్రయోగాన్ని విజయవంతం చేసింది. సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ (షార్) నుండి ఎల్వీఎం3-ఎం5 అనే బాహుబలిగా పేరుబడ్డ రాకెట్ ద్వారా 4,400 కేజీల జీశాట్-7ఆర్ (సీఎంఎస్-03) అనే ఉపగ్రహాన్ని ప్రయోగించింది. ఇది ముఖ్యంగా భారత నౌకాదళ అవసరాలను దృష్టిలో పెట్టుకొని చేసిన ప్రయోగం. ఈ ఉపగ్రహాన్ని భూమి నుంచి 36,000 కిలోమీటర్ల ఎత్తున ఉన్న జియో సింక్రనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి నవంబర్ 2న విజయవంతంగా ప్రవేశపెట్టారు ఇస్రో శాస్త్రవేత్తలు. షార్ నుండి ఇంత బరువైన ఉపగ్రహాన్ని పంపడం ఇదే మొదటిసారి కావడం విశేషం.

సీఎంఎస్-03 కమ్యూనికేషన్ ఉపగ్రహం పది సంవత్సరాల పాటు భూమి చుట్టూ కక్ష్యలో పరిభ్రమిస్తూ సేవలు అందిస్తుంది. ఇంటర్నెట్ సౌకర్యాల కోసం ఇస్రో 2013లో ఫ్రెంచ్ గయానా నుంచి ప్రయోగించిన 'జీశాట్ 7' ఉపగ్రహ కాల పరిమితి ముగియడంతో శాస్త్రవేత్తలు సరికొత్త టెక్నాలజీతో పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో సీఎంఎస్-03ని తయారు చేసి పంపారు.

మల్టీ-బ్యాండ్ కమ్యూనికేషన్ శాటిలైట్ సీఎంఎస్-03 భారత ప్రధాన భూభాగంతో సహా విస్తారమైన సముద్ర ప్రాంతానికి సేవలను అందిస్తుంది. ఈ ఉపగ్రహం 'సీ', 'ఎక్స్‌టెండెడ్ సీ, 'క్యూ' బ్యాండ్లలో వాయిస్, డేటా, వీడియోల కోసం ట్రాన్స్‌పాండర్ సౌకర్యాలను అందిస్తుంది. ఈ శాటిలైట్ కీలకమైన సముద్ర ప్రాంతంలో భారత నౌకాదళ కమ్యూనికేషన్ సామర్థ్యాలను గణనీయంగా పెంచడంలో ఎంతో సహాయ పడుతుంది.

'ఆత్మనిర్భర భారత్'కు దోహదం చేస్తూ 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమంలో భాగంగా స్వదేశీ పరిజ్ఞానంతో ఇక్కడే తయారు చేసి ప్రయోగిస్తున్న ఇటువంటి ఉపగ్రహాలు భారత కీర్తి కిరీటంలో కలికితురాళ్లుగా నిలిచిపోతాయి. ప్రస్తుత ఉపగ్రహ ప్రయోగ విజయం... విక్రమ్ సారాభాయ్ దూరదృష్టికీ, అబ్దుల్ కలాం స్ఫూర్తికీ, సతీష్ ధావన్ నిబద్ధతకూ, ఇస్రో శాస్త్రవేత్తల కఠోర శ్రమకూ ప్రతీక. ఇస్రో కేవలం రాకెట్లు ప్రయోగించడమే కాదు, భారత భవిష్యత్తును అంతరిక్షంలో సువర్ణాక్షరాలతో లిఖిస్తోంది.

– వి. సుధాకర్

మన 'పెన్షన్ వ్యవస్థ' అధ్వాన్నం

డేటా పాయింట్

అసంఘటిత రంగ కార్మికులకు పెన్షన్ సదుపాయం లేకపోవడం, తక్కువ ఆదాయాలు ఉన్న వృద్ధులకు కనీస హామీ మొత్తం లేకపోవడం వంటి కారణాల వల్ల మనదేశ పెన్షన్ వ్యవస్థ ప్రపంచంలోని 52 దేశాలతో పోలిస్తే అధ్వాన్నంగా ఉంది. సగటు స్కోరు 64.5 కాగా, మన దేశం 43.8 స్కోరుతో అట్టడుగున నిలిచింది.

అట్టడుగు 10 దేశాలు
దేశాల వారీగా స్కోరు

దేశం	స్కోరు
దక్షిణ కొరియా	53.9
వియత్నాం	53.7
తైవాన్	51.8
ఇండోనేషియా	51
దక్షిణాఫ్రికా	51
థాయ్‌లాండ్	50.6
టర్కీ	48.2
ఫిలిప్పీన్స్	47.1
అర్జెంటీనా	45.9
ఇండియా	43.8

ఆధారం: సీఎఫ్‌ఏ ఇన్‌స్టిట్యూట్ రిసెర్చ్, పాలసీ సెంటర్

సాటి లేని మాసం



స్కాందపురాణంలో కార్తికమాస మహిమ ఈ విధంగా వర్ణితమయ్యింది: 'న కార్తికే సమో మాసం, న కృతేన సమం యుగం, న వేద సదృశం శాస్త్రం, న తీర్థం గంగాయ సమం.' యుగాలలో కృతయుగానికీ, శాస్త్రాలలో వేదాలకూ, తీర్థాలలో గంగకూ సమానమైనవి లేవు. అలాగే మాసాలలో కార్తికమాసానికీ సమానమైన మాసం లేదని ఈ వాక్యం స్పష్టం చేస్తుంది. ఈ మాసంలో వచ్చే కార్తిక పౌర్ణమి అత్యంత విశిష్టతను సంతరించుకుంది. శివ-విష్ణువులిద్దరికీ ఎంతో ప్రీతికరమైన ఈ పౌర్ణమిని శరత్ పూర్ణిమ, త్రిపుర పూర్ణిమ వంటి పేర్లతో పిలుస్తారు. కార్తికేయుడు జన్మించిన కృత్తికా నక్షత్రంలోనే ఈ పౌర్ణమి వస్తుంది. వేదాలను అపహరించి సముద్రంలో దాచిన సోమకాసురుణ్ణి సంహరించడానికి శ్రీహరి మత్స్యావతారం ధరించింది ఈ రోజే.

ఉసిరిక చెట్టు కింద శ్రీహరి దామోదర స్వరూపాన్ని ప్రతిష్ఠించి ఉసిరికాయలతో పూజించడం కార్తిక మాసపు ప్రత్యేకత. కార్తికమాసం భక్తి, జ్ఞానం, ధ్యానం సమన్వయమైన మాసం. పౌర్ణమి చంద్రుడు కృత్తికా నక్షత్రంలో ఉన్నప్పుడు వచ్చే ఈ మాసానికి అధిదేవత అగ్ని. అందుచేత ఇది యజ్ఞ సంబంధమైన పవిత్ర మాసం. కార్తిక మాసంలోని సోమవారాలు, ఏకాదశి, పౌర్ణమి తిథుల్లో ఉసిరి చెట్టు కింద దీపాలు వెలిగిస్తారు. ఉసిరి చెట్లు ఉన్న వనంలో బంధు మిత్రులతో కలిసి వనభోజనం చేయడం మరొక ప్రత్యేకత. కార్తికమాసంలోని ఆచారాలు కేవలం ఆధ్యాత్మిక ప్రయోజనాలనే కాకుండా ఆరోగ్యపరమైన ప్రయోజనాలనూ అందిస్తాయి. ఈ కాలంలో జఠరాగ్ని మందగిస్తుందనే శాస్త్రపరమైన సత్యాన్ని గ్రహించి, ఉపవాసం ద్వారా శరీర శుద్ధి సాధించడం పద్ధతి. ఈ విధంగా, కార్తిక మాసం కేవలం పూజల, వ్రతాల మాసం మాత్రమే కాదు– భక్తి, జ్ఞానం, ఆరోగ్యం, సమాజ సమతా, ప్రకృతి పట్ల కృతజ్ఞతా భావాలను పునరుద్ధరించే దివ్య మాసం!

– వాడవల్లి శ్రీధర్

క్లుప్తంగా...

ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా బొజ్జిరెడ్డి

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ ఎస్టీ కమిషన్ చైర్మన్‌గా సోల్లా బొజ్జిరెడ్డి (రంపచోడవరం) నియమితులయ్యారు. ఎస్టీ కమిషన్ చైర్మన్, ఐదుగురు సభ్యులను నియమిస్తూ గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. సభ్యులుగా గొర్లె సునీత (రంపచోడవరం), కడ్రక మల్లేశ్వరరావు (కురుపాం), కాకి లక్ష్మి (పోలవరం), సాయిరాం కిల్లో (అరకు వ్యాలీ), పి.వెంకటప్ప(గుంతకల్లు)లను నియమించారు. వీరు రెండేళ్లపాటు పదవిలో కొనసాగుతారు.

చెవిరెడ్డికి ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు

వైద్యపరీక్షల అనంతరం ఎయిమ్స్ వైద్యశాల నుంచి బయటకు వస్తున్న చెవిరెడ్డి

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్), మంగళగిరి టౌన్: మద్యం అక్రమ కేసులో జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కరరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు వెన్నులో నొప్పి రావడంతో వైద్య పరీక్షల నిమిత్తం సోమవారం అధికారులు మంగళగిరిలోని ఎయిమ్స్‌కు తరలించారు. శనివారం విజయవాడలోని జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించిన వైద్యులు ఆయనను ఎయిమ్స్‌కు తీసుకెళ్లాలని సూచించారు. దీంతో సోమవారం ఎయిమ్స్‌కి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు పరీక్షలు చేశారు. మంగళవారం మరోసారి చెవిరెడ్డికి ఎయిమ్స్‌లో వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

ఏపీ ఆర్యవైశ్య అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్యవైశ్య ఫెడరేషన్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో నూతన కమిటీ ఎంపికైంది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు అంతర్జాతీయ ఆర్యవైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాసగుప్తా ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన వారికి నియామక పత్రాలను అందజేశారు. ఆంధ్రప్రదేశ్ ఐవీఎఫ్ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, కార్యదర్శిగా రామ్మోహనరావు, కోశాధికారిగా సుబ్బారాయలు, యువజన సంఘం అధ్యక్షుడిగా అభినయ్, యువజన విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా శివకుమార్, మహిళా విభాగం అధ్యక్షురాలిగా నాగసుప్రజ బాధ్యతలు చేపట్టారు.

వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య

లావణ్య (ఫైల్)

పెద్దపంజాణి/పలమనేరు: చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గంలోని పెద్దపంజాణి మండలం చల్లావారిపల్లికి చెందిన చెంగల్రాయప్ప కుమార్తె లావణ్య(17) గ్రామంలోని కొండ వద్ద ఆదివారం ఉదయం చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బాలిక పలమనేరు పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. రోజూ కళాశాలకు చెందిన బస్సులోనే ఇంటికి వచ్చి వెళుతుండేది. ఈ నేపథ్యంలో ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన గ్రామస్తులు తల్లిదండ్రులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. పెద్దపంజాణి పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి మృతదేహాన్ని పలమనేరు ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి వద్ద బాలిక కుటుంబీకులు, గ్రామస్తులు సోమవారం నిరసనకు దిగారు. ఆత్మహత్యకు మారప్పల్లికి చెందిన పలమేరులోని ఓ ప్రైవేటు కళాశాలలో ఎంసీఏ చదువుతున్న హేమరాజ్ కారణమని ఆరోపించారు. అతనిపై పోక్సో కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. పలమనేరు, గంగవరం సీఐలు మురళీమోహన్, పరశురాముడు బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు హేమరాజ్ కారణంగానే బాలిక ఆత్మహత్య చేసుకుందని విచారణలో తేలితే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

జోగి రమేష్ కుటుంబీకులపై మరో కేసు

లబ్బీపేట (విజయవాడ తూర్పు): మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్‌పై కూటమి ప్రభుత్వం కక్షసాధింపు చర్యలను ఆపలేదు. నకిలీ మద్యం కేసులో ఏ మాత్రం సంబంధం లేదని, సత్యశోధన పరీక్షకైనా సిద్ధమని జోగి రమేష్ పదేపదే చెప్పినా.. అక్రమంగా కేసు నమోదు చేసి ఆదివారం బలవంతంగా అరెస్టు చేశారు. అంతటితో కూటమి ప్రభుత్వ వేధింపులు ఆగలేదు. సిట్ కార్యాలయం నుంచి కోర్టులో హాజరుపరిచే ముందు వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తీసుకెళ్లగా.. అక్కడ కుటుంబ సభ్యులు ఆయనను కలిసేందుకు వెళ్లారు. ఆ సమయంలో పోలీసు విధులకు ఆటంకం కలిగించారంటూ జోగి రమేష్ కుటుంబ సభ్యులపై మరో అక్రమ కేసును నమోదు చేశారు. గుణదల హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు జోగి రమేష్ భార్య శకుంతల, కుమారులు రాజీవ్, రోహిత్‌పై కేసు నమోదు చేశారు. ఆస్పత్రి బయట జోగి రమేష్‌ను చూసేందుకు కార్యకర్తలు తరలిరాగా వారిని పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీనిని సాకుగా తీసుకుని మరో అక్రమ కేసు నమోదు చేశారు.

బాబు పాలనలో ఆత్మహత్యలే శరణ్యమా?

సమస్యలు పరిష్కారం కాకపోవడం, కూటమి నేతల వేధింపులు తాళలేక సోమవారం రాష్ట్రంలోని కలెక్టర్ కార్యాలయాల వద్ద పలువురు ఆత్మహత్యాయత్నం చేశారు. భూ వివాదానికి సంబంధించిన సమస్యపై ఎన్ని అర్జీలు ఇచ్చినా పరిష్కారం కావడం లేదని బాపట్ల జిల్లాకు చెందిన వ్యక్తి, ఇంటి స్థలానికి సంబంధించి కూటమి నేతల వేధింపులు భరించలేక తిరుపతి జిల్లాకు చెందిన ఇద్దరు మహిళలు, అధికారుల కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరిగినా వితంతు పింఛను రావడంలేదని కృష్ణా జిల్లాకు చెందిన మహిళ ఆత్మహత్యాయత్నం చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా పలు కలెక్టరేట్ల వద్ద ఆత్మహత్యాయత్నాలు

కూటమి దుర్మార్గ పాలనలో బతుకీడ్చలేమంటూ బాధితుల ఆవేదన

ఏ సమస్యలూ పరిష్కారమవట్లేదని మండిపాటు

బాపట్ల/తిరుపతి అర్బన్/ మచిలీపట్నం అర్బన్

వితంతు పింఛను రావట్లేదంటూ..

ఆత్మహత్యాయత్నం చేస్తున్న తోట కృష్ణవేణి

కృష్ణాజిల్లా కలెక్టరేట్‌లో సోమవారం 'మీకోసం'లో ఉద్రిక్తత చోటుచేసుకుంది. యనమలకుదురు డొంక రోడ్డు ప్రాంతానికి చెందిన తోట కృష్ణవేణి ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసింది. సమయానికి పోలీసులు అప్రమత్తమై అడ్డుకోవడంతో ప్రమాదం తప్పింది. కృష్ణవేణి తన కుమార్తె లక్ష్మీప్రసన్నతో కలిసి సమావేశానికి హాజరై సీఐ శీను వద్ద తమ సమస్యను వివరిస్తూనే ఒక్కసారిగా పెట్రోల్ సీసా తీసి ఒంటిపై పోసుకుంది. వెంటనే అధికారులు, పోలీసులు అడ్డుకున్నారు. కలెక్టర్ డీకే బాలాజీ ఆమెను తన వద్దకు పిలిపించి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కృష్ణవేణి కుమార్తె లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ.. తన తల్లికి వితంతు పింఛను రాకపోవడం, రేషన్ కార్డు లేకపోవడం, విద్యుత్ బిల్లు పేరు మార్పు సాధ్యం కావట్లేదని ఆవేదన వ్యక్తం చేసింది. ఈ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చింది.

టీడీపీ నేతల వేధింపులతో..

కూటమి ప్రభుత్వంలో టీడీపీ నేతల వేధింపులు పరాకాష్ఠకు చేరుతున్నాయి. ఇంటి స్థలాల విషయంలో కోర్టు తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చినప్పటికీ టీడీపీ నాయకులు తరచూ తమ ఇంటికి పోలీసులను పంపి వేధిస్తున్నారని తిరుపతి కలెక్టరేట్ వద్ద సోమవారం ఇద్దరు మహిళలు కుటుంబ సభ్యులతో కలిసి పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాధితులు వెంకటసుబ్బమ్మ, లక్ష్మీదేవి మీడియాకు తమ సమస్యను తెలిపారు. తిరుపతి నగరం సంజయ గాంధీ కాలనీలో తమ ఇద్దరికి ఇంటి స్థలాలు ఉన్నాయని చెప్పారు. రేకులను ఏర్పాటు చేసుకుని 20ఏళ్లకు పైగా జీవనం సాగిస్తున్నామన్నారు. తహసీల్దార్ తమకు ల్యాండ్ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ ఇచ్చారని పేర్కొన్నారు. 20ఏళ్లకు పైగా మున్సిపాలిటీకి ఇంటి పన్ను చెల్లిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో తిరుపతి నగరంలో 18 రోడ్లను విస్తరించారని, అందులో తమ ఇళ్ల సమీపంలోనూ కొత్త రోడ్లు ఏర్పాటు చేశారన్నారు. దీంతో అక్కడ ఇంటి స్థలాల ధరలు అత్యధికంగా పెరిగినట్లు వెల్లడించారు. అనంతరం తాము రేకుల ఇళ్లను తొలగించి చిన్నపాటి భవనాన్ని నిర్మించుకుంటున్నామని, ఈ క్రమంలో టీడీపీకి చెందిన రజనీకాంత్ అనే నాయకుడు తమ అనుచరులను పంపించి ఇంటి నిర్మాణాలను అడ్డుకుంటున్నారని ఆవేదన చెందారు. కోర్టును ఆశ్రయిస్తే తమకు అనుకూలంగా తీర్పు వచ్చిందని, అయినప్పటికీ టీడీపీ నేత అధికారాన్ని అడ్డుపెట్టుకుని పదేపదే తమ ఇంటికి పోలీసులను పంపుతున్నారని వాపోయారు. న్యాయం కోసం అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా టీడీపీ నేతకే వత్తాసు పలుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చేసేదేమీ లేక సోమవారం కలెక్టరేట్ వద్ద కుటుంబమంతా ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు. పోలీసులు అడ్డుకుని కలెక్టర్ వద్దకు తీసుకెళ్లారని, విచారణ చేసి న్యాయం చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.

కలెక్టరేట్ వద్ద ఒంటిపై పెట్రోల్ పోసుకుంటున్న బాధిత మహిళలు

పురుగు మందు తాగి..

భూ వివాదానికి సంబంధించి ఎన్ని అర్జీలు ఇచ్చినా సమస్య పరిష్కారం కావడం లేదని బాపట్ల జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఓ వ్యక్తి పురుగుమందు తాగి సోమవారం ఆత్మహత్యాయత్నం చేశాడు. అధికారులు అప్రమత్తమై అతడిని బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. చిన్నగంజాం మండలం మున్నంవారిపాలేనికి చెందిన బాధితుడు మార్పు బెన్ను కథనం మేరకు..'1981లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన 22 కుటుంబాలు, సర్వే నంబర్ 1158 లో ప్రభుత్వం మంజూరు చేసిన 56 ఎకరాలను సాగు చేసుకుంటున్నాయి. ఏడేళ్ల క్రితం మా భూమిని మన్నె సునీల్ చౌదరికి లీజుకు ఇచ్చాం. అతడు లీజు సక్రమంగా చెల్లించకపోగా ఆ భూమిలో చేపల చెరువులు వేసి అతడి భార్య రాధిక పేరుతో సర్వే నంబర్ 1159తో తప్పుడు డాక్యుమెంట్ సృష్టించి చేపల చెరువులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేయించుకొని సర్వే నంబర్ 1158 భూమికి సంబంధించిన చెరువులను సాగు చేసుకుంటున్నాడు. మా భూమిని మాకు అప్పగించాలని గతనెల 13న గ్రీవెన్స్ సెల్‌లో ఫిర్యాదు చేశాం. ఆ ఫిర్యాదు విద్యుత్ శాఖ ఏడీ వద్దకు చేరింది. అక్కడి నుంచి చిన్న గంజాం విద్యుత్ ఏఈకి వచ్చింది. ఈ సమస్య నా పరిధిలోనిది కాదని ఏఈ సమాధానమిచ్చారు. ఒకసారి విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ బిగించాక దాన్ని రద్దు చేయలేమని ఏఈ చెబుతున్నారు. మొదట్లో టీడీపీ నేత శ్రీను మా పొలాలను లీజుకు తీసుకున్నాడు. అతని నుంచి సునీల్ తీసుకొని తప్పుడు డాక్యుమెంట్లు సృష్టించి మా పొలాలకు లీజులు చెల్లించడం లేదు. మా పొలాలను స్వాధీనం చేయకపోవడంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాను. న్యాయం జరిగే వరకూ పోరాటం కొనసాగిస్తాను' అని స్పష్టం చేశాడు.

కలెక్టరేట్ వద్ద పురుగు మందు తాగి పడిపోయిన బెన్ను

ఎమ్మెల్యేకు మామూళ్ల అమౌంట్ సెట్ చేశాం

బాటిల్‌పై రూ.10 ఎక్కువ అమ్మడంపై మాట్లాడతాం

- ఒక్కో షాప్‌నకు రూ.1.40 లక్షలు తీసుకుంటున్నాం
- ఎమ్మెల్యే దగ్గర ఒప్పందం చేద్దాం ... డబ్బు చేర్చండి
- రాజమహేంద్రవరం టీడీపీ నేత, ఎమ్మెల్యే అనుచరుడు కిలపర్తి శ్రీనివాస్ ఆడియో బట్టబయలు
- మద్యం షాపు యజమానితో మామూళ్ల బేరసారాలతో అడ్డంగా బుక్

సాక్షి టాస్క్‌ఫోర్స్: లిక్కర్ సిండికేట్‌లో టీడీపీ నేతల ప్రమేయం మరోసారి బట్టబయలైంది..! తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం లిక్కర్ సిండికేట్‌లో మామూళ్ల వసూళ్లకు సంబంధించి అధికార పార్టీకి చెందిన మరో నేత అడ్డంగా బుక్కయ్యారు. రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు ప్రధాన అనుచరుడు కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఒక్కో మద్యం షాప్‌నకు రూ.1.40 లక్షల చొప్పున వసూలు చేయాలంటూ షాప్ యజమానితో ఆయన మాట్లాడడం సంచలనంగా మారింది. అందులోని వివరాల ప్రకారం, 'నేను (కిలపర్తి శ్రీనివాస్), మురళి, బాలు, రాంబాబు అందరం కూర్చుని మాట్లాడుకున్నాం. ఎమ్మెల్యేకు (మామూళ్ల) అమౌంట్ సెట్ చేశాం. బాటిల్‌పై అదనంగా రూ.10కి అమ్ముకునే విషయం బాలు ఎమ్మెల్యేతో మాట్లాడి సెట్ చేస్తాడు. షాప్‌నకు రూ.1.40 లక్షలు వసూలు చేస్తున్నాం. చాలామంది ఇచ్చేశారు'. ('బాగా పెరిగిందండీ..' అని షాప్ ఓనర్ అన్నారు). డిపార్ట్‌మెంట్‌కు ఏం ఇవ్వాలి అన్నది లెక్కలు ఉంటాయి. రూ.100 స్టాంప్ పేపర్‌పై రాసుకుని, 20 మందితో మాట్లాడి ఎమ్మెల్యే దగ్గర పెట్టి చేద్దాం. మీరు మాత్రం రేపు 11 గంటలకు డబ్బు చేర్చుతారా..?' అని పేర్కొన్నారు. కాగా, ఆ గొంతు తనది కాదని, ఏఐ ద్వారా సృష్టించారని కిలపర్తి శ్రీనివాస్ మాత్రం ప్రకటన విడుదల చేశారు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

ఇప్పటికే మజ్జి రాంబాబు ఆడియో వైరల్

కొద్ది రోజుల క్రితం ఓ మద్యం షాపు యజమానితో ఎక్సైజ్ శాఖకు ఎంత ఇవ్వాలి? మద్యం ధర ఎంత పెంచి అమ్మాలి? అనే విషయమై రాజమహేంద్రవరం టీడీపీ నేత మజ్జి రాంబాబు ఆడియో బహిర్గతమైంది. ఇది జరిగి నెలలు గడవకముందే ఎమ్మెల ప్రధాన అనుచరుడి ఆడియో బయటకు రావడం గమనార్హం. బండారం పదేపదే బయటపడుతున్నా ఏమాత్రం సిగ్గు లేకుండా మద్యం దందా కొనసాగిస్తున్నారని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వస్తున్నాయి.

ఎమ్మెల్యేకు మామూళ్లపై టీడీపీ నేత కిలపర్తి శ్రీనివాస్ మాట్లాడిన ఆడియో కోసం క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి

టీడీపీ మద్యం దందా మరోసారి బట్టబయలు

- ఆడియో టేపుతో దొరికిన రాజమండ్రి సిటీ టీడీపీ ఎమ్మెల్యేకు అత్యంత సన్నిహితుడు
- షాపునకు రూ.1.40 లక్షలు ఎమ్మెల్యేకివ్వాలని ఆదేశం
- టీడీపీ నేతలు సిగ్గు లేకుండా మద్యం దందా సాగిస్తున్నారు
- వీటి నుంచి ప్రజల దృష్టి మళ్లించడానికే వైఎస్సార్‌సీపీ నేత జోగి రమేష్ అరెస్టు
- అడ్డంగా దొరికిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుని ఎమ్మెల్యే పదవి నుంచి తప్పించాలి
- వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్

రాజమహేంద్రవరం సిటీ: రాజమహేంద్రవరం సిటీ టీడీపీ ఎమ్మెల్యే అనుచరుడి ఆడియో టేపుతో రాష్ట్రంలో టీడీపీ నేతల మద్యం దందా మరోసారి బట్టబయలైందని రాజమండ్రి మాజీ ఎంపీ, వైఎస్సార్‌సీపీ జాతీయ అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ చెప్పారు. టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు అనుచరుడు మద్యం సిండికేట్ వ్యవహారంలో ఆడియోతో రెడ్ హ్యాండెడ్‌గా దొరికాడని తెలిపారు. భరత్‌రామ్ సోమవారం ఇక్కడ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఒక్కో షాపునకు రూ.1.40 లక్షల చొప్పున ఎమ్మెల్యేకి మామూలివ్వాలంటూ టీడీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్ కిలపర్తి శ్రీనివాస్ ఫోనులో మాట్లాడిన సంభాషణ బయటకు వచ్చేసిందన్నారు. కిలపర్తి శ్రీనివాస్ టీడీపీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు అత్యంత సన్నిహితుడని తెలిపారు. టీడీపీ నేతల మద్యం దందాకు సంబంధించి బయటకు వచ్చిన రెండో ఆడియో ఇది అని తెలిపారు. ఎమ్మెల్యేకు మామూళ్ల అమౌంట్ సెట్ చేసినట్లు ఆ ఆడియోలో స్పష్టంగా చెప్పారని అన్నారు. కొద్ది రోజుల క్రితం రాజమండ్రికే చెందిన మరో టీడీపీ నేత మజ్జి రాంబాబు ఎవరికెంత ముట్టజెప్పాలో మద్యం షాపుల యజమానులకు చెప్పిన ఆడియో బయటకు వచ్చిందన్నారు. ఇలా టీడీపీ ప్రజాప్రతినిధులు అనుచరుల ద్వారా ఏమాత్రం సిగ్గు లేకుండా, విచ్చలవిడిగా మద్యం దందా సాగిస్తున్నారని తెలిపారు. కిలపర్తి శ్రీను ఆడియో ఏఐ సృష్టి అంటూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై నెపం నెట్టేస్తున్నారని, కూటమి నేతల మద్యం దందా ప్రజలందరికీ తెలిసిందేనని, వీటిని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, వారు ఎంత తప్పించుకోవాలని ప్రయత్నించినా కుదరదని స్పష్టం చేశారు. టీడీపీ నేతలే మద్యం దందా నడుపుతున్నారని. నకిలీ మద్యం తయారు చేస్తున్నారని స్పష్టం చేశారు. మద్యం వ్యవహారంలో అనుచరులతో నేరుగా దొరికినా సిటీ ఎమ్మెల్యేను ప్రభుత్వం ఎందుకు ఎమ్మెల్యే పదవి నుంచి తప్పించదని ప్రశ్నించారు. చంద్రబాబుకు, లోకేశ్‌కు చిత్తశుద్ధి ఉంటే వాసును పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని భరత్‌రామ్ డిమాండ్ చేశారు.

భక్తులకు రక్షణ కల్పించలేని ప్రభుత్వం వెంటనే దిగిపోవాలి

రాష్ట్రంలో భక్తులకు రక్షణ కల్పించలేని కూటమి ప్రభుత్వం తక్షణమే దిగిపోవాలని భరత్‌రామ్ డిమాండ్ చేశారు. ఆలయాల్లో భక్తులు మృత్యువాత పడుతున్నా రక్షణ కల్పించలేని ప్రభుత్వం దేనికుందో అర్థం కావడం లేదని మండిపడ్డారు. శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గ ఆలయంలో 9 మంది భక్తుల మరణానికి ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి, సింహాచలం చందనోత్సవం నాడు కూడా భక్తులు చనిపోయారని, ఈ ఘటనలన్నింటికీ చంద్రబాబు కూటమి ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అన్నారు. గత గోదావరి పుష్కరాల్లో రాజమహేంద్రవరంలో 29 మంది చనిపోవడానికి కూడా చంద్రబాబే కారణమని చెప్పారు. ఆయన ప్రచార పిచ్చికి 29 మందిని బలి తీసుకున్నారని తెలిపారు. కాశీబుగ్గ ఆలయ నిర్మాణదారుపై కేసు పెట్టారని, గతంలో తిరుపతిలో జరిగిన దుర్ఘటనలో టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుపై ఎందుకు కేసు పెట్టలేదని నిలదీశారు. సింహాచలం ఘటనలో ఆ క్షేత్ర వంశపారంపర్య ధర్మకర్త అశోక్ గజపతిరాజుపై ఎందుకు కేసు పెట్టలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనల్లో ప్రభుత్వ నిర్లక్ష్యం, నిజస్వరూపం ప్రజలకు తెలిసిపోతుందనే ఉద్దేశంతో, వారి దృష్టి మళ్లించేందుకే వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి జోగి రమేష్‌ను కూటమి పెద్దలు అరెస్టు చేశారన్నారు. ఈ వ్యవహారానికి సంబంధించి అసలు ప్రభుత్వం వద్ద ఉన్న సాక్ష్యమేమిటో చెప్పాలని డిమాండ్ చేశారు.

ములకలచెరువు నకిలీ మద్యం కేసు...

పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు?

ములకలచెరువు: రాష్ట్రంలో సంచలనం రేపిన నకిలీ మద్యం కేసుకు సంబంధించి ఎక్సైజ్ పోలీసులు ముగ్గురిని అదుపులోకి తీసుకొని రహస్యంగా విచారణ చేపడుతున్నట్లు తెలిసింది. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో విజయవాడ ఇబ్రహీంపట్నంకు చెందిన ఏ.జనార్దన్‌రావు ప్లాంట్ ఏర్పాటు చేసి నకిలీ మద్యం తయారు చేసి బెల్టుషాపులకు రవాణా చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి 23 మందిలో ఇప్పటిదాకా 19 మందిని సిట్ అరెస్టు చేసింది. కాగా, ఈ కేసులో గత నెల 26న బెంగళూరుకు చెందిన తండ్రీకొడుకులైన బాలాజీ, సుదర్శన్‌లను కస్టడీలోకి తీసుకొని సిట్ అధికారులు విచారించారు. ఈ కేసులో ఏ–15 గా ఉన్న బాలాజీ వాంగ్మూలం ఆధారంగా నకిలీ మద్యం తయారీకి కావాల్సిన స్పిరిట్‌ను గోవాలోని డిస్టలరీలో పనిచేస్తోన్న జితిన్ సరఫరా చేసినట్లు ఒప్పుకున్నాడు. ఇతడు గోవా నుంచి బెంగళూరు మీదుగా ములకలచెరువుకు స్పిరిట్ రవాణా చేసేవాడు. అలాగే, కేరళకు చెందిన జితిన్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్లు తెలిసింది. జనార్దన్‌రావు గోవాలోని తన మద్యం వ్యాపారాలను సందర్శించి తనతో చేతులు కలపాలని కోరగా ఆయన అండతోనే నకిలీ మద్యంను ములకలచెరువులో ప్రారంభించామని బాలాజీ చెప్పారు.

విచారిస్తున్న అధికారులు..

అదుపులోకి తీసుకున్న జితిన్‌తో పాటు మరో ఇద్దరిని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ అధికారులు, సిట్ అధికారులు మదనపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో విచారిస్తున్నారు. ఈ విచారణ పూర్తిగా రహస్యంగా జరుపుతున్నారు. ఎటువంటి సమాచారం బయటకు రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఒకటి రెండు రోజుల్లో జితిన్‌ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది.

నకిలీ మద్యంతో

జోగి రమేష్‌కు సంబంధం లేదు

- ఆయనపై తప్పుడు కేసు బనాయించారు
- కోర్టులో వాదనలు వినిపించిన పొన్నవోలు
- 13 వరకు రిమాండ్ విధింపు

విజయవాడలీగల్: నకిలీ మద్యంతో జోగి రమేష్‌కు ఎటువంటి సంబంధం లేదని ఆయన తరపు న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. ఆయనకు రిమాండ్ విధించాల్సిన అవసరం లేదని పొన్నవోలు వాదిస్తూ, కేవలం ఎ–1గా ఉన్న జనార్దనరావు ఇచ్చిన 161వ స్టేట్‌మెంటు ఆధారంగా పోలీసులు అరెస్టు చేశారు తప్ప ఈ కేసులో జోగి రమేష్‌కు అలాగే ఆయన సోదరుడు జోగి రాముకు ఎటువంటి సంబంధం లేదని, వారి పాత్రపై ఎటువంటి ఆధారాలు లేవని న్యాయమూర్తి దృష్టికి తెచ్చారు. అలాగే ఈ కేసులో పేర్కొన్న సెక్షన్లన్నీ 3 ఏళ్లలోపువేనని పేర్కొంటూ, రిమాండ్‌కు ఇవ్వాల్సిన అవసరం లేదని పలు కేసులలోని తీర్పులను ఉదహరించారు. ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు బనాయించారని కోర్టు దృష్టికి తెచ్చారు. ప్రాసిక్యూషన్ తరపు న్యాయవాది జయలక్ష్మి వాదనలు వినిపిస్తూ సాక్షులను ప్రభావితం చేయకుండా రిమాండ్ విధించాలని కోరారు. ఇరు పక్షాల వాదనలు విన్న ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి లెనిన్‌బాబు.. జోగి రమేష్, రాముకు ఈనెల 13 వరకు రిమాండ్ విధిస్తూ ఆదేశాలు జారీచేశారు. అనంతరం వీరిని జిల్లాజైలుకు తరలించారు. కాగా జోగి రమేష్, జోగి రాములను 10 రోజుల కస్టడీకి ఇవ్వాలని ఎక్సైజ్ పోలీసులు సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. కౌంటర్ దాఖలుకు పిటిషన్‌పై విచారణ మంగళవారానికి వాయిదా పడింది.

మద్యం కేసులో బెయిల్ ఇవ్వండి

హైకోర్టులో కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పిటిషన్

సాక్షి, అమరావతి: మద్యం అక్రమ కేసులో తనకు బెయిల్ మంజూరు చేయాలని కోరుతూ ప్రధాన నిందితుడు కేసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి హైకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేశారు. మద్యం అక్రమ కేసులో సీఐడీ అధికారులు తనను అన్యాయంగా అరెస్టు చేశారని తన పిటిషన్‌లో పేర్కొన్నారు. సహ నిందితుల వాంగ్మూలాల ఆధారంగా తనను అరెస్టు చేశారని, వారి వాంగ్మూలాలకు చట్ట ప్రకారం ఎలాంటి విలువ లేదని వివరించారు. ప్రస్తుత ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుల్లో భాగంగానే తనను అరెస్టు చేసిందన్నారు. 2019–24 మధ్య మద్యం విక్రయాలకు రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూరిందన్నారు. అలాంటప్పుడు ఖజానాకు రూ.3,200 కోట్ల మేర నష్టం వాటిల్లిందన్న సీఐడీ వాదనలో వాస్తవం లేదని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో తాను కేవలం ఐటీ సలహాదారుగా మాత్రమే పనిచేశానని, మద్యం విధానంతో తనకు ఎలాంటి సంబంధం లేదని పిటిషన్‌లో వివరించారు. విధాన నిర్ణయాలు తీసుకునే అధికారం కూడా తనకు లేదన్నారు. ఇదే కేసులో ఇప్పటికే పలువురు నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసిందన్నారు. అదే రీతిలో తనకు సైతం బెయిల్ ఇవ్వాలని కోర్టును అభ్యర్థించారు. ఇప్పటికే సీఐడీ దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్లు కూడా దాఖలు చేసిందన్నారు. 400 మందికి పైగా సాక్షుల వాంగ్మూలాలను నమోదు చేసిందని వివరించారు. అందువల్ల ఈ కేసులో తన నిరవధిక నిర్బంధం ఎంతమాత్రం అవసరం లేదని పేర్కొన్నారు. సీఐడీ స్వాధీనం చేసుకున్నట్టు చెబుతున్న రూ.11 కోట్ల నగదుతో తనకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఆ డబ్బును సీఐడీయే పెట్టి తనను దోషిగా చేసిందని తెలిపారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని, కోర్టు ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానన్నారు. దీనిపై హైకోర్టు బుధవారం విచారణ జరిపే అవకాశం ఉంది.

మాజీ మంత్రి జోగి రమేష్ అరెస్ట్ అక్రమం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ సతీష్ కుమార్‌రెడ్డి

కడప కార్పొరేషన్: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఇరికించి అరెస్ట్ చేయడం అక్రమమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ సతీష్ కుమార్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ కడపలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు వ్యవస్థను ఇంత అధ్వానంగా దుర్వినియోగం చేస్తున్న పరిస్థితిని గతంలో ఎన్నడూ చూడలేదన్నారు. ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారీ వ్యవహారాన్ని జోగి రమేష్ బట్టబయలు చేశారనే అక్కసుతోనే ఆయనపై అక్రమ కేసు పెట్టి అరెస్టు చేశారని విమర్శించారు. ఆయన బట్టబయలు చేసిన కేసును ఆయనకే అంటగట్టడం అత్యంత దారుణమన్నారు. నకిలీ మద్యం కేసు నిందితుడు జనార్దనరావు ఇచ్చిన స్టేట్‌మెంట్ ఆధారంగా జోగి రమేష్‌ను అరెస్ట్ చేయడం దుర్మార్గమని, ఇది చట్టాలను అపహాస్యం చేయడమేనన్నారు. జనార్దనరావు స్టేట్‌మెంట్ మినహా జోగి రమేష్‌కు వ్యతిరేకంగా ఏం ఆధారాలు ఉన్నాయని ప్రశ్నించారు. ములకల చెరువులో నకిలీ మద్యం తయారు చేసిన జయచంద్రారెడ్డి టీడీపీ ఇన్‌చార్జి అనేది ప్రజలందరికీ తెలుసన్నారు. టీడీపీ వారి కనుసన్నల్లోనే నకిలీ మద్యం స్కాం జరిగితే వారెవ్వరినీ ఇంతవరకూ అరెస్ట్ చేయకుండా వైఎస్సార్‌సీపీ నాయకులను అరెస్ట్ చేయడం దుర్మార్గమని సతీష్‌కుమార్‌రెడ్డి ధ్వజమెత్తారు. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రజలంతా తీవ్ర కష్టాల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలు లేక ఇప్పటికే తీవ్ర అవస్థలు పడుతున్న రైతులు ఇప్పుడు తుపాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోయారని, అయినా ఈ సర్కారుకు పట్టడం లేదని దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ అందక విద్యార్థులు, జీతాలు సమయానికి రాక ఉద్యోగులు బాధపడుతున్నారన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆసుపత్రులకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ సమస్యలన్నీ పక్కనబెట్టి చంద్రబాబు, లోకేశ్ ఫ్యామిలీ టూర్లతో ఎంజాయ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు.

పరిశోధనాభివృద్ధికి పట్టం

ప్రధాని మోదీ

అందుకే క్లిష్టమైన, ప్రభావశీల ఆర్ అండ్ డీ ప్రాజెక్టులకు మద్దతిస్తున్నాం

- ప్రధాని మోదీ వ్యాఖ్య
- రూ.లక్ష కోట్ల రీసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ ఫండ్ ప్రారంభం

న్యూఢిల్లీ: పరిశోధన అభివృద్ధి రంగంలో భారత్‌ను అగ్రగామి శక్తిగా అవతరింపజేయడమే లక్ష్యంగా నూతనంగా పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఏర్పాటుచేస్తున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించారు. పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ రంగ పెట్టుబడుల ప్రవాహాన్ని ఉరకలెత్తించే ఉద్దేశంతోనే రూ.1 లక్ష కోట్లతో రీసెర్చ్, డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ మూలనిధిని ప్రారంభిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. సోమవారం ఢిల్లీలోని భారత్ మండపంలో మొట్టమొదటి ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ సదస్సును ప్రధాని మోదీ ప్రారంభించారు. అదే కార్యక్రమంలో పరిశోధనాభివృద్ధి, ఆవిష్కరణ మూలనిధిని ఆవిష్కరించారు. ఈ సదస్సులో విధాన కర్తలు, ఆవిష్కర్తలు, అంతర్జాతీయ దార్శనికులు సైతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడారు.

శాస్త్రసాంకేతిక పవర్‌హౌస్‌గా ఎదగాలి

'' భారత్ శాస్త్రసాంకేతిక రంగంలో శక్తికేంద్రంగా అవతరించాలి. ఈ మేరకు పరిశోధనాభివృద్ధిలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోంది. భారత అద్భుత ప్రగతికి బాటలుపడేలా ఆధునిక ఆవిష్కరణల వాతావరణాన్ని సృష్టించేందుకు కేంద్ర ప్రభుత్వం విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొస్తోంది. ప్రస్తుతం ప్రపంచం మునుపెన్నడూలేనంతటి వేగవంతమైన మార్పులను చూస్తోంది. ఈ 21వ శతాబ్దంలో కొత్తగా పుట్టుకొస్తున్న శాస్త్రసాంకేతిక ఆవిష్కరణలను మరింత మెరుగుపరిచేందుకు ప్రపంచం నలుమూలల నుంచి మేధోవర్గం ఒక్కచోటకు చేరి సమాలోచనలు చేయాల్సిన తక్షణావసరం ఏర్పడింది. ఈ సదస్సు ఏర్పాటుచేయడానికి ముఖ్య కారణం కూడా ఇదే. లక్ష కోట్ల రూపాయల మూల నిధి ప్రజలకు ఎంతో మేలు చేస్తుంది. అవకాశాల గనిని తవ్వితీస్తుంది. ప్రభుత్వరంగంలోనే కాదు ఇకపై ప్రైవేట్‌రంగంలోనూ అద్వితీయమైన పరిశోధనాభివృద్ధి జరగాలి. అదే మా లక్ష్యం'' అని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు.

అత్యంత క్లిష్టమైన ప్రాజెక్టులకు ప్రాధాన్యం

''తొలిసారిగా ఇంతటి మూల నిధిని ప్రత్యేకంగా అత్యంత క్లిష్టమైన, అత్యంత ప్రభావవంతమైన ప్రాజెక్టుల కోసం భారత్ కేటాయిస్తోంది. దీంతో ఈ రంగంలో ప్రైవేట్ పరిశోధనలు ఊపందుకుంటాయి. పరిశోధన అనుకూల వాతావరణ కల్పనకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. దీంతో భారత్‌లో అధునాతన ఆవిష్కరణ వాతావరణం విస్తరిస్తుంది. ఈ దార్శనికత కార్యరూపం దాల్చేందుకు ఆర్థిక నియంత్రణలు, సమీకరణ విధానాలను అత్యంత సరళీకరిస్తున్నాం. తగు ప్రోత్సాహకాలు, సబ్సిడీలు అందజేస్తాం. పరిశోధనలకు కావాల్సిన తగు విడిభాగాలను విదేశాల నుంచి దిగుమతిని అనుమతిస్తాం. సరకు రవాణా వ్యవస్థను మెరుగుపరుస్తాం. తద్వారా పరిశోధనశాలల్లోని నూతన ఆవిష్కరణ తాలూకు నమూనాలు మెరుపువేగంతో మెరుగులు దిద్దుకుని విశ్వవిపణిలోకి అందుబాటులోకి వస్తాయి''అని మోదీ అన్నారు.

పోషకాల భద్రతపైనా శాస్త్రవేత్తలు దృష్టిపెట్టాలి

''ఇన్నాళ్లూ భారత్‌లో ఆహార భద్రతపై సాగురంగ శాస్త్రవేత్తలు పరిశోధనలు చేశారు. ఇకపై పోషకాల పరిరక్షణ కోణంలోనూ శోధన సాగించాలి. ప్రపంచ పోషకాహార లోపాన్ని అధిగమించేలా పోషకాలు సమృద్ధిగా ఉండే నవతరం పంటలను సైతం భారత్ పండించగలదని శాస్త్రవేత్తలు నిరూపించి చూపాలి. అతి కృత్రిమ ఎరువుల వాడకాన్ని తగ్గిస్తూ భూసారాన్ని కాపాడుతూ సేంద్రీయ ఎరువులను వాడేలా కొత్త ఆవిష్కరణలు చేయలేరా? ఒక్కో రోగి అవసరాలకు తగ్గట్లు అధునాతన ఔషధాలు, రోగ నిర్ధారణ విధానాలను ఆవిష్కరిస్తూ భారత్ తన జన్యు వైవిధ్యాన్ని ప్రదర్శించగలదా? అందుబాటు ధరల్లోకి బ్యాటరీల వంటి శుద్ధ ఇంధన నిల్వ ఆవిష్కరణలను భారత్ చేయగలదా? అంటే తప్పకుండా ఆ పనిచేయగలదు'' అని మోదీ ధీమా వ్యక్తంచేశారు.

పాక్ చైనా అణుపరీక్షలు చేస్తున్నాయి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన

వాషింగ్టన్: దశాబ్దాల క్రితంనాటి తొలితరం అణుబాంబు ధాటికే హిరోషిమా, నాగసాకి నగరాలు తుడిచిపెట్టుకుపోయిన దారుణోదంతాలను చవిచూసిన ప్రపంచానికి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరో చెడువార్తను మోసుకొచ్చారు. గత ఒడంబడికలను బుట్టదాఖలుచేస్తూ ఇకపై తాము అణుపరీక్షలు చేపడతామని ట్రంప్ సోమవారం ప్రకటించారు. తాము మాత్రమే అణుపరీక్షలు చేయట్లేమని, ఇప్పటికే పాకిస్తాన్, చైనా ఈ పని మొదలెట్టాయని ఆయన కొత్త విషయం చెప్పారు. సీబీసీ న్యూస్ ఛానల్ వారి నోరా ఓ డేనియల్ ఇంటర్వ్యూలో ట్రంప్ పలు విషయాలను వెల్లడించారు. '' రష్యా అణు పరీక్షలు చేస్తోంది. చైనా తక్కువేం తినలేదు. అదికూడా అణుపరీక్షలు చేస్తోంది. ఈ విషయాన్ని అవి బహిరంగంగా చెప్పట్లేవు. మేం అలా కాదు. మేం అన్నీ చెప్పేస్తాం. అమెరికా సైతం అణుపరీక్షలు చేయబోతోంది. ఎందుకంటే వాళ్లంతా చేస్తున్నారుగా. ఉత్తర కొరియా ఇప్పటికే అణుపరీక్షలు చేసేసింది. పాకిస్తాన్ ఇప్పుడు చేస్తోంది'' అని ట్రంప్ చెప్పారు. '' కొన్ని దేశాలు తమ అణు పరీక్షల వివరాలను బహిర్గతంచేయట్లేవు. ఆ అణుపరీక్షలు భూగర్భంలో జరుగుతున్నాయో. దాంతో అవి ఎప్పుడు ఎక్కడ జరుగుతున్నాయో ఎవరికీ తెలీవు. కేవలం సూక్ష్మస్థాయిలో ప్రకంపనలు మాత్రమే వస్తాయి. ఈ నేపథ్యంలో అమెరికా పరీక్షలు జరపడం సబబే'' అని ట్రంప్ తన నిర్ణయాన్ని సమర్థించుకున్నారు. ''అణ్వాయుధాలను తయారుచేశాక వాటిని పరీక్షించకుండా ఉంటే ఎలా? అవి పనిచేస్తున్నాయో లేదో తెలియాలంటే పరీక్షించాలి కదా. అయినా ఇతర దేశాలు అణుపరీక్షలు జరుపుతూ అణ్వస్త్రాలను పెంచుకుంటున్నాయి. అమెరికా సైతం తగు నిల్వలను సముపార్జించాలి'' అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

భారత్‌కు పొంచి ఉన్న ముప్పు

చైనా, పాక్‌లు కొత్తగా అణుపరీక్షలు జరుపుతోం

ట్రంప్

దన్న ట్రంప్ వ్యాఖ్యలతో సరిహద్దున పొరుగుదేశంతో భారత్‌కు అణుముప్పు పెరిగిందన్న విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఇప్పటికే భారత్ కంటే అత్యధికంగా చైనా వద్ద ఏకంగా 600 అణ్వాయుధాలు ఉన్నాయి. మరో ఐదేళ్లలో వీటి సంఖ్య 1,000కి చేరుకోనుంది. పాకిస్తాన్ వద్ద 170 అణ్వాయుధాలున్నాయి. భారత్ వద్ద 180 అణువార్‌హెడ్‌లు ఉన్నాయి. అంతర్జాతీయ అధికారిక రికార్డ్‌ల ప్రకారం రష్యా 1990తర్వాత అణుపరీక్షలు జరపలేదు. చైనా 1996 తర్వాత, భారత్ 1998 మే తర్వాత అణుపరీక్షలు చేయలేదు.

అఫ్గానిస్తాన్‌లో మళ్లీ భూకంపం

- 20 మంది మృతి, 500 మందికి గాయాలు
- వారంలో రెండోసారి ప్రకృతి ప్రకోపం

కాబూల్: అఫ్గానిస్తాన్‌లోని ఉత్తర ప్రాంతంలో శక్తివంతమైన భూకంపం సంభవించింది. ఆదివారం అర్ధరాత్రి దాటాక సంభవించిన ఈ భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3గా నమోదైంది. బల్ఖ్, సమంగన్ ప్రావిన్స్‌లపై ఎక్కువ ప్రభావం పడింది. దీని తీవ్రతకు నివాసాలు కూలి 20 మంది మృతి చెందగా మరో 500 మందికి పైగా గాయపడ్డారు. శిథిలాల నుంచి 20 మృతదేహాలను బయటకు తీశామని, గాయపడిన 534 మందికి వివిధ ఆస్పత్రుల్లో చికిత్స అందుతోందని తాలిబన్ ప్రభుత్వాధికారులు తెలిపారు. బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని చెప్పారు. సమంగన్ ప్రావిన్స్‌లోని ఖుల్మ్ పట్టణానికి 22 కిలోమీటర్ల దూరంలో 28 కిలోమీటర్ల లోతులో భూకంప కేంద్రం ఉన్నట్లు అమెరికా జియోలాజికల్ సర్వే విభాగం తెలిపింది. భూకంపం ధాటికి పలు ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు చేపట్టారు. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. బాదాక్షాన్ ప్రావిన్స్‌లోని షహర్ ఇ–బొజోర్గ్ జిల్లాలోని ఓ గ్రామంలో మొత్తం 800 నివాసాలు పూర్తిగా నేలమట్టమయ్యాయని అధికారులు తెలిపారు. మారుమూల ప్రాంతం కావడంతో నష్టం వివరాలు తెలియాల్సి ఉందన్నారు. బాల్ఖ్ ప్రావిన్స్ రాజధాని మజార్ ఇ–షరీఫ్‌లోని చారిత్రక బ్లూ మసీదు దెబ్బతిన్నట్లు సోషల్ మీడియాలో వీడియోలు ప్రత్యక్షమయ్యాయి. భూకంపం ప్రభావం కాబూల్ తోపాటు మరికొన్ని ప్రావిన్స్‌లలోనూ కనిపించినట్లు సమాచారం. భూకంపం నేపథ్యంలో కాబూల్–మజార్ ఇ–షరీఫ్‌ను కలిపే ప్రధాన కొండప్రాంత హైవేని ప్రభుత్వం కొద్దిసేపు మూసివేసింది. అఫ్గానిస్తాన్ రెండు ప్రధాన భారత– యురేషియన్ టెక్టొనిక్ ప్లేట్లు కలిసే ప్రాంతంలో ఉంది. ఈ భారీ భూభాగాలు ఒకదానికొకటి తాకుతూ ఉండటంతో ఆ దేశం తరచూ భూకంపాలకు గురవుతోంది. దీం


బ్లూ మసీదు

తో, ఈ పేదదేశంలో ప్రాణ, ఆస్తి నష్టం ఎక్కువగానే ఉంటోంది. అక్టోబర్ 29న 4.3 తీవ్రతతో భూకంపం సంభవించింది. అక్టోబర్ 24 తెల్లవారుజామున కూడా 3.7 తీవ్రతతో భూకంపం వచ్చింది. ఆగస్ట్ 31న పాకిస్తాన్ సరిహద్దుకు సమీపంలో ఉన్న తూర్పు అఫ్గానిస్తాన్‌లో 6.0 తీవ్రతతో భూకంపం సంభవించడంతో 2,200 మంది మృతి చెందారు. ఆగస్ట్‌లోనే సంభవించిన మరో భూకంపంలో వెయ్యి మంది మరణించారు. 2023 అక్టోబర్ 7న సంభవించిన భూకంపంతో 4వేల మంది మృతి చెందారు.

డంపర్ ట్రక్కు బీభత్సం

- మద్యం మత్తులో వాహన డ్రైవర్
- రాజస్తాన్‌లో కార్లు, బైకులు సహా 17 వాహనాలు ధ్వంసం
- 14 మంది మృతి, 13 మందికి గాయాలు

జైపూర్: రాజస్తాన్‌లో మరోసారి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా దూసుకొచ్చిన డంపర్ ట్రక్కు కనీసం 17 వాహనాలను ఢీకొట్టింది. జైపూర్‌లోని హర్మదా ప్రాంతంలోని లోహామండిలో సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఈ ఘటనలో 14 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 13 మంది గాయాలపాలయ్యారు. ఘటన తీవ్రతకు మృతదేహాలు రోడ్డుపై చెల్లాచెదురుగా పడిపోగా, కార్లు ధ్వంసం కాగా, బైకులు ట్రక్ కింద పడి నుజ్జునుజ్జయ్యాయి. ట్రక్కు డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. మలుపులో మొదటగా స్కూటర్‌ను ఢీకొన్న ట్రక్కు సుమారు 300 మీటర్ల మేర అలా వాహనాలను వరుసగా ఢీకొట్టుకుంటూ వెళ్లింది. చివరికి ట్రయిలర్‌ను ఢీకొని ఆగిపోయింది. క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమంగా ఉందని అదనపు ఎస్పీ రాజీవ్ పచార్ చెప్పారు. ట్రక్కు డ్రైవర్ ముందుగా కారును ఢీకొట్టాడు. అతడితో వాదులాటకు దిగాడు. కారు, ట్రక్కు డ్రైవర్లు వాహనాలను ఢీకొనేలా పోటాపోటీగా నడిపారు. చివరికి, కారు డ్రైవర్ పక్కకు తప్పుకోగా, ట్రక్కు డ్రైవర్ మాత్రం మితిమీరిన వేగంతో వాహనాన్ని పోనిచ్చాడు. స్థానికులు పట్టుకునేందుకు వెంటాడగా అతడు మరింత నిర్లక్ష్యంగా వాహనాలతోపాటు పాదచారుల మీదుగా నడిపి ఘోర ప్రమాదానికి కారణమయ్యాడన్నారు. ప్రమాద అనంతరం ఘటనాస్థలం సామూహిక హత్యాకాండను తలపించిందని స్థానికులు పేర్కొన్నారు. పారిపోతున్న డ్రైవర్‌ను స్థానికులు పట్టుకుని దేహశుద్ధి చేసి, పోలీసులకు అప్పగించారు. గాయపడిన

ప్రమాదానికి కారణమైన ట్రక్కు

అతడు స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ప్రమాదానికి కారణమైన ట్రక్కు వంద కిలోమీటర్ల వేగంతో వెళ్తున్నట్లు సీసీటీవీ ఫుటేజీని బట్టి అర్థమవుతోందని పోలీసులు అంటున్నారు. దారుణఘటన నేపథ్యంలో రహదారి నియమాలను కఠినతరం చేయాలంటూ ఆ ప్రాంతంలోని వారు నిరసనకు దిగారు. ఆదివారం రాజస్తాన్‌లోని ఫలోడీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నలుగురు చిన్నారులు, 10 మంది మహిళలు సహా 15 మంది ప్రాణాలు కోల్పోవడం తెల్సిందే.

తమిళనాట ఎస్ఐఆర్‌పై సుప్రీంకు డీఎంకే

న్యూఢిల్లీ: తమిళనాడులో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) చేపట్టాలంటూ ఎన్నికల కమిషన్(ఈసీ) తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ అధి కార డీఎంకే సోమవారం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈసీ నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకం, ఏకపక్షం, ప్రజాస్వామ్య హక్కు లకు భంగకరమని పేర్కొంది. డీఎంకే నేత ఆర్ఎస్ భారతి ఈ పిటిషన్ వేశారు. తమిళ నాడులో ఎస్ఐఆర్ చేపట్టేం దుకు అక్టోబర్ 27న ఈసీ జారీ చేసిన నోటిఫికేషన్‌ను రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, 19, 21లను ఉల్లంఘించడమేనన్నారు. ఎస్ఐఆర్‌తో అసలైన ఓటర్ల పేర్లను సైతం సరైన పత్రాలు లేవనే సాకుతో తొలగించే ప్రమాదముందన్నారు. పిటిషన్‌పై ఈ వారంలోనే అత్యు న్నత న్యాయస్థానం విచారణ చేపట్టే అవకా శముంది.

ఈ ధర్మాసనం నుంచి తప్పించుకునే ప్రయత్నమా?

కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: ట్రిబ్యునళ్ల సంస్కరణల చట్టం –2021ను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను ఐదుగురు సభ్యుల విస్తృత ధర్మాసనానికి బదిలీ చేసేలా ఆదేశాలివ్వాలంటూ కేంద్రం చేసిన వినతిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రస్తుతం ధర్మాసనం నుంచి విచారణను తప్పించుకునేందుకు ప్రయత్నిస్తున్నారా అంటూ అనుమానం వ్యక్తం చేసింది. విచారణ ముగింపు దశలో ఉన్న సమయంలో ప్రభుత్వం నుంచి ఇలాంటిది ఊహించలేదంటూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ వినోద్ చంద్రన్‌ల ధర్మాసనం సోమవారం వ్యాఖ్యానించింది. విచారణ చివరి రోజున కేంద్రం ఇటువంటి ఎత్తుగడలకు పాల్పడుతుందని తాము ఊహించలేదని పేర్కొంది. కేంద్రం ప్రస్తుత ధర్మాసనాన్ని తప్పించుకోవాలని చూస్తున్నట్లు కనిపిస్తోందని సీజేఐ వ్యాఖ్యానించారు. సీజేఐ గవాయ్ ఈ నెల 23 వ తేదీన పదవీ విరమణ చేయనుండటం గమనార్హం. ఫిల్మ్ సర్టిఫికేషన్ అప్పిలేట్ ట్రిబ్యునల్ వంటి ట్రిబ్యునళ్ల రద్దు, వివిధ ట్రిబ్యునళ్లకు నియామకాలు, సభ్యుల పదవీ కాలానికి సంబంధించిన సవరణలు 2021 చట్టంలో ఉన్నాయి.

మూకదాడి బాధితుల పరిహారానికి సుప్రీం నో

న్యూఢిల్లీ: మూకదాడిలో చనిపోయిన వారి కుటుంబాలకు పరిహారం చెల్లించేలా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వాన్ని ఆదేశించాలంటూ జమియత్ ఉలేమా–ఇ–హింద్ వేసిన పిటిషన్‌ను సోమవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆశ్రయించాలంటూ పిటిషనర్‌ను అలహాబాద్ హైకోర్టు ఆదేశించడాన్ని సమర్థించింది. దీనిపై తాము జోక్యం చేసుకోజాలమని స్పష్టం చేసింది. తెహ్సీన్ పూనావాలా కేసులో అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన మార్గదర్శకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయడం లేదని జమియత్ ఉలేమా–ఇ– హింద్ తదితర పిటిషనర్లు తెలిపారు. అయితే, జమియాత్ ఉలేమా తదితరులు ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)ను దాఖలు చేయడంపై అలహాబాద్ హైకోర్టు జూలై 15వ తేదీన చేపట్టిన విచారణ సందర్భంగా తప్పుబట్టింది. మూకదాడి ప్రత్యేకమైన ఘటన అయినందున పిల్‌గా స్వీకరించలేమని తెలిపింది. అయితే, అత్యున్నత న్యాయస్థానం జారీ చేసిన మార్గదర్శకాల అమలు గురించి బాధితులు సంబంధిత ప్రభుత్వ యంత్రాంగాన్ని ఆశ్రయించవచ్చని సూచించింది.

ఆదేశాల అమల్లో తేడా వస్తే మళ్లీ పిలిపిస్తాం..!

- రాష్ట్రాల సీఎస్‌లకు సుప్రీంకోర్టు తీవ్ర హెచ్చరిక
- వీధి కుక్కల నియంత్రణపై 7న తీర్పిస్తామని వెల్లడి

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో వీధి కుక్కల బెడద నియంత్రణ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తమ ఆదేశాల అమలులో ఎలాంటి లోపం జరిగినా రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను మళ్లీ విచారణకు పిలిపిస్తామని గట్టిగా హెచ్చరించింది. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 7వ తేదీన తీర్పు వెలువరిస్తామని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతా, జస్టిస్ ఎన్వీ అంజారియాలతో కూడిన ప్రత్యేక ధర్మాసనం సోమవారం తెలిపింది. విచారణకు పశ్చిమ బెంగాల్, తెలంగాణ రాష్ట్రాల సీఎస్‌లు మినహా దాదాపు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల సీఎస్‌లు హాజరయ్యారు. కేరళ సీఎస్‌కు బదులుగా ముఖ్య కార్యదర్శి హాజరు కాగా, ఇందుకు కోర్టు అనుమతినిచ్చింది. గత విచారణ తేదీ నాటికి వర్తింపు అఫిడవిట్ (కంప్లయెన్స్ అఫిడవిట్) ఎందుకు దాఖలు చేయలేదని ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తరపు న్యాయవాదిని ధర్మాసనం ప్రశ్నించింది. చాలా రాష్ట్రాలు అఫిడవిట్లను దాఖలు చేశాయని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కోర్టుకు తెలిపారు. ఈ కేసులో జంతు సంక్షేమ బోర్డును కూడా వాదిగా చేర్చాలని కోర్టు ఆదేశించింది. వీధి కుక్కలకు ఆహారం వేస్తూ వాటిపై ఆసక్తి చూపే ఉద్యోగులున్న ప్రభుత్వ, ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించిన మార్గదర్శకాలను ఈ నెల 7వ తేదీన జారీ చేస్తామని తెలిపింది. ఆ రోజు సీఎస్‌లు స్వయంగా హాజరుకావాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఆదేశాల అమలులో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా మళ్లీ రావాల్సి ఉంటుందని వారిని హెచ్చరించింది. జంతు జనన నియంత్రణ (ఏబీసీ) నిబంధనల అమలుకు ఏం చర్యలు తీసుకుంటున్నారో తెలపాలని ఆగస్టు 22న సుప్రీంకోర్టు అన్ని రాష్ట్రాలను ఆదేశించింది. అయితే, అక్టోబర్ 27 నాటికి తెలంగాణ, పశ్చిమ బెంగాల్, ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) మినహా మరే రాష్ట్రం అఫిడవిట్లు దాఖలు చేయలేదు. తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సుప్రీంకోర్టు.. నవంబర్ 3న సీఎస్‌లందరూ స్వయంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశాలు జారీ చేయడం తెలిసిందే.

జుబీన్ గర్గ్‌ది హత్యే..!

- డిసెంబర్ 8కల్లా చార్జిషీటు వేస్తాం
- అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ వెల్లడి

తేజ్‌పూర్: సింగపూర్‌లో అనుమానాస్పద స్థితిలో ప్రాణాలు కోల్పోయిన గాయకుడు జుబీన్ గర్గ్‌ది హత్యేనని అసోం సీఎం హిమంత బిశ్వ శర్మ తెలిపారు. ఆయన హత్యకు గురయ్యారని, ఇందుకు సంబంధించిన చార్జిషీటును కోర్టులో డిసెంబర్ 8వ తేదీలోగా వేస్తామని వెల్లడించారు. సెప్టెంబర్ 19వ తేదీన జరిగిన ఈ ఘటనపై దర్యాప్తు చురుగ్గా సాగుతోందని సీఎం చెప్పారు. డిసెంబర్ 17వ తేదీకల్లా చార్జిషీటు సమర్పించాల్సి ఉండగా అంతకన్నా ముందుగానే వేస్తామని చెప్పారు. ఆ ఘటనను హత్యగా నిర్ధారించడానికి గల కారణాలను, లభ్యమైన ఆధారాల వివరాలను ఆయన వెల్లడించలేదు. జుబీన్ గర్గ్ మరణంపై రాష్ట్రవ్యాప్తంగా దాఖలైన 60కి పైగా ఎఫ్ఐఆర్‌లపై సిట్ దర్యాప్తు జరుపుతోంది. 'జుబీన్ మరణానికి సంబంధించి ఇతర దేశాల్లో ఏవైనా జరిగి ఉంటే, వాటిపై విచారణకు కేంద్ర ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ మేరకు ఆదివారం ఢిల్లీలో హోం మంత్రిని కలిశాను. రెండు, మూడు రోజుల్లో సిట్‌కు హోం శాఖ నుంచి అనుమతి మంజూరయ్యే అవకాశముంది'అని సీఎం వివరించారు. జుబీన్ గర్గ్ మృతికి సంబంధించి ఇప్పటి వరకు సిట్ ఏడుగురిని అదుపులోకి తీసుకుంది. వీరిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదయ్యాయి.

తేజస్వీకి ప్రతిష్ట.. నితీశ్‌కు పరీక్ష!

బిహార్ బరిలో కీలక ఘట్టం • రాష్ట్ర రాజకీయాలను నిర్దేశించనున్న 14 కీలక నియోజకవర్గాలు

సోమన్నగారి రాజశేఖర్ రెడ్డి
(బిహార్ నుంచి సాక్షి ప్రత్యేక ప్రతినిధి)

పట్నా గద్దె కోసం జరుగుతున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల యుద్ధం రసకందాయంలో పడింది. ఎన్డీఏ కూటమి అధికారాన్ని నిలబెట్టుకోవాలని సర్వశక్తులు ఒడ్డుతుండగా, విపక్షాల 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వీ యాదవ్ 'ఉద్యోగాల హామీ'తో దూసుకెళ్తున్నారు. ఈ మహా సంగ్రామంలో కీలక నియోజకవర్గాలు రాష్ట్ర భవిష్యత్తును శాసించనున్నాయి. ఇవి కేవలం అభ్యర్థుల గెలుపోటములను మాత్రమే కాదు తేజస్వీ ప్రతిష్టకు, నితీశ్ కుమార్ ఆత్మగౌరవానికి అసలైన అగ్ని పరీక్షగా నిలుస్తున్నాయి. ఈ 14 కీలక స్థానాల ను ఓసారి పరిశీలిద్దాం. ఈ ఎన్నికల్లో కొందరు అగ్రనేతల భవితవ్యం కొన్ని ప్రత్యేక నియో జకవర్గాలతో ముడిపడి ఉంది. వారి గెలుపు కంటే, వారి ప్రభావం ఎంతమేరకు ఉందనేది ఇక్కడ కీలకం.

1. రాఘోపూర్: ఈ నియోజకవర్గం తేజస్వీ యాదవ్‌కు కంచుకోట. గత పదేళ్లుగా ఈయన ఇక్కడి నుంచే భారీ మెజారిటీతో గెలుస్తున్నారు. దీంతో ఈసారి మెజారిటీ ఎంత? అనే చర్చ సైతం ఇప్పటికే మొదలైంది. ఇక్కడ యాదవ–ముస్లిం ఓటు బ్యాంకు బలంగా ఉండటంతో ఆయన గెలుపు నల్లేరుపై నడకే. అయితే ఈసారి మెజారిటీ తగ్గొచ్చనే ప్రచారం మొదలైంది. 2020 ఎన్నికల్లో తేజస్వీతో తలపడిన బీజేపీ కీలకనేత సతీశ్ కుమార్ యాదవ్ ఈసారి సైతం బరిలో దిగి ఆయనకు గట్టి పోటీ ఇస్తున్నారు. ఈసారి ముచ్చటగా మూడోసారి తేజస్వీ గెలిచినా మెజారిటీ తగ్గితే అది తేజస్వీకి ఇబ్బందే.

2. నలంద: ఇది ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ సొంత జిల్లా. నలంద ఆయన రాజకీయాలకు కేంద్ర స్థానం కూడా. ఇది ఆయన సామాజిక వర్గమైన కుర్మీ జనాభా అధికంగా ఉండే ప్రాంతం. ఇక్కడ జేడీయూ అభ్యర్థి, మంత్రి శ్రవణ్ కుమార్ హ్యాట్రిక్ విజయంపై కన్నేశారు. ఆయనను మహాగఠ్‌బంధన్ అభ్యర్థి, కాంగ్రెస్ నాయకుడు కౌశలేంద్ర కుమార్ ఢీకొంటున్నారు. నితీశ్ నేరుగా పోటీ చేయకపోయినా, ఇక్కడ జేడీయూ గెలుపు అనేది సీఎం నితీశ్‌కు అత్యంత ప్రతిష్టాత్మకం.

3. జముయ్: లోక్‌జనశక్తి(ఎల్‌జేపీ– రామ్ విలాస్) పార్టీ చీఫ్ చిరాగ్ పాశ్వాన్ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ నియోజకవర్గంలో ఈ జముయ్ శాసనసభ నియోజకవర్గం ఉంది. ఇక్కడ పాశ్వాన్(దళిత) వర్గం ఓట్లు కీలకం. అధికార ఎన్డీఏ కూటమిలో సీఎం నితీశ్ కుమార్‌తో విభేదాల తర్వాత కూటమిలో చిరాగ్‌కు ఏ స్థాయిలో పరపతి ఉందనేది ఈ స్థానంలో గెలుపుతో తేలిపోనుంది. ఎన్డీఏ తరఫున అంతర్జాతీయ షూటర్, బీజేపీ నేత శ్రేయసి సింగ్ మరోసారి పోటీలో నిలబడ్డారు. ఆర్జేడీ నుంచి షంషాద్ ఆలం బరిలో ఉన్నారు. నితీశ్‌పై కోపంతో చిరాగ్ సొంత కూటమి అభ్యర్థిని ఓడిస్తారా? లేదంటే మిత్రధర్మం పాటించి తమ ఓట్లు కూడా బీజేపీకి పడేలా చేస్తారా? చూడాలి!

4. హసన్‌పూర్: లాలూ కుటుంబం లేకుండా.. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ 2020లో ఈస్థానం నుంచి గెలిచారు. అయితే ఈసారి హసన్‌పూర్‌లో సమీకరణాలు పూర్తిగా మారినట్లు స్పష్టమవుతోంది. తేజ్‌ప్రతాప్‌ను ఆర్జేడీ నుంచి బహిష్కరించడం, ఆర్జేడీ కొత్తగా మాలా పుష్పంను బరిలోకి దించడం చకచకా జరిగిపోయాయి. ఇక్కడ తేజ్ ప్రతాప్‌తో సంబంధంలేకుండా ఆర్జేడీ ఏ మేరకు విజయతీరాలను చేరుకుంటుందనేది ఆసక్తికరం.

5. కిషన్‌గంజ్: రాష్ట్రంలోనే అత్యంత ఆసక్తికరమైన పోరు కిషన్‌గంజ్‌లో జరుగుతోంది. ఇక్కడ జనాభాలో దాదాపు 70 శాతం మంది ముస్లింలే. 'లౌకిక' ఓటు అనేది ఇక్కడ ప్రధానం. ఇక్కడ పోరు ఎన్డీఏ–మహాగఠ్‌బంధన్ మధ్య కాదు. మహాగఠ్‌బంధన్–ఎంఐఎం మధ్యే పోరులా ఉంది. 2020లో కాంగ్రెస్ అభ్యర్థి ఇజాహరుల్ హుస్సేన్ స్వల్ప మెజారిటీతో గెలిచారు. ఈసారి మహాగఠ్‌బంధన్‌కూటమి తరఫున కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ పోటీచేస్తున్నారు. ఎన్డీఏ తరఫున బీజేపీ నేత స్వీటీ సింగ్, ఎంఐఎం తరఫున షామ్స్ ఆగాజ్ పోటీ పడుతున్నారు. ముస్లిం ఓట్లను ఎంఐఎం చీల్చితే 2020లో మాదిరిగానే బీజేపీ అనూహ్యంగా లబ్ధి పొందే అవకాశముంది.

6. ఆరా: కుల సమీకరణాల యుద్ధభూమి భోజ్‌పూర్ ప్రాంతంలోని ఆరా నియోజకవర్గంలోనూ కుల రాజకీయాలు చాలా ఎక్కువ. ఇక్కడ చాన్నాళ్లుగా ఎన్డీఏ తరఫున రాజ్‌పుత్‌లు, ఆర్జేడీ తరఫున యాదవ్‌లు పోటీపడుతున్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గం(ఈబీసీ) ఓటర్లు ఇక్కడ 'కింగ్‌మేకర్'గా మారనున్నారు.

7. అగియావ్ (ఎస్సీ): అగియావ్ (ఎస్సీ) నియోజకవర్గం సీపీఐ–ఎంఎల్(లిబరేషన్) పార్టీకి కంచుకోట. 2020లో ఇక్కడ మనోజ్ మంజిల్ గెలిచారు. దళిత, పేద, భూమిలేని కార్మికులే ఇక్కడి అభ్యర్థి గెలుపోటములను నిర్ణయిస్తారు. ఈసారి మహాగఠ్‌బంధన్‌కూటమి తరఫున సీపీఎం నేత శివప్రకాశ్ రంజన్ పోటీ చేస్తుండగా ఎన్డీఏ తరఫున బీజేపీ నాయకుడు మహేష్ పాశ్వాన్ నిలబడ్డారు.

8. ముంగేర్: భూమిహార్ సామాజిక వర్గం బలంగా ఉన్న నియోజకవర్గం ముంగేర్. సాంప్రదాయంగా ఎన్డీఏకు మద్దతిచ్చే ఈ వర్గాన్ని ఆకర్షించేందుకు తేజస్వీయాదవ్ 'ఏ టు జెడ్' నినాదమిచ్చారు. ఇక్కడ ఎన్డీఏ తరఫున బీజేపీ నేత కుమార్ ప్రణయ్ బరిలో నిల్చున్నారు. ఆర్జేడీ తరఫున ముఖేష్ యాదవ్ రంగంలోకి దిగారు. ఎంఐఎం అభ్యర్థి హసన్ సైతం ముందడుగు వేయడంతో ఇక్కడ త్రిముఖపోరు అనివార్యమైంది.

9. పట్నా సాహిబ్: రాజధానిలోని పట్నా సాహిబ్ నియోజకవర్గం బీజేపీకి దశాబ్దాలుగా కంచుకోటగా ఉంటూ వస్తోంది. ఇక్కడ వైశ్యులుసహా అగ్ర వర్ణాల ఓట్లు అధికం. మోదీ ఛరిష్మా, జాతీయవాదం ఇక్కడ చాలా బలంగా పనిచేస్తాయి. 2020లో బీజేపీ నాయకుడు నంద్ కిషోర్ యాదవ్ ఘన విజయం సాధించారు. అయినాసరే ఈసారి సిట్టింగ్ ఎమ్మెల్యేను మార్చేసి రత్నేష్ కుష్వాహాకు బీజేపీ టికెట్ ఇచ్చింది. మహాగఠ్‌బంధన్ కూటమి నుంచి కాంగ్రెస్ నేత శశాంత్ శేఖర్ పోటీ చేస్తున్నారు.

10. గయా టౌన్: మగధ్ రాజధాని గయా టౌన్ కూడా బీజేపీకి మరో బలమైన కేంద్రం. ఇక్కడ వైశ్య, అగ్రవర్ణాల ఓట్లు కీలకం. బీజేపీ సీనియర్ నేత ప్రేమ్ కుమార్ ఇక్కడ మరోసారి పోటీ చేస్తున్నారు. ఆయనపై కాంగ్రెస్ తరఫున మోహన్ శ్రీవాస్తవ బరిలో ఉన్నారు.

11. ఝంఝార్‌పూర్: మిథిలాంచల్‌లోని ఝంఝార్‌పూర్ నితీశ్ కుమార్ అత్యంత వెనుకబడిన తరగతుల ఓటు బ్యాంకుకు అసలైన పరీక్ష. 2020లో ఇక్కడ బీజేపీ గెలిచింది. ఈసారి కూడా ఎన్డీఏ తరఫున బీజేపీ నేత, మంత్రి నితీశ్ మిశ్రా బరిలో ఉన్నారు. ఇక్కడ ఎన్డీఏ ఓడితే, అది నితీశ్ తన ప్రధాన ఓటు బ్యాంక్‌పై పట్టు కోల్పోతున్నారనడానికి సంకేతం.

12. భాగల్‌పూర్: 'సిల్క్ సిటీ' భాగల్‌పూర్‌లో కాంగ్రెస్ 'స్ట్రైక్ రేట్' పరీక్షకు నిలుస్తోంది. 2020లో మహాగఠ్‌బంధన్ ఓటమికి కాంగ్రెస్ పేలవ ప్రదర్శన ఒక కారణం. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే అజిత్ శర్మ (కాంగ్రెస్)ను, 2020లో స్వల్ప తేడాతో ఓడిపోయిన బీజేపీ నాయకుడు రోహిత్ పాండే ఢీకొట్టనున్నారు. ఆర్జేడీ ఓట్లు కాంగ్రెస్‌కు బదిలీ కావడం ఇక్కడ కీలకం.

13. పూర్ణియా: సీమాంచల్ రాజధాని పూర్ణియాలో మిశ్రమ జనాభా ఉంది. ఈ నియోజకవర్గంలో ముస్లిం–యాదవ్ సమీకరణాలు పనిచేస్తాయి. వీరితోపాటు ఈబీసీ ఓటర్ల మద్దతు కూడగడితేనే అభ్యర్థి గెలుపు సాధ్యం.

14. బెట్టియా: పశ్చిమ చంపారన్‌లో 'చెరకు బెల్ట్'గా పేరొందిన బెట్టియా నియోజకవర్గంలో రైతుల తీర్పు కీలకం కానుంది. చెరకు చెల్లింపుల్లో జాప్యం వంటి సమస్యలు ఇక్కడ ప్రధాన ప్రచారాస్త్రాలు. ఇక్కడ బీజేపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం రేణు దేవితో కాంగ్రెస్ అభ్యర్థి వాసి అహ్మద్ పోటీ పడుతున్నారు.

సాక్షి
గుంటూరు
మంగళవారం । 4 । నవంబర్ । 2025

కాలువ కట్టలకు మరమ్మతులు

నూజెండ్ల:మోంథా తుఫాన్‌కు దెబ్బతిన్న కాల్వ కట్టలకు తక్షణమే మరమ్మతులు చేపడతామని వినుకొండ ఎన్నెస్పీ ఈఈ శ్రీనివాసరావు అన్నారు. పలు మేజర్‌లను ఆయన పరిశీలించారు.

మంగళ కైశిక నగర సంచారం

రాజుపాలెం:స్థానిక జయంతి కాలనీలోని శ్రీవైష్ణవ హరిదానుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం మంగళ కై శిక ద్వాదశి నగర సంచారం నిర్వహించారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత

నాదెండ్ల: సాతులూరులో అభివృద్ధి పనులను ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ హరినాథ్‌బాబు సోమవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు.

స్కానింగ్‌లో దోపిడీ

- తెనాలి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఇష్టారాజ్యం
- ప్రైవేటు ఆసుపత్రుల రోగులకూ ఎంఆర్‌ఐ స్కానింగ్
- రూ.3 నుంచి రూ.5 వేల వరకు వసూలు
- ప్రైవేటు డాక్టర్లతో ఎంఆర్‌ఐ విభాగ ఉద్యోగుల కుమ్మక్కు
- తల్లీపిల్లల ఆసుపత్రిలోనూ ప్రైవేటు ల్యాబ్ టెక్నీషియన్ దందా
- రాత్రి వేళ అందుబాటులో ఉండని డ్యూటీ డాక్టర్లు

తెనాలి: పట్టణానికి చెందిన ఓ మహిళ నడుం నొప్పితో బాధపడుతోంది. స్థానికంగా ఉన్న ఓ ప్రైవేటు ఆర్థోపెడిక్ డాక్టర్‌ను సంప్రదించారు. వెన్నెముక సమస్య అని ఎంఆర్‌ఐ స్కానింగ్ రాశారు. ఆయన చెప్పినట్టే జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఎంఆర్‌ఐ తీయించారు. అక్కడి సిబ్బంది రూ.5 వేలు వసూలు చేశారు. అదేమంటే సిఫార్సు చేసిన డాక్టరుకు కమీషన్ ఇవ్వాలని చెప్పారు. ఇక రిపోర్టు సంగతేంటని అడిగితే అదికూడా డాక్టరుకు పంపుతామని అనటంతో తిరిగొచ్చారు. తెనాలిలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్‌ఐ విభాగంలో అవినీతి బాగోతానికి ఇదో నిదర్శనం. ప్రైవేటు వైద్యులతో కుమ్మక్కయి అక్కడ పనిచేసే టెక్నీషియన్, మరో ఉద్యోగి రోగులను దోచుకునే పనిలో పడ్డారు. ఎంఆర్‌ఐ స్కానింగ్‌కు ఒక్కో రోగి నుంచి రూ.3–5 వేలు వసూలు చేస్తున్నారు. ఆసుపత్రి డాక్టర్లు సిఫార్సు చేసిన కేసులకు ఉచితంగా స్కానింగ్ చేయాల్సి ఉంటే, ఇందుకు విరుద్ధంగా బయట రోగులకు స్కానింగ్ చేస్తూ ప్రైవేటు డాక్టర్లతో కలిసి వాటాలు పంచుకుంటున్నారు.

గర్భిణులను దోచుకుంటున్న ప్రైవేట్ ల్యాబ్ ప్రతినిధి...

మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి తల్లీపిల్లల వైద్యశాలకు వచ్చి గైనకాలజిస్ట్‌లకు చూపించుకుని వారి సూచన మేరకు మందులు వాడుతుంటారు. ఇక్కడ ప్రతిరోజూ సుమారు 200 మందికిపైగా వైద్య సేవలు పొందుతుంటారు. ఇక్కడే అల్ట్రా సౌండ్ స్కానింగ్ ఉంది. అలాగే జిల్లా ఆసుపత్రిలో అధునాతన ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. అయితే సమీపంలో ప్రైవేట్ ల్యాబ్‌ను నిర్వహిస్తున్న ఓ మహిళ కొందరు వైద్యుల సహకారంతో రక్త, మూత్ర పరీక్షలను తక్కువకు చేస్తామని చెబుతూ వసూలు చేస్తున్నారు. దీనిపై ఇంతకుముందు 'సాక్షి'లో ప్రచురితం కావటంతో అధికారులు ఆమెను కట్టడి చేశారు. కొద్దినెలలు గడవగానే తిరిగి ఆమె ఇక్కడికి వచ్చి యథావిధిగా వసూలు చేస్తున్నారని రోగులు చెబుతున్నారు.

రాత్రి వేళ అందుబాటులో ఉండని వైద్యులు

తెనాలి జిల్లా ఆసుపత్రిలో నైట్ డ్యూటీ డాక్టర్లు విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా చూపుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. క్యాజువాలటీ విభాగంలో విధుల్లో ఉండాల్సిన వైద్యులు, తమ విశ్రాంతి గదులకే పరిమితం అవుతున్నారు. అక్కడికి వచ్చిన రోగులకు వెంటనే చికిత్స అందించటం లేదనే చెబుతున్నారు. మద్యం సేవించిన కారణంగా తీవ్ర కడుపునొప్పితో రాత్రి 9 గంటల వేళ ఆసుపత్రికి వచ్చిన ఒక రోగిని అప్పటి డ్యూటీ డాక్టరు నిర్దాక్షిణ్యంగా వైద్యం చేయనని పంపేశారు. ఉన్నతాధికారులు స్పందించాల్సిన ఆవశ్యకత ఉంది.

ఎంఆర్‌ఐ స్కాన్‌లో పెరిగిన దోపిడీ...

జిల్లా వైద్యశాలలో ఎన్‌ఆర్‌ఐ ఆసుపత్రి సహకారంతో ఎంఆర్‌ఐ స్కానింగ్ సెంటర్‌ను గతంలో ఏర్పాటు చేశారు. రోగులకు పరీక్షలు చేసినందుకు ప్రభుత్వం ఎన్‌ఆర్‌ఐ హాస్పటల్‌కు నగదు చెల్లిస్తుంటుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఆరు గంటలలోపు పరీక్షలు చేస్తుంటారు. అయితే అక్కడ పనిచేసే టెక్నీషియన్ ఒకరు చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్‌ఐ చేయకూడదనే నిబంధన ఉంది. తెనాలి ఆసుపత్రిలో ఆ నిబంధనకు నీళ్లు వదిలేశారు. ప్రైవేటు వైద్యులు సిఫార్సు చేసిన రోగులకు ఇక్కడ స్కానింగ్ చేస్తున్నారు. ఇందుకు ఆసుపత్రిలోని డాక్టరు ఎవరో ఒకరితో సంతకం తీసుకుంటున్నారు. రోగి నుంచి రూ.3–5 వేల వరకు వసూలు చేస్తున్నారు. వాస్తవంగా ఇక్కడ స్కానింగ్ ఉచితమని తెలిసిందే. ఫిల్మ్ ఇవ్వాలంటే రూ.600–800 వరకు తీసుకునేవారు. ఇప్పుడు భారీ మొత్తం వసూలు చేస్తూ రిపోర్టు కూడా సంబంధిత ప్రైవేటు డాక్టరుకే పంపుతున్నారు. వీరికి కొందరు ప్రభుత్వ వైద్యులు, మరో విభాగంలో పనిచేసే ఉద్యోగి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిసింది. సదరు ఉద్యోగికి ప్రైవేట్ వైద్యశాలల నిర్వాహకులతో సత్సంబంధాలు ఉండటంతో దోపిడీ మరింత ఊపందుకున్నట్లు తెలిసింది.

ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఆర్‌ఐ స్కానింగ్

శివనామస్మరణతో మార్మోగిన శివక్షేత్రం

శివాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న భక్తులు

- మల్లేశ్వరస్వామి దర్శనానికి వేలాదిగా తరలివచ్చిన భక్తులు
- భక్తులకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన ఆలయ అధికారులు

పెదకాకాని: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన పెదకాకాని శివాలయం సోమవారం శివనామస్మరణతో మార్మోగింది. ఆలయంలో తెల్లవారుజాము నుంచే భక్తుల రాక ప్రారంభమైంది. వేలాదిగా తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. పెదకాకాని శ్రీ భ్రమరాంబ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో దశమి కార్తిక మాసం రెండో సోమవారం పురస్కరించుకుని కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేసేందుకు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయానికి స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజీ కొడాలి పుష్పలత దంపతులు విచ్చేసి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని యజ్ఞాల బావి నీటితో స్నానాలు చేసి భక్తులు ఆలయం చుట్టూ శివనామం స్మరిస్తూ ప్రదక్షిణలు చేశారు. ఇంటి వద్ద నుంచి వెంట తెచ్చుకున్న పూజా సామగ్రితో కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. పొంగళ్లు పొంగించి స్వామివారికి నైవేద్యంగా సమర్పించారు. అనంతరం భ్రమరాంబ మల్లేశ్వరస్వామిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులకు తర్వితగతిన స్వామి వారి దర్శనం జరిగేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్‌లలో ఉచితం గాపాలు, మజ్జిగ, తాగునీరు అందించారు. ప్రభలతో తరలివచ్చిన భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో అధికంగా అంత్రాలయ అభిషేకాలు, దర్శనాలు, ఏకవారాభిషేక పూజలు, రాహుకేతు పూజలు, అన్నప్రాసనలు, చెవిపోగులు కుట్టించడం, నామకరణలు, వాహనపూజలు, నవగ్రహ పూజలు జరిగాయి.

స్వామి వారి మూలవిరాట్

ఒక్క రోజే రూ.ఏడు లక్షల ఆదాయం

వివిధ సేవా కార్యక్రమాల ద్వారా స్వామివారికి సోమవారం ఒక్క రోజే రూ. 7 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలాకుమార్ తెలిపారు. కార్తిక పౌర్ణమి బుధవారం రోజుల భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. ఆలయ ప్రాంగణంలో కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. భక్తులకు అసౌకర్యం కలుగకుండా పోలీసులు, వైద్య సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది, పంచాయతీ సిబ్బంది సహాయ సహకారాలు అందించినట్లు ఉప కమిషనర్ తెలిపారు.

స్వామివారి సేవలో స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ జాయింట్ ఐజీ కొడాలి పుష్పలత దంపతులు

న్యూస్‌రీల్

వంగిపురం బీఎఫ్ఎస్ మోడల్ పాఠశాల పరిశీలన

సాక్షి ఎఫెక్ట్

ప్రత్తిపాడు: గుంటూరు జిల్లా వంగిపురం బీఎఫ్ఎస్ మోడల్ పాఠశాలను మండల విద్యాశాఖాధికారి సీహెచ్. రమాదేవి పరిశీలించారు. పాఠశాలలోని ఒక గది పల్లపు ప్రాంతంలో, మరొక గది మెరకలో ఉండటంతో చిన్నపాటి వర్షాలకు సైతం గదుల్లోకి నీరు చేరుతుందని, మోటార్లతో నీటిని బయటకు పంపుకోవాల్సిన దుస్థితి చోటు చేసుకుందంటూ సోమవారం 'సాక్షి'లో 'మో'డల్'బడి.. హడలే మరి' శీర్షికన కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో ఎంఈవో పాఠశాలను తనిఖీ చేశారు. నివేదికను జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులకు పంపనున్నట్లు తెలిపారు.

మల్లికార్జున స్వామికి ప్రత్యేక హారతులు

గుంటూరుఎడ్యుకేషన్: గుంటూరు మల్లికార్జున పేటలోని శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామివారి దేవస్థానంలో కార్తిక సోమవారాన్ని పురస్కరించుకుని స్వామివారు, అమ్మవారు విశేష అలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వామి వారికి ఆలయన ప్రధాన అర్చక స్వామి చంద్రశేఖర శర్మ 11 రకాల ప్రత్యేక హారతులు ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించారు.

పత్తి కొనుగోలుకు పల్నాడులో 11 కేంద్రాలు

నరసరావుపేట: ప్రభుత్వం పత్తి కొనుగోలులో రైతులు పాటించాల్సిన నాణ్యతా ప్రమాణాలకు సంబంధించిన వాల్‌పోస్టర్, కరపత్రాలను కలెక్టర్ కృతికా శుక్లా సోమవారం ఆవిష్కరించారు. భారత కాటన్ కార్పొరేషన్ (సీసీఐ) ద్వారా జిల్లాలో 11 జిన్నింగ్ మిల్లుల్లో త్వరలో కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయటం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే, డీఆర్‌ఓ ఏకా మురళి, ఆర్డీఓ కె.మధులత, జిల్లా వ్యవసాయాధికారి కె.జగ్గారావు, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ అధికారి కేవీఎన్ ఉపేంద్రకుమార్ పాల్గొన్నారు.

డబుల్ రోడ్డు పనులు పూర్తయితే మంచిదే



అమరావతి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో రూ.149 కోట్ల నాబార్డ్ నిధులతో ప్రారంభించిన అమరావతి–బెల్లంకొండ డబుల్ రోడ్డు మిగిలిన పనులు ఏడాదిన్నర తరువాత ప్రారంభించటం మంచిదేనని పెదకూరపాడు మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. సోమవారం మల్లాది–జూపూడి గ్రామాల మధ్య డబుల్ రోడ్డు పనులు పరిశీలించి మాట్లాడారు. గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో 70 కల్వర్ట్‌లు, రోడ్డు విస్తరణ, పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్లు నిర్మించడం జరిగిందన్నారు. ఏడాదిన్నర తర్వాత కాంట్రాక్టర్‌కు రావలసిన బిల్లులు విడుదల చేయడంతో మళ్లీ రోడ్డు పనులు ప్రారంభించారన్నారు.

పాలువాయి రైల్వేగేటు మూసివేత

రెంటచింతల: మాచర్ల– నడికుడి రైల్వే జంక్షన్ పరిధిలోని పాలువాయి రైల్వే గేటును రెండు రోజులపాటు మూసి వేస్తున్నట్లు నడికుడి సీనియర్ సెక్షర్ ఇంజినీర్ రాజేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాలువాయి రైల్వేగేటు పరిధిలో ట్రాక్ మరమ్మతుల నిమిత్తం మంగళ, బుధవారాలు గేటు మూసి వేస్తున్నట్లు వెల్లడించారు. మాచర్ల–గుంటూరు రోడ్డు మార్గంలో ప్రయాణించే ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రెండు రోజుల పాటు ప్రత్యామ్నాయ రహదారులలో ప్రయాణం చేయాలని ఆయన కోరారు. ఈ మార్గంలో మాచర్ల–గుంటూరు ప్యాసింజర్ రైలు యథావిధిగా నడుస్తుందన్నారు.

ప్రతి గ్రామం స్వచ్ఛతకు నిలయం కావాలి

అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

గుంటూరు వెస్ట్ : ప్రతి గ్రామం స్వచ్ఛతకు నిలయం కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. జిల్లా నీరు, పారిశుద్ధ్య కమిటీ సమావేశం సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య నిర్వహణకు పెద్దపీట వేయాలని, ఎక్కడా బహిరంగ మల విసర్జన లేకుండా చూడాలని అన్నారు. ఎక్కడైనా వ్యక్తిగత, సామూహిక మరుగుదొడ్లు అవసరం అనుకుంటే మంజూరుకు ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. తాగునీరు సరఫరాలో అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పీఎంఏవై గృహాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రధాన మంత్రి ఆవాస యోజన (పి.ఎం.ఏ.వై) గృహాల నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో హౌసింగ్, గ్రామ, వార్డు సచివాలయం, ఉపాధి హామీ పథకం, రీ సర్వే, రెవెన్యూ అంశాలు, ఏపీ సీఆర్డీఏ అంశాలపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పీఎంఏవై ద్వారా జిల్లాకు నిర్దేశించిన గృహాల నిర్మాణాలు పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రధానమంత్రి అవాస్ యోజన 2.0 పథకం ద్వారా ఇళ్లు నిర్మించుకోవటానికి ఆసక్తి ఉన్న వారి నుంచి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.

మహిళలు ఆరోగ్యకర పోషణపై అవగాహన పెంచుకోవాలి ...

ఐటీసీ మిషన్ సునేహరకల్‌సౌజన్యంతో మహిళా, శిశు అభివృద్ధి శాఖ రూపొందించిన పోషణ అవగాహన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్.ఎస్.కె.ఖాజా వలితో కలసి సోమవారం ఆవిష్కరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ సమతుల ఆహారం, ఐరన్, ఫోలిక్ యాసిడ్ వినియోగం, గర్భిణులు, పాలిచ్చే తల్లుల పోషణ, చిన్న పిల్లల ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు వంటి అంశాలపై అవగాహన పెంచడానికి పోస్టర్లను రూపొందించడం జరిగిందని చెప్పారు. పోషణలో ప్రతి కుటుంబం చైతన్యవంతం కావడం సమాజ ఆరోగ్యానికి కీలకమని అన్నారు. ఈ పోస్టర్లు గ్రామ స్థాయిలో అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని తెలిపారు.

రైతులు సీఎం యాప్‌లో నమోదు కావాలి....

రైతులు సీఎం యాప్‌లో నమోదు కావాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రూపొందించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ద్వారా క్వింటాలుకు (పత్తి) రూ.8110 మద్దతు ధర ఉందన్నారు. పత్తి కొనుగోలుకు నోటిఫైడ్ చేసిన జిన్నింగ్ మిల్స్‌లో రైతులు విక్రయించవచ్చన్నారు. ఇందుకు రైతులు రైతు సేవా కేంద్రంలో వ్యవసాయ సహాయకులను సంప్రదించి సీఎం యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కపాస్ కిసాన్ యాప్‌లో జిన్నింగ్ మిల్లు, విక్రయ తేదీ ఎంపిక చేసుకుని స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. మద్దతు ధర పొందవలసిన రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి తేమ శాతం 8 నుంచి 12 శాతం ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వివరించారు.

రెవెన్యూ ఉద్యోగుల వింత లీలలు

- ప్రజల సొమ్ము దోచుకుంటున్న వైనం
- రూ.6,44,875 లక్షలు స్వాహా చేసిన ఆర్‌ఐ
- సస్పెండ్ చేసి చేతులు దులుపుకున్న అధికారులు
- నగర పాలక సంస్థ రెవెన్యూ సెక్షన్‌లో మాయాజాలం

నెహ్రూనగర్: గుంటూరు నగర పాలక సంస్థలోని రెవెన్యూ విభాగంలో పనిచేసే ఉద్యోగులు ప్రజల ద్వారా వచ్చే ఆదాయాన్ని తమ జేబుల్లో వేసుకుని దర్జాగా బతికేస్తున్నారు. ఏదైనా విషయం బయటకు వస్తేనే తప్ప..లేకపోతే అంతా గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తున్నారు.

లక్షలు దిగమింగిన ఆర్‌ఐ

గాంధీ పార్కును 2023వ సంవత్సరంలో ఆధునికీకరించారు. పార్కులో ప్రవేశానికి చిన్నారులకు రూ.10, పెద్దలకు రూ.25 వసూలు చేస్తున్నారు. ప్రతి రోజూ వందల సంఖ్యలో సందర్శకులు వస్తుంటారు. సెలవు రోజులు, ఆదివారాల్లో పార్కు కిక్కిరిసిపోతుంది. గాంధీ పార్కు ద్వారా ప్రతి నెల లక్షల్లో ఆదాయం వస్తుంటుంది. రోజు వారీ కలెక్షన్స్ టికెట్ కౌంటర్ సిబ్బంది, ఆర్‌ఐ ఎప్పటికప్పుడు నగరపాలక సంస్థ క్యాష్ కౌంటర్‌లో జమ చేసి రశీదును ఏ–2 గుమస్తాకు అందజేయాల్సి ఉంటుంది. కానీ రోజువారీ కలెక్షన్స్ ఎప్పటికప్పుడు జమ చేయకుండా నామామాత్రంగా జమ చేసి మిగిలిన సొమ్ము తన సొంతానికి వాడుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీని విచారణ జరిపిన అధికారులు రూ.6,44,875 లక్షలు వాడుకుంటున్నట్లు తేల్చారు.

గతంలో చెక్కుల పేరుతో దోపిడీ

కొద్ది నెలల కిందట షాపు లీజుదారులు ఇచ్చిన చెక్కులను సకాలంలో పోస్టింగ్ వేయకుండా కార్పొరేషన్ ఆదాయానికి గండికొట్టే ప్రయత్నం చేశారు. నగరపాలక సంస్థ పరిధిలో ఏదైనా షాపు లీజుకు తీసుకోవాలంటే వేలం పాటలో పాల్గొని షాపును దక్కించుకుంటే దానికి సంబంధించి మూడు నెలల అడ్వాన్స్‌లు, ఇతర చెల్లింపులు జరిపిన తరువాత షాపును రెవెన్యూ అధికారులు కేటాయిస్తారు. అయితే మూడు నెలలపాటు షాపు అద్దె చెల్లించకపోతే ముందుగా తీసుకున్న అడ్వాన్స్‌లను సిస్టం ఆటోమెటిక్‌గా కట్ చేసుకుంటుంది. మూడు నెలల తరువాత నుంచి అద్దెకు సంబంధించి బకాయి రైజ్ అవుతుంది. ఆ నెల కూడా అద్దె చెల్లించకపోతే ప్రతి నెలా 10వ తేదీ తరువాత వందకు రెండు రూపాయల వడ్డీతో అద్దెకు యాడ్ అయి వస్తుంది. కొంత మంది లీజుదారులు అద్దె బకాయిలకు సంబంధించి చెక్కులను సకాలంలో ఇచ్చినప్పటి వాటిని సకాలంలో అధికారికంగా పోస్టింగ్ చేయకుండా పక్కన పెడుతుంటారు. తీరా లీజు గడువు పూర్తయ్యే సరికి బకాయి రసీదు లీజుదారుడికి అందజేస్తున్నారు. వడ్డీ చెల్లింపులు లక్షల్లో ఉండటంతో దానిని మాఫీ చేస్తామంటూ డబ్బులు గుంజుతున్నారు. రెవెన్యూ అధికారులు సిస్టంలోని లోసుగులు ఆసరాగా చేసుకుని సదరు వడ్డీని మాఫీ చేశారని ఆరోపణలు ఉన్నాయి.

రెవెన్యూ సిబ్బంది పాత్రపై అనుమానాలు

గాంధీ పార్క్‌లో టికెట్ కౌంటర్ నగదు స్వాహా విషయంలో రెవెన్యూ విభాగం సిబ్బంది పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పార్కు సిబ్బంది నుంచి వసూలు చేసిన నగదుని నగర పాలక సంస్థ ట్రెజరీకి చెల్లించకుండా రూ.6,44,875 లక్షలు వాడుకున్నారని తేల్చిన అధికారులు ఆర్‌ఐని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు నగరపాలక సంస్థకు జమ కాకుండా ఉండకపోవడంపై రెవెన్యూ సిబ్బంది పాత్ర కూడా ఉన్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరపాలక సంస్థకు చెందిన షాపులు, మార్కెట్లు, టాయిలెట్లు ఎవరైన వేలం పాటలో పాడుకుంటే సంబంధిత సిబ్బంది ద్వారా వసూలు చేయాల్సిన బాధ్యత రెవెన్యూ సెక్షన్ ఏ–2 2 గుమస్తాది. ప్రతి నెలా వచ్చే రాబడి, రోజు వారీ కలెక్షన్స్ ఆయా సిబ్బంది ద్వారా తెప్పించుకుని రికార్డ్ చేయాల్సిన బాధ్యత సదరు గుమస్తాది. కానీ రూ.6,44,875 లక్షలు నగరపాలక సంస్థకు జమ కాకుండా ఉన్నాయంటే సదరు గుమస్తా ఏం చేస్తున్నారో అని సిబ్బందే సందేహం వ్యక్తం చేస్తున్నారు. సెక్షన్ సూపరింటెండెంట్ ఏం చేస్తున్నారని సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. డబ్బులు వాడుకున్న వ్యవహారంలో రెవెన్యూ సిబ్బంది పాత్ర లేకుండా ఉండదని పలువురు ఆరోపిస్తున్నారు.

చాంపియన్ ఆఫ్ చాంపియన్స్‌గా విక్రమ్

గుంటూరువెస్ట్(క్రీడలు): గుంటూరు డిస్ట్రిక్ట్ ఫిట్నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో ఫిట్‌నెస్ కోచ్ జావెద్ నేతృత్వంలో నిర్వహించిన 2వ ఓపెన్ మిస్టర్ ఆంధ్రా బాడీ బిల్డింగ్ చాంపియన్‌షిప్–2025 చాంపియన్ ఆఫ్ చాంపియన్స్‌గా విక్రమ్ (వైజాగ్) నిలిచాడు. మోస్ట్ మస్క్యూలర్ మ్యాన్‌గా నాగేంద్ర(తణుకు), బెస్ట్ పోజర్ ఆఫ్ ది టోర్నీగా భాస్కర్ (వైజాగ్) నిలిచారు. అసోసియేషన్ కార్యదర్శి గౌతమ్, కోశాధికారి జావెద్‌లు మాట్లాడుతూ కార్యక్రమం విజయవంతం చేసిన బాడీబిల్డర్లతోపాటు స్పాన్సర్స్‌కు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో మరిన్ని పోటీలు నిర్వహిస్తామన్నారు. ఔత్సాహిక బాడీబిల్డర్స్‌ను ప్రోత్సహించడమే అసోసియేషన్ ప్రధాన ఉద్దేశమని చెప్పారు. అనంతరం విజేతలకు లలితా హాస్పటల్స్ అధినేత కార్డియాలజిస్ట్ డాక్టర్ రాఘవశర్మ, మాస్టర్స్ అథ్లెటిక్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు షేక్ లాల్‌వజీర్, గౌతమ్, జావెద్‌లు అందజేశారు.



రాష్ట్ర బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతలుగా నిలిచిన బిల్డర్స్

కర్లపాలెంలో అలముకున్న విషాదం

- ఎమ్మెల్యే కుమారుని వివాహ వేడుకలకు హాజరు
- తిరిగి వస్తుండగా ప్రమాదం
- ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి

కర్లపాలెం: బాపట్ల ఎమ్మెల్యే కుమారుని వివాహం సందర్భంగా ఏర్పాటుచేసిన సంగీత్ వేడుకల్లో పాల్గొని అప్పటిదాకా ఆనందంగా గడిపారు. కానీ ఆ ఆనందం ఎంతోసేపు నిలవలేదు. లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో కర్లపాలెంలో విషాదం అలముకుంది. ఎమ్మెల్యే కుమారుని వివాహం సందర్భంగా పాండురంగాపురంలోని ఓ రిసార్ట్‌లో సంగీత్ వేడుక ఏర్పాటుచేశారు. కర్లపాలెంకు చెందిన బలరామరాజు, అతని భార్య లక్ష్మిల కుమార్తె మాధవి, వియ్యపురాలు పుష్పావతి, మనవడు జయంత్‌వర్మ, మనవరాలు వైష్ణవి ఉదయ్‌పూర్ నుంచి విమానంలో ఆదివారం సాయంత్రం గన్నవరం వచ్చారు. బలరామరాజు లక్ష్మిలు విమానాశ్రయానికి వెళ్లి అందరూ కలసి కారులో సంగీత్ వేడుకలకు హాజరయ్యారు. వేడుకలు జరిగిన అనంతరం ముదునూరి శ్రీనివాసరావు కారులో బలరామరాజు, లక్ష్మి, పుష్పావతి, చిన్నారులు వైష్ణవి, జయంత్‌వర్మలు ఎక్కారు. మాధవి తన అక్కా బావలతో కలసి మరో కారులో కర్లపాలెం బయలుదేరారు. ముందుగా వస్తున్న ముదునూరి శ్రీనివాసరావు కారు, లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. తీవ్ర గాయాలతో బలరామరాజు, లక్ష్మి, పుష్పావతి, కారు నడుపుతున్న శ్రీనివాసరాజులు ఘటనా స్థలంలో మృతిచెందగా చిన్నారులు వైష్ణవి, జయంత్‌వర్మలకు తీవ్ర గాయాలయ్యాయి. వైద్య సేవల కోసం వైష్ణవిని చీరాలలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు, జయంత్‌వర్మను గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మృతి చెందడంతో కర్లపాలెంలో విషాదచాయలు అలముకున్నాయి. కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కర్లపాలెం తీసుకువచ్చారు. ఎమ్మెల్యే నరేంద్రవర్మ మృతుల కుటుంబాలను పరామర్శించారు. మృతి చెందిన బలరామరాజు, లక్ష్మి, పుష్పావతి భౌతికకాయాలకు కర్లపాలెంలో అంత్యక్రియలు నిర్వహించారు. ముదునూరి శ్రీనివాసరాజు భౌతికకాయాన్ని అతని బంధువులు స్వగ్రామం విజయవాడ సమీపంలోని ముత్యాలంపాడుకు తీసుకుని వెళ్లారు.

బలరామరాజు, లక్ష్మి మృతదేహాలు

పసుపు ధరలు
(సోమవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 355

కొమ్ములు : 298 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,000	13,900	12,360

కాయలు : 57 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,000	13,900	11,000

మొత్తం అమ్మకాలు : 266.25 క్వింటాళ్లు

–దుగ్గిరాల

మిర్చి యార్డు సమాచారం
(సోమవారం ధరలు)

వచ్చిన బస్తాలు	40,415
అమ్మకాలు	37,640
నిల్వ	7,834

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000–15,000
నంబరు-5	10,000–14,200
341	10,000–15,800

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500–15,200
నంబరు-5	10,000–14,300
341	10,000–16,000
సూపర్-10	10,000–14,800

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 – 15,000
బాడిగ-355	10,500 – 15,200
దేవనూరు డీలక్స్	10,000 – 14,700
ఆర్మూర్	10,000 – 12,700
తాలుకాయలు	5,500 – 7,500

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000–15,000
బాడిగ – 355	10,000–15,300
దేవనూరు డీలక్స్	10,500–14,800
తాలు	5,300 – 8,000

–కొరిటెపాడు (గుంటూరు)

అర్జీల పరిష్కారంలో వేగం పెంచాలి

జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా

బాధితుల సమస్యలు అలకిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ శ్రీవాత్సవ

గుంటూరు వెస్ట్: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్)లో వస్తున్న అర్జీలను మరింత వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని గల ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ కొన్ని అర్జీలతో బాధితులు పదే పదే వస్తున్నారని దీనిని నివారించాలన్నారు. కోర్టు పరిధిలో ఉన్నవి, పరిష్కారానికి అవకాశంలేని అర్జీలను సంబంధిత వ్యక్తులకు వివరించి ఇక రాకుండా చూడాలన్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం ఇతరులపై తప్పుడు అర్జీలు సైతం ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. ఇటువంటి వాటిపై అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్యలు చెప్పుకునేందుకు ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చేవారి పట్ల సిబ్బంది మర్యాదగా వ్యవహరించాలన్నారు. అనంతరం వచ్చిన 409 అర్జీలను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్ఓ షేక్ ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు విజయ లక్ష్మి, గంగరాజు, జిల్లా అధికారులతో కలిసి పరిశీలించారు.

స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఇప్పించండి

పెదకాకాని మండలం వెనిగండ్ల గ్రామంలోని హైస్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఓ ఉపాధ్యాయుడు నా స్పోర్ట్స్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నాడు. ఆ సర్టిఫికెట్లు వస్తే నాకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. ఎన్నిసార్లు అడిగినా తిప్పుకోవడంతో పాటు దురుసుగా ప్రవర్తిస్తున్నాడు. నాకు న్యాయం చేయండి.

– జాస్మిన్, వెనిగండ్ల

సంబంధం లేని విద్యుత్ బిల్లు కట్టమంటున్నారు

మాది వట్టిచెరుకూరు మండలంలోని లేమల్లెపాడు గ్రామం. మా తల్లి మరణ ధ్రువీకరణ పత్రం కోసం సచివాలయానికి వెళితే నాకు సంబంధించి నరసింహారెడ్డి, శ్రీధర్ రెడ్డి పేరుతో ఉండే విద్యుత్ మీటర్ల పెండింగ్ బకాయిలు సుమారు రూ.2500 కట్టమంటున్నారు. ఇదేమీ చోద్యమో నాకు అర్థం కావడంలేదు. నాకు తెలియని వ్యక్తులు, నాకు సంబంధంలేని వ్యక్తుల విద్యుత్ మీటర్ బిల్లు నేనెందుకు కట్టాలి. అధికారులు వేధిస్తున్నారు. న్యాయం చేయండి.

– భీమినేని రామారావు, లేమల్లెపాడు

వీడని కబ్జా కోరలు

- కూటమి నేత చెరలో లాం గ్రామంలోని రూ.20 కోట్ల విలువైన భూమి
- హైకోర్టు ఆదేశాలను బేఖాతరు చేసి అక్రమ కట్టడాలు చేస్తున్న సదరు నేత
- నోటీసులు జారీ చేసి చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం
- పంచాయతీ అధికారులు ఎన్ఓసీ విరమించుకున్నా కనెక్షన్ తొలగించని విద్యుత్ అధికారులు
- ఎకరం కొండ పోరంబోకులో బ్రిక్స్ కంపెనీ ఏర్పాటుకు గదులు నిర్మించి యంత్రాలు బిగిస్తున్న వైనం

ఆక్రమించిన ఎకరం భూమిలో నిబంధనలు అతిక్రమించి గదులు నిర్మిస్తున్న టీడీపీ మైనార్టీ నేత

తాడికొండ: తాడికొండ మండలం లాం గ్రామంలో రూ.20 కోట్ల విలువైన భూమికి కబ్జా కోరలు ఎంతకీ వీడటం లేదు. గ్రామానికి చెందిన టీడీపీ మైనార్టీ నేత ప్రభుత్వ కొండ పోరంబోకు స్థలంలో ప్రభుత్వ ధనంతో శ్మశానం కోసం నిర్మించిన ప్రహరీని హద్దుగా చేసుకొని కబ్జా వ్యవహారం కొనసాగిస్తున్నాడు. దీనిని గతంలో 'సాక్షి' వెలుగులోకి తీసుకురాగా రెవెన్యూ అధికారులు అది ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ నోటీసులు జారీచేసి పనులు నిలిపివేశారు. తహసీల్దార్ పంచాయతీ కార్యదర్శికి నోటీసులు జారీ చేసి విద్యుత్ కనెక్షన్ ఎన్ఓసీ ఏ ప్రాతిపదికన జారీ చేశారో చెప్పాలని నిలదీయడంతో ఆయన దానిని రద్దు చేసుకుంటున్నట్టు వివరణ జారీచేసి విద్యుత్ అధికారులు కనెక్షన్ తొలగించాలంటూ నోటీసు ద్వారా తెలియజేశారు.

■ అయితే విద్యుత్ అధికారులు కనెక్షన్ తొలగింపునకు మీనమేషాలు లెక్కించడంతో సదరు కబ్జాదారుడు కోర్టును ఆశ్రయించాడు. విచారించిన కోర్టు రెండు వారాల గడువులోగా ఆక్రమణలో ఉన్న స్థలానికి సంబంధించిన హక్కులను అధికారులకు అందజేయాలని, లేని పక్షంలో రెండు నెలల అనంతరం ఆక్రమణలను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేశారు. అయితే రెండు వారాలు గడువు ముగిసినప్పటికీ సదరు కబ్జా చేసిన కూటమి మైనార్టీ నాయకుడు తనవద్ద ఉన్న ఆధారాలు సమర్పించలేదు సరికదా సదరు స్థలంలో మళ్లీ నిర్మాణాలు మొదలు పెట్టడం విశేషం. ఇటీవలి కాలంలో నిర్మాణ కంపెనీకి సంబంధించిన సామగ్రి, యంత్రాలు దించడంతో పాటు పెద్దను అక్రమంగా నిర్మిస్తున్నా అటు రెవెన్యూ, ఇటు పంచాయతీ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తుండటం వెనుక అంతర్యం ఏమిటో అని సర్వత్రా చర్చించుకుంటున్నారు.

■ గతంలో ఇదే సర్వే నెంబర్ 199/ఎ లో ఆక్రమణలు ఉన్నాయంటూ సదరు కూటమి మైనార్టీ నేత కోర్టును ఆశ్రయించి పేదలు నివాసం ఉంటున్న 40 ఇళ్లను నిట్టనిలువునా కూల్చివేయించి, కొందరి వద్ద చేతులు తడుపుకొని వదిలేశాడు. దీనిపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నా సదరు వ్యవహారంపై అధికారులు దృష్టి సారించలేదు సరికదా ఆ నేతకు రూ.20 కోట్ల విలువైన ప్రభుత్వ స్థలం అప్పనంగా అప్పగించడం వెనుక అంతర్యం ఏమిటా అని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లాం గ్రామానికి చెందిన మరో ప్రజా ప్రతినిధి కుమారుడి చెంతలో కూడా కొండ పోరంబోకులోని సంబంధించి 3 ఎకరాలు భూమి కబ్జాకు గురైందని గ్రామస్తులు చెబుతున్నారు. రాజధాని నేపథ్యంలో భూముల ధరలు ఆకాశాన్నంటిన నేటి రోజుల్లో రూ. కోట్ల విలువైన ప్రజాధనం అన్యాక్రాంతం అవుతున్న నేపథ్యంలో అయినా అధికారులు దృష్టి సారించి కబ్జా కోరల నుంచి స్థలాలను విడిపించాలని పలువురు కోరుతున్నారు.

జిల్లాలో 4.1 మి.మీటర్ల సగటు వర్షపాతం

కొరిటెపాడు(గుంటూరు): గుంటూరు జిల్లాలో ఆదివారం ఉదయం నుంచి సోమవారం ఉదయం వరకు 12 మండలాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా తాడికొండ మండలంలో 18.4 మిల్లీమీటర్ల వర్షం కురవగా, అత్యల్పంగా మేడికొండూరు మండలంలో 0.2 మి.మీ వర్షం కురిసింది. సగటున 4.1 మి.మీ వర్షపాతం నమోదైంది. వివిధ మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు ఇలా ఉన్నాయి.. పొన్నూరు మండలంలో 16.2 మి.మీ., గుంటూరు తూర్పు 11.8, గుంటూరు పశ్చిమ 7.2, ప్రత్తిపాడు 5, చేబ్రోలు 4.2, కాకుమాను 4.2, తుళ్లూరు 4.2, ఫిరంగిపురం 1.8, పెదకాకాని 1, తాడేపల్లి మండలంలో 0.4 మి.మీ చొప్పున వర్షం కురిసింది.

సుప్రీంలో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలి

ఎంపీ శ్రీకృష్ణదేవరాయలుకు వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ ప్రతినిధులు

గుంటూరు ఎడ్యుకేషన్: విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చిన 2010కి ముందుగా నియమితులైన ఉపాధ్యాయులను దరూ టెట్‌లో ఉత్తీర్ణులు కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రభుత్వ పరంగా రివ్యూ పిటిషన్ వేసేలా చర్యలు చేపట్టాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.పెదబాబు, డీకే సుబ్బారెడ్డిలు డిమాండ్ చేశారు. సోమవారం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలును గుంటూరు బృందావన్‌గార్డెన్స్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో కలిసిన ఎస్టీయూ ప్రతినిధుల బృందం టెట్ ఇబ్బందులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. పార్లమెంట్ సమావేశాల్లో విద్యాహక్కు చట్టం–2009కు సవరణలు చేసి, సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులను టెట్ నుంచి మినహాయించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీని కలిసిన వారిలో ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి.ప్రసాదరావు, రాష్ట్ర కౌన్సిలర్ కె.శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు వై.శ్యామ్‌బాబు, పి.శ్రీనివాసరావు, పి.దిబ్బయ్య, జి.జోజప్ప తదితరులు ఉన్నారు.

SOUTH INDIAN Bank

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్ [illegible] ro1021@sib.co.in

Ref:- RO/9021/REC/GEN/89/25-26 తేది: 03.11.2025

ఇ-వేలం అమ్మకం ప్రకటన

[illegible]

విక్రయించు తేది: 15.12.2025 ... ఇ-వేలం తేది మరియు సమయం: 16.12.2025 ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు

www.southindianbank.com ... https://bankeauctions.com

తేది: 03.11.2025 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ

ఏఎన్‌యూ నానో టెక్నాలజీ ఫలితాలు విడుదల

ఏఎన్‌యు(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని నానో టెక్నాలజీ కోర్సులో ఆగస్టులో జరిగిన 5/5 రెండో సెమిస్టర్ పరీక్షల ఫలితాలను సీఈ ఆలపాటి శివప్రసాదరావు సోమవారం విడుదల చేశారు. 25 మంది పరీక్షలు రాయగా వారిలో 20 మంది ఉత్తీర్ణత సాధించారు.

పీజీ కోర్సుల రెండో సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలు..

వర్సిటీ పరిధిలో జనవరిలో జరిగిన పీజీ కోర్సుల రీవాల్యుయేషన్ ఫలితాలను సీఈ శివప్రసాదరావు విడుదల చేశారు.

ఎంఏ ఆర్కియాలజీ, పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్, ఎంబీఏ మీడియా మేనేజ్మెంట్, ఎంబీఏ టీటీఎం, ఎంబీఏ హాస్పటల్ అడ్మినిస్ట్రేషన్ కోర్సుల రెండవ సెమిస్టర్, ఎంఎస్సీ ఫుడ్ సైన్స్ కోర్సు మొదటి సెమిస్టర్ రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేశారు.

బీపీఈడీ, ఎంపీఈడీ పరీక్షల షెడ్యూల్..

వర్సిటీ పరిధిలో బీపీఈడీ, ఎంపీఈడీ, డీపీఈడీ కోర్సుల 3వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లమెంటరీ పరీక్షల షెడ్యూల్‌ను సీఈ ఆలపాటి శివప్రసాదరావు విడుదల చేశారు. విద్యార్థులు ఈనెల 21లోగా ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. డిసెంబరు 1 నుంచి పరీక్షలు జరుగుతాయని వివరించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక ధరకి తీసుకుంటాం. ✆ 88024 89999

■ బంగారం కొనబడును. బ్యాంకులో ఇతర ప్రైవేటుసంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొనబడును. (స్పాట్‌క్యాష్) సంప్ర॥ ✆ 8790741166

WANTED

■ మాచర్ల లోని గోదావరి ఆంధ్ర కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ వారి ఫైనాన్షియల్ ఆర్గనైజేషన్ నందు పని చేయుటకు బ్రాంచ్ మేనేజర్, లోన్ ఆఫీసర్స్ కావలెను. అర్హత: డిగ్రీ/ పి.జి రిటైర్డ్ బ్యాంకింగ్/ NBFC ఎంప్లాయిస్‌కి మరియు మాచర్ల లోకల్ వారికి ప్రాధాన్యత. సంప్ర: Ph: 7893794796, 7207494496, 8121294296, 7337394396

■ Wanted Female Nurse for home patient. Exp: B.Sc Nursing & Food and Nutrition. Timings: Morning 6am to 6pm pls send ur Biodata with photo to following mail ID (staffbala5@gmail.com)

■ గుంటూరులో గల ప్రముఖ బార్ & రెస్టారెంట్‌లో పనిచేయుటకు సప్లయర్స్ కావలెను. రూమ్ + భోజనం ఫ్రీ. సంప్ర॥ 7075338338

■ Wanted delivery Boys & Girls Shift : General, Koritepadu Main Road, Gnt, Sal:18000 to 20000/- Qul: 10th, Bike & Driving Licence must. 9246203075 / 7780230461

■ ప్రముఖ సంస్థ నందు వంట, శుభ్రం చేయుటకు 19,35సం॥ మధ్య వయస్సు గల స్త్రీలు కావలెను. వారి పిల్లలకు ఉచిత చదువు, భోజన వసతి కలదు. మాతృశ్రీ చిల్డ్రన్ హోమ్. 9390403143

■ ప్రముఖ Ltd కంలో సూపై, Asts, స్టోర్ ఇంచార్జి, డ్రైవర్స్ ITI Dip, B.Tech All Ex ఆర్మీ కావలెను. రూం+భో PF+ ESI జీ: 18-32 వేలు. ✆ 91007 91079

■ Best Money Gold సంస్థ నందు విజయవాడ, గుంటూరులో పని చేయుటకు రిటైర్డ్ పోలీసు అధికారి, లాయరు కావలెను. సెల్ : 63840 02617.

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ఎడిషన్ రూ.475/- మాత్రమే ప్రతి అదనపు లైను రూ.100 మాత్రమే గుంటూరు 7075167663 7075167541

గమనిక [illegible]

'తాడికొండ'లో బిల్లుల నగదు గోల్‌మాల్!

- పంచాయతీ కాంట్రాక్ట్ ఉద్యోగి చేతివాటం
- నగదు వసూలు చేసి రసీదులు ఇవ్వని వైనం
- స్వర్ణ పంచాయతీ యాప్‌లో బకాయిల జాబితా
- లబోదిబోమంటున్న గ్రామస్తులు

పంచాయతీ కార్యదర్శిని నిలదీస్తున్న గ్రామస్తులు

తాడికొండ: తాడికొండ గ్రామ పంచాయతీలో పన్నుల నగదు గోల్‌మాల్ జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇటీవల స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఆన్‌లైన్ చేయడంతో విషయాలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. పంచాయతీ పన్నుల వసూళ్లలో చేతివాటం ప్రదర్శించి రసీదులు ఇవ్వని కాంట్రాక్టు ఉద్యోగి ప్రస్తుతం ముఖం చాటేశాడు. అతను రాకపోవడంతో అక్కడ సిబ్బంది ఆ వ్యక్తిపై నెపం పెట్టి పన్ను బకాయిల వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్త పడటం గమనార్హం.

అధికారులను నిలదీసిన గ్రామస్తులు..

కొందరు గ్రామస్తులకు బకాయిలు చూపుతుండటంతో వారు సోమవారం పంచాయతీ కార్యాలయానికి వచ్చి కార్యదర్శిని నిలదీశారు. తాము 2021కి సంబంధించి బిల్లులు చెల్లించినా స్వర్ణ పంచాయతీ యాప్‌లో ఎందుకు బకాయి చూపిస్తున్నారంటూ నిలదీశారు. అది తమ హయాంలో జరగలేదని రసీదు ఇస్తే పరిశీలించి చెబుతామన్నారు. రసీదు పుస్తకం తీసి విచారణ చేస్తే అసలు విషయం బయట పడుతుంది కదా అని ప్రశ్నించగా అసలు పుస్తకాలే తమ వద్ద లేవని తెలపడం గమనార్హం. కార్యాలయంలో ఓ కాంట్రాక్ట్ ఉద్యోగి చేతివాటం ప్రదర్శించి పన్ను బదిలీకి రూ.3 వేలు చెల్లించాలంటూ ఎలాంటి రసీదులు లేకుండా వసూళ్లకు పాల్పడ్డారని సమాచారం. ఇలా రూ.3 లక్షల వరకు గోల్‌మాల్ జరిగినట్లు తెలుస్తోంది. అయితే గ్రామస్తుల్లో కొంతమందికి నవీకరణ జరగ్గా, కొందరికి వేర్వేరు సంవత్సరాల్లో బకాయిలు ఉన్నట్లు చూపుతోంది. రసీదులు ఇవ్వకుండా ఆ కాంట్రాక్టు ఉద్యోగి నగదు స్వాహా చేసినట్లు తెలుస్తోంది.

జేబులు నింపుకొంటున్నారు

పంచాయతీ పాలకవర్గం దృష్టికి ఈ వ్యవహారం రాగా ట్రాన్స్‌ఫర్ ఫీజు పేరుతో జరుగుతున్న అక్రమాలపై సిబ్బందిని నిలదీశారు. రూ.1000 మాత్రమే వసూలు చేసి రసీదు ఇవ్వాలని తీర్మానం చేశారు. అప్పటి నుంచి మాత్రమే రసీదులు ఇస్తున్న సదరు ఉద్యోగిపై ఎందుకు చర్యలు తీసుకోలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ట్రాక్టర్ డ్రైవర్ పేరిట, స్వీపర్ పేరిట బిల్లులు చెల్లింపులు జరిగిన విషయం తాజాగా బయటపడింది.

రసీదులు చూపుతున్న బాధితుడు సీతారెడ్డి

మరమ్మతుల పేరుతో స్వాహా ..

కార్యాలయ నిర్వహణ, మరమ్మతుల పేరుతో రూ. లక్షలు చేతులు మారి ప్రస్తుత సిబ్బంది జేబులు నింపుకుంటున్నారని తెలుస్తోంది. ఈ బిల్లులను పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారి ఖాతాల్లో జమచేసి వాటిని దొడ్డిదారిలో జేబులో వేసుకుంటున్నారని భోగట్టా. ఇందులో అనుకూలమైన వ్యక్తుల ఖాతాలను నగదు బదిలీ చేయాల్సిన అవసరం ఏముందని పలువురు ప్రశ్నిస్తున్నారు. జీతానికి మించి నగదు వారి ఖాతాల్లోకి బదిలీ చేసి ఎవరి తీసుకున్నారు అనేది ఇక్కడ అంతుచిక్కని ప్రశ్నగా మారింది. సంబంధిత అధికారులు ఇకనైనా తాడికొండ గ్రామ పంచాయతీపై దృష్టి సారించి నిగ్గు తేల్చాల్సిన అవసరం ఉందని పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

బిల్లులు చెల్లించినా బకాయి చూపించడం దుర్మార్గం

ఏటా బిల్లులు చెల్లిస్తున్నాను. నాది బకాయి జాబితాలో చూపించడం దుర్మార్గం. రసీదులు దాచిపెట్టి ఇచ్చిన వారికి మాత్రమే చెల్లింపు జాబితాలో చూపిస్తున్నారు. మిగిలిన వారి వద్ద ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. పూర్తిగా విచారణ చేసి ప్రజాధనం రికవరీ చేయాలి

– సీతారెడ్డి, బాధితుడు, తాడికొండ

విచారణ జరుగుతోంది

ప్రస్తుతం నగదు గోల్‌మాల్‌పై ఉన్నతాధికారులు ఆడిట్ చేసి విచారణ చేస్తున్నారు. పూర్తి వివరాలు అప్పుడు బయటకు వస్తాయి. ఇప్పుడే ఏం చెప్పలేను.

– రమణయ్య, పంచాయతీ కార్యదర్శి, తాడికొండ

■ **గ్రంథాలయ సర్టిఫికెట్ కోర్సుకు దరఖాస్తుల స్వీకరణ**

గుంటూరు ఎడ్యుకేషన్: గుంటూరు అరండల్‌పేట లోని వావిలాల సంస్థ గ్రంథాలయ శాస్త్ర పాఠశాల ఆధ్వర్యంలో గ్రంథాలయ సర్టిఫికెట్ కోర్సులో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు సంస్థ ప్రిన్సిపాల్ డి.రాంబాబు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియెట్ పూర్తి చేసి 18 ఏళ్ల వయసు నిండిన అభ్యర్థులు తెలుగు, ఇంగ్లిషు మీడియంలో గల కోర్సులను ఎంపిక చేసుకోవచ్చునని తెలిపారు.

■ **హత్యాయత్నం కేసులో జైలు**

మేదరమెట్ల: హత్యాయత్నం కేసులో కోర్టు ఏడేళ్ల జైలు శిక్ష విధించిందని కొరిశపాడు ఎస్ఐ సురేష్ సోమవారం తెలిపారు. కొరిశపాడు మండలం కృష్ణంరాజువారిపాలెం గ్రామానికి చెందిన మోదుగుల సోమిరెడ్డి అదే గ్రామానికి చెందిన భవనం చిన్నారెడ్డిపై 2020లో దాడి చేశాడు. అప్పట్లో కేసు నమోదు చేసి సోమిరెడ్డిని అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించి సోమిరెడ్డికి ఏడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.10 వేల జరిమానా విధించినట్లు అద్దంకి అసిస్టెంట్ సెషన్స్ జడ్జి వెంకటనాగ లక్ష్మీ సోమవారం తీర్పును వెలువరించారని ఎస్ఐ తెలిపారు.

అర్జీల పరిష్కారంపై దృష్టి

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

సమస్య అలకిస్తున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం: పోలీసు సిబ్బంది అర్జీల పరిష్కారంపై దృష్టి పెట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. సోమవారం నగరంపాలెంలోని జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలోని హాల్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అర్జీలను ఎస్పీ స్వీకరించారు. ఫిర్యాదుదారులకు సంబంధించి సమస్యలపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. బాధితులకు నిర్ణీత వేళల్లో చట్టపరంగా పరిష్కారం చూపాలని స్పష్టంచేశారు. అర్జీలు పునరావృతం కావొద్దని సూచించారు. జిల్లా ఏఎస్పీ జీవీ రమణమూర్తి (పరిపాలన), డీఎస్పీలు శ్రీనివాసరెడ్డి (మహిళా పీఎస్), బీవీ మధుసూదనరావు (సీసీఎస్), బెల్లం శ్రీనివాసరావు (ట్రాఫిక్)లు అర్జీలు స్వీకరించారు.

LIC HFL LIC HOUSING FINANCE LTD

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

గుంటూరు ఏరియా ఆఫీస్: డోర్ నెం. 6-21-21, గ్రౌండ్ ఫ్లోర్, గోగుల హౌస్, 9/2 అరండల్‌పేట, గుంటూరు-522002. ఫోన్: 0863-2254743, 9704653695.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) ... సెక్యూరిటైజేషన్ ... 2002 ... [illegible]

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు (ఇఎండి) (10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు జమచేయవలసిన)
లోన్ ఖాతా నెం. 710800007974 శ్రీ పెదకల బాజి బాషా (ఋణగ్రహీత) సహ-ఋణగ్రహీతలు: 1. శ్రీమతి పెదకల షైజాది, 2. శ్రీ పెదకల బాషా... గుంటూరు ఏరియా ఆఫీసు: 9704653695 9704020357 9949901281	సేల్ డీడ్ నెం. 4866/2002 ... [illegible] ... డో నెం.11-6-41/1, డి.నం. 109A ... 242 చ.గ. ... [illegible]	రూ. 1,42,00,000/-	రూ. 14,20,000/-	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: HDFC BANK Account Number:- LHFLVW710800007974 IFSC Code:- HDFC0000109 Property Id:- VW710800007974
		బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-		

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankeauctions.com
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	27.11.2025 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల మధ్యన
కెవైసి / ఆన్‌లైన్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	16.12.2025 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయము	17.12.2025 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు (with auto extension)

[illegible] ... "M/s. C1 India Pvt Ltd" ... https://bankeauctions.com ... M/s. C1 India Pvt Ltd ... Email Id: andhra@c1india.com ... M/s. C1 India Pvt Ltd, ... https://bankeauctions.com ... ఫోన్: 9704653695, 9704020357, 9949901281.

తేది: 04.11.2025, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కార్తిక శోభ.. భక్తుల పులకింత

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో పూలతో అలంకరించిన శివలింగం ఆకారం

లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

శివాలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరిన భక్తులు

మంగళగిరి టౌన్: కార్తిక శోభతో ఆలయాలకు వచ్చిన భక్తుల మది భక్తిభావంతో పులకించింది. కార్తిక మాసంలో రెండో సోమవారం దీపాల కాంతులతో ఆలయాలకు ఆధ్యాత్మిక శోభ చేకూరింది. మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాలలోని శైవ ఆలయాలతో పాటు పలు ఆలయాలు ఉదయమే భక్తులతో పోటెత్తాయి. స్వామి దర్శనంతో పులకించిన భక్తులు ఓం నమః శివాయ అంటూ నీలకంఠుడ్ని కీర్తించారు. మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించేందుకు బారులు తీరారు. మహిళలు ధ్వజస్తంభం వద్ద దీపాలు వెలిగించి ప్రత్యేకంగా అలంకరించారు.నగర పరిధిలోని శివాలయంలో స్వామివారికి కార్తిక దీపాలు వెలిగించి మహిళభక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎస్ఐ హరిబాబు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

ఫిరంగిపురం: ఫిరంగిపురంలోని వేణుగోపాల స్వామి ఆలయం, కాళహస్తీశ్వర ఆలయం, నగరేశ్వరస్వామి ఆలయాల్లో భక్తులు పూజలు చేసి ఉసిరి చెట్లువద్ద కార్తిక దీపాలు వెలిగించారు.

క్లుప్తంగా

జిల్లా హ్యాండ్‌బాల్ పోటీలకు దుగ్గిరాల విద్యార్థులు

దుగ్గిరాల: జిల్లా స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు దుగ్గిరాల జెడ్పీ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారని హెచ్ఎం ఎస్.శోభాదేవి తెలిపారు. సోమవారం దుగ్గిరాల బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు వెంకట లక్ష్మి అండర్–17 విభాగంలో, అక్షయ, సువర్ణ అండర్–14 విభాగంలో అర్హత సాధించారని వారిని ఉపాధ్యాయులు అభినందించారని పేర్కొన్నారు.

బీసీ కమ్యూనిటీ హాలు నిర్మాణానికి స్థలం వితరణ

ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడులో బీసీలకు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి దాతలు పదిసెంట్లు స్థలం సోమవారం కేటాయించారు. ఈ సందర్భంగా స్థల దాతలు పెదరత్తయ్య, సుబ్బారావు, రమణ, ప్రసాద్, భాస్కరరావుకు బీసీ నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, కృష్ణ, కొండలు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరం

తాడేపల్లి రూరల్: వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ ఉమెన్ డెవలప్‌మెంట్ సెల్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేఎల్ఈఎఫ్ కార్యదర్శి కోనేరు శివకాంచనలత మాట్లాడుతూ కేఎల్‌యూ బోర్డు సభ్యులు, కోశాధికారి కలగర నాగలింగేశ్వరరావు సంస్మరణార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. గుంటూరుకు చెందిన కిమ్స్ షికారా, కిమ్స్ చక్ర ఆస్పత్రుల సహకారంతో వర్సిటీలోని ఆచార్యులకు, సిబ్బందికి ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశామని పేర్కొన్నారు. సుమారు 70 మందికిపైగా పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ డాక్టర్ పార్థసారథి వర్మ, ప్రో వీసీలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్, డాక్టర్ కె.రాజశేఖరరావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావుతదితరులు పాల్గొన్నారు.

కార్మిక వర్గం చూపు.. సోషలిజం వైపు

మంగళగిరి టౌన్: ప్రపంచవ్యాప్తంగా సోషలిజం వైపు కార్మికవర్గం చూస్తోందని సీపీఎం మంగళగిరి పట్టణ కార్యదర్శి వి.వి.జవహర్‌లాల్ అన్నారు. మంగళగిరి నగర పరిధిలోని సీపీఎం కార్యాలయంలో సోవియట్ విప్లవ వార్షికోత్సవం కరపత్రాలను సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు రాఘవులు, బాలకృష్ణ, గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

'ఆర్డీఎస్'తో నిరంతర విద్యుత్

ఫిరంగిపురం: మండలంలోని అల్లంవారిపాలెం సబ్‌స్టేషన్ నుంచి 33–11కేవీ మేడికొండూరు సబ్‌స్టేషన్, భవనం స్పిన్నింగ్ మిల్లు మీదుగా భీమినేనివారిపాలెం వరకు 14.5 కిలోమీటర్లు వరకు ఏర్పాటు చేసిన 33 కేవీ లైన్ విజయవంతమైనట్లు విద్యుత్‌శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్ సోమవారం తెలిపారు. ఆర్‌డీఎస్ (పునరుద్ధరిత పంపిణీ రంగ పథకం)లో భాగంగా రూ.2.3 కోట్ల వ్యయ అంచనాతో ఈలైను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

సీఎస్ఆర్ పార్టనర్‌షిప్ డ్రైవ్

మంగళగిరి టౌన్: ఆటోనగర్ ఐటీపార్క్‌లోని ఎఫెక్ట్రానిక్స్ కంపెనీ ఆధ్వర్యంలో సోమవారం సీఎస్ఆర్ పార్టనర్‌షిప్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గుంటూరు ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, మంగళగిరి ఐఎల్ఏ కమిషనర్ డాక్టర్ ఎం.ఎల్. నరసింహారావు, నవులూరు ఐఏఎల్ఏ కమిషనర్ అబ్దుల్ రహీంలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు

- ప్రభుత్వం వెంటనే ఈ ప్రక్రియను నిలిపివేయాలి
- వైఎస్సార్ సీపీ నేతలు

ఉండవల్లిలో కోటిసంతకాల సేకరణ

కొత్తపేటలో సంతకాలు సేకరిస్తున్న నేతలు

చిలువూరులో..

తాడేపల్లిరూరల్: రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ ఉత్సాహంగా జరుగుతోందని, ప్రజలు ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని వైఎస్సార్ సీపీ స్టేట్‌బూత్ లెవల్ సెక్రటరీ రవీంద్ర అన్నారు. సోమవారం తాడేపల్లి రూరల్ పరిధిలోని ఉండవల్లి దళితవాడలో పార్టీ ఉండవల్లి అధ్యక్షుడు మున్నంగి వీర సురేంద్రరెడ్డి ఆధ్వర్యంలో, బ్రహ్మానందపురం 8వ వార్డు అధ్యక్షులు గోపనబోయిన శేఖర్, 17వ వార్డు అధ్యక్షులు ఈటె శాంతారావు ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్రముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, వైఎస్సార్‌సీపీ తాడేపల్లి రూరల్ అధ్యక్షులు అమరా నాగయ్య సూచనల మేరకు, ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉండవల్లిలో జరిగిన కార్యక్రమంలో నేతలు జంగా చంద్రశేఖర్‌రెడ్డి, కూరపాటి బుల్లిబాబు, సుబ్బారావు, వల్లభాపురం శివశంకర్, గడ్డం తంబి, తమ్ముల ప్రేమ్‌కుమార్, పల్లప్రోలు అశోక్‌రెడ్డి, సాయి శివారెడ్డి, అనీల్, జోషి, బాబు, రాయిరవి, చిన్నబాబు, వాసు, జెర్రిబోతుల రాజు, విస్తర్ల అనీల్, సంగం పేతురు తదితరులు పాల్గొన్నారు. 8వ వార్డులో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నేతలు దర్శి రమేష్, పుష్పరాజు, ఆయూబ్, వర్ల అఖిల్, తంబి సాయి భార్గవ్, పిల్లి శామ్యూల్, ఏసురత్నం, రిక్కీ చిట్టిబాబు, 17వ వార్డులో జరిగిన కార్యక్రమంలో మహమ్మద్ సర్దార్, ఉండ్రు కళ్యాణ్, తొట్టెంపూడి వికాస్, ఈదుల మూడి బన్ను, కూడలి విజయ్, ముస్తఫా, దొంత హుస్సేనమ్మ, జాన్‌పాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: మెడికల్ కళాశాలలను కూటమి ప్రభుత్వం ప్రైవేటుపరం చేయడాన్ని వ్యతిరేకిస్తూ కోటిసంతకాలు సేకరిస్తున్నట్లు జెడ్పీటీసీ సభ్యురాలు దాసరి కత్తిరేణమ్మ అన్నారు. మండలకేంద్రంలోని కొత్తపేటలో సోమవారం సాయంత్రం ఇంటింటికి వెళ్లి సంతకాలు సేకరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కొమ్మారెడ్డి చిన్నప్పరెడ్డి, పెరికల చిన్నా, వై.హేమలతారెడ్డి, బాలిరెడ్డి, ఇజ్రాయిల్, ఎన్.నిర్మల, జ్యోతి, వేళంగిణి, మరియరాణి, కె.శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

దుగ్గిరాల: దుగ్గిరాల మండలం చిలువూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణను వైఎస్సార్‌సీపీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు, దుగ్గిరాల మండల అధ్యక్షులు టి.శివగోపయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు చిలువూరు ఫిలోమిన, మండల ఉపాధ్యక్షులు నూతక్కి కోటేశ్వరరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు షేక్ సుభాని, దూరు జార్జి, చిలువూరు నాగమల్లేశ్వర రావు, మేకల వంశీ, చిలువూరు ప్రవీణ్, సాయి కార్తీక్, పి.చిన్ని, అరుణ్, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

తుఫాన్ బాధిత చేనేత కార్మికులకు సాయం చేయండి

మంగళగిరి టౌన్: ఇటీవల సంభవించిన మోంథా తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా చేనేత కార్మికులు తీవ్రంగా నష్టపోయారని, వారికి ఆర్థిక సాయాన్ని వెంటనే అందజేయాలని రాష్ట్ర చేనేత కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. దీనిపై చేనేత శాఖ మంత్రి సవితను సోమవారం ఆమె కార్యాలయంలో కలసి మెమొరాండం అందజేశారు. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పిల్లలమర్రి బాలకృష్ణ, పిల్లలమర్రి నాగేశ్వరరావు, చేనేత కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పూర్ణచంద్రరావు, ప్రజాతంత్ర చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నేత కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎస్ఆర్ఎంలో ఐఈఈఈఈ వ్యవస్థాపక వేడుకలు

మంగళగిరి టౌన్: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం ది ఇనిస్టిట్యూషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్స్ ఇంజినీర్స్ (ఐఈటీఈ) విజయవాడ సెంటర్ 72వ వ్యవస్థాపక వేడుకలు ప్రారంభమయ్యాయి. ఐఈటీఈ విజయవాడ కేంద్ర చైర్మన్ డాక్టర్ బి. సూర్యప్రసాదరావు, కార్యదర్శి డాక్టర్ షేక్ రియాజుద్దీన్‌లు వేడులకు హాజరై ప్రసంగించారు. యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య సతీష్‌కుమార్, ఈసీఈ విభాగం అధిపతి డాక్టర్ కె.ఎ. సునీత మాట్లాడారు. సీనియర్ సభ్యులైన డాక్టర్ పి. కాశీప్రసాద్, డాక్టర్ ఎం. వేణుగోపాల్‌రావును ఐఈటీఈ చైర్మన్ సూర్యప్రసాదరావు, వీసీ సతీష్‌కు మార్ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

భూమి కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం ఇవ్వాలి

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): గుంటూరు నుంచి నడికుడి మీదుగా సికింద్రాబాద్ రైల్వే డబల్ లైన్ నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు తగిన విధంగా నష్టపరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ సోమవారం పీజీఆర్ఎస్ ప్రాంగణంలో రైతులు, పేదలు ధర్నా నిర్వహించి, జాయింట్ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సూర్యదేవర వెంకటేశ్వరరావు, నర్రా మురళీకృష్ణ, కోట రమేష్, వెదల్లపల్లి వీరాంజనేయులు, కనకమెళ్ళ సూర్యనారాయణ, అమర శివప్రసాద్, కొరపాటి శివబాబు, పెరవల్లి సాంబయ్య, మేకల శివ, దొప్పలపూడి పిచ్చమ్మ, స్వాతి మున్నేసా, బీరంగుల రాణి పాల్గొన్నారు.

గండి.. చెప్పినా పట్టించుకోలేదండి

మంగళగిరి టౌన్: చినకాకాని సత్రం రోడ్డు వద్ద గండిపడటంతో గ్రామస్తులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్నితిరుపతయ్య ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం ఆ ప్రాంతాన్ని సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ గత నెల 27వ ఎంటీఎంసీ కమిషనర్‌కు గండిని పూడ్చాలని వినతిపత్రం అందజేశామని, ఇప్పటి వరక చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి గండిని పూడ్చాలని డిమాండ్ చేశారు. తెల్లవారుజాము నుంచి గ్రామస్తులు రాకపోకలు సాగిస్తారని, దీంతో చాలా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు చర్యలు తీసుకోపోతే ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

ఇళ్ల స్థలాల సమస్య పరిష్కరించాలని వినతి

తాడేపల్లి రూరల్: ఇళ్ల స్థలాల సమస్యపై స్పందించాలని కోరుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియాకు సోమవారం సీపీఎం నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పాశం రామారావు, ఈమని అప్పారావు, మంగళగిరి మండల కార్యదర్శి ఉద్దంటి దుర్గారావు, గడ్డం అజయ్‌కుమార్, గోపాలరెడ్డి, ప్రకాశరావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల నైపుణ్యాల ప్రదర్శన

దుగ్గిరాల: రేవేంద్రపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన స్కిల్ కాంపిటీషన్‌లో విద్యార్థులు ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ విభాగంలో తమ నైపుణ్యాలను ప్రదర్శించారు. సోమవారం పాఠశాలలో సమగ్ర శిక్ష సహకారంతో ప్రాజెక్టులు ప్రదర్శించారు.

తెనాలి రోడ్డును విస్తరణ చేస్తే రోడ్డున పడతాం

మంగళగిరి టౌన్: మంగళగిరి నగర పరిధిలోని తెనాలి రోడ్డును విస్తరిస్తే రోడ్డున పడతామని బాధితులు సోమవారం గ్రీవెన్స్‌లో గుంటూరు జిల్లా జాయింట్ కలెక్టర్, ఎంటీఎంసీ కార్యాలయంలో అడిషనల్ కమిషనర్ శకుంతలకు వినతిపత్రం అందజేశారు. తెనాలిరోడ్డు చేనేత పరిరక్షణ, విస్తరణ బాధితుల సంఘం కన్వీనర్ జొన్నాదుల గురుమోహనరావు, ఇతర ప్రతినిధులు కలిశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 సెక్షన్ 13(2) క్రింద - జారీ చేయబడిన నోటీసు

1. రుణగ్రహీత పేరు & చిరునామా: [illegible] HTL లోన్ అకౌంట్ నెం. 40683011063. చెల్లించవలసిన మొత్తం బకాయి: తేది. 22.08.2025 నాటికి రూ. 4,09,134/- [illegible] + తేది. 02.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, చార్జీలు, ఇతర చార్జీలు మొ॥. డిమాండ్ నోటీసు తేది: 29.08.2025. NPA తేది: 31.03.2025. స్థిరాస్తుల వివరములు: [illegible]

2. [illegible] NPA తేది: 31.03.2025 [illegible]

3.–14. [illegible]

15. రుణగ్రహీత పేరు & చిరునామా: [illegible] HTL లోన్ అకౌంట్ నెం. 40724988548. చెల్లించవలసిన మొత్తం బకాయి: తేది. 22.08.2025 నాటికి రూ. 1,02,395/- [illegible] + తేది. 02.07.2025 నుండి భవిష్య వడ్డీ, ఖర్చులు, చార్జీలు, ఇతర చార్జీలు మొ॥. డిమాండ్ నోటీసు తేది: 29.08.2025. NPA తేది: 31.03.2025. స్థిరాస్తుల వివరములు: [illegible]

[illegible] స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, RACPC బ్రాంచ్, మంగళగిరి, గుంటూరు జిల్లా [illegible]

తేది: 03.11.2025, ప్రదేశం : మంగళగిరి

సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

నావికా సిబ్బంది సెయిలింగ్ యాత్ర

సాక్షి, విశాఖపట్నం: ఐఎన్ఎస్ ఢిల్లీ యుద్ధ నౌకలో విధులు నిర్వర్తిస్తున్న నావికా సిబ్బంది సెయిలింగ్ యాత్ర ప్రారంభించారు. 28 ఏళ్లుగా ఢిల్లీ యుద్ధ నౌక దేశానికి అందించిన సేవల్ని ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ సాహసోపేతమైన యాత్రను విశాఖలోని తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రం నుంచి సోమవారం ప్రారంభించారు. ఐఎన్ఎస్‌వీ నీల్ కాంత్ సెయిల్ (తెరచాప పడవ)లో ఈ యాత్రని ఐఎన్ఎస్ ఢిల్లీకి చెందిన నలుగురు అధికారులు, ఇద్దరు సెయిలర్స్ కలిసి మొదలు పెట్టారు. యాత్రను ఈస్టర్న్ ఫ్లీట్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండ్ రియర్ అడ్మిరల్ అలోక్ ఆనంద్ జెండా ఊపి ప్రారంభించారు. విశాఖపట్నం నుంచి కాకినాడ వరకూ సెయిలింగ్ నిర్వహించి, తిరిగి విశాఖపట్నం చేరుకొని, అక్కడి నుంచి ఐఎన్ఎస్ ఢిల్లీ యుద్ధ నౌక వరకూ సెయిలింగ్ యాత్ర కొనసాగించనున్నారు.

దళితులపై అగ్రవర్ణాల దౌర్జన్యకాండ

పోలీసుల సమక్షంలోనే పేట్రేగిన వైనం

చీమకుర్తి రూరల్: ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం బండ్లమూడిలో దళితులపై అగ్రవర్ణాలు దౌర్జన్యానికి దిగాయి. తమ పొలాల్లో సవక చెట్లను అగ్రవర్ణాల వారు నరికివేస్తుండగా అడ్డగించడానికి వెళ్లిన దళితులపై సోమవారం దాడికి తెగబడ్డారు. బాధితులు చీమకుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. కానిస్టేబుల్ వారి ఇల్లు చూపించమని అడిగారు. ఇల్లు చూపించేందుకు వెళ్లిన కంఠం ఏసుదాసు కుటుంబంపై అగ్రవర్ణాలకు చెందిన వారు పోలీసుల సమక్షంలోనే పేట్రేగిపోయారు. 20 మందికి పైగా వ్యక్తులు కర్రలు, మారణాయుధాలతో దాడి చేశారు. దాడిలో నలుగురికి గాయాలయ్యాయి. ఈ ఘటనపై సీఐ ప్రసాద్‌ను వివరణ కోరగా.. దళితులపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, మరో ఫిర్యాదు మేరకు ఇంకో కేసు నమోదైందని తెలిపారు.

జనసేన నేత వేధింపులతో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

- పురుగుమందు తాగడంతో ప్రాణాపాయస్థితిలో బళ్లారి విమ్స్ ఐసీయూలో చికిత్స
- డబ్బు పంచాయితీలో 'దుర్గం' జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్‌కు పోలీసుల వత్తాసు
- సిద్దప్ప అనే వ్యక్తిని పిలిచి చితకబాది ట్రాక్టర్లు, బొలెరోలు స్టేషన్‌కు తెచ్చిన వైనం
- అతడి తండ్రి బండ్రావప్పుతో ఖాళీ అగ్రిమెంట్లపై సంతకాలు, రూ.10 లక్షలు వసూలు
- ఈ పరిణామాలతో అవమాన భారానికి గురై పురుగుమందు తాగిన బండ్రావప్ప

పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులుతో రాయదుర్గం జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్

బళ్లారిలోని విమ్స్ ఐసీయూలో చికిత్స పొందుతున్న బండ్రావప్ప

సాక్షి ప్రతినిధి, అనంతపురం: 'కూటమి' ప్రభుత్వ వేధింపులతో కర్ణాటక వాసి ఆత్మహత్యకు యత్నించి ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు. అనంతపురం జిల్లా రాయదుర్గం జనసేన ఇన్‌చార్జ్ మంజునాథ్‌కు మద్దతుగా పోలీసులు చేసిన ఈ చర్య 'అనంత'లో కలకలం రేపుతోంది. మంజునాథ్‌కు రాయదుర్గం, కర్ణాటక సరిహద్దు బండ్రావి అనే గ్రామంలోని రాగుల సిద్ధప్పకు మధ్య నగదు లావాదేవీలున్నాయి. ఇద్దరి మధ్య జరిగిన లావాదేవీలలో మంజునాథ్‌కు సిద్ధప్ప బాకీ పడ్డాడు. ఈ క్రమంలో మంజునాథ్ సిఫార్సుతో రాయదుర్గం పోలీసులు సిద్దప్పను అదుపులోకి తీసుకున్నారు. అతడిని వేధించడంతో పాటు రెండు రోజులు చితక్కొట్టినట్టు తెలుస్తోంది. అంతటితో ఆగక సిద్దప్పకు సంబంధించిన రెండు ట్రాక్టర్లు, రెండు బొలెరో వాహనాలను కూడా స్టేషన్‌కు తెప్పించారు. సిద్దప్ప తండ్రి బండ్రావప్పను సీఐ వెంకటరమణ, ఎస్ఐ గురుప్రసాద్ పిలిపించారు. డబ్బు విషయమై ఒత్తిడి చేశారు. దీంతో వారికి బండ్రావప్ప రూ.10 లక్షలిచ్చినట్లు తెలుస్తోంది. ఇందులో రూ.లక్ష వారు తీసుకుని, రూ.9 లక్షలు మంజునాథ్‌కు ఇచ్చినట్లు తెలుస్తోంది. మరో రూ.20 లక్షలు అప్పు ఉందని తేలి్చ, ఖాళీ పత్రాలపై బండ్రావప్పతో బలవంతంగా సంతకాలు చేయించుకున్నట్లు సమాచారం. కుమారుడిపై పోలీసుల దాడి, తనతో బలవంతంగా సంతకాలు, వాహనాలు తీసుకెళ్లడంతో గ్రామంలో పరువు పోయిందని భావించిన బండ్రావప్ప ఆదివారం పురుగుమందు తాగారు. కుటుంబసభ్యులు బళ్లారిలోని విమ్స్‌లో చేర్పించారు. ప్రస్తుతం అతడు ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు.

ఉలిక్కిపడిన పోలీసులు

బండ్రావప్ప ఆత్మహత్యాయత్నంతో పోలీసులు ఉలిక్కిపడ్డారు. తమ అదుపులో ఉన్న సిద్దప్ప, వాహనాలను వదిలిపెట్టారు. బండ్రావప్పను ఎవరూ కలవకుండా, ఆస్పత్రిలో ఫొటోలు తీయకుండా తమకు అనుకూలమైన ఒక కళ్యాణ్‌ను కాపలా ఉంచారు. ఇక వ్యవహారం రాయదుర్గంలోని కీలక ప్రజాప్రతినిధి వద్దకు చేరింది. దీంతో విషయం బయటకు రానీయొద్దని, సిద్దప్పను ఒప్పించి ఆయన ఇచ్చిన రూ.10 లక్షలు తిరిగి ఇచ్చేస్తామని బలవంతం చేస్తున్నట్లు తెలుస్తోంది.

సమస్య పరిష్కరించకుంటే.. సీఎం ఇంటి ఎదుట దుస్తులు ఉతుకుతాం

తిరుపతిలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట దుస్తులు ఉతుకుతూ రజకుల వినూత్న నిరసన

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ పరిధిలో 30 ఏళ్ల క్రితం కేటాయించిన ధోబీ ఘాట్ స్థలాన్ని అధికార టీడీపీకి చెందిన నాయకులు ఆక్రమించుకుని అక్రమంగా ఇంటి నిర్మాణాలు చేయడంతో ఆగ్రహించిన రజకులు వినూత్న నిరసన చేపట్టారు. తిరుపతి రూరల్ మండలం తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం వినూత్న రీతిలో దుస్తులు ఉతికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిరుపతి రూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలోని సర్వే నంబరు 214లోని 0.56 సెంట్లు భూమిని 30 ఏళ్ల క్రితం ధోబీ ఘాట్‌కు కేటాయించారని, ప్రస్తుతం ఆ భూమిలోకి రజకులను రానీయకుండా అదే పంచాయతీకి చెందిన టీడీపీ నేతలు చంద్ర ముదిరాజ్, మాజీ సర్పంచ్ చిరంజీవి రెడ్డి అడ్డుకుంటున్నారని, ఆ భూమి విలువ రూ.20 కోట్లకు చేరడంతో కబ్జా చేసి ఇంటి నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. ఆయా అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదని వాపోయారు. చివరకు జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్‌కు కూడా అర్జీలు ఇచ్చామని, ఎమ్మెల్యే పులివర్తి నాని దృష్టికి కూడా సమస్య తీసుకెళ్లామని తెలిపారు. ఏ ఒక్కరూ న్యాయం చేయలేదని, దీనికి నిరసనగానే తహశీల్దార్ కార్యాలయం ఎదుట దుస్తులు ఉతికి నిరసన తెలిపామన్నారు. దోబీఘాట్‌లో కట్టిన ఆక్రమణలను తొలగించకుంటే.. సీఎం చంద్రబాబు ఇంటి ముందు దుస్తులు ఉతుకుతామని ఏపీ రజక వృత్తిదారుల సంఘం నేతలు నిమ్మనపల్లి మునిరత్నం, చినబాబు హెచ్చరించారు.

విద్యుత్ తీగలకు వేటగాళ్లు బలి

ఓ అడవి పంది మృతి

గోవిందప్ప (ఫైల్)

కుట్టిబ్బ (ఫైల్)

బంగారుపాళెం: చిత్తూరు జిల్లా బంగారుపాళెం మండలంలో అడవి పందులను వేటాడేందుకు అమర్చిన విద్యుత్ తీగ తగిలి ఆదివారం రాత్రి ఇద్దరు వేటగాళ్లు దుర్మరణం చెందారు. ఓ అడవి పంది కూడా మృతి చెందింది. బంగారుపాళెం మండలంలోని అటవీ సరిహద్దు గ్రామమైన బండ్లదొడ్డి గ్రామానికి చెందిన రైతులు బాలాజీ, నాదముని అనే వారికి చెందిన మామిడి తోటల్లో అడవి పందులను హత మార్చేందుకు గుర్తు తెలియని వేటగాళ్లు కరెంటు తీగ అమర్చారు. బాలాజీ మామిడితోట మధ్యలో విద్యుత్ 11 కేవీ విద్యుత్ లైన్ ఉంది. అక్కడ నుంచి నాదముని మామిడితోట వరకు సుమారు వంద మీటర్ల మేరకు ఇనుప కమ్మీ (బైండింగ్ వైరు) ఏర్పాటు చేశారు. దానికి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. బండ్లదొడ్డి ఎస్టీ కాలనీకి చెందిన కుప్పయ్య కుమారుడు గోవిందప్ప (32), మొగిలప్ప కుమారుడు కుట్టిబ్బ (45) తరచూ అటవీ జంతువులను వేటాడేవారు. ఈక్రమంలో ఆదివారం రాత్రి వీరిద్దరూ వేట కోసమని వైరు, కమ్మి తీసుకుని నాదముని మామిడితోట వద్దకు వెళ్లారు. అక్కడ గుర్తు తెలియని వేటగాళ్లు అమర్చిన కరెంటు తీగ కాళ్లకు తగలడంతో గోవిందప్ప, కుట్టిబ్బ ఘటనా స్థలంలోనే మృతి చెందారు. అలాగే బాలాజీ మామిడి తోటలో అమర్చిన కరెంటు తీగకు అడవిపంది మృతి చెందింది. ఈ విషయాన్ని సోమవారం గ్రామానికి చెందిన రైతులు గుర్తించి పోలీసులకు, అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. కాగా, మృతి చెందిన గోవిందప్పకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుట్టిబ్బకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

అయ్య బాబోయ్ .. ఎంత పొడవో!

తిరుమలలో ఏడు అడుగుల పొడవైన మహిళ సందడి చేశారు. సోమవారం ఉదయం వానమామలై పీఠాధిపతి జీయర్ స్వామి, ఆయన శిష్య బృందంతోపాటు ఏడు అడుగుల పొడవున్న శ్రీలంకకు చెందిన నెట్ బాల్ మాజీ క్రీడాకారిణి తర్జిని శివలింగం శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆమె ఎత్తును చూసి భక్తులు ఆశ్చర్యపోయారు. – తిరుమల

దేదీప్యమానం.. ఇలకైలాసం

ఇలకైలాసమైన శ్రీశైలమహాక్షేత్రంలో కార్తీకమాసం రెండో సోమవారం వేకువజాము నుంచే భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. పాతాళగంగలో పుణ్యస్నానాలు ఆచరించి కార్తీకదీపాలు వెలిగించుకుని పూజలు చేశారు. ఆలయ పుష్కరిణి వద్ద లక్షదీపోత్సవం, పుష్కరిణి హారతి నేత్రపర్వంగా సాగింది. లక్షదీపోత్సవ కార్యక్రమంలో భాగంగా పుష్కరిణి ప్రాంగణమంతా లక్ష దీపాలను ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వెలిగించారు. సోమవారం సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పుష్కరిణి వద్ద ఆశీనులను చేయించి అర్చకులు, వేదపండితులు విశేషంగా పూజలు చేశారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లకు, పుష్కరిణికి అర్చకులు దశవిధ హారతులు ఇచ్చారు. భక్తులు హారతులను కనులారా తిలకించి స్వామిఅమ్మవార్లను దర్శించి నీరాజనాలు సమర్పించారు. – శ్రీశైలం టెంపుల్

ఆలయం శుద్ధి చేశాకే తెరుస్తాం

కాశీబుగ్గ ఆలయ ధర్మకర్త హరిముకుందా పండా

పలాస: కాశీబుగ్గ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని శుద్ధి చేశాకే తిరిగి ప్రారంభిస్తామని ఆలయ ధర్మకర్త హరిముకుందా పండా చెప్పారు. ఆలయానికి వచ్చే రహదారులపై పోలీసులు నిఘా పెట్టారు. అయితే ఆలయ ధర్మకర్త ఎప్పటి లాగే ప్రతి సోమవారం 200 మంది భిక్షగాళ్లు, అంధులు, వికలాంగులు, ఇతర పేదలు రావడంతో వారికి ఆర్థిక సాయం అందజేశారు. హరిముకుందా పండా విలేకరులతో మాట్లాడుతూ ఆలయాన్ని శుద్ధి చేశాకే తెరుస్తామని చెప్పారు. తన వయసు 95 ఏళ్లని, ప్రభుత్వం కేసులు పెట్టుకుంటే తనకు అభ్యంతరం లేదన్నారు.

శ్రీవారి సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తులు

తిరుమల: తిరుమల శ్రీవారిని సోమవారం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప, తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నర్సింగరావు దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

ఆలయం వెలుపల జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప

ఆలయం వెలుపల జస్టిస్ నర్సింగరావు

నాగవైష్ణవి హత్య కేసులో వారిద్దరికీ జీవిత ఖైదు సబబే

మోర్ల శ్రీనివాసరావు, జగదీష్‌లకు జీవిత ఖైదును సమర్థించిన హైకోర్టు

మూడో నిందితుణ్ణి నిర్దోషిగా ప్రకటించిన న్యాయస్థానం

సాక్షి, అమరావతి: ఉమ్మడి రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించిన విజయవాడ చిన్నారి నాగవైష్ణవి కిరాతక హత్య కేసులో మొదటి నిందితుడు మోర్ల శ్రీనివాసరావు, రెండవ నిందితుడు యంపరాల జగదీష్‌కి జీవిత ఖైదు విధిస్తూ విజయవాడ కోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు సమర్థించింది. ఈ ఇద్దరు దాఖలు చేసిన అప్పీళ్లను కొట్టేసింది. అయితే మూడో నిందితుడు పంది వెంకటరావును నిర్దోషిగా ప్రకటించింది. అతనికి విధించిన జీవిత ఖైదును రద్దు చేస్తూ అతడి అప్పీల్‌ను అనుమతించింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ కంచిరెడ్డి సురేష్‌రెడ్డి, జస్టిస్ సత్తి సుబ్బారెడ్డిలో కూడిన ధర్మాసనం సోమవారం తీర్పు వెలువరించింది. కేసు వివరాల్లోకి వెళితే.. విజయవాడకు చెందిన పలగాని ప్రభాకర్‌గౌడ్ తన మేనకోడలు వెంకట్రావమ్మను వివాహం చేసుకున్నారు. వీరికి పుట్టిన సంతానం ఏదో ఒక లోపంతో మరణిస్తుండటంతో మేనరిక వివాహం వల్ల అలా జరుగుతోందనే నిర్ణయానికి వచ్చిన ప్రభాకర్‌గౌడ్ తెలంగాణలోని నిజామాబాద్‌కి చెందిన తన బంధువు నర్మదాదేవిని రెండో వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు కుమారులు, కుమార్తె నాగవైష్ణవి పుట్టారు. నర్మదాదేవిని పెళ్లి చేసుకున్న తరువాత ప్రభాకర్‌గౌడ్ మొదటి భార్యకు కుమారుడు జన్మించారు. కాగా.. ప్రభాకర్ గౌడ్ మద్యం, రియల్ ఎస్టేట్ వ్యాపారాల్లో బాగా సంపాదించారు. కుమార్తె నాగవైష్ణవి పేరిట పలు ఆస్తులు కొన్నారు. ఈ నేపథ్యంలో మొదటి భార్య వెంకట్రావమ్మకు, ప్రభాకర్ గౌడ్‌కు విభేదాలు మొదలయ్యాయి. ఆస్తి మొత్తాన్ని ప్రభాకర్‌గౌడ్ కుమార్తె నాగవైష్ణవి కట్టబెట్టేస్తాడన్న అనుమానంతో మొదటి భార్య వెంకట్రావమ్మ సోదరుడు పంది వెంకటరావు బాలికను చంపినట్టు ఆరోపణలు వచ్చాయి.

ఇనుము కరిగే కొలిమిలో..: పంది వెంకటరావు తన బంధువైన మోర్ల శ్రీనివాసరావు, తన సహాయకుడు జగదీష్ సాయంతో నాగవైష్ణవిని కిడ్నాప్ చేసి హతమార్చినట్టు పోలీసు కేసు నమోదైంది. బాలిక మృతదేహాన్ని ఓ ప్లాస్టిక్ డ్రమ్ములో ఉంచి దానిని భారీ ఉష్ణోగ్రత వద్ద ఇనుము కరిగే కొలిమిలో వేసి బూడిద చేశారు. 2010లో జరిగిన ఈ ఘటన అప్పట్లో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. కుమార్తె హత్యకు గురైందని తెలుసుకున్న ప్రభాకర్‌రావు గుండెపోటుతో మరణించారు. కేసు దర్యాప్తు జరుగుతున్న సమయంలో నాగవైష్ణవి తల్లి నర్మదాదేవి, బాబాయ్ కూడా మరణించారు. నాగవైష్ణవి హత్య ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు జరిపిన పోలీసులు కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు. విచారణ జరిపిన విజయవాడ మహిళా సెషన్స్ కోర్టు ప్రధాన నిందితులైన మోర్ల శ్రీనివాసరావు, జగదీష్, పంది వెంకటరావులకు జీవిత ఖైదు విధిస్తూ 2018 జూన్ 14న తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ ముగ్గురు నిందితులు హైకోర్టులో అప్పీళ్లు దాఖలు చేశారు. వీటిపై విచారణ జరిపిన ధర్మాసనం.. మోర్ల శ్రీనివాసరావు, జగదీష్‌లకు జీవిత ఖైదు విధించడాన్ని సమర్థించింది. పంది వెంకటరావును నిర్దోషిగా ప్రకటిస్తూ తీర్పు ఇచ్చింది.

చంద్రబాబు చెప్పిన వారిపై అక్రమ కేసులు

- సంబంధంలేని కేసులో 41 రోజులుగా జైల్లోనే తారక్
- గుంటూరు జైల్లో బాధితుడికి మాజీ మంత్రి అంబటి రాంబాబు పరామర్శ

తారక్‌ను పరామర్శించి బయటకు వస్తున్న అంబటి రాంబాబు, నూరి ఫాతిమా

నగరంపాలెం(గుంటూరువెస్ట్): చంద్రబాబుపై ఒక రాజకీయ కామెంట్‌ను ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్‌లో శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాకు చెందిన ఒకరు పోస్టు చేయగా, ఆ పోస్ట్ చేసిన వ్యక్తితో తారక్ ప్రతాప్‌రెడ్డికి సంబంధం ఉందని అరెస్ట్ చేయడం దుర్మార్గమని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. గుంటూరు జిల్లా కారాగారంలో ఉన్న వైఎస్సార్‌సీపీ సోషల్ మీడియా యాక్టివిస్ట్ వజ్రాల తారక్ ప్రతాప్‌రెడ్డిని సోమవారం ములాఖత్‌లో అంబటి రాంబాబు పరామర్శించారు. అంబటి మీడియాతో మాట్లాడుతూ..తారక్‌ను విచారణ చేసిన ఓ అధికారి తీరు విమర్శలకు తావిస్తోందన్నారు. అమ్మాయిల నగ్న ఫొటోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేసినందుకు వైఎస్సార్‌సీపీ నుంచి డబ్బులు ఇస్తున్నారంటూ తప్పుడు కేసులు నమోదు చేసేందుకు విచారణాధికారి సిద్ధపడ్డారని చెప్పారు. పిచ్చి వేషాలు వేస్తే కోర్టు సహించదన్నారు. చంద్రబాబు పోలీసులకు జీతాలు ఇవ్వడంలేదని, బంట్రోతులుగా ప్రవర్తించవద్దని హితవు పలికారు. చంద్రబాబు చెప్పిన వారిపై అక్రమ కేసులు బనాయించడం సరికాదని అన్నారు. కార్యక్రమంలో పార్టీ గుంటూరు నగర అధ్యక్షురాలు, తూర్పు సమన్వయకర్త నూరి ఫాతిమా, పార్టీ న్యాయవాదుల బృందం తదితర నాయకులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కును ప్రైవేటీకరించే ప్రసక్తే లేదు

కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

యూనిట్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాస వర్మ

కశింకోట: విశాఖ స్టీల్ ప్లాంట్ కేంద్రం ఆధ్వర్యంలోనే నడుస్తుందని, దానిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ తెలిపారు. అనకాపల్లి జిల్లా కశింకోట మండలంలోని తాళ్లపాలెంలో రూ.250 కోట్ల వ్యయంతో 6.6 లక్షల టన్నుల వార్షిక సామర్థ్యంతో ఎన్‌సీఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన నాగార్జున సిమెంట్ పరిశ్రమ గ్రైండింగ్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. విశాఖ స్టీల్‌ను ప్రైవేటీకరించే ఉద్దేశం ఉంటే నష్టాల్లో ఉన్న పరిశ్రమను ఆదుకోవడానికి రూ.11,400 కోట్ల ప్యాకేజీని కేంద్రం ఇచ్చేది కాదన్నారు. ప్రైవేటు రంగంలో జిల్లాలోని నక్కపల్లి వద్ద భారీ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు డిసెంబర్‌లో ప్రధాని మోదీ భూమి పూజ చేస్తారని తెలిపారు. పరిశ్రమలను ప్రోత్సహిస్తే 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యపడుతుందన్నారు.

పోలీసులు వేధిస్తున్నారు

తిరుపతి కలెక్టరేట్ వద్ద వైద్య విద్యార్థుల భారీ నిరసన

తిరుపతి అర్బన్: పోలీసులు తమను వేధిస్తున్నారంటూ ఎస్వీ మెడికల్ కళాశాల విద్యార్థులు తిరుపతి కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా చేశారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాలలో చదువుతున్న 500 మంది విద్యార్థులు వెస్ట్ పోలీసులకు వ్యతిరేకంగా నిరసన తెలిపి కలెక్టర్‌కు వినతిపత్రమిచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఈనెల 1 రాత్రి ఆస్పత్రిలో విధులు పూర్తయిన తర్వాత వైద్య విద్యార్థులు హరీష్, జయంత్ భోజనం కోసం వెస్ట్ పోలీస్‌స్టేషన్ వైపు బైక్‌పై వెళుతుంటే పోలీసులు ఆపారని చెప్పారు. తాము మెడికల్ విద్యార్థులమని చెప్పినా తమపై దురుసుగా ప్రవర్తించారని పేర్కొన్నారు. తాము వారిని గట్టిగా ప్రశ్నిస్తే దాడి చేశారని చెప్పారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌లోకి వెళ్లి ఎస్ఐకి ఫిర్యాదు చేశామనీ ఆయనతో పాటు యూనిఫాంలో లేని కొందరు లాఠీలతో దాడి చేశారని చెప్పారు. డ్యూటీల నిమిత్తం వైద్య విద్యార్థి, విద్యార్థిని వెళుతుంటే అసభ్యంగా మాట్లాడుతున్నారని వాపోయారు. తమ మొబైల్, స్కూటర్‌ను లాక్కున్నారని వివరించారు. ఆస్పత్రిలో డ్యూటీలు చేస్తూ కాఫీ, టీ తాగడానికి రోడ్లపైకి వచ్చినా పోలీసులు ఎందుకు వస్తున్నారంటూ ప్రశ్నిస్తున్నారన్నారు. ఈ క్రమంలో న్యాయం కోసం కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రాన్ని ఇచ్చి తమ సమస్యను వివరించినట్లు వెల్లడించారు. వైద్య విద్యార్థులకు పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ నేత గోపాల్‌పై హత్యాయత్నం

ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్

వెంకటాచలం: వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ బదనాపూరి గోపాల్ తన నివాసంలో నిద్రిస్తుండగా టీడీపీ నేతలు గొంతు కోసి హత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ ఘటన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. బాధితుడు, కుటుంబ సభ్యుల వివరాల మేరకు.. బదనాపూరి గోపాల్ వైఎస్సార్‌సీపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. అదే గ్రామానికి చెందిన టీడీపీ నేత సండి రమేశ్ ఈనెల 1న విలేకరుల సమావేశంలో మాజీమంత్రి కాకాణి గోవర్దన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మందల వెంకట శేషయ్యపై విమర్శలు చేశాడు. ఈ క్రమంలో ఆదివారం వైఎస్సార్‌సీపీ మండల నాయకులతో కలిసి బదనాపూరి గోపాల్ విలేకరుల సమావేశం పెట్టి రమేశ్ వ్యాఖ్యల్ని ఖండించారు. దీన్ని జీర్ణించుకోలేని రమేశ్ ఆదివారం మహేష్, పుట్టయ్య, సురేష్, చరణ్, శ్రీనివాసులతో కలిసి అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో గోపాల్ ఇంట్లోకి వెళ్లి కత్తులతో గొంతు, పొట్టభాగంలో పొడిచారు. అడ్డుకోబోయిన గోపాల్ భార్య శ్రీదేవి నోరు నొక్కి, కొద్దిసేపటి తరువాత పరారయ్యారు. వెంటనే గోపాల్ ఫోన్‌లో మందల వెంకటశేషయ్యకు సమాచారం ఇవ్వడంతో ఆయన కారులో వచ్చి గోపాల్‌ను జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ఎస్వీయూలో విద్యార్థినులపై ప్రొఫెసర్ వేధింపులు

రెక్టార్ చాంబర్ ఎదుట నిరసన వ్యక్తం చేసిన విద్యార్థి సంఘాలు



తిరుపతి సిటీ: ఎస్వీయూలో సైకాలజీ అధ్యాపకుడు విశ్వనాథరెడ్డి అసభ్యంగా ప్రవర్తిస్తున్నారంటూ తొలి ఏడాది పీజీ విద్యార్థినులు సోమవారం అధికారులకు ఫిర్యాదు చేశారు. తాకరాని చోట్ల తాకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తోటి సీనియర్లు సైతం అధ్యాపకుడికి వంత పాడుతున్నట్లు వాపోయారు. తల్లిదండ్రులకు, విద్యార్థి సంఘాలకు ఫిర్యాదు చేయడంతో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి అర్ధరాత్రి వరకు పెద్ద ఎత్తున రెక్టార్ చాంబర్ ఎదుట ధర్నా నిర్వహించారు. సంబంధిత ప్రొఫెసర్‌ను, ర్యాగింగ్‌కు పాల్పడిన సీనియర్ విద్యార్థులను తక్షణం సస్పెండ్ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకుల నిరసనతో వర్సిటీలోకి ప్రవేశించిన పోలీసులు విద్యార్థి సంఘాల నాయకులను బలవంతంగా బయటకు నెట్టివేసే ప్రయత్నం చేశారు. దీంతో పలువురికి గాయాలయ్యాయి. తమ బాధను పట్టించుకోకుండా నిరసనను అడ్డుకుంటున్నారని విద్యార్థినులు పోలీసులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కూటమి నేత అక్రమ మైనింగ్.. కార్మికుడు బలి!

క్రేన్‌తో లోడింగ్ చేస్తుండగా కార్మికుడిపై పడ్డ తెల్లరాయి సంచులు

అక్కడికక్కడే కార్మికుడి మృతి.. గోప్యంగా ఉంచేందుకు కూటమి నేత యత్నం



మృతుడు వెంకటరమణయ్య

సాక్షి, టాస్క్‌ఫోర్స్: తిరుపతి జిల్లాలో కూటమి నాయకుడి అక్రమ మైనింగ్‌కి ఓ కార్మికుడు బలయ్యాడు. అక్రమ మైనింగ్ వ్యవహారం బయటపడుతుందన్న ఉద్దేశంతో, ఈ విషయాన్ని దాచి, గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని ఖననం చేయించినట్లు సమాచారం. స్థానికుల కథనం ప్రకారం.. తిరుపతి జిల్లా గూడూరు మండలం చెమిర్తి గ్రామ సమీపంలో గెలాక్సీ తెల్లరాయి క్వారీ ఉంది. అత్యంత విలువైన ఈ క్వారీకి 2024లోనే అన్ని అనుమతులు రద్దయ్యాయి. అయితే చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి రాగానే కూటమి నాయకుడు స్థానిక ప్రజా ప్రతినిధి అండతో ఇక్కడ అక్రమ మైనింగ్‌కు తెర తీసారు. ఏ అనుమతులూ లేకుండానే ఈ క్వారీ నుంచి రోజూ మూడు, నాలుగు లారీల తెల్లరాయిని అక్రమంగా తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ విషయాన్ని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా, మీడియాలో కథనాలు వచ్చినా గనుల శాఖ, రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదు. పైపెచ్చు అక్రమ మైనింగ్ జరగలేదని చెబుతున్నారు. ఈ క్వారీలో సోమవారం ఉదయం యథావిధిగా తెల్లరాయిని తవ్వి, ఒక్కో సంచిలో టన్ను తెల్లరాయిని నింపారు. వాటిని క్రేన్‌తో లారీలోకి లోడ్ చేస్తుండగా క్రేన్ వైరు తెగి తెల్లరాయి సంచులు కింద ఉన్న వెంకటరమణయ్య (53)పై పడ్డాయి. తీవ్రంగా గాయపడిన వెంకటరమణయ్య కొద్దిసేపటికి అక్కడే మృతి చెందినట్లు సమాచారం. అయితే వెంకటరమణయ్య మరణించలేదని, వెంటనే ఆస్పత్రికి తరలించాలని క్వారీ యజమాని హడావుడి చేశారు. కానీ, చికిత్స కోసం ఆసుపత్రిలోకి తీసుకెళ్లకుండా నేరుగా పోస్టుమార్టం చేసే చోటుకు తీసుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. అంటే ఘటన స్థలంలోనే అతను చనిపోయాడని అంటున్నారు. ఈ విషయం బయటకు పొక్కకుండా వెంకటరమణయ్య మృతదేహాన్ని హడావుడిగా ఖననం చేయించారు. ఈ వ్యవహారం మొత్తం స్థానికులకు తెలియడంతో ఈ దారుణం బయటపడింది. దీంతో ఆయన కుటుంబీకులకు నచ్చజెప్పి మట్టి కోసం వెళ్తుండగా ట్రాక్టర్ కింద పడి మరణించినట్లు ఫిర్యాదు చేయించినట్లు విశ్వసనీయ సమాచారం. ఈమేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేశారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
ఇ-టెండరు ప్రకటన నం. 40-2025 తేది : 31.10.2025
PUB/1378
భారత రాష్ట్రపతి తరపున వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఇంజినీర్/కోఆర్డినేషన్/ గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు కోరుతున్నారు.
ముగింపు తేదీ & సమయం : 27.11.2025న 15.00 గం.వరకు.
క్ర.సం. : 1, టెండరు నం.: Engg-GTL-South-1985, పని వివరణ : గుంతకల్ డివిజన్ : RU-GY సెక్షన్ : బాక్స్ పుషింగ్ పద్ధతి ద్వారా 1x6.00x5.00m RCC బాక్స్‌గా HAQ యార్డ్ స్టేషన్ల మధ్య కి.మీ. 215/3-5 వద్ద LC No. 110 స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జి (సబ్‌వే) ప్రతిపాదిత నిర్మాణం. (బాక్స్ ఇది వరకే క్యాస్ట్ చేయబడినది). ప్రకటిత విలువ: రూ. 7,72,70,276.22, బిడ్ సెక్యూరిటీ మొత్తం : రూ. 5,36,400.00
క్ర.సం. : 2, టెండరు నం.: Engg-GTL-North-1986, పని వివరణ : గుంతకల్ డివిజన్ – ఆదోని, మంత్రాలయం రోడ్, రాజంపేట, తాడిపత్రి, గుత్తి, డోన్ మరియు పాకాల స్టేషన్ల వద్ద లిఫ్ట్‌ల ఏర్పాటు కొరకు సివిల్ పనులు. మంత్రాలయం రోడ్, డోన్ మరియు తాడిపత్రి స్టేషన్ల వద్ద 12M FOB కు ఎస్కలేటర్ల ఏర్పాటు కొరకు సివిల్ పనులు. ప్రకటిత విలువ: రూ. 11,76,44,362.79, బిడ్ సెక్యూరిటీ మొత్తం : రూ. 7,38,200.00
ఏదైనా సవరణ ఆన్‌లైన్‌లో మాత్రమే జారీచేయబడును.
డివిజనల్ రైల్వే మేనేజర్/వర్క్స్/ గుంతకల్
A1749
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్ http://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

వ్యూహం.. బలం ఈ రెంటికి జెండర్ లేదని క్రీడలు నిరూపిస్తాయి! అందులో క్రికెట్ ఒకటి.. వ్యూహం.. బలం.. టీమ్ స్పిరిట్ ప్రతిఫలించే ఆట! మహిళా క్రికెట్‌లో వరల్డ్ కప్ కైవసం చేసుకుని ఈ మూడింటిలోనూ భేష్ అని నిరూపించుకుంది మన జాతీయ మహిళా జట్టు! ఈ టీమ్‌లో ప్రతి ఒక్కరిదీ ఒక్కో ప్రత్యేకత.

తల్లిదండ్రులతో హర్మన్ ప్రీత్ కౌర్

మన దేశంలో తొలి మహిళా క్రికెట్ క్లబ్ పేరు 'ది అల్‌బీస్'. దీన్ని ముంబైలో.. 1969లో అలూ బామ్జీ ఏర్పాటు చేశారు. ఇండియన్ క్రికెట్ క్లబ్ సభ్యురాలైన ఆమె.. క్రికెట్‌లో మహిళలూ ప్రొఫెషనల్‌గా ఆడాలని.. వాళ్లకూ అందులో కీలక స్థానం కల్పించాలని సాఫ్ట్‌బాల్ ప్లేయర్స్‌ను పరిచయం చేశారు.

హర్మన్ ప్రీత్ కౌర్

క్రికెట్టు... కనికట్టు

ఆట.. అంతకుమించి...

రాహుల్ ద్రవిడ్ బ్యాట్‌తో...

స్మృతి మంధాన

స్మృతి మంధాన అంటే తెలియని దెవరికి? క్రికెట్‌తోనే కాకుండా తన ప్యాషన్ అయిన మొబైల్ గేమింగ్ (బ్యాటిల్ గ్రౌండ్స్ మొబైల్ ఇండియా బీజీఎమ్ఐ)తోనూ ప్రసిద్ధి. కుకింగ్ అండ్ ట్రావెలింగ్ హాబీస్‌తో ఫేమస్. క్రికెట్ మ్యాచ్‌లు లేకపోతే మొబైల్ గేమింగ్.. కుకింగ్.. ట్రావెల్‌తో సేదతీరుతుంది ఏ23 అంబాసిడర్. పంజాబీ వంటకాల్లో చేయితిరిగిన నైపుణ్యం ఆమెది. స్పైసీ పనీర్ టిక్కా మసాలా ఆమె సిగ్నేచర్ డిష్. దాన్ని ఆమె థెరపీ ఇన్ ఎ బౌల్‌గా అభివర్ణిస్తుంది. ఇష్టమైన ట్రావెల్ డెస్టినేషన్ స్విట్జర్లాండ్. క్రికెట్ విషయానికి వస్తే.. స్మృతి మంధానది సహజంగా కుడిచేతి వాటమే. కానీ వాళ్ల నాన్నకున్న లెఫ్ట్ హ్యాండెడ్ బ్యాటర్ అబ్సెషన్ వల్ల ఆయన బలవంతంగా కూతురిని క్రికెట్‌లో ఎడమ చేతి వాటం ప్లేయర్‌గా మార్చాడు. డొమెస్టిక్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ సాధించిన తొలి మహిళా క్రికెటర్‌గా ఘనత వహించిన విషయం తెలిసిందే కదా! కానీ ఆ డబుల్ సెంచరీ చేసిన బ్యాట్ ఎవరిదో తెలుసా.. మిస్టర్ డిపెండబుల్ రాహుల్ ద్రవిడ్‌ది. అయితే ఆ బ్యాట్‌ను స్మృతి సోదరుడు శ్రవణ్‌కు (జూనియర్ క్రికెటర్‌గా ఉన్న రోజుల్లో) ద్రవిడ్ గిఫ్ట్‌గా ఇచ్చాడట. ముచ్చటపడి ఆ బ్యాట్‌తో తాను ఆడటం మొదలుపెట్టి అలా రికార్డ్ క్రియేట్ చేసింది స్మృతి మంధాన.

వంటాగింటా జాన్తా నై .. క్రికెట్టే జీవితం

హర్మన్ ప్రీత్ కౌర్.. మన మహిళా క్రికెట్ జట్టు సారథి. కూలెస్ట్ పర్సన్. ధైర్యసాహసాలు అని పర్‌ప్లెక్సిటీని అడిగితే ఆమెనే చూపిస్తుంది. పంజాబ్‌కు చెందిన 36 ఏళ్ల ఈ ప్లేయర్ క్రికెట్‌లో తన ఇమేజ్‌ను క్రియేట్ చేసుకోవడానికి సంప్రదాయ మూసధోరణులతో ఒక యుద్ధమే చేసింది. ఆటల్లో హర్మన్‌ప్రీత్‌కి స్ఫూర్తి ఆమె తండ్రి హర్మందర్ సింగ్ భుల్లర్. ఆయన బాస్కెట్‌బాల్, వాలీబాల్ ప్లేయర్. తనూ తండ్రిలాగే దేశం తరపున ఆడాలని చిన్నప్పుడే నిశ్చయించుకుంది. క్రికెట్‌లో మహిళల జట్టు లేకపోతే మగవాళ్ల జట్టులో అయినా సరే ఆడి తన సత్తా చాటాలనుకుంది. స్థానిక మేల్ టీమ్‌తోనే ప్రాక్టీస్ మొదలుపెట్టింది కూడా. అలా కూతురు ప్యాంట్, షర్ట్ వేసుకుని.. అస్తమానం మగపిల్లలతోనే ఆడుతుండటం చూసిన హర్మన్‌ప్రీత్ తల్లి కంగారు పడింది. పిల్ల భవిష్యత్ ఏం గానూ అని కలవరం చెందింది. 'నువ్విలా ప్యాంట్, షర్ట్‌లు వేసుకుని మగపిల్లలతో ఆటలాడ్డం ఏమీ బాగోలేదు. అందరు ఆడపిల్లల్లా చక్కగా సల్వార్ కమీజ్ వేసుకుని ఇంటిపట్టునే ఉండు. రోజూ వంటింట్లో నాకు చేదోడు వాదోడుగా ఉంటూ వంట నేర్చుకో' అని అల్టిమేటం కూడా జారీ చేసింది. కానీ మన ప్లేయర్ 'వంటాగింటా జాన్తా నై.. క్రికెటే నా జీవితం.. నేను ఇలాగే ఉంటాను' అని తేల్చేసింది. 'నా ఆ జవాబుతో అమ్మ మళ్లీ మాట్లాడలేదు' అంటుంది హర్మన్‌ప్రీత్ కౌర్.

ఆటకే కాదు పాటలకూ అంతే ఫాలోయింగ్..

మన మహిళా క్రికెట్ జట్టుకు జెమీమా రోడ్రిగ్స్ ఒక మెరుపు. తండ్రి గైడెన్స్‌తో ఏడేళ్ల వయసులోనే క్రికెట్ గ్రౌండ్‌లో అడుగు పెట్టింది. అయితే ఆమెకు స్ఫూర్తి మాత్రం సోదరులు ఎలి, ఎనోచ్‌లే! క్రికెట్‌లో ఆమె సూపర్‌స్టార్ అవుతుందని ప్రపంచానికి జోస్యం చెప్పింది ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ నాసిర్ హుస్సేన్. అన్నట్టుగానే ఆమె సూపర్‌స్టార్ అయింది. క్రికెట్‌తోపాటు ఆమెకు పాటలు పాడటం.. రీల్స్ చేయడం ప్రాణం. ఆటలో ఆమె పట్ల ఎంత క్రేజ్ ఉందో.. ఆమె రీల్స్‌కి సోషల్ మీడియాలో అంతే ఫాలోయింగ్ ఉంది.

జెమీమా రోడ్రిగ్స్

ఈ అమ్మాయి పేరు... ముంబై కీ డొనాల్డ్ ట్రంప్

ప్రపంచ కప్ ఘన విజయ సంబరాలు అంబరాన్ని అంటుతున్న నేపథ్యంలో ఒక అమ్మాయి సోషల్ మీడియాలో ఎట్రాక్షన్‌గా మారింది. ప్రపంచ కప్ విజయం గురించి ఈ అమ్మాయి అద్భుతమైన ఇంగ్లీష్‌లో మాట్లాడిన తీరు, హావభావాలకు నెటిజనులు ఫిదా అయ్యారు. అంతేకాదు, ఈ అమ్మాయికి 'ముంబై కీ డొనాల్డ్ ట్రంప్' అని పేరు పెట్టారు. డొనాల్డ్ ట్రంప్ లెవెల్లో ఇంగ్లీష్ మాట్లాడుతుందని ఆ పేరు పెట్టారు! 'ఈ విజయం గురించి మాట్లాడడానికి నాకు మాటలు రావడం లేదు. ప్రతి ప్లేయర్ అద్భుతంగా ఆడారు. ఎంతో నిరీక్షణ తరువాత వరల్డ్ కప్ గెలుచుకున్నాం. సహనానికీ, అంకితభావానికి అద్దం పట్టే విజయం ఇది' అని చెప్పింది ముంబై కి డొనాల్డ్ ట్రంప్.

రేణుక సింగ్

రేణుక సింగ్ తల్లి సునీత

అమ్మ ఆనంద తాండవం

మన టీమ్ ఘన విజయం తరవాత పేసర్ రేణుక సింగ్ తల్లి సునీత వీడియో ఒకటి సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ వీడియోలో స్థానికులతో కలిసి పాట పాడుతూ, డ్యాన్స్ చేస్తున్న దృశ్యం నెటిజనులను ఆకట్టుకుంటోంది. హిమాచల్ ప్రదేశ్‌లోని పర్సా అనే మారుమూల గ్రామానికి చెందిన రేణుక చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయింది. అప్పటి నుంచి తల్లే తండ్రిగా మారింది. రేణుక తండ్రికి క్రికెట్ అంటే మహా ఇష్టం. తన కూతురిని క్రికెటర్‌గా చూడాలనుకునేవాడు. తండ్రి కల నెరవేర్చడానికి రేణుక ఎంతో కష్టపడింది. ఆమె ప్రయాణంలో ప్రతి అడుగులో తల్లి అండగా నిలిచింది.

ఐర్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 320 పరుగులు సాధించి.. ఇంటర్నేషనల్ వన్ డే మ్యాచ్‌లలో 300 పరుగుల భాగస్వామ్యం సాధించిన తొలి మహిళా జోడీగా దీప్తి శర్మ, పూనమ్ రౌత్‌లు రికార్డ్ నెలకొల్పారు.

విల్‌పవర్‌తో వీల్‌చైర్‌లో...

గాయం కారణంగా ఐకానిక్ మహిళల ప్రపంచ కప్ టోర్నమెంట్ నుంచి తప్పుకున్న ప్రతీక రావల్ నవీముంబైలోని డాక్టర్ డీవై పాటిల్ స్టేడియంలో వీల్‌చైర్‌లో విజయోత్సవంలో పాల్గొంది.

టీమ్ సభ్యులు ఆమెను వీల్‌చైర్‌పై వేదికపైకి తీసుకువస్తున్న దృశ్యం సోషల్ మీడియాలో వైరల్ అయింది.

'నేను మైదానంలో పోరాడలేకపోయాను. కానీ నా మనసు ఎప్పుడూ ఆటతోనే ఉంది. ప్రతి ఉత్సాహం నాదే, కన్నీటి బొట్టు కూడా నాదే' అని 'ఎక్స్'లో ఫోటో షేర్ చేసింది, కామెంట్ రాసింది రావల్.

'సీరియస్లీ స్వీట్ మూమెంట్' అని ఒక నెటిజనుడు ఈ ఫోటో గురించి కామెంట్ రాశాడు.

బులియన్ (బంగారం 10 గ్రా.; వెండి కిలో) నవంబర్ 3న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,21,410	1,24,750	1,23,170	1,24,750	1,21,400	1,23,820
బంగారం (22 క్యారెట్లు)	1,10,670	1,12,900	1,12,900	1,16,280	1,11,690	1,13,500
వెండి	1,52,500	1,53,400	1,68,000	1,53,400	1,53,000	1,68,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ఉపాధి, ఆత్మానందాల సేద్యం!

సాగుబడి

స్వాతి కార్తె: నవంబర్ 5 వరకు

విశాఖ కార్తె : 6 నుంచి

76 ఏళ్ల ప్రకృతి వ్యవసాయోద్యమకారుడు సుభాష్ పాలేకర్. మహారాష్ట్రలోని అమరావతి ఆయన స్వస్థలం. ఆయనే ఒక ప్రజా ఉద్యమం! వాతావరణ మార్పులతో తల్లడిల్లుతున్న రైతులకైనా.. యువతకైనా ఉత్తమ సుస్థిర జీవన మార్గం ఎస్పీకే (సుభాష్ పాలేకర్ కృషి) మాత్రమేనంటున్నారు డాక్టర్ పాలేకర్. పూర్వ వ్యవసాయానుభవం లేని యువతీ యువకులు సైతం తన దగ్గర 8 రోజుల సమగ్ర శిక్షణా శిబిరంలో శ్రద్ధగా పాల్గొని జ్ఞానవంతులై, నిక్షేపంగా ఎస్పీకే సేద్యం ప్రారంభించి, 3 నెలల్లోనే సత్ఫలితాలు కళ్లజూడవచ్చని అన్నారు. దేశంలో పది వేల మంది ఎస్పీకే సేనాపతుల సాయంతో 70 లక్షల మంది రైతులు స్వావలంబన సేద్యం చేసుకుంటున్నారని చెబుతున్నారు. డా. వైఎస్సార్ మెమోరియల్ పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా డా. పాలేకర్‌ను 'సాక్షి సాగుబడి' పలుకరించింది. ఆయన మనసులో మాటలు సంక్షిప్తంగా..

విధ్వంసక టెక్నాలజీలేవీ అవసరం లేదు.. ప్రకృతిని నమ్ముకుంటే చాలు

యువతకు ఉపాధితో పాటు ఆత్మానందాన్నిచ్చేది స్వావలంబనతో కూడిన వ్యవసాయమే

'సాక్షి సాగుబడి' ముఖాముఖిలో పద్మశ్రీ పురస్కార గ్రహీత డా. సుభాష్ పాలేకర్ వెల్లడి



దశాబ్దాలుగా దేశం అంతా తిరిగి రైతులకు అవిశ్రాంతంగా శిక్షణ ఇస్తున్నారు కదా.. ఇప్పుడు ఎంత మంది రైతులు మిమ్మల్ని అనుసరిస్తున్నారు?

డా. పాలేకర్: లెక్క చెప్పలేనంత ఎక్కువ. సోషల్ మీడియా ద్వారా నా వీడియోలను లెక్కలేనంత మంది చూసి స్ఫూర్తి పొందుతున్నారు. 'సుభాష్ పాలేకర్ కృషి (ఎస్పీకే) పద్ధతిని ప్రపంచ వ్యాప్తంగా ఎందరో ఆచరిస్తున్నారు. మాది పెద్ద ప్రజా ఉద్యమం. మన దేశంలో 70 లక్షల మంది రైతులు ఈ వ్యవసాయం చేస్తున్నారు. 10 వేల మంది రైతు సేనాపతులు రూపాయి ఆశించకుండా గ్రామాల్లో కొత్త రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చి తోడ్పడుతున్నారు. యూరియా వంటి రసాయనిక ఎరువులు, ఎటువంటి పురుగు/కలుపు మందులు లేకుండా.. ఒక్క ఆవు నుంచి సేకరించే పేడ, మూత్రాలతో 30 ఎకరాలు సాగు చేస్తున్నారు. రసాయనిక వ్యవసాయదారులు ఏక పంటల సాగు (మోనోకల్చర్)తో వాతావరణ మార్పులకు ఆజ్యం పోస్తుంటే.. మా రైతులు జీవవైవిధ్య పంటల సాగు నమూనాలతో ప్రకృతికి మేలు చేసే పంటలు పండిస్తున్నారు. మోనోకల్చర్ అంటే కూరల్లేకుండా అన్నం ఒక్కటే తిన్నంత ప్రమాదకరం. రసాయనిక అవశేషాల్లేని ఆహారాన్ని అందిస్తూ ప్రజలను కేన్సర్, డయాబెటిస్ వంటి జబ్బుల నుంచి కాపాడుతున్నాం.

యూరియా సంక్షోభం గురించి ఏమంటారు..?

డా. పాలేకర్: అంతర్జాతీయంగా రసాయనిక ఎరువులు, పురుగుమందుల ఉత్పత్తిదారుల ప్రభావం ప్రభుత్వ విధానాలపై ఉంటుంది. అనేక విధాలుగా నష్టదాయకమైన, అనవసరమైన రసాయనాలను, యంత్రాలను మన రైతులతో కొనిపిస్తున్నారు. ఏటా రూ. 16 లక్షల కోట్లు మన గ్రామాల నుంచి విదేశాలకు వెళ్లిపోతున్నాయి. రసాయనిక వ్యవసాయం ప్రకృతిలో లేనిది. రసాయనాల లాబీకి తలొగ్గే ఈ వ్యవస్థను తోసిపుచ్చాలి. రైతులు, వినియోగదారులతో కూడిన ప్రజా ఉద్యమం ద్వారా ఇది జరగాలి. మాకున్న పరిమితుల్లోనే సాధారణ రైతులు, వినియోగదారులతో నేరుగా మాట్లాడుతున్నాం. శిక్షణ ఇస్తున్నాం..

ఎంత మందికి శిక్షణ ఇచ్చారు?

డా. పాలేకర్: గత 50 ఏళ్లుగా దేశమంతా తిరిగి 2 వేలకు పైగా 8 రోజుల శిక్షణా శిబిరాలు పెట్టాను. 3,5 రోజుల శిక్షణా తరగతులు దాదాపు 10 వేలు పెట్టాను. సోషల్ మీడియా ద్వారా ప్రచారోద్యమం నిర్వహిస్తున్నాం. ఆంగ్లం, హిందీ, అనేక స్థానిక భాషల్లో పుస్తకాలు అందిస్తున్నాం. ఒక వెయ్యి వాట్సాప్ గ్రూప్‌లు, ఫేస్‌బుక్ ద్వారా సందేశాలు పంపుతున్నాం. నా ఆంగ్ల వీడియో ప్రసంగాలు, సందేశాలు విడుదలైన కొన్ని గంటల్లోనే ప్రపంచవ్యాప్తంగా సర్క్యులేట్ అవుతున్నాయి. ఎస్పీకే స్వావలంబన సేద్యంతో యువత ఎక్కువగా ప్రభావితం అవుతున్నారు.

కృత్రిమ మేధ, అమెరికా సుంకాల వల్ల యువత నిరుద్యోగంతో అల్లాడుతున్నారు. వీరిలో కొందరు తిరిగి గ్రామాల వైపు, వ్యవసాయం వైపు చూస్తున్నారు. వారికి ఏం భరోసా ఇస్తారు?

డా. పాలేకర్: కృత్రిమ మేధ భస్మాసుర హస్తం లాంటిది. పరిశ్రమలు, ఆరోగ్య రంగం, అనేక సేవా రంగాల్లో మాదిరిగా వ్యవసాయంలోనూ ఏఐ యంత్రాలు, రోబోలు అన్ని పనులూ చేసేస్తున్నాయి. ఇది మన వంటి వ్యవసాయాధారిత దేశాల్లో తీవ్ర నిరుద్యోగానికి, హింసకు, అంతిమంగా మానవ వినాశనానికి దారితీస్తుంది. టెక్నాలజీకి నేను వ్యతిరేకం కాదు. విధ్వంసకర సాంకేతికతలకు వ్యతిరేకం. దేశం అంతా తక్కువ కాలంలో తిరుగుతున్నానంటే టెక్నాలజీ లేకుండా కుదరదు. ఫోన్, సోషల్ మీడియా వాడుతున్నాం. ఇటువంటి కమ్యూనికేషన్ టెక్నాలజీ చాలా అవసరం. ఫోన్‌లో ఏఐ వాడకం అవసరమే. కానీ, పనులన్నీ రోబోలు చేస్తే నిరుద్యోగులు ఏమి చేస్తారు? విధ్వంసకర టెక్నాలజీలు మనకు అక్కర్లేదు. గ్రీన్ రెవెల్యూషన్ టెక్నాలజీ, జెనెటిక్ ఇంజనీరింగ్ టెక్నాలజీ.. ఇవేవీ మన రైతులకు అక్కర్లేదు.

టెక్నాలజీ వద్దంటే ఎలా..?

డా. పాలేకర్: రసాయనిక వ్యవసాయం, సేంద్రియ వ్యవసాయ పద్ధతుల్లో రైతుల నికరాదాయం తగ్గిపోతుంది. అయినా, అప్పులు తీసుకొని యంత్రాలు కొంటున్నారు. రైతులతో యంత్రాలు కొనిపించేందుకే వారికి రుణాలు ఇబ్బడిముబ్బడిగా ఇస్తున్నారు. రైతులు రసాయనాలు, యంత్రాల కొనుగోళ్ల విష వలయంలో చిక్కుకుపోతున్నారు. క్లైమేట్ ఛేంజ్‌తో కుంభవృష్టి, అధిక ఉష్ణోగ్రత, కరువుకాటకాలతో పంటలు దెబ్బతిని ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ప్రభుత్వం దగ్గర గానీ, భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి (ఐసీఏఆర్) దగ్గర గానీ ఈ సంక్షోభాలకు పరిష్కారాల్లేవు.

ఉద్యోగాలు వదలి వచ్చే చాలా మంది వ్యవసాయానుభవం లేక విఫలమవుతున్నారు. ఆ యువతకు ఏం చెబుతారు..?

డా. పాలేకర్: ఇప్పుడు మా దగ్గరకు వస్తున్న యువతలో 80% మంది ఇంజనీర్లే. 8 రోజుల వర్క్‌షాపుల్లో పాల్గొని వాళ్లు అన్నీ తెలుసుకుంటున్నారు.

మీ ప్రభావం ఏయే రాష్ట్రాల్లో ఎక్కువ..?

డా. పాలేకర్: దక్షిణాదిలో ఎక్కువ. దక్షిణాది రైతులు ఆలోచించి, త్వరగా కన్విన్స్ అవుతారు, అమలు చేస్తారు. ఉత్తరాది రైతుల్ని ఒప్పించటం తేలిక కాదు. గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో ఎక్కువ మంది రైతులు చేస్తున్నారు.

2 ఎకరాల నుంచి 50 ఎకరాల రైతు కూడా తన కొడుకు వ్యవసాయంలో ఉండకూడదను కుంటున్నారు. మీరేమంటారు?

డా. పాలేకర్: ఎందుకంటే, రసాయనిక వ్యవసాయం చేస్తే నష్టాలపాలవుతాడని, పెళ్లి కాదని, ఆత్మహత్యల పాలవుతాడని వాళ్ల భయం. అయితే, నా వర్క్‌షాప్‌లో పాల్గొని పాలేకర్ ఫుడ్‌ఫారెస్ట్ 5 లేయర్ మోడల్‌లో శిక్షణ పొందిన వారికి ఆ భయం అక్కర్లేదు. ఇంట్లో తినటానికి అవసరమైనవన్నీ ఒక ఎకరంలో 5 లేయర్ మోడల్ ఫుడ్ ఫారెస్ట్‌లో పండించుకోవచ్చు. మొదటి ఏడాదే రూ. 2 లక్షల ఆదాయం వస్తుంది. ఆరేళ్లకు రూ. 6 లక్షలకు పెరుగుతుంది. ఇటువంటి తన మోడల్ ఫామ్‌ను వచ్చే డిసెంబర్‌లో విజయరామ్ తెలుగు రాష్ట్రాల రైతులకు చూపించబోతున్నారు.

ప్రత్యక్ష వ్యవసాయానుభవం లేక సమస్యలెదుర్కొంటున్న వారికి మీ సందేశం ఏమిటి?

డా. పాలేకర్: సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో డబ్బు వస్తున్నా ఆత్మానందం లేదు. మనుగడ సజావుగా సాగాలంటే కష్టపడి ఎస్పీకే వ్యవసాయం నేర్చుకోక తప్పదు. అప్పుడే ఉపాధితో పాటు ఆత్మానందం దొరుకుతుంది. నా 8 రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొంటే గందరగోళం పోతుంది. ఆ తర్వాత అరెకరంలోనో, ఎకరంలోనో పనులు చేస్తూ నేర్చుకోవాలి. మాటలతో వ్యవసాయం రాదు. నేను చెప్పింది చెప్పినట్లు 3 నెలలు చేస్తే చాలు. వారికే పట్టు వస్తుంది. వారికి మా నెట్‌వర్క్ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది.

ఆశావహమైన ఉద్యోగాల్లేని ఈ కాలంలో యువతకు వ్యవసాయమే ప్రత్యామ్నాయమనే విషయంపై వారి కుటుంబ సభ్యులను ఎలా కన్విన్స్ చేస్తారు?

డా. పాలేకర్: ఎరువులు, పురుగుమందులు, కలుపుమందులు, విత్తనాలు.. అన్నీ కొనుక్కోవాల్సిన రసాయనిక, సేంద్రియ పద్ధతుల్లో వ్యవసాయం చేస్తే అప్పుల పాలవ్వటం ఖాయం. కానీ, ఈ ఉత్పాదకాలన్నిటినీ కొని మాత్రమే వ్యవసాయం చెయ్యాలని, ఉల్లంఘించిన వారిని శిక్షించాలని రాజ్యాంగంలో ఎక్కడా మనం రాసుకోలేదు. ఇతరులెవరు చెప్పే విషయాలూ వినకుండా.. నా 8 రోజుల వర్క్‌షాప్‌ను శ్రద్ధగా వింటే.. ఒక్క దేశీ ఆవుతో 30 ఎకరాల్లో వ్యవసాయం చెయ్యటం నేర్చుకోవచ్చు. మొదటే ఎక్కువ ఎకరాల్లో చెయ్యవద్దు. మొదటి ఏడాది ఒక అరెకరంలోనో, ఎకరంలోనో చేస్తే ఆ అద్భుతం ఏమిటో 3 నెలల్లోనే మీ స్వీయానుభవంగా ప్రత్యక్షమవుతుంది. ఇదే 'సర్వైవల్ మంత్ర'! యువత కోరితే ప్రత్యేక వర్క్‌షాపులు పెడతాం. ఆసక్తి ఉన్న వ్యక్తులు, సంస్థలు నన్ను సంప్రదించవచ్చు. డా. పాలేకర్ : 98503 52745, palekarsubhash@yahoo.com.

> సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో డబ్బు వస్తున్నా ఆత్మానందం లేదని చాలా మంది చెబుతున్నారు. మనుగడ సజావుగా సాగాలంటే కష్టపడి ఎస్పీకే వ్యవసాయం నేర్చుకోక తప్పదు. దీనితో ఉపాధితో పాటు ఆత్మానందమూ దొరుకుతుంది. నా 8 రోజుల వర్క్‌షాప్‌లో పాల్గొంటే గందరగోళం పోతుంది. ఆ తర్వాత అరెకరంలోనో, ఎకరంలోనో పనులు చేస్తూ నేర్చుకోవాలి. మాటలతో వ్యవసాయం రాదు. నేను చెప్పింది చెప్పినట్లు 3 నెలలు చేస్తే చాలు. వారికే పట్టు వస్తుంది. వారికి మా నెట్‌వర్క్ తోడ్పాటు ఎప్పుడూ ఉంటుంది.

> అనవసరమైన రసాయనాలను, యంత్రాలను మన రైతులతో కొనిపిస్తున్నారు. ఏటా రూ. 16 లక్షల కోట్లు మన గ్రామాల నుంచి విదేశాలకు వెళ్లిపోతున్నాయి. రసాయనిక వ్యవసాయం ప్రకృతిలో లేనిది. రసాయనాల లాబీకి తలొగ్గే ఈ వ్యవస్థను తోసిపుచ్చాలి.

ఇంటర్వ్యూ: పంతంగి రాంబాబు

ఫోటోలు: జాన్

జట్టు సభ్యులలో స్ఫూర్తి నింపేందుకు ప్రయత్నించాను: హెడ్ కోచ్ అమోల్ మజుందార్

భారత మహిళల జట్టు వన్డే వరల్డ్ కప్ గెలువడంలో తెర వెనక కీలకపాత్ర పోషించిన హెడ్ కోచ్ అమోల్ మజుందార్ తమ ప్లేయర్ల ప్రదర్శన పట్ల గర్వం వ్యక్తం చేశారు. ప్రతికూల పరిస్థితుల్లోనూ వారిని ప్రోత్సహించి బాగా ఆడేలా చేయడంలో తన అనుభవం ఉపయోగ పడిందని అతను వ్యాఖ్యానించాడు. 'గత రెండేళ్లు ఈ జట్టుతో అద్భుతంగా సాగాయి. ఒకరినొకరు ప్రోత్సహించుకుంటూ ముందుకు వెళ్లాం. ఇలాంటి ప్లేయర్లతో పని చేయడం గర్వంగా అనిపించింది. నాకున్న అనుభవంతో టీమ్‌ను తీర్చి దిద్దేందుకు ప్రయత్నించాను. వారిలో స్ఫూర్తి నింపేందుకు నా అనుభవాన్ని వాడుకున్నా. వరుసగా మూడు మ్యాచ్‌లు ఓడిపోయినప్పుడు ఇది చాలా ఉపయోగపడింది. ఒక మ్యాచ్‌లో జెమీమాను తప్పించడం జట్టు ప్రయోజనాల కోసమే తీసుకున్న నిర్ణయం. ఈ గెలుపు క్రికెట్ నేర్చుకోవాలనుకునే అమ్మాయిలందరికీ స్ఫూర్తినివ్వడం ఖాయం. చివరి వికెట్ పడిన తర్వాత ఒక ఐదు నిమిషాల పాటు నాకు ఏమీ కనిపించలేదు. ఏం జరిగిందో అర్థం చేసుకొని విజయాన్ని ఆస్వాదించేందుకు సమయం పట్టింది' అని మజుందార్ అన్నాడు.

హర్మన్‌ప్రీత్

సంబరాలు... నజరానాలు...

- భారత జట్టుకు బీసీసీఐ రూ.51 కోట్ల బహుమతి
- సుదీర్ఘ సమయం కొనసాగిన వేడుకలు

ముంబై: 'న లేగా కోయీ పంగా, కర్‌దేంగే హమ్ దంగా... రహేగా సబ్ సే ఊపర్, హమారా తిరంగా'... విశ్వ విజేతగా నిలిచిన తర్వాత భారత మహిళల క్రికెట్ జట్టు సభ్యుల సంబరాలు అంబరాన్నంటాయి. స్టేడియం నుంచి మొదలు పెట్టి హోటల్ గదిలో ట్రోఫీని గుండెలకు హత్తుకొని పడుకునే వరకు ప్రతీ క్షణాన్ని వారు ఆస్వాదించారు. దక్షిణాఫ్రికా ప్లేయర్ డిక్లెర్క్ క్యాచ్‌ను అందుకోవడంతో మన శిబిరంలో షురూ అయిన వేడుకలు ఆ తర్వాత సుదీర్ఘ సమయం పాటు కొనసాగాయి. క్యాచ్ పట్టిన బంతిని అపురూపంగా దాచుకున్న కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ సహచరులందరితో కలిసి ఆనందం పంచుకుంది. అక్కడే ఉన్న తన తల్లిదండ్రులను కలిసిన హర్మన్ సంతోషం రెట్టింపైంది. ఎంత ఎదిగినా నాకు పసిదానివే అన్నట్లుగా... 36 ఏళ్ల హర్మన్‌ను ఎత్తుకొని మరీ తండ్రి చూపించిన ప్రేమ హైలైట్‌గా నిలిచింది. తన బాయ్‌ఫ్రెండ్, గాయకుడు పలాష్ ముచ్చల్‌తో స్మృతి విజయానందాన్ని ప్రదర్శించింది. భావోద్వేగానికి లోనైన జట్టు సభ్యులు పరస్పర అభినందనల తర్వాత కోలుకొని సాధారణ స్థితికి వచ్చేందుకు కొంత సమయం పట్టింది. ట్రోఫీ, పతకాల ప్రదానం వంటి లాంఛనాలు ముగిసిన తర్వాత మళ్లీ ప్లేయర్లంతా తమ 'టీమ్ సాంగ్'తో ఒక్క చోటికి చేరారు. పిచ్‌పై ట్రోఫీని ఉంచి 'టీమిండియా, టీమిండియా... హియర్ టు ఫైట్, కోయీ న లేతా హమ్‌కో లైట్'... అంటూ సాగిన ఈ పాటను అందరూ కలిసి పాడారు. దీనికి సంబంధించి ఆసక్తికర నేపథ్యాన్ని జెమీమా వెల్లడించింది. **నాలుగేళ్ల క్రితమే తమ జట్టుకు థీమ్ సాంగ్ కావాలని భావించామని... అయితే ప్రపంచకప్ గెలిచిన తర్వాత దీని గురించి చెప్పాలనే అంతా నిర్ణయించుకున్నామని** ఆమె పేర్కొంది. ఇప్పుడు దానికి సరైన సమయం వచ్చిందంటూ జెమీమా పాటను మొదలుపెట్టింది. జట్టు సభ్యులు స్టేడియం నుంచి హోటల్‌కు చేరుకున్న సమయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఢోల్ బాజాలతో వారికి స్వాగతం లభించింది. హర్మన్ స్వయంగా పోర్టబుల్ మ్యూజిక్ ప్లేయర్ చేతిలో పట్టుకొని పంజాబీ పాటలకు డ్యాన్స్ చేస్తూ ముందుకు సాగడం విశేషం. జెమీమా, స్మృతి ట్రోఫీతో కలిసి పడుకున్న ఫోటోలు సోషల్ మీడియాలో సందడి చేశాయి.

బోర్డు కానుకతో పాటు...

తొలిసారి వరల్డ్‌కప్‌ను సొంతం చేసుకున్న భారత బృందానికి బీసీసీఐ సముచిత రీతిలో బహుమతిని ప్రకటించింది. టీమిండియా జట్టు సభ్యులు, సహాయక సిబ్బంది, సెలక్షన్ కమిటీకి కలిపి మొత్తం రూ.51 కోట్లు నజరానాగా ఇస్తున్నట్లు బోర్డు వెల్లడించింది. విడివిడిగా ఎంత మొత్తం అనే విషయంలో స్పష్టత లేకపోయినా... ప్లేయర్లకు ఒక్కొక్కరికి కనీసం రూ. 2 కోట్ల 50 లక్షలు దక్కే అవకాశం ఉంది. జట్టులో ప్రధాన పేసర్లయిన రేణుకా సింగ్, క్రాంతి గౌడ్‌లకు వారి రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ప్రోత్సాహకాన్ని ప్రకటించాయి. మధ్యప్రదేశ్ ప్రభుత్వం క్రాంతి గౌడ్‌కు, హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం రేణుకకు రూ. 1 కోటి చొప్పున ఇవ్వనున్నాయి. మరోవైపు సూరత్‌కు చెందిన వ్యాపారవేత్త, రాజ్యసభ సభ్యుడు గోవింద్ ఢోలకియా కూడా తన తరపు నుంచి భారత జట్టు సభ్యులకు వజ్రాల ఆభరణాలను బహుమతిగా ఇస్తానని ప్రకటించాడు.

మిథాలీ

సీనియర్లకు గౌరవంతో...

భారత జట్టు తొలిసారి ప్రపంచకప్ విజేతగా నిలిచింది. కానీ ప్రస్తుత టీమ్ ఈ స్థాయికి చేరడంలో తమ వంతు పాత్ర పోషించిన సీనియర్లు, గతంలో తమ సహచరులను ఆటగాళ్లు మర్చిపోలేదు. 2005, 2017 రన్నరప్‌గా నిలిచిన జట్లకు కెప్టెన్‌గా ఉండటంతో పాటు మొత్తం ఆరు వరల్డ్ కప్‌లు ఆడినా ట్రోఫీని ముద్దాడలేకపోయిన మిథాలీ రాజ్‌తో పాటు మరో దిగ్గజం జులన్ గోస్వామిలను భారత జట్టు సభ్యులు తమ వేడుకల్లో భాగం చేశారు. మరో మాజీ ప్లేయర్, టీవీ వ్యాఖ్యాత అంజుమ్ చోప్రా కూడా వీరితో జత కలిసింది. మిథాలీ చేతికి ట్రోఫీని అందించగా, దానిని అందుకొని ఆమె కొద్ది సేపు భావోద్వేగానికి గురైంది. ఈ టీమ్‌లో చాలా మంది మిథాలీ నాయకత్వంలో ఆడినవారే ఉన్నారు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

'మా విజయం రాత మారుస్తుంది'

భారత మహిళల క్రికెట్ భవిష్యత్తుపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ వ్యాఖ్య

ముంబై: భారత మహిళల క్రికెట్ జట్టు వన్డేలు, టి20 ఫార్మాట్‌లు కలిపి మూడుసార్లు వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌లలో ఓటమి పాలైంది. సెమీ ఫైనల్ దశలో కూడా ఎదురైన పరాజయాలు ఉన్నాయి. చెప్పుకోదగ్గ ఆటతీరు కనబర్చినా అసలు విజయం మాత్రం దక్కలేదు. అయితే ఇప్పుడు దక్కిన ప్రపంచ కప్‌తో భవిష్యత్తులో చెప్పుకోదగ్గ మార్పు కనిపిస్తుందని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించింది. 'మేం మంచి క్రికెట్ ఆడుతున్నామని ఎన్నో ఏళ్లుగా చాలాసార్లు ప్రశంసలు వచ్చాయి. అయితే ఒక పెద్ద విజయం లేకుండా ఇలాంటి మాటలన్నీ వృథా అని మాకు బాగా తెలుసు. అలాంటి గెలుపు వస్తేనే మార్పు గురించి మాట్లాడాలి. దీని కోసం ఎంతగానో ఎదురు చూశాం. ప్రతీ టోర్నీ ముగియగానే నేను, స్మృతి బాధతో ఇంటికి వెళ్లిపోవడం, నిశ్శబ్దంగా కొద్ది రోజులు గడపడం, ఆపై తిరిగొచ్చి మళ్లీ కొత్తగా మొదలుపెట్టడం జరిగేది. దీనికి ముగింపు ఎప్పుడు అని మేం మాట్లాడుకునే వాళ్లం. ఇప్పుడు వచ్చిన అవకాశాన్ని పూర్తిగా వాడుకున్నాం. నా ఆనందాన్ని చెప్పడానికి మాటలు రావడం లేదు. నా జట్టును చూస్తే గర్వంగా ఉంది. ఈ విజయంతో ఇకపై మరిన్ని విజయాలకు ప్రేరణ అందడంతో పాటు మహిళల క్రికెట్ స్థాయి మరింత పెరగడం ఖాయం' అని హర్మన్ చెప్పింది. లీగ్ దశలో ఇంగ్లండ్ చేతిలో చిత్తయిన తర్వాత తమలో మరింత కసి పెరిగిందని, అదే తర్వాతి మ్యాచ్‌లలో కనిపించిందని హర్మన్ పేర్కొంది. 'ఇంగ్లండ్ మ్యాచ్ తర్వాత మా ఆలోచనా ధోరణి మారింది. వ్యూహాలు కూడా మార్చాలని, కొత్తగా మొదలు పెట్టాలని అర్థమైంది. ఆ ఓటమి ప్రభావం అందరిపై పడింది. ఇన్నేళ్లుగా సిద్ధమై ఇలా ఎలా ఓడామని అంతర్మథనం జరిగింది. ఫలితంగా పట్టుదల పెరిగి మా అత్యుత్తమ ఆటను ప్రదర్శించాం' అని కెప్టెన్ వెల్లడించింది. తమపై తమకు ఉన్న నమ్మకం, ఆత్మవిశ్వాసం కారణంగానే ఫైనల్లో విజయం దక్కిందని హర్మన్ అభిప్రాయపడింది.

ప్రతీకకు పతకం లేదు!

భారత జట్టు ఓపెనర్ ప్రతీక రావల్ లీగ్ దశలో 7 మ్యాచ్‌లూ ఆడి 51.33 సగటుతో 308 పరుగులు చేసి జట్టు విజయాల్లో తానూ కీలక పాత్ర పోషించింది. ఇందులో 1 సెంచరీ, 1 అర్ధ సెంచరీ ఉన్నాయి. అయితే గాయంతో తప్పుకున్న ఆమె సెమీస్, ఫైనల్ ఆడలేకపోయింది. ప్రతీక స్థానంలో షఫాలీ వర్మకు చోటు లభించింది. కప్ గెలిచిన అనంతరం జట్టు సభ్యులంతా వీల్‌చైర్‌లో ఉన్న ప్రతీకను వేదిక మీదకు తీసుకొచ్చి జట్టు సంబరాల్లో భాగం చేశారు. అయితే దురదృష్టవశాత్తూ ఆమెకు ఈ టోర్నీని చిరస్మరణీయంగా మార్చే 'విన్నర్ మెడల్' లభించలేదు. ఐసీసీ నిబంధనల ప్రకారం 15 మందికే ఈ పతకాన్ని ఇస్తారు. ప్రతీకను పూర్తిగా జట్టు నుంచి తప్పించిన తర్వాతే అధికారికంగా షఫాలీని టీమ్‌లో చేర్చారు కాబట్టి ప్రతీకను పరిగణనలోకి తీసుకోలేదు.

సాక్షి సినిమా

స్టెప్పులు అదుర్స్

ఆషిక

రవితేజ

ఫుల్ ఎనర్జీతో అదిరిపోయే స్టెప్పులు వేస్తున్నారు రవితేజ. ఆయన హీరోగా కిశోర్ తిరుమల దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మూవీ తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో ఆషికా రంగనాథ్ హీరోయిన్. ఎస్ఎల్‌వీ సినిమాస్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు. కాగా, ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ స్టూడియోలో జరుగుతోంది. ప్రత్యేకంగా వేసిన సెట్‌లో శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీలో రవితేజ– ఆషికలపై అదిరిపోయే పాటని చిత్రీకరిస్తున్నట్లు మేకర్స్ తెలిపారు. ''ఈ సినిమాలో రవితేజ న్యూ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తారు. హ్యూమర్, ఎమోషన్, రవితేజ మార్క్ ఎనర్జీతో పాటుగా, మంచి ఫ్యామిలీ డ్రామాగా ఈ చిత్రం ప్రేక్షకులను మెప్పిస్తుంది'' అని యూనిట్ పేర్కొంది. రవితేజ కెరీర్‌లోని ఈ 76వ సినిమాకు 'అనార్కలి, రోల్ మోడల్, భర్త మహాశయులకు విజ్ఞప్తి' వంటి టైటిల్స్ పరిశీలనలో ఉన్నట్లుగా ప్రచారం జరుగుతోంది. ఈ సినిమాకు సంగీతం: భీమ్స్ సిసిరోలియో.

మోహన్‌బాబు @ 50

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటుడిగా 50 ఏళ్లు పూర్తి చేసుకున్నారు మంచు మోహన్‌బాబు. ఆయన స్వర్ణోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ఆయన తనయుడు విష్ణు మంచు ఈ నెల 22న 'ఎమ్‌బీ50– ఎ పెర్ల్ వైట్ ట్రిబ్యూట్' పేరుతో ఈవెంట్ నిర్వహిస్తున్నారు. ''నాన్నగారు(మోహన్ బాబు) ఇండస్ట్రీలోకి వచ్చి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఐదు దశాబ్దాలుగా ఆయన ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నారు. శక్తివంతమైన నటన, ఐకానిక్ డైలాగ్ డెలివరీ, తెరపై చూపించిన ప్రతిభ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంటుంది. 600కి పైగా చిత్రాల్లో నటించారంటే ఆయన బహుముఖ ప్రజ్ఞ, క్రమశిక్షణ, కళ పట్ల అంకితభావాన్ని చాటుతాయి. కేవలం సినీ విజయాలే కాకుండా కళ, విద్య, దాతృత్వం పట్ల ఆయన చూపిన నిబద్ధత కూడా గొప్పది. ఎలాంటి సినిమా నేపథ్యం లేకపోయినా సినీ ప్రయాణం మొదలు పెట్టి.. తనకంటూ ఓ సామ్రాజ్యాన్ని ఏర్పరచుకుని, విలక్షణ నటుడిగా ఎదిగిన ఈ ప్రయాణం గురించి మరోసారి చాటి చెప్పబోతున్నాం. 'ఎమ్‌బీ50– ఎ పెర్ల్ వైట్ ట్రిబ్యూట్' ఒక చారిత్రాత్మకమైన ఘట్టంగా అందరికీ గుర్తుండిపోయేలా ఈ వేడుక నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. పూర్తి వివరాలు త్వరలోనే వెల్లడిస్తాం'' అని విష్ణు మంచు తెలిపారు.

ది గర్ల్ ఫ్రెండ్‌లో రష్మిక కనిపించరు



- దీక్షిత్ శెట్టి

''మనం ఒకే తరహాలో సాగే ప్రేమ కథా చిత్రాల్ని చూసి ఉంటాం. 'ది గర్ల్ ఫ్రెండ్' సినిమా ప్రేమ కథని మరో కోణంలో చూపిస్తుంది. మనం వినోదం కోసం సినిమాలు చూస్తుంటాం. కానీ, కొన్ని సినిమాల్లోని ఫీల్ మనతో పాటే ఇంటివరకూ క్యారీ అవుతుంది. అలాంటి సినిమా ఇది. నా కెరీర్‌లో చేసిన మూవీస్‌లో 'ది గర్ల్ ఫ్రెండ్' ఉత్తమ చిత్రం అని చెప్పగలను'' అని దీక్షిత్ శెట్టి చెప్పారు. రష్మికా మందన్నా, దీక్షిత్ శెట్టి జంటగా రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహించిన చిత్రం 'ది గర్ల్ ఫ్రెండ్'. అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్స్‌పై ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 7న విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో దీక్షిత్ శెట్టి మాట్లాడుతూ–''దసరా' చిత్రం తర్వాత రాహుల్ రవీంద్రన్‌గారు నన్ను సంప్రదించి, 'ది గర్ల్ ఫ్రెండ్'లో విక్రమ్ పాత్రకి నేను సరిపోతానని చెప్పారు. రాహుల్‌గారికి ఉన్న క్లారిటీ వల్ల విక్రమ్ పాత్ర చేయడం సులభం అయ్యింది. ఈ సినిమా కేవలం యువత కోసమే కాదు.. కుటుంబ ప్రేక్షకులకు కూడా బాగా నచ్చుతుంది. ఈ చిత్రంలో రష్మికగారి నటన చూశాక 'ది గర్ల్ ఫ్రెండ్' కి మరో నాయిక న్యాయం చేయలేదేమో? అనిపించింది. సినిమా చూస్తున్నంత సేపు తెరపై రష్మిక కనిపించరు.. ఆమె చేసిన భూమా పాత్ర మాత్రమే కనిపిస్తుంది. రాహుల్ రవీంద్రన్ మంచి రైటర్, డైరెక్టర్. అంతకంటే మంచి మనిషి. 'ది గర్ల్ ఫ్రెండ్' షూటింగ్ టైమ్‌లో అల్లు అరవింద్‌గారు రషెస్ చూసి, పిలిస్తే వెళ్లాను. ఆయన నన్ను అభినందించి, తర్వాతి చిత్రానికి అడ్వాన్స్ ఇవ్వడం చాలా సంతోషంగా అనిపించింది. విద్య, ధీరజ్‌గార్లు మా యూనిట్‌కి కావాల్సినంత సపోర్ట్ ఇచ్చారు. హేషమ్ అబ్దుల్ వాహబ్ సంగీతం మా సినిమాకు హైలైట్ అవుతుంది. నా పాత్రకి నేనే డబ్బింగ్ చెప్పుకోవడం నాకు ఇష్టం. అందుకే తెలుగు భాషని కూడా నేర్చుకున్నాను. విక్రమ్ పాత్రకి నేనే డబ్బింగ్ చెప్పాను. బాగా నటిస్తే భాషతో సంబంధం లేకుండా ఆయా నటీనటులను తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారు. 'దసరా' చిత్రం నుంచి హీరో నానిగారితో నా అనుబంధం కొనసాగుతోంది. 'ది గర్ల్ ఫ్రెండ్' టీజర్, ట్రైలర్ బాగున్నాయంటూ ఆయన ప్రశంసించడం సంతోషం. ఇక నేను కన్నడలో నటించిన 'బ్యాంక్ ఆఫ్ భాగ్యలక్ష్మి' సినిమాను తెలుగులో ఈ నెల 21న విడుదల చేయబోతున్నాం. తెలుగులో 'షబనా, కేజేక్యూ' తో పాటు మరో సినిమాలో నటిస్తున్నా. కన్నడలో శివ రాజ్‌కుమార్‌గారితో కలిసి ఓ మూవీ చేస్తున్నా. మలయాళంలో నటించిన 'ఏంజెల్ నెం.16' రిలీజ్‌కు రెడీ అవుతోంది. తమిళంలో ఒక మూవీ షూటింగ్‌లో పాల్గొంటున్నాను'' అని తెలిపారు.

భూతం కాదు!

రమ్యకృష్ణ

'పోలీస్ స్టేషన్ మే భూత్' సినిమాలో భాగమయ్యారు నటి రమ్యకృష్ణ. 'సత్య (1988)', 'కౌన్' (1999), 'శూల్' (1999) వంటి చిత్రాల తర్వాత బాలీవుడ్ నటుడు మనోజ్ బాజ్‌పాయ్, దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ కాంబినేషన్‌లో రూపొందుతున్న సినిమా 'పోలీస్ స్టేషన్ మే భూత్'. ఈ హారర్ కామెడీ చిత్రంలో జెనీలియా ఓ లీడ్ రోల్‌లో నటిస్తున్నారు. కాగా, మరో లీడ్ రోల్‌లో రమ్యకృష్ణ నటిస్తున్నట్లు వెల్లడించి, ఆమె ఫస్ట్ లుక్‌ను షేర్ చేశారు రామ్‌గోపాల్ వర్మ. అలాగే ఈ సినిమాలో రమ్యకృష్ణ భూతంగా నటించడం లేదని కూడా స్పష్టం చేశారు. ఓ పోలీస్ స్టేషన్‌లో జరిగిన ఓ ఎన్‌కౌంటర్‌లో కొంతమంది గ్యాంగ్‌స్టర్స్ చనిపోతారు. మరణించిన గ్యాంగ్‌స్టర్స్ భూతాలుగా మారడంతో ఆ పోలీస్ స్టేషన్ ఓ హాంటెడ్ హౌస్‌గా మారిపోతుంది. అక్కడి పోలీసులను గ్యాంగ్‌స్టర్స్ భూతాలు వెంటాడటం ప్రారంభిస్తాయి? అప్పుడు ఏం జరుగుతుంది? అన్నదే ఈ సినిమా కథాంశమని ఈ సందర్భంగా రామ్‌గోపాల్ వర్మ పేర్కొన్నారు.

గోపీచంద్, వరలక్ష్మి, విజయ్, సూర్య, అనల్ అరసు, రాజలక్ష్మి

ఫీనిక్స్ మా అబ్బాయికి మంచి ఆరంభం

- విజయ్ సేతుపతి

''నేను 'జవాన్' సినిమా చేస్తున్నప్పుడు అనల్ అరసు మాస్టర్‌గారిని కలిశాను. అప్పుడు 'ఫీనిక్స్' సినిమా కథ చెప్పి, మీ అబ్బాయి సూర్య సేతుపతి నటిస్తే బాగుంటుందన్నారు. ఈ సినిమా నాకు నచ్చింది. ఒక తండ్రిగా ఆనందంగా ఉన్నాను. ఈ చిత్రం మా అబ్బాయికి చాలా మంచి ఆరంభం అవుతుంది'' అని విజయ్ సేతుపతి అన్నారు. సూర్య సేతుపతి హీరోగా నటించిన తొలి తమిళ చిత్రం 'ఫీనిక్స్'. అనల్ అరసు దర్శకత్వంలో రాజలక్ష్మి అనల్ అరసు నిర్మించారు. ఈ ఏడాది జూలై 4న విడుదలైన ఈ సినిమా తమిళంలో మంచి హిట్‌గా నిలిచింది. ఈ మూవీని ఈ నెల 7న తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ సేతుపతి మాట్లాడుతూ–''ప్రస్తుతం పూరీగారి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాను. ఈ చిత్రం పూర్తయ్యేలోగా తెలుగులో స్పష్టంగా మాట్లాడతాను'' అని చెప్పారు. దర్శకుడు గోపీచంద్ మలినేని మాట్లాడుతూ–''సినిమా బాగుందంటే ఏ భాష అయినా సరే తెలుగు ప్రేక్షకులు గుండెల్లో పెట్టుకుంటారు. 'ఫీనిక్స్' విజయం సాధించాలి'' అని పేర్కొన్నారు. ''ఫీనిక్స్' తెలుగు ప్రేక్షకులకు నచ్చుతుంది'' అన్నారు సూర్య సేతుపతి, నిర్మాత రాజలక్ష్మి. ''మా సినిమా తెలుగులోనూ పెద్ద హిట్ అవుతుందని నమ్ముతున్నాను'' అన్నారు అనల్ అరసు. ''విజయ్ సేతుపతిగారి అబ్బాయి అనగానే మరో ఆలోచన లేకుండా ఈ సినిమా ఓకే చేశాను'' అని చెప్పారు వరలక్ష్మీ శరత్ కుమార్. ఈ వేడుకలో రైటర్ భాష్య శ్రీ మాట్లాడారు.

కాలం మళ్లీ తిరిగి వస్తే...

దేవన్

''చాలా నిజాయతీ ఉన్న కథ 'కృష్ణ లీల'. ఈ మూవీ కంటెంట్ పరంగా చాలా పవర్‌ఫుల్‌గా ఉంటుంది. మా సినిమా ప్రేక్షకులకు కొత్త అనుభూతిని పంచుతుంది'' అని దేవన్ తెలిపారు. ఆయన హీరోగా నటించి, దర్శకత్వం వహించిన చిత్రం 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం' అనేది ట్యాగ్ లైన్. ధన్యా బాలకృష్ణ హీరోయిన్. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్‌పై జ్యోత్స్న జి.నిర్మించిన ఈ మూవీ ఈ నెల 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో, డైరెక్టర్ దేవన్ మాట్లాడుతూ–''నేను సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసేవాడిని. రెండు సినిమాల్లో మంచి పాత్రలు చేశాను. ఆ తర్వాత జ్యోత్స్న, రచయిత జి. అనిల్ కిరణ్ కుమార్‌గారు 'కృష్ణ లీల' కథ చెప్పారు. ఈ సినిమాని నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పినప్పుడు వాళ్లు హ్యాపీ. మనిషి కాలాన్ని వెనక్కి తిరిగి తీసుకురాలేడు. కానీ, ఒక దైవత్వంతో కాలం మళ్లీ తిరిగి వస్తే ఎలా ఉంటుంది? అనేది మా సినిమాలో చూపించాను. ధన్యా బాలకృష్ణ అద్భుతంగా నటించారు. వినోద్ కుమార్, పృథ్వీ(పెళ్లి), రవి కాలే, తులసిగార్ల అనుభవం మాకు ఎంతో ఉపయోగపడింది. ఛోటా కె.నాయుడుగారు ఇచ్చిన నమ్మకంతోనే ఈ సినిమా తీశాను. జ్యోత్స్నగారు ఎంతో సపోర్ట్ చేశారు. మా సినిమాకి సతీష్ ముత్యాలగారి విజువల్స్, భీమ్స్‌గారి సంగీతం ప్లస్ అవుతాయి. ఇకపై నేను హీరోగా చేస్తానా? డైరెక్టర్‌గా చేస్తానా? అన్నది కాలమే నిర్ణయిస్తుంది'' అని పేర్కొన్నారు.

బుల్లెట్!

లాస్య, అనూహ్య

కిరణ్, అలేఖ్య రెడ్డి జంటగా, ఆక్సా ఖాన్, తులసి, అనూష, కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'దీక్ష'. డీఎస్ రెడ్డి సమర్పణలో ఆర్‌కే ఫిల్మ్స్‌పై ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో పి. అశోక్ కుమార్‌తో కలిసి నిర్మించారు. ఈ సినిమా కోసం ఓ ప్రత్యేకమైన పాటను చిత్రీకరించినట్లు ప్రతాని రామకృష్ణ చెప్పారు. ఈ పాట గురించి ఆయన మాట్లాడుతూ–''ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన చిత్రమిది. 'బుల్లెట్..' అనే పాటను కిరణ్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్స్ లాస్య, అనూహ్యలపై చిత్రీకరించాం'' అని తెలిపారు.

గుమ్మడి నర్సయ్య పోస్టర్ బాగుంది

- శ్యామలా దేవి

పరమేశ్వర్, శ్యామలా దేవి

ప్రముఖ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య జీవితం వెండితెరకు రానున్న సంగతి తెలిసిందే. ఆయన పాత్రలో శివ రాజ్‌కుమార్ కనిపించబోతున్నారు. పరమేశ్వర్ హివ్రాలే దర్శకత్వంలో ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్‌పై ఎన్. సురేష్ రెడ్డి నిర్మిస్తున్నారు. గుమ్మడి నర్సయ్యగా శివ రాజ్‌కుమార్ మోషన్ పోస్టర్‌ని ఇటీవల విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఈ మోషన్ పోస్టర్ గురించి దివంగత నటుడు కృష్ణంరాజు సతీమణి శ్యామలా దేవి మాట్లాడుతూ– ''ఈ మోషన్ పోస్టర్ చూస్తే సినిమా ఎలా ఉండబోతోందో అర్థం అవుతోంది. ఎన్ని అవార్డులు వస్తాయో తెలుస్తోంది. గుమ్మడి నర్సయ్యగా శివ రాజ్‌కుమార్‌గారు ప్రాణం పెట్టి నటిస్తున్నట్టు కనిపిస్తోంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్'' అని చెప్పారు.

స్టాక్ మార్కెట్లు
(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▲	నిఫ్టీ ▲
40	41
83,978	25,763

విదేశీ సూచీలు

నాస్‌డాక్	23,846	▲	121
డోజోన్స్	47,398	▼	164
ఎఫ్‌టీఎస్ఈ 100	9,696	▼	21
డాక్స్	24,106	▲	148
షాంఘై	3,976	▲	22
నికాయ్	52,411	▲	1,086

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	88.36	89.38
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	115.31	118.26
€	యూరో	ఎస్‌బీఐ	101.10	103.88
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	56.98	58.40
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	57.07	59.38
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	67.35	69.19
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	23.21	24.32
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	23.28	24.29
¥	చైనా యువాన్	థామస్‌కుక్	11.60	13.42

ఎయిర్‌టెల్ లాభం రెట్టింపు

క్యూ2లో రూ. 8,651 కోట్లు

● ఆదాయం రూ. 52,145 కోట్లు

న్యూఢిల్లీ: మొబైల్ టెలికం రంగ దిగ్గజం భారతీ ఎయిర్‌టెల్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం రెట్టింపునకుపైగా ఎగసి రూ. 8,651 కోట్లను తాకింది. పోస్ట్‌పెయిడ్ కనెక్షన్లు, స్మార్ట్‌ఫోన్ కస్టమర్ల నుంచి అధిక చెల్లింపులు ఇందుకు దోహదపడ్డాయి. ఆఫ్రికా లాభం సైతం భారీగా దూసుకెళ్లి రూ. 969 కోట్లయ్యింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 4,153 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 26 శాతం జంప్‌చేసి రూ. 52,145 కోట్లకు చేరింది. గత క్యూ2లో రూ. 41,473 కోట్ల టర్నోవర్ అందుకుంది. ఆదాయంలో దేశీ టర్నోవర్ ఇండస్ టవర్స్ వాటాతో కలసి 23 శాతం ఎగసింది. రూ. 38,690 కోట్లను తాకింది. త్రైమాసికంగా సైతం ఆదాయం 5.4 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ వైస్‌చైర్మన్, ఎండీ గోపాల్ విఠల్ పేర్కొన్నారు. ఆఫ్రికా ఆదాయం 36 శాతం జంప్‌చేసి రూ. 13,680 కోట్లకు చేరినట్లు వెల్లడించారు.

ఏఆర్‌పీయూ అప్

ఒక్కో వినియోగదారునిపై సగటు ఆదాయం(ఏఆర్‌పీయూ) 10 శాతం మెరుగుపడి రూ. 256కు చేరింది. గత క్యూ2లో రూ. 233 మాత్రమే. ఈ కాలంలో స్మార్ట్‌ఫోన్ కస్టమర్లు 51 లక్షలమంది జత కలవగా, పోస్ట్‌పెయిడ్ విభాగంలో 10 లక్షల మంది చేరినట్లు విఠల్ వెల్లడించారు. కాగా.. కంపెనీ మొత్తం కస్టమర్ల సంఖ్య 11 శాతం బలపడి 62.35 కోట్లను తాకింది. దేశీ వినియోగదారుల సంఖ్య 11 శాతం పెరిగి 44.97 కోట్లకు చేరింది. పోస్ట్‌పెయిడ్ విభాగంలో కస్టమర్ల సంఖ్య 2.75 కోట్లను తాకినట్లు విఠల్ పేర్కొన్నారు. ఒక్కో కస్టమర్ మొబైల్ డేటా వినియోగం 27 శాతం అధికంగా నెలకు 28.3 జీబీకి చేరింది. దేశీ పెట్టుబడులు రూ. 9,643 కోట్ల తో కలసి మొత్తం పెట్టుబడి వ్యయాలు రూ. 11,362 కోట్లను తాకాయి. కంపెనీ నికర రుణ భారం 5 శాతం తగ్గి రూ. 1,94,713 కోట్లుగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో ఎయిర్‌టెల్ షేరు బీఎస్ఈలో 1 శాతం లాభపడి రూ. 2,074 వద్ద ముగిసింది.

లెన్స్‌కార్ట్ ఏఐ స్మార్ట్ గ్లాసెస్
డిసెంబర్ చివరికి విడుదల

న్యూఢిల్లీ: ఇనీషి యల్ పబ్లిక్ ఆఫర్‌తో త్వరలో స్టాక్ ఎక్స్ఛేంజీల్లో లిస్ట్ కాబోతున్న లెన్స్‌కార్ట్.. ఏఐ ఆధారిత స్మార్ట్ కళ్లద్దాలను (గ్లాసెస్) డిసెంబర్ చివరి నాటికి విడుదల చేయనుంది. టెక్నాలజీ ఆధారిత లైఫ్‌స్టయిల్ బ్రాండ్‌గా తన స్థానాన్ని పటిష్టం చేసుకోవాలన్నది కంపెనీ వ్యూహమని ఈ వ్యవహారం తెలిసిన వర్గాలు వెల్లడించాయి.

యూపీఐ చెల్లింపుల తోపాటు ఆరోగ్యం పర్యవేక్షణ, ఏఐ ఆధారిత సంభాషణలు ఈ గ్లాసెస్ ద్వారా చేసుకోవచ్చు. జెమినీ 2.5పై ఈ స్మార్ట్ అద్దాలను లెన్స్‌కార్ట్ రూపొందించింది. దీని ధరను ఇంకా నిర్ణయించలేదని ఆ వర్గాలు తెలిపాయి. స్నాప్‌డ్రాగన్ ఏఆర్1 జెన్1 చిప్‌సెట్‌ను ఇందులో వినియోగించింది. ఇది ఆగ్మెంటెడ్ రియాలిటీ, కెమెరా ఆధారిత ఏఐ అప్లికేషన్లతో ఉంటుంది. రూ.7,278 కోట్ల నిధుల సమీకరణ కోసం లెన్స్‌కార్ట్ చేపట్టిన ఐపీవో ఈ నెల 4న ముగియనుండగా.. ఈ నెల 10న స్టాక్ ఎక్స్ఛేంజీల్లో కంపెనీ షేరు లిస్ట్ కానుంది.

పైన్ ల్యాబ్స్ @ రూ. 210-221

● ఈ నెల 7–11 మధ్య పబ్లిక్ ఇష్యూ

● రూ. 3,900 కోట్ల సమీకరణకు రెడీ

న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ కంపెనీ పైన్ ల్యాబ్స్ పబ్లిక్ ఇష్యూకి షేరుకి రూ. 210–221 చొప్పున ధరల శ్రేణి నిర్ణయించింది. ఇష్యూ ఈ నెల 7న ప్రారంభమై 11న ముగియనుంది. దీనిలో భాగంగా రూ. 2,080 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటికి జతగా మరో రూ. 1,820 కోట్ల విలువైన 8.23 కోట్ల షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయానికి ఉంచనున్నారు. వెరసి ఇష్యూ ద్వారా రూ. 3,900 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. యాంకర్ ఇన్వెస్టర్లకు 6న షేర్లను ఆఫర్ చేయనుంది. లిస్టింగ్‌లో కంపెనీ రూ. 25,300 కోట్ల విలువను ఆశిస్తోంది. ఓఎఫ్ఎస్‌లో కంపెనీ సహవ్యవస్థాపకుడు లోకేవీర్ కపూర్‌సహా.. యాక్టిస్, పేపాల్, ఇన్వెస్కో, టెమాసెక్ తదితర ఇన్వెస్ట్‌మెంట్ సంస్థలు వాటాలు విక్రయించనున్నాయి. కంపెనీ తొలుత రూ. 2,600 కోట్ల విలువైన ఈక్విటీ జారీతోపాటు.. వాటాదారుల నుంచి 14.78 కోట్ల షేర్లను ఆఫర్ చేయాలని భావించినప్పటికీ తాజాగా పరిమాణాన్ని కుదించింది. అయితే రుణ భారాన్ని తగ్గించుకున్నందున ఐపీవో పరిమాణాన్ని కుదించినట్లు పైన్ ల్యాబ్స్ చైర్మన్ అమ్రీష్ రావు పేర్కొన్నారు. 2025 ఆగస్ట్ 31కల్లా కంపెనీ రుణ భారం రూ. 837 కోట్లుగా నమోదైంది.

స్వల్ప లాభాలతో సరి!

రెండు రోజుల నష్టాలకు బ్రేక్

ముంబై: తీవ్ర ఒడిదుడుకుల మధ్య దేశీ మార్కెట్లు స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. కొన్ని ఆటో మొబైల్, బ్యాంకింగ్ షేర్లలో కొనుగోళ్ల దన్నుతో రెండు రోజుల నష్టాలకు బ్రేక్ పడింది. సెన్సెక్స్ 40 పాయింట్లు లాభపడి 83,978 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 41 పాయింట్లు ప్లస్‌తో 25,763 వద్ద క్లోజైంది. సెన్సెక్స్ 84,127–83,609 పాయింట్ల శ్రేణిలో లాభ నష్టాల మధ్య ఊగిసలాడింది. దేశీయంగా మార్కెట్‌ను ప్రభావితం చేసే అంశాలేవీ లేకపోవడంతో గరిష్ట స్థాయిలో లాభాల స్వీకరణ చోటు చేసుకోవడం, విదేశీ ఇన్వెస్టర్ల అమ్మకాల ప్రభావంతో మార్కెట్ పరిమిత శ్రేణిలో కదలాడింది. మెరుగైన క్యూ2 ఫలితాలు, మొండిబకాయిలు తగ్గుముఖం పట్టడంతో ఇన్వెస్టర్లు పీఎస్‌యూ బ్యాంకింగ్ షేర్ల వైపు మొగ్గు చూపారు.

- బీఎస్ఈలో రంగాల వారీగా టెలికం సూచీ 2.9% ఎగబాకగా.. రియల్టీ ఇండెక్స్ 2.26%, హెల్త్‌కేర్ 1.14% చొప్పున పెరిగాయి.
- స్మాల్ క్యాప్ సూచీ 0.71%, మిడ్ క్యాప్ ఇండెక్స్ 0.62% లాభపడ్డాయి.
- సెన్సెక్స్ షేర్లలో మహీంద్రా అండ్ మహీంద్రా 1.7% ప్లస్‌లో క్లోజైంది. టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ 1.69% పెరగ్గా.. ఎటర్నల్, ఎస్‌బీఐ, ఎయిర్‌టెల్, కోటక్ బ్యాంక్ కూడా లాభాలతో ముగిశాయి.
- నష్టపోయిన వాటిలో అత్యధికంగా మారుతీ 3.37 శాతం క్షీణించింది. ఈ జాబితాలో ఐటీసీ, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ తదితర షేర్లున్నాయి.
- వొడాఫోన్ ఐడియాలో యూఎస్ పీఈ ఇన్వెస్టర్ 6 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టేందుకు చర్చలు జరుగుతున్నాయన్న వార్తలతో ఈ షేరు 10 శాతం అప్పర్ సర్క్యూట్‌ను తాకి రూ.9.60 వద్ద స్థిరపడింది.

చిక్కుల్లో అనిల్ అంబానీ
రూ.7,500 కోట్ల ఆస్తులు సీజ్ చేసిన ఈడీ

న్యూఢిల్లీ: అనిల్ అంబానీ చుట్టూ ఉచ్చు బిగుస్తోంది!. ఆర్‌కామ్ రుణ ఎగవేతలు, నిధుల మళ్లింపు కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన దర్యాప్తును వేగవంతం చేసింది. అనిల్ అంబానీ, ఆయన గ్రూపు కంపెనీలు, వాటితో సంబంధం ఉన్న కంపెనీలకు చెందిన రూ.7,545 కోట్ల విలువైన ఆస్తులను ఇప్పటి వరకు ఈడీ సీజ్ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద 42 ప్రాపర్టీలను అటాచ్ చేస్తూ అక్టోబర్ 31న ఈడీ ఆదేశాలు జారీ

చేయగా.. తాజాగా నవీ ముంబైలోని ధీరూభాయి అంబానీ నాలెడ్జ్ సిటీ (డీఏకేసీ)కి చెందిన రూ.4,462 కోట్ల విలువ చేసే 32 ఎకరాల విలువైన భూమిని సోమవారం అటాచ్ చేసింది. ఢిల్లీలోని రంజిత్ సింగ్ మార్గ్‌లో ఉన్న రిలయన్స్ సెంటర్, రిలయన్స్ ఇన్‌ఫ్రా, ఇతర కంపెనీలకు చెందిన ఆస్తులు సీజ్ చేసిన వాటిల్లో ఉన్నాయి. ఇందులో రిలయన్స్ సెంటర్, డీఏకేసీ దివాలా చర్యలు ఎదుర్కొంటున్న ఆర్‌కామ్‌కు చెందినవిగా కంపెనీ వర్గాల సమాచారం. కాగా, ఈడీ చర్యలు కంపెనీ కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపించబోవని రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రకటించింది.

యూపీఐ కొత్త రికార్డు!

అక్టోబర్‌లో 2,070 కోట్ల లావాదేవీలు • విలువ రూ. 27.28 లక్షల కోట్లు

న్యూఢిల్లీ: యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు ఎప్పటికప్పుడు కొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. అక్టోబర్‌లో రూ.27.28 లక్షల కోట్ల విలువ చేసే 2,070 కోట్ల లావాదేవీలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది మే నెలలో నమోదైన రూ.25.14 లక్షల కోట్ల విలువైన లావాదేవీలు గత గరిష్ట రికార్డు కావడం గమనార్హం. సంఖ్యా పరంగా గత ఆగస్ట్‌లో నమోదైన 2,000 కోట్ల లావాదేవీలు గరిష్ట స్థాయిగా ఉన్నాయి. అక్టోబర్‌లో అటు విలువ పరంగా, ఇటు సంఖ్యా పరంగా యూపీఐ కొత్త రికార్డులు సృష్టించింది. క్రితం ఏడాది అక్టోబర్‌లో రూ.23.49 లక్షల కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు నమోదయ్యాయి. దీంతో పోల్చితే విలువ పరంగా 16 శాతం పెరుగుదల కనిపించింది. ఇక ఈ ఏడాది సెప్టెంబర్ నెలలోనూ రూ.24.90 లక్షల కోట్ల విలువ చేసే 1,963 కోట్ల లావాదేవీలు జరిగాయి. అక్టోబర్‌లో రోజువారీ సగటు లావాదేవీలు 66.8 కోట్లుగా ఉన్నాయి. సగటు లావాదేవీ విలువ రూ.87,993గా ఉంది. పండుగల సీజన్ కావడంతో యూపీఐ లావాదేవీలు పెద్ద మొత్తంలో పెరిగినట్టు తెలుస్తోంది. మొత్తం డిజిటల్ లావాదేవీల్లో 85 శాతం యూపీఐ ద్వారానే కొనసాగుతున్నాయి. పట్టణాల్లోని ప్రజల నిత్య జీవితంలో డిజిటల్ చెల్లింపులు భాగంగా మారాయని స్పైస్‌మనీ సీఈవో దిలీప్ మోడీ ఈ సందర్భంగా పేర్కొన్నారు. యూఏఈ, సింగపూర్, భూటాన్, నేపాల్, శ్రీలంక, ఫ్రాన్స్, మారిషస్‌లోనూ యూపీఐ సేవలు అందుబాటులో ఉన్నాయి.

మలేసియాలోనూ యూపీఐ చెల్లింపులు

యూపీఐ యూజర్లు ఇకపై మలేసియాలోనూ చెల్లింపులు చేసుకోవచ్చని నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) ప్రకటించింది. ఇందుకు వీలుగా ఎన్‌పీసీఐ ఇంటర్నేషనల్, రేజర్‌పే కర్లక్ మధ్య భాగస్వామ్యం కుదిరింది. దీంతో యూపీఐ మరో కొత్త దేశంలోకి అడుగుపెట్టినట్టయింది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..
లిస్టింగ్‌కు మరో 7 కంపెనీలు సై! | 300 బిలియన్ డాలర్లకు బయో ఎకానమీ

భవిత
స్పర్ధయా వర్ధతే విద్య

విద్య, ఉద్యోగ సమాచారం

బీఎస్ఎన్ఎల్‌లో 120 సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టులు

భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్(బీఎస్ఎన్ఎల్).. సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 120.
» **పోస్టుల వివరాలు:** సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ (టెలికాం)–95, సీనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీ(ఫైనాన్స్)–25. » **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో బీఈ/బీటెక్ లేదా తత్సమాన ఇంజనీరింగ్ డిగ్రీ, సీఏ, సీఎంఏ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 21 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.24,900 నుంచి 50,500.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ ఆధారిత–మల్టిపుల్ ఛాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ రాతపరీక్ష, సర్టిఫికేట్‌ల పరిశీలన ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **వెబ్‌సైట్:** http://www.bsnl.co.in

ఐసీఎంఆర్, న్యూఢిల్లీలో సైంటిస్ట్-సి పోస్టులు

న్యూఢిల్లీలోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్(ఐసీఎంఆర్) ప్రధాన కేంద్రాలలో ఒప్పంద ప్రాతిపదికన సైంటిస్ట్–సి(మెడికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి ఎంబీబీఎస్ లేదా ఎండీ, ఎంఎస్ లేదా పీహెచ్‌డీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితోపాటు పని అనుభవం ఉండాలి. **వయసు:** 40ఏళ్లు మించకూడదు.
» **ఎంపిక విధానం:**రాతపరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 17.11.2025
» **వెబ్‌సైట్:** https://www.icmr.gov.in

ఐఐటీ ఢిల్లీలో జేఆర్ఎఫ్ ఖాళీలు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ), ఢిల్లీ తాత్కాలిక ప్రాతిపదికన జూనియర్ రీసెర్చ్ ఫెలోలు భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 02.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో కనీసం 75 శాతం మార్కులతో బీటెక్, ఎంటెక్‌లో ఉత్తీర్ణులై ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.37,000.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా
» **ఈమెయిల్:** tyagisk@iitd.ac.in
» **దరఖాస్తు ప్రారంభతేది:** 21.10.2025.
» **దరఖాస్తులకు చివరితేది:** 21.11.2025.
» **వెబ్‌సైట్:** https://ird.iitd.ac.in

ఎన్ఐడీలో బ్యాచిలర్, మాస్టర్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలు

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(ఎన్ఐడీ) 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి బ్యాచిలర్ ఆఫ్ డిజైన్, మాస్టర్ ఆఫ్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

» **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(బీ.డిజైన్):**
» **కోర్సు వ్యవధి:** నాలుగేళ్లు.
» **మాస్టర్ ఆఫ్ డిజైన్(ఎం.డిజైన్):**
» **కోర్సు వ్యవధి:** రెండేళ్ల ఐదు నెలలు.
» **అర్హత:** ఇంటర్మీడియట్, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **ఎంపిక విధానం:** డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (డాట్) ద్వారా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తులకు చివరితేది:** 01.12.2025.
» **వెబ్‌సైట్:** https://www.nid.edu

డీఆర్‌డీవో-డీఐబీఈఆర్‌లో 18 అప్రెంటిస్‌లు

డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో–ఎనర్జీ రీసెర్చ్ (డీఐబీఈఆర్) 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.» **మొత్తం ఖాళీల సంఖ్య:**18

» **విభాగాలు:** ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ సిస్టమ్ మెయింటెనెన్స్ (ఐసీటీఎస్ఎం), కంప్యూటర్ పెరిఫెరల్ హార్డ్‌వేర్ రిపేర్–మెయింటెనెన్స్ (సీపీహెచ్‌ఆర్ఎం), కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ (సీవోపీఏ),ఎలక్ట్రీషియన్–ఎలక్ట్రికల్ పవర్ డ్రైవ్స్/ఎలక్ట్రికల్ డొమెస్టిక్ అప్లయిన్సెస్,మెషినిస్ట్,ఫిట్టర్,డ్రాఫ్ట్స్‌మన్(మెకానికల్),అడ్వాన్స్ వెల్డర్,ప్లంబర్,కార్పెంటర్,పెయింటర్(జనరల్).
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ/డిప్లొమా/డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **వయసు:** 18 ఏళ్లు నిండి ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 16.11.2025
» **వెబ్‌సైట్:** https://www.drdo.gov.in

మేనేజ్‌మెంట్ పీజీకి మరో మార్గం.. సీమ్యాట్

» వేయికిపైగా ఇన్‌స్టిట్యూట్స్‌కు సీమ్యాట్ స్కోర్ ప్రామాణికం
» ఎంబీఏ, మేనేజ్‌మెంట్ పీజీ ప్రోగ్రామ్స్‌లో ప్రవేశం
» సీమ్యాట్-2026 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం

మేనేజ్‌మెంట్ పీజీ.. లక్షల మంది గ్రాడ్యుయేట్ల లక్ష్యం. ఇందుకోసం వారంతా క్యాట్, మ్యాట్ వంటి పలు మేనేజ్‌మెంట్ ఎంట్రన్స్ టెస్టులకు హాజరవుతుంటారు. అయితే వాటిలో కొద్దిపాటి పొరపాట్లతో ర్యాంకు, సీటు రాకుంటే నిరాశకు గురవుతున్నారు. ఇలాంటి వారికోసం చక్కటి ప్రత్యామ్నాయంగా నిలుస్తోంది.. కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్ట్ (సీమ్యాట్)! ప్రతి ఏటా ఈ పరీక్షను నిర్వహిస్తున్న ఎన్‌టీఏ..తాజాగా సీమ్యాట్-2026 దరఖాస్తు ప్రక్రియను ప్రారంభించింది. ఈ నేపథ్యంలో.. సీమ్యాట్‌తో ప్రయోజనాలు, పరీక్ష విధానం, ప్రిపరేషన్ తదితర వివరాలు..

దేశ వ్యాప్తంగా ఉన్న ఏఐసీటీఈ అనుబంధ కళాశాలలు, ఇతర ప్రముఖ మేనేజ్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్స్‌లో.. ఎంబీఏ, పీజీడీఎం సహా.. పీజీ స్థాయిలో పలు మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి నిర్వహించే పరీక్షే.. సీమ్యాట్.

అర్హత

ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతఉండాలి. చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తుకు అర్హులే.

400 మార్కులకు పరీక్ష

జాతీయ స్థాయిలో ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే సీమ్యాట్ పరీక్ష మొత్తం అయిదు విభాగాల్లో 400 మార్కులకు ఉంటుంది. క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ (20 ప్రశ్నలు–80 మార్కులు), లాజికల్ రీజనింగ్ (20 ప్రశ్నలు –80 మార్కులు), లాంగ్వేజ్ కాంప్రహెన్షన్ (20 ప్రశ్నలు–80 మార్కులు), జనరల్ అవేర్‌నెస్(20 ప్రశ్నలు – 80 మార్కులు), ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (20 ప్రశ్నలు–80 మార్కులు) విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.

మలి దశలో జీడీ, పీఐ

సీమ్యాట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు కల్పించే ఇన్‌స్టిట్యూట్‌లు.. మలి దశలో ప్రత్యేక విధానాన్ని అనుసరిస్తున్నాయి. కొన్ని ఇన్‌స్టిట్యూట్‌లు గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నాయి. వీటికి ఎంపిక కావాలంటే సీమ్యాట్‌లో కనీస స్కోర్‌ను నిర్దేశిస్తున్నాయి.

వేయికి పైగా ఇన్‌స్టిట్యూట్‌లు

సీమ్యాట్ స్కోర్‌తో.. ప్రస్తుతం దేశంలో వేయికి పైగా ఇన్‌స్టిట్యూట్స్‌లో ఎంబీఏ తదితర పీజీ మేనేజ్‌మెంట్ కోర్సుల్లో అడుగు పెట్టే అవకాశం ఉంది. ఏఐసీటీఈ అనుబంధ కళాశాలలన్నింటిలోనూ సీమ్యాట్ స్కోర్‌తో ఎంబీఏలో చేరొచ్చు.

అదే విధంగా డి.వై పాటిల్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మేనేజ్‌మెంట్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపీఈ), ఐఐఆర్ఎం, కె.జె. సోమయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, గ్జేవియర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సోషల్ సర్వీస్–రాంచీ తదితర ప్రముఖ ప్రైవేట్ యూనివర్సిటీలు కూడా సీమ్యాట్ స్కోర్ ఆధారంగా పీజీ మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం కల్పిస్తున్నాయి. సీమ్యాట్ స్కోరును ఏఐసీటీఈ గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్‌లు, డిపార్ట్‌మెంట్లు, స్వయం ప్రతిపత్తి కలిగిన కాలేజీలు, యూనివర్సిటీల అనుబంధ కాలేజీలు పరిగణలోకి తీసుకుంటున్నాయి.

మెరుగైన స్కోర్‌కు మార్గాలివే

సీమ్యాట్‌లో మెరుగైన స్కోర్ సాధించి.. ఆయా ఇన్‌స్టిట్యూట్‌లు నిర్వహించే తదుపరి ప్రక్రియలకు అర్హత పొందేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు..

క్వాంటిటేటివ్ టెక్నిక్స్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్

గణిత, డేటా విశ్లేషణ నైపుణ్యాలను పరీక్షించే విభాగం ఇది. ఇందులో మంచి స్కోర్ సాధించాలంటే..అర్థమెటిక్–రేషియో,మిక్చర్స్,వర్క్,యావరేజ్, పర్సంటేజ్, టైమ్ అండ్ స్పీడ్, ప్రాఫిట్ అండ్ లాస్, ఇంటరెస్ట్,బేసిక్ స్టాటిస్టిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలి.

అదే విధంగా నెంబర్ ప్రాపర్టీస్, ప్రాబబిలిటీ, కౌంటింగ్ ప్రిన్సిపల్స్, జామెట్రీ, డెరివేటివ్స్(మ్యాగ్జిమా–మినిమా) వంటి ప్యూర్ మ్యాథ్స్ అంశాలను ప్రాక్టీస్ చేయాలి.

డేటా ఇంటర్‌ప్రెటేషన్‌కు సంబంధించి టేబుల్ అండ్ పై ఛార్ట్స్, బార్ డయాగ్రామ్స్ అండ్ గ్రాఫ్స్, ఛార్ట్‌లను పరిశీలించడం.. వాటిలోని గణాంకాలను విశ్లేషించడం వంటి నైపుణ్యాలు సొంతం చేసుకోవాలి.

లాజికల్ రీజనింగ్

అభ్యర్థుల్లోని తార్కిక విశ్లేషణను గుర్తించే విభాగం..లాజికల్ రీజనింగ్. ఇందులో రాణించేందుకు లీనియర్, సీటింగ్, సీక్వెన్సింగ్ అండ్ అరేంజింగ్ విత్ కండిషన్స్ టు కోడింగ్ తదితర అంశాలపై దృష్టి పెట్టాలి. స్టేట్‌మెంట్–కంక్లూజన్, లాజికల్ పజిల్, న్యూమరికల్ పజిల్, వెన్ డయాగ్రామ్, ట్రూ–ఫాల్స్ స్టేట్‌మెంట్స్, విజువల్ రీజనింగ్ టాపిక్స్‌పై ప్రత్యేక దృష్టితో ప్రాక్టీస్ చేయాలి. ఇందుకోసం క్యాట్, ఎక్స్‌ఏటీ తదితర పరీక్షల పూర్వ ప్రశ్నపత్రాలను సాధన చేయడం ఉపయుక్తంగా ఉంటుంది.

లాంగ్వేజ్ కాంప్రహెన్షన్

ఇంగ్లిష్ నైపుణ్యాలను పరీక్షించే విభాగం ఇది. ఇందులో యూసేజ్ ఆఫ్ ఆర్టికల్,నాన్ ఫెనైట్స్,డాంగ్లింగ్ మాడిఫైర్, యూసేజ్ ఆఫ్ నౌన్స్ అండ్ ప్రొనౌన్స్,ఆడ్జెక్టివ్స్, యాడ్ వెర్బ్స్,ప్రిపోజిషన్స్–రెగ్యులర్, ఫాలోవుడ్, సింటాక్స్, సబ్జెక్ట్–వర్బ్ అరేంజ్‌మెంట్, సింపుల్, కంటిన్యూయస్, పర్ఫెక్ట్ టెన్సెస్ అండ్ కండిషనల్ అన్ రియల్ పాస్ట్, జంబల్డ్ పారాగ్రాఫ్స్ వంటి అంశాలపై పట్టు సాధించడం ద్వారా మంచి మార్కులు సొంతం చేసుకునే అవకాశం ఉంది.

అదే విధంగా రీడింగ్ కాంప్రహెన్షన్ పాసేజెస్ కూడా ఈ విభాగంలో ఉంటాయి.

500 నుంచి 600 పదాలతో పాసేజ్‌లు ఇస్తారు. తర్వాత పాసేజ్‌కు సంబంధించిన ఇంటర్‌ఫియరెన్స్ డ్రాన్, సెంట్రల్ ఐడియా, ఫ్రేజెస్, ఇడియమ్స్, తదితరాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. ప్రామాణిక ఇంగ్లిష్ దినపత్రికలను రోజూ చదువుతూ... వొకాబ్యులరీ పెంచుకోవాలి. సెంటెన్స్ ఫార్మేషన్‌పై పట్టుసాధించాలి.

జనరల్ అవేర్‌నెస్

జనరల్ నాలెడ్జ్, సమకాలీన అంశాలపై అవగాహనను పరీక్షించే విభాగం ఇది. స్టాండర్డ్ జీకే బుక్స్, న్యూస్ పేపర్లు, వీక్లీలు, వెబ్‌సైట్స్, పీరియాడికల్స్‌ను ఫాలో అవ్వాలి. వీటితోపాటు బిజినెస్, జాతీయ, అంతర్జాతీయ అంశాలు, వార్తల్లో వ్యక్తులు, భారత రాజ్యాంగం, వివిధ దేశాలు–కరెన్సీలు, భారతదేశం–రాష్ట్రాలు, అంతర్జాతీయ సంస్థలు, ద్రవ్య, కోశ గణాంకాలు, ఇటీవల చోటు చేసుకుంటున్న సమకాలీన పరిణామాలపై అవగాహన ఏర్పరచుకోవాలి.

ఇన్నోవేషన్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్

ఆవిష్కరణలు, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అంశాలు మేనేజ్‌మెంట్ విద్యార్థులకు కీలకమని భావించి గత ఏడాది ఈ విభాగాన్ని ప్రవేశపెట్టారు. ఇందులో రాణించడానికి అభ్యర్థులు.. ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలపై అవగాహన ఏర్పరచుకోవాలి. అదే విధంగా ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌నకు సంబంధించిన టెక్నికల్ టెర్మినాలజీ (సీడ్ ఫండింగ్, క్రౌడ్ ఫండింగ్, ఏంజెల్ ఇన్వెస్టర్స్ తదితర)పై అవగాహన పొందాలి. స్టార్టప్ ఇండియా, మేకిన్ ఇండియా వంటి పథకాల లక్ష్యాలు, వాటి ప్రస్తుత పరిస్థితులపైనా అవగాహన ఏర్పరచుకోవాలి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరితేదీ:** 2025,నవంబర్ 17
- **ఆన్‌లైన్ దరఖాస్తు సవరణ అవకాశం:** నవంబర్ 20 నుంచి 22 వరకు
- **సీమ్యాట్ పరీక్ష తేదీ:** 2026 జనవరిలో నిర్వహించే అవకాశం.
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** గుంటూరు, కర్నూలు, నెల్లూరు, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్, వరంగల్
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** cmat.nta.nic.in

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం – ఇండియన్ హిస్టరీ » టెట్/డీఎస్సీ ప్రత్యేకం– ఫిజిక్స్
» గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం – బయాలజీ » బ్యాంక్ ఎగ్జామ్స్ ప్రత్యేకం – కంప్యూటర్ అవేర్‌నెస్

క్లుప్తంగా...

ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

- సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం
- 16 మందికి గాయాలు

లింగపాలెం శివారు జూబ్లీ నగర్ వద్ద బోల్తా పడిన బస్సు

లింగపాలెం: ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఓ ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడి సాఫ్ట్‌వేర్ ఉద్యోగి దుర్మరణం పాలయ్యారు. 16 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన లింగపాలెం శివారు జూబ్లీనగర్ టర్నింగ్ వద్ద సోమవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ధర్మాజీగూడెం నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు జూబ్లీనగర్ టర్నింగ్‌లో డ్రైవర్ సడెన్ బ్రేక్ వేయడంతో అదుపు తప్పి.. రోడ్డు పక్కనే ఉన్న పంట పొలంలో బోల్తాపడింది. బస్సు బోల్తా పడటంతో ప్రయాణిస్తున్నవారు భయభ్రాంతులకు గురై, ప్రాణభయంతో కేకలు వేశారు. ప్రమాదం జరిగిన వెంటనే బస్సు డ్రైవర్ పరారయ్యాడు. స్థానికులు వెంటనే స్పందించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ధర్మాజీగూడెం ఎస్సై వెంకన్నబాబు, సిబ్బంది, చింతలపూడి పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని బోల్తా పడిన బస్సును క్రేన్ సహాయంతో బయటకు తీశారు. ప్రమాదంలో గాయపడిన 16 మందిని స్థానికుల సహాయంతో పోలీసులు స్థానిక పీహెచ్‌సీకి తరలించారు. క్షతగాత్రుల్లో మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు సమాచారం. ఇదిలా ఉంటే మృతిచెందిన వ్యక్తి లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెంకి చెందిన వీరంకి ప్రవీణ్‌బాబు (30)గా పోలీసులు గుర్తించారు. ప్రవీణ్‌బాబు హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి. సెలవులు కోసం ఇంటికి వచ్చి తిరిగి హైదరాబాద్ వెళ్తుండగా ప్రమాదం జరిగింది. క్షతగాత్రులు 16 మందీ లింగపాలెం పరిసర గ్రామాలవాసులే. ధర్మాజీగూడెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఎమ్మెల్యే రోషన్‌కుమార్ ఘటనాస్థలికి చేరుకుని క్షతగాత్రులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని ఏలూరుజిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వైద్యాధికారులను ఆదేశించారు.

టీవీకే కార్యాలయంలో సీబీఐ విచారణ

సాక్షి, చెన్నై: చెన్నై పనయూరులోని టీవీకే కార్యాలయంలో సోమవారం సీబీఐ అధికారులు విచారణ చేపట్టారు. తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు విజయ్ సెప్టెంబర్ 27న కరూర్‌లో నిర్వహించిన ప్రచారంలో చోటు చేసుకున్న విషాద ఘటనపై సీబీఐ విచారణ చేస్తోంది. ఈ ఘటనలో 41 మంది మరణించగా 160 మంది గాయపడ్డారు. 2 వారాలుగా కరూర్‌లో విచారిస్తున్న సీబీఐ అధికారుల బృందం సోమవారం చెన్నైకు చేరుకుంది. పనయూరులోని టీవీకే కార్యాలయంలో పార్టీ నేతలతో సీబీఐ అధికారులు మాట్లాడారు. ఘటనకు సంబంధించిన వివరాలను రాబట్టే ప్రయత్నం చేసినట్లు సమాచారం. విజయ్ ఉపయోగించిన ప్రచార రథాన్ని పరిశీలించారు. ఇందులోని సీసీ కెమెరాలు, ఘటన జరిగిన రోజున దృశ్యాల వివరాలను రాబట్టే ప్రయత్నంలో నిమగ్నమయ్యారు. సీసీటీవీ ఫుటేజీ తమకు అప్పగించాలని ఆదేశిస్తూ సమన్లు అందజేశారు. టీవీకే ముఖ్యనేతలైన భుస్సీ ఆనంద్, నిర్మల్‌కుమార్ తదితరులను విచారించేందుకు సీబీఐ నిర్ణయించినట్లు తెలిసింది.

వైఎస్ జగన్ హయాంలో ఉపాధి కల్పన జోరు

వ్యవసాయ రంగం తరువాత సేవా రంగంలోనే అత్యధిక ఉపాధి

2023-24లో జాతీయ సగటు 29.7 శాతమైతే.. ఏపీలో 31.8 శాతం మందికి సేవా రంగంలో ఉపాధి

- 78 లక్షల మంది సేవా రంగంలో ఉపాధి పొందారు
- హోల్‌సేల్, రిటైల్ వ్యాపారంలోనే 31.4 శాతం ఉపాధి
- ఆ తరువాత రవాణా, నిల్వ రంగంలో 15.7 శాతం ఉపాధి
- నీతి ఆయోగ్ నివేదిక వెల్లడి

సాక్షి అమరావతి: ప్రజలకు ఉపాధి కల్పించడంలో ఆంధ్రప్రదేశ్ 2023–24 ఆర్థిక సంవత్సరంలో గణనీయమైన మెరుగుదల నమోదు చేసిందని నీతి ఆయోగ్ స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాల్లో సేవల రంగంలో ఉపాధి ధోరణులను విశ్లేషిస్తూ నీతి ఆయోగ్ నివేదిక విడుదల చేసింది. ఏపీలో వ్యవసాయ రంగం తరువాత 2023–24లో సేవల రంగంలో అత్యధిక మందికి ఉపాధి కల్పించినట్లు నివేదిక పేర్కొంది. ఆ ఏడాది సేవల రంగంలో జాతీయ సగటును మించి ఏపీలో ఉపాధి కల్పన ఉందని నివేదిక తెలిపింది. 2023–24లో సేవల రంగంలో జాతీయ సగటు ఉపాధి కల్పన 29.7 శాతం ఉండగా.. ఏపీలో 31.8 శాతం మంది ఆ రంగంలో ఉపాధి పొందినట్టు నివేదిక పేర్కొంది. 2011–12లో సేవల రంగంలో 27.7 శాతం ఉపాధి కల్పిస్తే.. 2023–24లో ఏపీలోని సేవల రంగంలో 78 లక్షల మంది ఉపాధి పొందడంతో ఆ వాటా 31.8 శాతానికి పెరిగినట్టు నివేదిక స్పష్టం చేసింది. 2011–12లో మహారాష్ట్ర సేవల రంగంలో ఉపాధి కల్పనలో టాప్‌లో ఉండగా 2023–24లో మూడో స్థానానికి పడిపోయిందని, కర్ణాటక రెండో స్థానం నుంచి నాల్గో స్థానానికి దిగజారగా.. ఆంధ్రప్రదేశ్ 9వ స్థానం నుంచి 5వ స్థానానికి ఎగబాకి గణనీయమైన మెరుగుదల నమోదు చేసినట్టు నివేదిక తెలిపింది.

ఏపీలో 2023-24లో రంగాల వారీగా ఉపాధి కల్పన ఇలా

రంగం	ఉపాధి కల్పన వాటా శాతం
వ్యవసాయం	46.3%
సేవలు	31.8%
నిర్మాణం	11.4%
మాన్యుఫ్యాక్చరింగ్	9.8%
యుటిలిటీస్	0.4%
మైనింగ్, క్వారీయింగ్	0.5%

ఏపీలో 2023-24లో సేవల రంగంలో ఉపరంగాల వారీగా ఉపాధి కల్పన వాటా

ఉప రంగం	ఉపాధి శాతం వాటా
హోల్‌సేల్, రిటైల్ ట్రేడ్	31.4%
రవాణా, నిల్వ	15.7%
విద్య	8.6%
వసతి, ఆహారం	8.4%
ప్రజానిర్వహణ, రక్షణ	7.2%
ఇతర సేవలు	6.9%
మానవ ఆరోగ్యం, సామాజిక సేవ	5.8%
సమాచారం, కమ్యూనికేషన్	5.0%
గృహ కార్యకలాపాలు	3.6%
ఆర్థిక, బీమా	3.1%
పరిపాలన	1.5%
వృత్తి - శాస్త్రీయ	1.3%
కళలు - వినోదం	0.8%
రియల్ ఎస్టేట్	0.7%

నేర స్వభావమే నారా వారి రూల్ ఆఫ్ లా

జోగి రమేశ్ అక్రమ అరెస్టుతో చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృతరూపం బట్టబయలు

- ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షం గొంతునొక్కడం దారుణం
- ఉద్దేశపూర్వకంగా క్రూర, అణచివేత ధోరణి అవలంబిస్తున్న కూటమి ప్రభుత్వం
- ఈ దుర్మార్గాలన్నింటికీ కారకుడు బాబు పుత్రరత్నం నారా లోకేశ్
- కాశీబుగ్గ ఘటనపై ఇంత బాధ్యత రాహిత్యమా?
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజం

సాక్షి,అమరావతి: రాష్ట్రంలో నేరస్వభావాన్నే రూల్ ఆఫ్‌లాగా కూటమి సర్కారు నడుపుతోందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తన స్వప్రయోజనాలే లక్ష్యంగా ప్రజా సమస్యలను గాలికొదిలి లోపాలపై గళమెత్తుతున్న ప్రతిపక్షాన్ని ఉద్దేశపూర్వకంగా క్రూరంగా, అణిచివేసేందుకు యత్నిస్తున్నారని మండిపడ్డారు. ఈ దుర్మార్గాలన్నిటికీ బాబు పుత్రరత్నం నారా లోకేశ్ కారకుడని, నారా వారి రూల్ ఆఫ్ లాను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మాజీ మంత్రి జోగి రమేశ్ అరెస్టు ద్వారా చంద్రబాబు పొలిటికల్ గవర్నెన్స్ వికృతరూపం బట్టబయలైందన్నారు. రెండేళ్లలోనే ఇంతటి దారుణమైన పాలన ఉంటే.. రానున్న మూడేళ్లలో కూటమి సర్కారు మరింత వికృతంగా, విచ్చలవిడిగా తయారయ్యే ప్రమాదముందని, సమాజాన్ని ప్రభావితం చేసే వ్యక్తులు, మీడియా ఈ దారుణాలను ప్రజలందరికీ చెప్పి వారిని చైతన్యం చేయాల్సిన అవసరం ఉందన్నారు. సజ్జల ఇంకా ఏమన్నారంటే..

- మాజీ మంత్రి, బీసీవర్గాల్లో బలమైన నాయకుడిగా ఎదిగిన జోగి రమేశ్‌ను అక్రమంగా అరెస్టు చేయడం దారుణం. నకిలీ మద్యం వ్యవహారంలో టీడీపీ తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి పాత్ర బహిర్గతమైనా ఈ నేరాన్ని ప్రతిపక్షంపై నెట్టే యత్నం అధికార కూటమి సర్కారు చేస్తోంది. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైఎస్సార్‌సీపీ నేతలపై కక్షసాధింపులకే ప్రాధాన్యం ఇస్తోంది. ఏ తప్పూ చేయని నాయకులను అక్రమ కేసుల్లో ఇరికిస్తోంది. వారిని అక్రమంగా నిర్బంధిస్తోంది. తప్పుడు అరెస్టులకు పూనుకుంటోంది. ప్రశ్నించే సోషల్ మీడియా కార్యకర్తలపైనా వేధింపులకు పాల్పడుతోంది. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు, టీడీపీ నేత జయచంద్రారెడ్డిని మాత్రం ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయలేదు? కేసులో మరో నిందితుడు జనార్దనరావు టీడీపీ నేత జయచంద్రారెడ్డికి ఆఫ్రికాలో వ్యాపార భాగస్వామి. జనార్దనరావుకు జోగి రమేష్‌కు ఏం సంబంధం లేకపోయినా జోగిని ఇరికించే యత్నం చేస్తున్నారు.
- టీడీపీలో అంతర్గత విభేదాలతో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో జంట హత్యలు జరిగితే ఆ నెపాన్ని వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిపైకి నెట్టి కూటమి సర్కారు తప్పుడు కేసులు నమోదు చేసింది. పిన్నెల్లి సోదరులను జైలులో పెట్టారు.
- ఇటీవల సోషల్ మీడియా యాక్టివిస్టు నవీంద్ర రెడ్డి ప్రభుత్వంపై పోస్టు పెట్టారని పోలీసులు గంజాయి కేసు నమోదు చేశారు. దీనిపై హైకోర్టు పోలీసులకు అక్షింతలు వేసింది.
- తునిలో బాలికపై అఘాయిత్యానికి పాల్పడేందుకు యత్నించిన టీడీపీ నేత వీడియోకు దొరికిపోవడంతో ప్రభుత్వం ఉలిక్కిపడింది. పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తి చెరువులో దూకి చనిపోయాడని పోలీసులు చెబుతున్నా.. దీనిపై అనుమానం ఉందని మృతుడి కుమారుడు కేసు పెట్టాడు. బాలికపై అఘాయిత్యానికి పాల్పడేందుకు యత్నిస్తుండగా వీడియో తీసి బాలికను రక్షించిన వ్యక్తిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు.
- నకిలీ మద్యం అక్రమ కేసులో సిట్ దర్యాప్తు పారదర్శకంగా జరగడం లేదు. సర్కారుకు తొత్తుగా వ్యవహరిస్తోంది.
- కాశీబుగ్గలో తొక్కిసలాట జరిగి 9 మంది ప్రాణాలు కోల్పోతే టీడీపీ మంత్రులు తమకు సంబంధం లేదు.. అది ప్రైవేటు దేవాలయం అని ప్రకటించారు. ఇంత బాధ్యతారాహిత్యం ఎక్కడైనా ఉంటుందా? ఆలయ ధర్మకర్త తాను ముందురోజే కార్తీక ఏకాదశికి భక్తుల రద్దీ ఉంటుందని పోలీసులకు సమాచారం ఇచ్చానని చెప్పారు. అయినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణం.'' అని సజ్జల రామకృష్ణారెడ్డి ధ్వజమెత్తారు.

కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం

తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన ట్రైనింగ్ వర్క్‌షాప్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లు

సాక్షి, అమరావతి: కూటమి ప్రభుత్వ వైఫల్యాలను సోషల్ మీడియా వేదికగా ఎండగడదామని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. ఇందుకోసం వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లు నిబద్ధతత, మరింత ఉత్సాహంతో పని చేయాలని కోరారు. వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ నియోజకవర్గ డిజిటల్ మేనేజర్లకు సోమవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడారు. 'డేటా బిల్డింగ్, డేటా స్టోరేజ్‌తోపాటు సోషల్ మీడియాలో పార్టీ గొంతుకను బలంగా తీసుకెళ్లడం మీ ప్రధాన కర్తవ్యం. కోట్లాదిమంది అభిమానులు మన వెంట ఉన్నారు. మన పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో పేదలు, మధ్య తరగతి వారికి అందిన భరోసా మనకంతా తెలుసు. ఒకవైపు కూటమి నేతల అబద్ధాలు, మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. మరోవైపు వైఎస్ జగన్ హయాంలో చేసిన మంచి పనులను వివరించాలి. తప్పుడు ప్రచారాన్ని దీటుగా తిప్పికొట్టాలి. మన వాణిని బలంగా ప్రజలకు వినిపించాలి. పార్టీ, అనుబంధ విభాగాలకు సంబంధించి ప్రతి నియోజకవర్గంలో జరిగే కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సోషల్ మీడియా వేదికలపైకి విస్తృతంగా తీసుకురావాలి. నియోజకవర్గ ఇన్‌చార్జిల కార్యక్రమాలు ప్రజలకు మరింత చేరువయ్యేలా చూడాలి.' అని చెప్పారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ అందరం చేయి చేయి కలిపి ముందుకు సాగుతూ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు చల్లా మధుసూదన్ రెడ్డి, పుత్తా శివశంకర్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సంస్థల ఆస్తులపై కూటమి కన్ను

ఈ ఆస్తులు తాకట్టు పెట్టి రుణాలు తీసుకోవాలని యోచన

ట్రాన్స్‌కో, నెడ్‌క్యాప్ అధికారులతో పీయూసీ చైర్మన్ కూన సమీక్ష

సాక్షి, అమరావతి: అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి విద్యుత్ సంస్థలను అడ్డం పెట్టుకుని ఏదోరకంగా రూ.కోట్లు సొమ్ముచేసుకుంటున్న కూటమి పాలకుల దృష్టి ఇప్పుడు ఆ సంస్థల ఆస్తులపై పడింది. పలు ప్రభుత్వరంగ సంస్థల ఆస్తుల్ని తాకట్టుపెట్టి అప్పులు తీసుకుంటున్న కూటమి సర్కారు ఇప్పుడు విద్యుత్ సంస్థల ఆస్తుల్ని తాకట్టుపెట్టి రుణాలు తీసుకోవాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. మార్కెట్ ధర ప్రకారం విద్యుత్ సంస్థల ఆస్తుల విలువ లెక్కించాలన్న ఆదేశాలు అందుకోసమేనని భావిస్తున్నారు. ఏపీ ట్రాన్స్‌కో, నెడ్‌క్యాప్ సంస్థల అధికారులతో రాష్ట్ర శాసనసభలో ప్రభుత్వరంగ సంస్థల కమిటీ (పీయూసీ) విజయవాడలోని విద్యుత్ సౌధలో సోమవారం సమావేశమైంది. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్ కూన రవికుమార్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు మార్కెట్ ధర ప్రకారం విద్యుత్ సంస్థల ఆస్తుల విలువను లెక్కించాలని సూచించారు. తద్వారా ఆస్తులు విలువ ప్రకారం రుణం ఎక్కువగా రావటంతో పాటు వడ్డీ తగ్గుతుందని చెప్పారు. విద్యుత్‌శాఖలో సిబ్బంది నియామకాలు, ఖాళీలు, ఐటీ వ్యవస్థ తదితర అంశాల గురించి కమిటీ సభ్యులు అడిగి తెలుసుకున్నారు.

ఉద్యోగుల్లో ఆందోళన

పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఏకంగా విద్యుత్ సంస్థల వద్దకే వెళ్లి మీ ఆస్తుల విలువ లెక్కగట్టి చెప్పమనడం విద్యుత్ ఉద్యోగులను ఆందోళనకు గురి చేస్తోంది. గతంలో చంద్రబాబు అధిక ధరలకు విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు కుదుర్చుకుని, డిస్కంలకు సకాలంలో రాయితీ సొమ్ము ఇవ్వకుండా వాటిని అప్పుల పాలు చేశారు. ఇప్పుడు మళ్లీ అప్పులు ఇచ్చి, ఆస్తులు లాక్కునేందుకు ఎత్తులు వేస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

న్యాయవ్యవస్థలో జోక్యం చేసుకోవడమే

జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య



సాక్షి, హైదరాబాద్: ఏపీ హైకోర్టు కార్యాలయంలో సబార్డినేట్/డ్రైవర్‌గా పనిచేస్తున్న, షెడ్యూల్ కులానికి చెందిన లక్ష్మీనారాయణపై పోలీసులు దౌర్జన్యానికి పాల్పడటం న్యాయవ్యవస్థలో జోక్యం చేసుకున్నట్టు భావించాలని జాతీయ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వి.ఈశ్వరయ్య అభిప్రాయపడ్డారు. లక్ష్మీనారాయణ ఇటీవల న్యాయమూర్తులకు అత్యవసర ఫైళ్లు అందించేందుకు వెళ్తున్నప్పుడు ట్రాఫిక్ పోలీసులు అతని వాహనాన్ని ఆపి చెంపదెబ్బలు కొట్టి, దుర్భాషలాడటం ఆమోదయోగ్యం కాదన్నారు. ఇది కోర్టు ధిక్కరణ కిందకు వస్తుందని, సీఐపై సుమోటోగా కోర్టు ధిక్కరణ కేసు నమోదు చేయాలన్నారు.

రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టండి

యూకే పారిశ్రామికవేత్తలకు సీఎం చంద్రబాబు ఆహ్వానం



సాక్షి, అమరావతి : రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఉన్న పారిశ్రామికవేత్తలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కోరారు. నవంబరు 14, 15 తేదీల్లో విశాఖలో జరిగే సీఐఐ పెట్టుబడుల సమావేశానికి హాజరై ఒప్పందాలు చేసుకోవాల్సిందిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హిందుజా గ్రూప్ భారత చైర్మన్ అశోక్ హిందుజా, యూరప్‌లోని హిందుజా గ్రూప్ చైర్మన్ ప్రకాశ్ హిందుజా, హిందుజా రెన్యూవబుల్స్ ఫౌండర్ శోమ్ హిందుజాలతో ముఖ్యమంత్రి సమావేశమై రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలపై చర్చించారు. ఈ భేటీలో దశల వారీగా ఏపీలో రూ.20 వేల కోట్ల మేర పెట్టుబడులు పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహనా ఒప్పందంపై సంతకాలు చేశారు. ఇక రాష్ట్రంలో 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నామని, ఈ రంగంలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆక్టోపస్ ఎనర్జీ ఇంటర్నేషనల్ డైరెక్టర్ క్రిస్ ఫిట్జ్‌గెరాల్డ్‌ని చంద్రబాబు కోరారు. ఏపీలో ఏరో స్పేస్ కాంపోనెంట్స్ ఉత్పత్తికి మెరుగైన అవకాశాలున్నాయని రోల్స్ రాయిస్ సీటీఓ గ్రేడీ స్మిత్‌కు ఆయన తెలిపారు. అలాగే, ఓర్వకల్లులో మిలటరీ ఎయిర్ స్ట్రిప్, విమానాల మెయింటెనెన్స్ రిపెయిర్స్ ఓవర్ హాలింగ్ (ఎంఆర్‌ఓ) యూనిట్ ఏర్పాటుకు అవకాశాలను పరిశీలించాల్సిందిగా కూడా ముఖ్యమంత్రి కోరారు. వీరితో పాటు ఎస్రామ్, ఎమ్రామ్ గ్రూప్, శామ్కో హోల్డింగ్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులతోనూ చంద్రబాబు సమావేశమయ్యారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP).,
EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

కొబ్బరి కాయకు రికార్డు స్థాయిలో ధర పెరిగింది. కొంత కాలంగా పతనమైన ధరలో దీపావళి, దసరా పండగలు, కార్తీకమాసం కారణంగా మార్పువచ్చింది.

ఎస్.రాయవరం మండలంలో కొబ్బరి తోటలు

కొబ్బరి అధరహో..

లాభాలు ఆర్జిస్తున్న రైతులు

వెయ్యి కాయలు హోల్‌సేల్‌లో రూ.25 వేలు

కాయ ధర రూ.40 బొండాం రూ.50

తెల్లదోమ వల్ల తగ్గుతున్న దిగుబడి

నక్కపల్లి: కొబ్బరి ధర అదర గొడుతోంది. దీంతో రైతులు లాభాల బాట పట్టారు. గతంలో నష్టాలను చవిచూసిన రైతులు ధరపెరగడంతో మూడు నెలల నుంచి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కొబ్బరి బొండాలు, కాయల ధర ఆశాజనకంగా ఉంది. ఆరుగాలం శ్రమించి కొబ్బరి సాగు చేసిన రైతులు గతంలో నష్టాల్లో కొట్టుమిట్టాడారు. అయితే ఇటీవల కొబ్బరి ధర అమాంతం పెరిగింది. ధరపెరిగినప్పటికీ తెల్లదోమ కారణంగా దిగుబడి తగ్గిపోతోందని, ధరపెరిగిందని ఆనందించాలో, తెగుళ్ల వల్ల దిగుబడి తగ్గుతోందని బాధపడాలో తెలియని పరిస్థితుల్లో కొబ్బరి రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. ఏది ఏమైనా గడచిన మూడు నెలల నుంచి పెరిగిన ధరమాత్రం రైతులకు ఊరటనిస్తోంది,

ప్రస్తుతం ధర భారీగా పెరిగి, కొబ్బరి రైతులు సంతోషంగా ఉన్నప్పటి ఇటీవల వరకు తెల్లదోమ వల్ల దిగుబడులు తగ్గడంతో పాటు ధరల పతనంకావడం రైతుల్ని కుంగదీసింది. ప్రస్తుతం తెల్లదోమ సోకినా భారీగా ధర పెరిగింది. దీంతో తమకు మళ్లీ మంచి రోజులు వచ్చాయని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొబ్బరి దీర్ఘకాలికపంట. ఏడాది పొడవునా ఫలసాయం చేతికి వస్తుంది. అనకాపల్లి గ్రామీణ జిల్లాలో దాదపు 18 వేల ఎకరాల్లో కొబ్బరి సాగవుతోంది. యలమంచిలి, పాయకరావుపేట నియోజకవర్గాలు మరో కోనసీమగా ప్రసిద్ధిగాంచాయి. ఈ రెండు నియోజకవర్గాల్లో దాదాపు 10 వేల ఎకరాల్లో కొబ్బరి తోటలున్నాయి. యలమంచిలి నియోజకవర్గంలో రాంబిల్లి, అచ్యుతాపురం, పాయకరావుపేట నియోజకవర్గంలో నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట మండలాల్లో కొబ్బరి తోటలు ఎక్కువగా ఉన్నాయి. తీరప్రాంతం వెంబడి ఉన్న ప్రాంతాల్లో రైతులు కొబ్బరి అధికంగా పండిస్తున్నారు. లక్షలాదిటన్నుల కొబ్బరి కాయలు ఇతర రాష్ట్రాలకు, జిల్లాలకు ఎగుమతి అవుతుంటాయి.

తెగుళ్లు లేకపోతే ఎకరాకి 7,000 నుంచి 7,500 వరకూ కాయల దిగుబడి వస్తుంది. తెల్లదోమ కారణంగా ప్రస్తుతం 6,000 కాయల దిగుబడివస్తోందని ఉద్యానవన శాఖాధికారులు, కొబ్బరి రైతులు చెబుతున్నారు. దసరా సీజన్‌లో భవానీ దీక్షలు చేపట్టిన వారు, అయ్యప్ప, శివ మాలలు ధరించిన వారు ఎక్కువగా కొబ్బరి కాయలు వినియోగిస్తున్నారు. పండగల సీజన్, కార్తీక మాసం కావడంతో కొబ్బరి ధర పెరిగింది. గతంలో ఒక్కో కొబ్బరి బొండాంను రైతునుంచి వ్యాపారులు రూ.10 నుంచి రూ.15లకు కొనుగోలుచేసేవారు, అలాగే ఒక్కో కొబ్బరి కాయను కనిష్టంగా రూ.8 నుంచి రూ.15 వరకూ కొనుగోలు చేసే వారు. గడచిన మూడు నెలల నుంచి రైతు వద్ద నుంచి బొండాం సైజు బట్టి ఒక్కొక్క దానిని రూ. 25 నుంచి రూ.30 వరకూ కొనుగోలు చేస్తున్నారు. కొబ్బరికాయల సైజు బట్టి రూ.25 నుంచి రూ.30 వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఇదే బొండాలను బయట మార్కెట్లో రూ.40, కొబ్బరి కాయలు రూ.40 నుంచి రూ.50 వరకూ విక్రయిస్తున్నారు. ఏడాది కిందట కాయ రూ.9 నుంచి రూ.12 వరకూ కొనుగోలు చేసేవారు. ధరలు అమాంతం పెరగడం, కొబ్బరి కాయల వినియోగం కూడా ఎక్కువ కావడంతో ఇటు రైతులకు, అటు వ్యాపారులకు లాభాలు తెచ్చిపెడుతున్నాయి. గతంలో కొబ్బరికాయ ధర రూ.5 వరకూ పడిపోయిన సందర్భాలున్నాయని రైతులు తెలిపారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. ఈప్రాంతాల్లో పండించిన కొబ్బరి కాయలను బిహార్, పశ్చిమ బెంగాల్, విశాఖపట్నం, హైదరాబాద్, విజయవాడ, తిరుపతి తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. కొబ్బరి తీత, తొక్క వలవడం, ప్యాకింగ్ ఎగుమతులు ఖర్చులు పోను ఒక్కొక్క కాయకు రూ.10 వరకూ మిగులుతుందని వ్యాపారులు చెబుతున్నారు.

ఎగుమతికి సిద్ధంచేస్తున్న కొబ్బరి బొండాలు

ఈ ధర ఇంకా పెరగొచ్చు

మార్కెట్లో ఈ స్థాయి ధర రావడం అరుదైన విషయమని కొబ్బరి రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. ఏడాది వ్యవధిలోనే కొబ్బరి ధర రెట్టింపు అయింది. గత ఏడాది వెయ్యి కొబ్బరి కాయల ధర రూ.12వేల నుంచి రూ.15వేల వరకూ ఉండగా, ఈ ఏడాది రూ.25 వేలకు పెరిగింది. ఈ ధర ఇంకా పెరగవచ్చని రైతులు, వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

కొబ్బరి ధరలు

	వెయ్యి కాయలు	వెయ్యి బొండాలు
గత ఏడాది	రూ.12 వేలు	రూ.15 వేల నుంచి రూ.18 వేలు
ఈ ఏడాది జనవరిలో	రూ.18 వేలు	రూ.20 వేలు
ఈ ఏడాది దసరా తర్వాత	రూ.23 వేలు	రూ.25 వేల నుంచి రూ.30 వేలు

ధర ఆశాజనకం

ఇటీవల కొబ్బరి ధర బాగా పెరిగింది.అదే సమయంలో తెల్లదోమ వల్ల దిగుబడి కూడా తగ్గింది. అయితే ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులకు ఊరట లభిస్తోంది. ఆరు నెలల నుంచి కొబ్బరి ధర పెరుగుతోంది. ఏడాదిక్రితం కాయ సైజు బట్టి రూ.9 నుంచి రూ.12 వరకూ కొనుగోలు చేసేవారు. దసరా సీజన్‌లో రూ.20 వరకూ పలికింది. ఇప్పుడు రైతుల వద్దకొనుబడి రూ.25 వరకూ ఉంది. రెండు నెలల నుంచి కొబ్బరికి మంచి డిమాండ్ ఉంది.

– ఐనంపూడి సురేష్ రాజు, కొబ్బరి రైతు, వేంపాడు, నక్కపల్లి మండలం

తొక్కతీసి విక్రయానికి సిద్ధంచేస్తున్న కొబ్బరికాయలు

దళారుల కనుసన్నల్లో

కొబ్బరి ధరను రైతులు నిర్ణయించే పరిస్థితి లేదు. కొంతమంది కమీషన్ వ్యాపారులు నిర్ణయించిన ధరకే ఇవ్వాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. పండించిన కొబ్బరిని నేరుగా అమ్ముకునే అవకాశాలు లేకపోవడంతో కమీషన్ దుకాణాలకు విక్రయించాల్సి వస్తోంది.

మార్కెటింగ్ సదుపాయం లేదు

ఇంత భారీ స్థాయిలో కొబ్బరి సాగుచేస్తుంటే సరైన మార్కెటింగ్ సదుపాయంలేదు. ప్రభుత్వం తరపున ఈప్రాంతంలో కొబ్బరి కొనుగోలు కేంద్రాలు లేవు. దీంతో నిర్ణీత ధర అంటూ ఉండటం లేదని రైతులు చెబుతున్నారు.

ధర్మవరం, కొరుప్రోలు కేంద్రంగా ఎగుమతులు..

ఎస్.రాయవరం మండలం ధర్మవరం, కొరుప్రోలు, కేంద్రాలుగా కొబ్బరి ఎక్కువగా ఎగుమతి అవుతోంది. ఎస్.రాయవరం మండలంలో కొబ్బరి వ్యాపారులు చిన్నా చితకా కలిపి సుమారు 300 మంది వరకు ఉంటారు. వీరిలో కొంతమంది రైతులే. మరికొంతమంది రైతులనుంచి కాయలు కొనుగోలుచేసి ఇతరప్రాంతాలకు ఎగుమతులు చేస్తుంటారు. ఇక్కడనుంచి రోజూ లక్ష కొబ్బరికాయలు విశాఖ, ఇచ్ఛాపురం, శ్రీకాకుళం, మహారాష్ట్ర, బిహార్, మధ్యప్రదేశ్, కోల్‌కతా, హైదరాబాద్, తిరుపతి, కేరళ, కర్ణాటక తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. నక్కపల్లి మండలంలో పెదతీనార్ల, చినతీనార్ల, డీఎల్‌పురం, సీహెచ్ఎల్ పురం, జానకయ్యపేట, రాజయ్యపేట, బోయపాడు, గునిపూడి, వేంపాడు, ఎస్.రాయవరం మండలంలో కొరుప్రోలు, రేవుపోలవరం, లింగరాజుపాలెం, గుడివాడ, బంగారమ్మపాలెం, సర్వసిద్ధి, వాకపాడు, పెద ఉప్పలం, బీమవరం,పెనుగొల్లు,గెడ్డపాలెం, వమ్మవరం,సైతారుపేట రాంబిల్లి మండలంలో రాంబిల్లి, దిమిలి తదితర ప్రాంతాల్లో కొబ్బరి తోటలు ఎక్కువగా ఉన్నాయి. కొబ్బరి ఎక్కువగా పండించే ఎస్.రాయవరం మండలంలో కొబ్బరి అనుబంధపరిశ్రమలు సుమారు 30 వరకు ఉన్నాయి. పీచు తాళ్లు ఇక్కడ తయారు చేసి ఎగుమతి చేస్తుంటారు.

వామ్మో.. అద్దె ఇంటి అడ్వాన్స్ రూ.30 లక్షలు!

బెంగళూరులో ఇంటి యజమానుల దోపిడీ

బనశంకరి: ఇండియన్ సిలికాన్ వ్యాలీ బెంగళూరు నగరంలో అద్దె ఇంటి అడ్వాన్స్‌లు అదరగొడుతున్నాయి. దేశం నలుమూలల నుంచి ఉపాధి కోసం ఇక్కడకు పెద్దఎత్తున వలస వస్తూ ఉండడంతో ఈ నగరానికి ఎక్కడలేని డిమాండ్ ఏర్పడుతోంది. దీంతో కొందరు ఇళ్ల యజమానులు దోపిడీకి హద్దేలేకుండా పోతోంది. ఫలితంగా.. అద్దెలు ఇంటి అడ్వాన్స్‌లు చుక్కల్నంటుతేన్నాయి. ఈ నేపథ్యంలో.. ఓ డబుల్ బెడ్‌రూమ్ ఇంటికి ఇటీవల ఓ యజమాని పెట్టిన డిమాండ్ చూసి జనం షాక్ అయ్యారు. బెంగళూరులోని ఫ్రేజర్ టౌన్ ప్రాంతంలో డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్‌కు టులెట్ బోర్డు పెట్టారు. పనిలో పనిగా రూ.30 లక్షలు అడ్వాన్స్ ఇవ్వాలని షరతు విధించారు. ఇదే విషయాన్ని కొందరు 'రెడ్డిట్' వెబ్‌సైట్‌లో షేర్ చేయడంతో ఇళ్ల అద్దెలపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేశారు. రూ.30 లక్షల డిపాజిట్ చేయడానికి బదులు బిల్డర్ వద్ద ఫ్లాట్‌ను కొనుగోలు చెయ్యొచ్చని నెటిజన్లు కామెంట్లు చేశారు. అలాగే, ఇది ఏఐ ద్వారా క్రియేట్ చేసిన ప్రకటన అని మరికొందరు అభిప్రాయపడ్డారు. మరికొందరైతే.. బెంగళూరులో ఇంటి అడ్వాన్స్‌లు పెద్ద దందాగా మారిందని ఆరోపించారు.

ఎంఎస్ఎంఈ పార్కులపై ప్రత్యేక దృష్టి

మంత్రి కొండపల్లి శ్రీనివాస్

సాక్షి, అమరావతి : రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో అభివృద్ధి చేస్తున్న ఎంఎస్ఎంఈ పార్కులలో వీలైనంత త్వరగా నీరు, రోడ్లు, విద్యుత్ తదితర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించాలని రాష్ట్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. సచివాలయంలో సోమవారం ఆయన ఎంఎస్ఎంఈ, ఏపీఐఐసీ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలుచేస్తున్న నూతన పారిశ్రామిక విధానాల ద్వారా ఎంఎస్ఎంఈల అభివృద్ధిని వేగవంతం చేయాలని, ఇందుకు తగిన కార్యాచరణ, స్పష్టమైన భవిష్యత్తు ప్రణాళికలతో ముందుకెళ్లాలని సూచించారు. అధికారుల పనితీరు నూతన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేలా ఉండాలని.. అలాగే, నూతన పారిశ్రామికవేత్తలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సమర్ధవంతంగా వినియోగించుకునేలా పనిచేయాలని, వారికి అవసరమైన చట్టపరమైన అనుమతులను జారీచేసే విషయంలో జాప్యం చేయరాదని మంత్రి చెప్పారు.

7న భారత్‌లో వందేమాతరం గీతం ఆలాపన

150 ఏళ్ల వందేమాతరం జ్ఞాపకార్థం నిర్వహణ

సాక్షి, అమరావతి: ఈ నెల 7న ఉదయం 10 గంటలకు దేశం మొత్తం వందేమాతరం గీతాలాపన చేయనుంది. 150 ఏళ్ల వందేమాతరం జ్ఞాపకార్థం కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహించే ఈ కార్యక్రమంలో అన్ని రాష్ట్రాలు పాల్గొనాలని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమం నిర్వహణపై అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలతో మంగళవారం కేంద్ర కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. ఇందుకోసం రాష్ట్ర నోడల్ అధికారిగా సంస్కృతి శాఖ డైరెక్టర్ ఆర్. మల్లికార్జునరావును నియమిస్తూ సాధారణ పరిపాలన శాఖ (రాజకీయ) ముఖ్యకార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. వందే మాతరం సామూహిక గానం ప్రజా ప్రదేశాల్లో జరగాలని కేంద్రం పేర్కొంది. పౌరులందరితో పాటు పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, పోలీసులు, వైద్యులు, ఉపాధ్యాయులు, డ్రైవర్లు, దుకాణదారులతో పాటు సమాజంలోని అన్ని విభాగాల్లోని సంబంధిత వాటాదారులందరూ వందేమాతరం సామూహిక గానంలో పాల్గొనాలని సూచించింది. రాష్ట్ర స్థాయిలో ఈ కార్యక్రమంలో గవర్నర్లు, ముఖ్యమంత్రుల నేతృత్వంలో నిర్వహించాలని పేర్కొంది.

గ్రూప్–1 మెయిన్స్‌పై మరోసారి విచారణ

పలు సందేహాలను వ్యక్తం చేసిన హైకోర్టు ధర్మాసనం విచారణ 11కి వాయిదా

సాక్షి, అమరావతి: గ్రూప్–1 మెయిన్ పరీక్షల కేసు విషయంలో ఇప్పటికే తీర్పును రిజర్వ్ చేసిన హైకోర్టు... తాజాగా ఈ వ్యవహారంపై పలు సందేహాల నివృత్తి నిమిత్తం మరోసారి విచారణ చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) స్ట్రాంగ్ రూంలో ఉన్న గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాలను మూల్యాంకనం నిమిత్తం గుంటూరు జిల్లా చినకాకానిలోని హాయ్‌ల్యాండ్‌కు తరలించాలన్న నిర్ణయం ఎవరిదో స్పష్టతనివ్వాలని హైకోర్టు సోమవారం ఏపీపీఎస్సీని ఆదేశించింది. జవాబు పత్రాలను హాయ్‌ల్యాండ్‌కు తరలించాలని ఏపీపీఎస్సీ ఉమ్మడి నిర్ణయమా? లేక చైర్మన్ నిర్ణయమా? లేక సెక్రటరీ తీసుకున్న నిర్ణయమా? అన్న దానిని నిర్దిష్టంగా చెప్పాలని పేర్కొంది. హాయ్‌ల్యాండ్‌కు తీసుకెళ్లిన జవాబు పత్రాలను తిరిగి ఎప్పుడు ఏపీపీఎస్సీకి తీసుకొచ్చారో చెప్పాలని ఆదేశించింది. హాయ్‌ల్యాండ్‌లో జరిగిన మూల్యాంకనానికి చెల్లింపులు చేసి ఉంటే... అందుకు సంబంధించిన వివరాలను కూడా తమ ముందుంచాలని స్పష్టంచేసింది. తదుపరి విచారణను ఈ నెల 11కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.

ట్రైబల్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించాలి : సీపీఎం

సాక్షి, అమరావతి: వెనుకబడిన గిరిజన ప్రాంతాల విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాల కోసం విశాఖ జిల్లా మారికవలసలోని ట్రైబల్ హాస్టల్ శిక్షణా కేంద్రాన్ని పునఃప్రారంభించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. ఈ విషయమై సీఎం చంద్రబాబుకు రాసిన లేఖను శ్రీనివాసరావు సోమవారం మీడియాకు విడుదల చేశారు. గతంలో ఈ కేంద్రం ద్వారా ఏడాదికి ఆదివాసీ విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.20వేలతో 7 నెలలపాటు శిక్షణ ఇచ్చేవారన్నారు. వీటి నిర్వహణకు ఏడాదికి రూ.20లక్షలు కేటాయించేవారన్నారు. ఈ శిక్షణ ద్వారా ఐదుగురు ఐఐటీ, 25 మంది లాసెట్, 26 మంది నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి ఉన్నత విద్యావకాశాలు పొందారన్నారు. ఈ ఏడాది కేవలం 2 నెలల జీతం మాత్రమే మంజూరు చేయడంతో ఈ శిక్షణా కేంద్రం మూతపడిందన్నారు. గిరిజన ప్రాంత విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని మారికవలస శిక్షణాకేంద్రాన్ని పునఃప్రారంభించాలని కోరారు.

ఆదరణ పథకానికి రూ.వెయ్యి కోట్లు

మంత్రి సవిత వెల్లడి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో అమలు చేయనున్న ఆదరణ 3.0 పథకానికి రూ.వెయ్యి కోట్లు కేటాయించినట్టు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విజయవాడలోని గొల్లపూడి బీసీ సంక్షేమ భవన్‌లో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో సోమవారం కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘాల నాయకులతో ఆదరణ 3.0 పథకం అమలుపై మూడు రోజుల వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఆదరణ 3.0 పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేలా చైర్మన్లు, డైరెక్టర్లు, కుల సంఘ పెద్దల అభిప్రాయాలు, సలహాలు, సూచనలను పరిగణలోకి తీసుకుంటున్నామని తెలిపారు.

నేతన్నలకు న్యాయం చేయండి

కాగా, రాష్ట్రంలో నేతన్నల సమస్యలు పరిష్కరించాలని చేనేత ఐక్య కార్యాచరణ సమితి నేతలు మంత్రి సవితను కోరారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. మంత్రిని కలిసిన వారిలో సమితి నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, పి.బాలకృష్ణ, రామనాథం పూర్ణచంద్రరావు, కె.కోటేశ్వరరావు, జి.బాలాజీ, కె.కుమారి, డి.రామారావు, జి.కృష్ణారావు ఉన్నారు.

ఆర్‌జీఎస్‌ఏలో అరకు, కూచిపూడి, ఏటికొప్పాక ప్రాంతాల అభివృద్ధి

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రాయోజిత కార్యక్రమం రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్‌ఏ)లో భాగంగా మూడు ప్రాజెక్టులను పంచాయతీరాజ్ శాఖ అమలు చేయనుంది. అరకు, కూచిపూడి, ఏటికొప్పాకలో పర్యాటకులను ఆకర్షించేలా మౌలిక వసతులు కల్పించి, అభివృద్ధి చేయనుంది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ సోమవారం జీవో జారీ చేశారు. అరకు పరిసరాల్లో రూ.5 కోట్లతో, కూచిపూడిలో రూ.3 కోట్లతో, ఏటికొప్పాకలో మరో రూ.3 కోట్లతో ఈ ప్రాజెక్టు అమలు చేయనున్నారు. అలాగే, 2025–26 ఆర్థిక సంవత్సరం ఆర్‌జీఎస్‌ఏ రాష్ట్ర వార్షిక ప్రణాళికలో రూ.6 కోట్లతో గ్రామీణ పారిశుద్ధ్యంపై అవగాహన కార్యక్రమం అమలుకు ఆమోదం లభించినట్టు జీవోలో ప్రస్తావించారు.

క్రీడాభివృద్ధికి సహకారం అందించండి

ఖేలో ఇండియా జాయింట్ కార్యదర్శికి శాప్ చైర్మన్ విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియాన్ని ఖేలో ఇండియా పథకం కింద ఆధునిక సదుపాయాలతో అభివృద్ధి చేయాలని శాప్ చైర్మన్ రవినాయుడు ఖేలో ఇండియా సంయుక్త కార్యదర్శిని కోరారు. సోమవారం ఢిల్లీ వెళ్లిన ఆయన రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి సాయం అందించాలని కోరినట్లు శాప్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలోను అదనంగా ఖేలో ఇండియా జిల్లా క్రీడా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కాకినాడ, గుంటూరు నగరాల్లో 'నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్'లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసినట్లు తెలిపింది. రాష్ట్రంలో రూ.676 కోట్ల విలువైన 56 ప్రాజెక్టులకు ప్రతిపాదనలు సమర్పించినట్లు పేర్కొంది.

76 గోకులాలకు ప్రభుత్వం అనుమతి

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని గిరిజన ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టిన 76 గోకులాల(పశువుల హాస్టల్స్)కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎంఎం నాయక్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. గిరిజన సమీకృత అభివృద్ధి సంస్థ(ఐటీడీఏ)ల పరిధిలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం(2019–20)లో రూ.3,080 కోట్లతో 140 గోకులాల నిర్మాణం చేపట్టింది. వాటిలో 76 గోకులాల నిర్మాణాలను పూర్తి చేశారు. సీతంపేట, పార్వతీపురం, పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటీడీఏ పరిధిలో ఉన్న ఈ 76 గోకులాల్లో పాడి అభివృద్ధి ప్రాజెక్టును ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది.

జాఫ్రా సిరులు

ఒకప్పుడు అల్లూరి జిల్లా ఏజెన్సీలో అక్కడక్కడ కనిపించే జాఫ్రా సాగుపై గిరి రైతులు ఆసక్తి చూపుతున్నారు. మూడేళ్లుగా మార్కెట్లో పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరుగుతోంది. ఈఏడాది అధిక వర్షాల కారణంగా దిగుబడి తగ్గే అవకాశం ఉన్నందున ధర గణనీయంగా పెరిగే అవకాశం ఉందని గిరి రైతులు ఆశిస్తున్నారు.

మంచి ఆదాయం పొందుతున్న గిరి రైతులు

ఉపాధి హామీలో ప్రోత్సాహం.. పెరుగుతున్న సాగు విస్తీర్ణం

రంపచోడవరం: ఏజెన్సీలో పండించే జాఫ్రాకు మార్కెట్‌లో రోజురోజుకు డిమాండ్ పెరుగుతోంది. దీంతో గిరి రైతులు మంచి ఆదాయం పొందుతున్నారు.గతంలో కొండపోడు భూములు, పొలం గట్లపై అక్కడక్కడ కనిపించే జాఫ్రా మొక్కలు మార్కెట్‌లో ధర బాగుండడంతో రైతులు సాగు చేపట్టేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఏజెన్సీలో సుమారు 5,500 ఎకరాల్లో పండిస్తున్నారు. మూడేళ్లుగా మార్కెట్ పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి. ఈనెలాఖరు నుంచి కొనుగోలు సీజన్ ప్రారంభం కానుంది. అయితే సీజన్ ప్రారంభంలో మంచి ధర దక్కే అవకాశం ఉందని గిరి రైతులు ఆశిస్తున్నారు.

- గత మూడేళ్లతో పోల్చితే జాఫ్రా ధర భారీగా పెరిగింది. 2023లో కిలో జాఫ్రా గింజల ధర రూ.90 నుంచి 100 వరకు ఉండేది. అదే ఏడాది అప్పటి ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే ఉద్యానవన శాఖ అధికారులతో సమీక్షించి కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాల్లో జాఫ్రా రైతులను చైతన్య పరిచారు. దీంతో మార్కెట్‌లో ధరకు విక్రయించడం మొదలైంది. అదే ఏడాది కిలో గరిష్టంగా రూ.250కు చేరుకుంది.
- 2024లో కిలో రూ.250 నుంచి ప్రారంభమైన ధర రూ. 350కు చేరుకుంది. ప్రస్తుతం అదే ధర మార్కెట్‌లో ఉంది. ఈ ఏడాది వర్షాల కారణంగా పంట దిగుబడి తగ్గే అవకాశం ఉండడంతో ధర ఇంకా పెరిగే అవకాశాలు ఉండవచ్చని గిరి రైతులు భావిస్తున్నారు.
- ఏజెన్సీలో జాఫ్రాను గిరిజనుల నుంచి ఏజెన్సీ, మైదాన ప్రాంతాలకు చెందిన వ్యాపారులు కొనుగోలు చేసి కాకినాడ జిల్లా తుని కేంద్రంగా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు. అక్కడ నుంచి ఢిల్లీ, బెంగళూరు, కేరళ, గుజరాత్ రాష్ట్రాలకు ఎగుమతి చేసి విక్రయిస్తున్నారు.
- జాఫ్రా సాగును ప్రోత్సహించే చర్యల్లో భాగంగా గతేడాది నుంచి గిరిజన రైతులకు ఉపాధి హామీ పథకంలో మొక్కలు అందజేస్తున్నారు. ఈ ఏడాది సుమారు 9 వేల మొక్కలను రైతులకు పంపిణీ చేశారు. వీటిని నాటుకుని, తమ పొలంపెంపకం చేపట్టి ఉపాధి హామీ పథకంలో రైతులు కూలి సొమ్ము పొందుతున్నారు. పందిరిమామిడి ఉద్యానవన పరిశోధన స్థానంలోని నర్సరీలో కూడా ఈ ఏడాది జాఫ్రా మొక్కలను ఎక్కువగా కొనుగోలు చేశారు.
- ఎకరా విస్తీర్ణంలో సుమారు 400 వరకు జాఫ్రా మొక్కలు వేసుకోవచ్చు. నాటిన మూడేళ్ల కాలానికి పంట వస్తుంది. ఒక చెట్టుకు సుమారు రెండు కిలోల చొప్పున ఎకరాకు 800 కిలోల వరకు దిగుబడి వస్తుందని గిరి రైతులు తెలిపారు.

గిరిజనుల ఇంటి వద్ద జాఫ్రా చెట్టు



నిమోనియా గురించి దాదాపు మనలో చాలామందికి తెలుసు. అయితే 'హైపర్‌సెన్సిటివిటీ నిమోనైటిస్' అనే మాట అంతగా తెలియదు. కానీ... ఇటీవలి మొంథా తుఫానుల చాలాకాలం పాటు వాతావరణం చల్లగా మందంగా ఉండటం, ఆ తర్వాత మళ్లీ చలికాలం మొదటి రోజులు కావడంతో అదే తరహా చలి కంటిన్యూ కావడం లాంటి వాతావరణం కొనసాగుతున్న రోజుల్లో ఇది 'హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్'గా చెప్పే కొన్ని రకాల న్యుమోనియాలకు అనువైన కాలమిది. కాబట్టి దీనిపై అవగాహన పెంచుకోడానికీ, దీని నుంచి అప్రమత్తంగా ఉండటానికీ, దీని గురించి జాగ్రత్తలు తీసుకోవాల్సిన సమయమిది. అందుకే 'హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్' అంటే ఏమిటో తెలుసుకుందాం.

హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్!.. జాగ్రత్త

నెమ్ముకు నీరెత్తే టైమ్!

కొన్ని రకాల నిమోనియాలను కలగలపుకొని 'హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్' అనవచ్చు. దీని గురించి తెలుసుకునే ముందర మన పల్లెల్లోని కొన్ని నిర్దిష్టమైన చోట్ల వస్తుండే రకరకాల వాసనల వివరాలను చూద్దాం.

పల్లెటూళ్లలో గరిసెల్లో వడ్లూ, ఇతర ధాన్యాలూ నిల్వ చేసేటప్పుడూ, వరిగడ్డితో గడ్డివాము / గడ్డివామి పేర్చే సమయంలో ఆ ప్రదేశంలో ఒక రకమైన వాసనలు వస్తుంటాయి. ఆ వాసనలు వచ్చే చోట వ్యాప్తిచెందే నిమోనియాను 'ఫార్మర్స్ లంగ్' అంటారు. అలాగే కోళ్ల గూళ్ల దగ్గర మరో రకం వాసన వస్తుంటుంది. అది సరిపడనివారికి 'బర్డ్ ఫ్యాన్సియర్స్ లంగ్' అనే మరో ఆరోగ్య సమస్య వస్తుంది. అంటే ఈ తరహా సమస్య పౌల్ట్రీల్లో పనిచేసేవారిలో ఎక్కువగా కనిపిస్తుంది. అంతేకాదు... ఇటీవల చాలామంది ఆరోగ్య నిపుణులూ, డాక్టర్లు ఒక మాట చెబుతుండటాన్ని చాలామంది వినే ఉంటారు. అదే పావురాళ్లకు ఆహారం వేయకండి. వాటి విసర్జకాలతో ప్రాణహాని సైతం కలగవచ్చంటూ హెచ్చరిస్తుండటం చాలామంది దృష్టికి వచ్చే ఉంటుంది. అలా పక్షులు పెంచుకునేవాళ్లలో, పావురాల రెట్టలతోనూ ఈ తరహా నిమోనియా రావచ్చు.

అసలు హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్ అంటే ఏమిటి...?

అవి గరిసెలూ, గాదాలైనా, గడ్డివాములైనా, పావురాలూ, పిట్టలుండే పక్షిగూళ్లైనా అక్కడి గాలుల్లో వ్యాపించే వాసనలతో వాతావరణం కలుషితం కావడం, వాటినుంచి గాల్లోకి వ్యాపించే మనుమలకు సరిపడని అనేక కాలుష్య రేణువుతోనూ వచ్చే ఊపిరితిత్తుల సమస్యనే హైపర్ సెన్సిటివిటీ నిమోనైటిస్'గా చెప్పవచ్చు. పైగా ఇటీవల తుఫాను వాతావరణం, చలిగాలుల నేపథ్యంలో గడ్డీగాదం తడిసిపోవడంతో ఈ ముప్పు మరింత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో దీని గురించి తెలుసుకోవడం అవసరమే.

హైపర్ సెన్సిటివిటీ నిమోనియా వ్యాప్తికి దోహదపడే అంశాలు...

మన పరిసరాల్లో నిత్యం వ్యాపించి ఉండే దాదాపు 300 రకాల రేణువులూ, కాలుష్య పదార్థాలు 'హైపర్ సెన్సిటివిటీ నిమోనియా'కు కారణమయ్యే అవకాశముంది. కొంతమందికి కొన్ని పదార్థాలూ, అంశాల వల్ల అలర్జీ కలగడం మనకు తెలిసిందే. ఏ అంశాల వల్ల అలర్జీ కలుగుతుందో వాటిని అలర్జెన్స్ అంటారు. ఆ అలర్జెన్స్‌ను వర్గీకరించినప్పుడు నాలుగు రకాల నిమోనియాలు వచ్చేందుకు అవకాశముంది. అవి...

ఫార్మర్స్ లంగ్: ఇది చాలావరకు రైతుల్లో కనిపిస్తుంది. పంటకోతలు పూర్తయ్యాక ధాన్యాన్ని గరిసెల్లో నిల్వ చేయడం, వాటిల్లోకి దిగి ధాన్యాన్ని పైకి తోడాల్సి రావడం, గడ్డివాముల్లాంటివి పేర్చాల్సి వస్తుండటం వంటి అంశాలతో రైతుల్లో ప్రధానంగా కనిపిస్తుంది కాబట్టి దీన్ని 'ఫార్మర్స్ లంగ్' అంటారు.

బర్డ్ ఫ్యాన్సియర్స్ లంగ్: జీవనోపాధి కోసం కొందరు పక్షుల్ని పెంచుతుంటారు. ప్రధానంగా పౌల్ట్రీ రంగంలోని వారూ, అలాగే హాబీగా మరికొందరు పెద్దసంఖ్యలో పక్షుల పెంపకం చేస్తుంటారు. ఇక మరికొందరు సరదాగా పక్షులకు ఆహారం వేసి ఆనందిస్తుంటారు. ఇలాంటి వాళ్లు ముఖ్యంగా పావురాళ్లకు ఆహారం వేస్తుంటారు. అలాంటి చోట్లలో పక్షుల వాసనా, వాటి వ్యర్థాల వాసనతోనూ, వాటి విసర్జకాలతో ఈ సమస్య వస్తుంది కాబట్టి దీన్ని 'బర్డ్ ఫ్యాన్సియర్స్ లంగ్'గా చెబుతుంటారు.

హ్యూమిడిఫయర్స్ లంగ్: కొందరు వృత్తిరీత్యా బాగా తేమతో కూడిన వాతావరణంలో పనిచేయాల్సి రావడమో లేదా నివాసం ఉండాల్సి రావడమో జరగవచ్చు. అక్కడి తేమ కారణంగా ఆ చోట్లలో పెరిగే ఫంగస్‌తో, వాటి స్పోరుల (అవి వ్యాప్తి చెందడానికి పండించే గింజలవంటివి) కారణంగా అవి తమ ఆరోగ్యానికి సరిపడనప్పుడు 'హ్యూమిడిఫయర్స్ లంగ్' అనే ఈ సమస్య వస్తుంది. నిత్యం ఎయిర్‌కండిషనర్‌లో ఉండేవారి కొందరికి ఆ చల్లటి వాతావరణం సరిపడకపోవడం వల్ల కూడా రావచ్చు. ఆ తేమ సరిపడదు కాబట్టి దీన్ని 'హ్యూమిడిఫయర్స్ లంగ్'గా పేర్కొంటారు.

హాట్ టబ్ లంగ్: కొందరు హాబీగానో, రిలాక్సింగ్ కోసమో లేదా తమ ఆరోగ్యం కోసమో 'స్పా'ల వంటి చోట్ల 'తొట్టి స్నానాలు' వంటివి చేస్తుంటారు. మరికొందరు ఇన్‌హెలేషన్ థెరపీ పేరిట మంచి సువాసన ద్రవ్యాలతో కూడిన నీటిని పీలుస్తుంటారు. కొన్ని సందర్భాల్లో ఆ నీరు నిల్వ ఉండిపోవడం లేదా ఎప్పుడూ నీళ్లతో నిండి ఉండే ఆ పాత్రను సరిగా కడగకపోవడం, తొట్టిస్నానం చేసే ఆ తొట్లలో సరైన పారిశుద్ధ్య వసతులు లేకపోవడంతో అక్కడ పలు రకాల అలర్జెన్స్ పెరగవచ్చు. ఆ అలర్జెన్స్ సరిపడక వచ్చే ఈ సమస్యను 'హాట్ టబ్ లంగ్' అంటారు. మరీ ముఖ్యంగా గాలి సరిగా ప్రసరించని చోట్లలోని కలుషితమైన నీటి మీదుగా వచ్చే గాలినీ, ఆ నీటి తాలూకు ఆవిరులను పీల్చడం వల్ల ఈ సమస్య వస్తుంటుంది.

ఒకరకంగా వృత్తిపరం... మరోరకంగా జన్యుపరం...

చూడటానికి ఇదో వృత్తిపరమైన సమస్యగా అనిపించవచ్చు. రైతులు, పౌల్ట్రీ పనివారు, పక్షులు పెంచి జీవనోపాధి పొందేవారు తమ వృత్తులో భాగంగా ఈ సమస్యకు గురికావడంతో మనకు ఇదో వృత్తిపరమైన సమస్య (ప్రొఫెషనల్ హజార్డ్)గా కనిపిస్తుంది. అయితే మరోరకంగా చెప్పాలంటే ఇదో జన్యుపరమైన సమస్య కూడా. ఎందుకంటే... కొంతమందిలో కొన్ని అలర్జెన్స్ సరిపడకపోవడమన్న అంశం వంశపారంపర్యంగా తల్లిదండ్రుల నుంచి సంతానానికి వస్తుంటుంది. దాంతో కొన్ని అంశాలకు తీవ్రమైన అలర్జీ ఉన్నవారిలో ఈ సమస్య కనిపిస్తుంటుంది. అందుకే కొన్ని కుటుంబాల్లోని వారిలో (ఫెమీలియల్‌గా) ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుండటం చాలా సాధారణం. ఈ కోణంలో చూసినప్పుడు ఇది జన్యుపరమైన దుష్ప్రభావంగా కనిపించవచ్చు. అయితే సాధారణంగా వయసు పెరుగుతూ వారు 50, 60 ఏళ్ల వయసుకు చేరుతున్నప్పుడు ఈ సమస్య మనుషుల్లో తీవ్రతరమవుతుంటుంది. ఈ సమయంలో ఇమ్యూనిటీ కొంత తగ్గుతుండటం ఇలా జరుగుతుంది. కానీ వ్యాధినిరోధక శక్తి (ఇమ్యూనిటీ) తక్కువగా ఉండి, బాగా బలహీనంగా ఉన్న వాళ్లలో 'హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్' సమస్య ఏ వయసు వారిలోనైనా కనిపించవచ్చు.



చాలా కాలం పాటు మూసి ఉన్న ఇళ్లలోకి వెళ్లినప్పుడు...

చాలాకాలం పాటు మూసి ఉన్న ఇళ్లలోకి ఏ వృత్తిపరమైన కారణం వల్లనో లేదా ఇల్లు మారడం వల్లనో వాసనతో కూడిన ఆ వాతావరణంలోకి వెళ్లినప్పుడు అకస్మాత్తుగా ఊపిరి అందకపోవడం, ఆయాసపడటం వంటి లక్షణాలు కనిపించవచ్చు. అక్కడ తమకు అలర్జీ కలిగించే రేణువులూ, వాసనలూ, అతి సన్నటి కాలుష్య పదార్థాలు ఉండటమే అందుకు కారణం. ఇది కొందరిలో తక్షణం సమస్యగా (అక్యూట్‌గా) కనిపించి... ఆ పరిసరాల నుంచి దూరంగా రాగానే తగ్గవచ్చు. హైపర్ సెన్సిటివిటీ న్యూమొనైటిస్ అనేది ఎంత సాధారణ సమస్య అంటే.. దీని వ్యాప్తి చాలా సాధారణం. మన సమాజంలోని ఐదు శాతం మందిలో ఈ సమస్య కనిపిస్తుండటమే దీనికి నిదర్శనం.

లక్షణాలు...

మనకు సరిపడని వాతావరణంలోకి వెళ్లినప్పుడు లక్షణాలు కనిపించవచ్చు. అవి అప్పటికప్పుడు అక్యూట్‌గా కనిపించి బాధించవచ్చు. లేదా మరికొందరిలో దీర్ఘకాలంపాటు (క్రానిక్‌గా) వస్తూ వేధించవచ్చు. ఆ లక్షణాలేమిటంటే..

- ఒళ్లునొప్పులు
- తలనొప్పి
- ఊపిరి అందకపోవడం
- తీవ్రమైన ఆయాసం
- జ్వరం
- చలితో వణుకు రావడం
- కొందరిలో తీవ్రమైన దగ్గు వంటివి కనిపిస్తాయి.
- కఫం ఉండవచ్చు లేదా లేకపోవచ్చు. ఉంటే తెల్లగా, పసుపురంగులో ఒక్కోసారి రక్తపు చారికతోనూ కనిపించవచ్చు.
- గాలి పీలుస్తున్నా అది లోపలికి వెళ్లదు. కారణం... ఊపిరితిత్తుల్లో గాలి చేరే చివరి స్థానమైన గాలిసంచి (ఆల్వియోలై)లో వ్యర్థపదార్థాలు (ఎగ్జుడస్) నిల్వ ఉండిపోయి, అవి అడ్డంకిగా మారడంతో గాలి పీలుస్తున్నా లోపలికి వెళ్లదు. దాంతో శరీరానికి అవసరమైనంత ఆక్సిజన్ అందదు. ఫలితంగా ఊపిరితిత్తులు తమ పని తాము చేయలేని పరిస్థితికి వస్తాయి. ఇలాంటి కండిషన్‌ను 'హైపాక్సిక్ రెస్పిరేటరీ ఫెయిల్యూర్' అంటారు.
- ఊపిరి అందకపోవడంతో నుదుట చెమటలు పట్టడం, ముఖం నీలంగా మారిపోవడం, కంగారుగా ఉండటం, గుండె స్పందన వేగం పెరగడం, డీలా పడిపోవడం, బీపీ పడిపోవడం వంటి లక్షణాలు కనిపించవచ్చు.

అలర్జెన్లకు కొద్దిగా ఎక్స్‌పోజ్ కాగానే ఈ లక్షణాలు తీవ్రమై 4 నుంచి 12 గంటల పాటు కనిపించవచ్చు. ఆ వాతావరణం నుంచి బయటకు రాగానే కొందరిలో లక్షణాలు తగ్గవచ్చు. లేదా జన్యుపరమైన సమస్యలున్నవారికి అలర్జెన్స్ కారణంగా లక్షణాలు ఎడతెరిపిలేకుండా బాధిస్తూ ఉండవచ్చు.

ఊపిరితిత్తులకు జరిగే నష్టమిలా...

ఈ సమస్యతో ఊపిరితిత్తులపై దుష్ప్రభావం పడుతుంది. దాంతో వాటి సామర్థ్యం తగ్గుతుంది. అంతేకాదు... పరిస్థితి తీవ్రమైనప్పుడు ఊపిరితిత్తులపై గాయమైనట్టుగా గాట్లవంటివి ఏర్పడవచ్చు. ఇలా జరగడాన్ని 'స్కారింగ్' అంటారు. అంతేకాదు... ఊపిరితిత్తులు తమ సాగే గుణాన్ని కోల్పోయే ప్రమాదమూ ఉంది. ఇలా జరగడాన్ని 'పల్మునరీ ఫైబ్రోసిస్'గా చెబుతారు.

ఏ ప్రశ్నలతో క్లినికల్‌గా డాక్టర్లు ఈ సమస్యను నిర్ధారణ చేస్తారంటే...

లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లు తొలుత స్టెత్‌తో ఊపిరితిత్తులను పరీక్షిస్తారు. పల్స్ ఆక్సీమీటర్‌తో రక్తంలో ఆక్సిజన్ మోతాదులను, నాడీ స్పందనలను చూస్తారు. సమస్య నిర్ధారణ కోసం సాధారణంగా ఈ ప్రశ్నలు అడిగే అవకాశముంది.

- వృత్తిపరంగా ఏవైనా ఘాటైన వాసనలు, దుమ్ముధూళి రేణువులకు ఎక్స్‌పోజ్ అవుతున్నారా?
- ఇంట్లో ఎయిర్‌కండిషనర్ చాలా రోజుల్నుంచి శుభ్రం చేయలేదా? ఫిల్టర్లు మార్చి చాలాకాలమైందా?
- ఇంట్లో ఎక్కడైనా లీకేజీ ఉంటే, అక్కడి నిల్వ నీళ్ల వాసన పీల్చారా?
- తరచూ తొట్టిస్నానం (టబ్ బాత్) చేస్తారా? ఆ తొట్టి శుభ్రంగా ఉందా?
- పరిసరాల్లో పక్షులు ఉంటాయా? ఇంటి చుట్టూ పిట్టలు రెట్టలేస్తుంటాయా?

డాక్టర్లు అడిగే ఈ ప్రశ్నలను తమకు తాముగా వేసుకున్నప్పుడు అవునని మీకే అనిపిస్తే వెంటనే డాక్టర్‌ను కలిసి, ఈ అంశాలను వివరించడం బాధితులకు ఎంతో మేలు చేస్తుంది.

వీళ్లకు మరింత ముప్పు...

- ఆస్తమా లేదా తీవ్రమైన అలర్జిక్ రియాక్షన్ వచ్చేవారిలో
- సీఓపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మునరీ డిసీజ్ – బ్రాంకైటిస్, ఎంఫసీమా) ఉన్నవాళ్లలో / పొగతాగే అలవాటు ఉన్నవారిలో
- గుండెకు సంబంధించిన సమస్యలు ఉన్నవారిలో
- స్ప్లీనెక్టమీ అనే ప్రక్రియ ద్వారా స్ప్లీన్ తొలగించిన వాళ్లలో
- పోస్ట్ కోవిడ్ సమస్యలతో పాటు ఇదివరకే ఊపిరితిత్తుల సమస్యలు, టీబీ ఉన్నవారిలో.

నిర్ధారణ పరీక్షలు...

- తొలుత స్టెతస్కోప్‌తో సాధారణమైన శబ్దాలు కాకుండా ఏవైనా అసాధారణమైన శబ్దాలు వినిపిస్తున్నాయా అని పరీక్షించడం.
- ఛాతీ ఎక్స్‌–రే, అవసరమనుకుంటే సీటీ స్కాన్ వంటి ఇమేజింగ్ పరీక్షలతో.
- శ్వాస ప్రక్రియ సరిగా ఉందా అని తెలుసుకోడానికీ లేదా ఊపిరితిత్తుల పనితీరు తెలుసుకోడానికి చేసే 'లంగ్ ఫంక్షన్ టెస్ట్'.
- ఏవైనా అలర్జెన్స్‌తో అలర్జీ ఉందేమో తెలుసుకునే యాంటీబాడీస్ రక్తపరీక్ష.
- నోటి నుంచి లేదా ముక్కు నుంచి ఊపిరితిత్తులకు గాలి వెళ్లే దారులను పరీక్షించే బ్రాంకోస్కోప్ పరీక్ష. (దీంతో వోకల్ కార్డ్స్, విండ్‌పైప్ వంటి చోట్లలో ఏమైనా అసాధారణతలు ఉన్నాయా అని తెలుస్తుంది).
- మరీ అవసరమైనప్పుడు ఊపిరితిత్తుల నుంచి చిన్నముక్క సేకరించి చేసే 'సర్జికల్ లంగ్ బయాప్సీ' లేదా... 'క్రయో లంగ్ బయాప్సీ' (దీన్ని ఇంటర్వెన్షనల్ పల్మునాలజిస్ట్ నిర్వహిస్తారు) లేదా 'వాట్స్ గైడెడ్ లంగ్ బయాప్సీ (టీబీసీబీ) వంటి పరీక్షలు.

చికిత్స...

- యాంటీ హిస్టమైన్ మందులతో.
- మరీ అవసరమైనవారికి అవసరమైన మోతాదుల్లో కార్టికో స్టెరాయిడ్స్.
- ఊపిరితిత్తుల్లోని నాళాలను వెడల్పు చేసి, ఊపిరి అందేలా చేసే 'బ్రాంకోడయలేటర్స్'
- జన్యుపరమైన కారణాలతో సమస్య వస్తున్న వారిలో దేహంలో ఇమ్యూన్ వ్యవస్థ తీవ్రతను తగ్గించడానికి అవసరమైతే 'ఇమ్యూనో సప్రెసివ్ మందులు'
- రక్తంలో ఆక్సిజన్ మోతాదులు తగ్గితే, అవసరాన్ని బట్టి ఆక్సిజన్ పెట్టాల్సిరావడం.

తీవ్రతను బట్టి మందుల్ని స్వల్పకాలం కోసం లేదా ఒక్కోసారి మూడు నెలలు, సమస్య మరింత తీవ్రంగానూ, జటిలంగానూ ఉన్నప్పుడు సుదీర్ఘ కాలం పాటు మందులు వాడాల్సి రావచ్చు.

ఒక్కోసారి ఊపిరితిత్తులపై స్కార్ వచ్చి, అవి పీచు (ఫైబ్రస్)గా అయిపోయినవాళ్లకు ఊపిరితిత్తుల మార్పిడి (లంగ్ ట్రాన్స్‌ప్లాంటేషన్) మాత్రమే చివరి ఆప్షన్ కావచ్చు.

నివారణ / మేనేజ్‌మెంట్...

- సమస్య నిర్ధారణ అయినప్పుడు ఏయే అలర్జెన్ కారణంగా ఇబ్బందులు కలుగుతున్నాయో వాటి నుంచి బాధితులను పూర్తిగా దూరంగా ఉంచడం.
- రైతుల్లో సమస్య వస్తే వాళ్లను... ధాన్యం నిల్వ చేసే గరిసెలు, గిడ్డంగులతో పాటు గడ్డివాములకూ, పశువుల కొట్టాల్లో గడ్డి వేసే చోట్లకూ, పశువులు తినివదిలేసిన గడ్డిని పడేసే పెంటకుప్ప/గడ్డికలిసిన పేడదిబ్బ / ఎరువుదిబ్బలకు (ఆ వృథానే తర్వాత సేంద్రీయ ఎరువుగా పొలాలకు తరలిస్తారు) దూరంగా ఉంచడం.
- పౌల్ట్రీరంగంలో ఉన్నవారికి సమస్య వస్తే వాళ్లను కోళ్లగూళ్ల నుంచి దూరంగా తరలించడం.
- సరదగా పక్షులు పెంచుకునేవారు వాటి నుంచి దూరంగా ఉండటంతో పాటు తాము వాటికి దాణా వేయకుండా జాగ్రత్తపడటం, అవి రెట్టలేసే ప్రదేశాలకు దూరంగా ఉండటం.
- పరిసరాలను పూర్తిగా శుభ్రంగా ఉంచుకోవడం.
- ఇళ్లలోకీ / పనిచేసేచోట్లలోకీ గాలి, వెలుతురు ధారాళంగా వచ్చేలా జాగ్రత్తలు తీసుకోవడం.
- ఇండ్ల పరిసరాల్లో కుళ్లుతున్న / కుళ్లడానికి అవకాశం ఉన్న పదార్థాలను అంటే కుళ్లుతున్న పండ్లు, ఖాళీచేసిన కొబ్బరిబొండాల వంటివి పడవేయకుండా జాగ్రత్త తీసుకోవడం.
- తేమగా ఉండి, ఫంగస్ పెరిగేందుకు ఆస్కారం ఉండే పరిసరాల నుంచి దూరంగా ఉండటం.
- నిత్యం ఏసీలో ఉండేవారు తరచూ ఫిల్టర్లను శుభ్రం చేయించేలా జాగ్రత్తలు తీసుకోవడం. (వీలైతే గాలిలో తేమను తెలుసుకునే ఉపకరణం 'హైగ్రోమీటర్'ను కొనుగోలు చేసి, తామున్న ప్రదేశంలో 50 శాతానికి మించి తేమ ఉంటే అక్కడికి నుంచి దూరంగా వెళ్లిపోవడం.
- శుభ్రంగా లేని నీళ్లతో తొట్టిస్నానం చేయకపోవడం, వాటి ఆవిర్లను పీల్చకుండా జాగ్రత్తలు తీసుకోవడం.
- నిల్వ ఉన్న నీళ్లు ఇంటిలోకి లీక్ అవుతూ ఉంటే, ప్లంబర్ల సహాయంతో వెంటనే రిపేరు చేయించడం.
- పరిసరాలెప్పుడూ పొడిగా ఉండేలా చూసుకోవడం. ఇంటి గోడలు తడిగా, తేమతో లేకుండా జాగ్రత్తలు తీసుకోవడం.

అన్నిటికంటే ముఖ్యంగా...

- పొగతాగే అలవాటు / ఆల్కహాల్ పూర్తిగా మానేయడంతో పాటు ఊపిరితిత్తులు ఆరోగ్యం, సామర్థ్యం బాగా ఉండేలా వాకింగ్ వంటి శ్రమకలగని వ్యాయామాలు చేస్తూ ఉండటం అన్నది ఈ సమస్య నివారణ కోసమే కాకుండా సాధారణ ఆరోగ్య నిర్వహణకూ మేలు చేసే అంశం.

డా॥ రమణ ప్రసాద్
సీనియర్ పల్మునాలజిస్ట్, & స్లీప్ స్పెషలిస్ట్

లిస్టింగ్‌కు మరో 7 కంపెనీలు సై!

సెబీ గ్రీన్ సిగ్నల్...
- జాబితాలో మీషో, షిప్‌రాకెట్
- రూ.7,700 కోట్ల సమీకరణ ప్రణాళిక

న్యూఢిల్లీ: పబ్లిక్ ఇష్యూల తాకిడితో దలాల్ స్ట్రీట్ దుమ్మురేగుతోంది. తాజాగా మరో ఏడు కంపెనీల ఐపీఓలకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో లిస్టింగ్ బాట పట్టనున్నాయి. వీటిలో ముఖ్యంగా సాఫ్ట్‌బ్యాంక్ భారీగా పెట్టుబడులు పెట్టిన ఈ–కామర్స్ కంపెనీ మీషో, టెమాసెక్ దన్నుతో దూసుకెళ్తున్న షిప్ రాకెట్ ముందు వరుసలో ఉన్నాయి. ఈ ఏడు కంపెనీలు కలిపి దాదాపు రూ.7,700 కోట్లు సమీకరించే అవకాశం ఉంది. పబ్లిక్ ఆఫర్‌కు సెబీ ఓకే చెప్పిన ఇతర కంపెనీల్లో జర్మన్ గ్రీన్ స్టీల్ అండ్ పవర్, అలైడ్ ఇంజనీరింగ్ వర్క్స్, స్కైవేస్ ఎయిర్ సర్వీసెస్, రాజ్‌పుటానా స్టెయిన్‌లెస్, మానిక ప్లాస్టెక్ ఉన్నాయి. ఈ ఏడాది మే–జూలై మధ్య ఐపీఓల కోసం ఈ కంపెనీలన్నీ దరఖాస్తు చేసుకోగా, సెబీ తాజాగా ఆమోముద్ర వేసింది.

2025 కొత్త రికార్డ్...
ప్రైమరీ మార్కెట్లో పబ్లిక్ ఇష్యూలు ఈ ఏడాది రికార్డులు బద్దలు కొట్టడం ఖాయంగా కనిపిస్తోంది. 2025లో ఇప్పటికే మొత్తం 86 కంపెనీలు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజీలైన బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో అరంగేట్రం చేశాయి. ఇవి దాదాపు రూ.1.4 లక్షల కోట్లను సమీకరించాయి. 2024లో 90 కంపెనీలు రూ.1.67 లక్షల కోట్లను సమీకరించగా.. ఈ ఏడాది ఈ రికార్డు తుడిచిపెట్టుకుపోనుంది. కాగా, బ్రోకరేజీ సంచలనం గ్రో (రూ.6,632 కోట్లు)తో పాటు పైన్ ల్యాబ్స్ (రూ.3,840 కోట్లు) తదితర బడా ఇష్యూలు ఈ 'వారంలోనే క్యూ కడుతున్నాయి.

మీషో రూ.4,250 కోట్ల తాజా షేర్లు

ఈకామర్స్ దిగ్గజం మీషో తాజా ఈక్విటీ షేర్ల జారీ ద్వారా రూ.4,250 కోట్లు సమీకరించనుంది. అలాగే కంపెనీలో ప్రస్తుత వాటాదారులు ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) రూట్లో 17.57 కోట్ల షేర్లను విక్రయించనున్నారు. ఈ ఇన్వెస్టర్లలో ఎలివేషన్, పీక్ ఎక్స్‌వీ, వెంచర్ హైవే, వై కాంబినేటర్ తదితర సంస్థలున్నాయి. తాజాగా సమీకరించే నిధుల్లో ఎక్కువ మొత్తాన్ని క్లౌడ్ ఇన్‌ఫ్రా కంపెనీ మీషో టెక్నాలజీస్‌లో పెట్టుబడిగా వెచ్చించనుంది. మార్కెటింగ్, బ్రాండ్ కార్యకలాపాలు, ఇతర కంపెనీల కొనుగోళ్ల వంటి కార్పొరేట్ అవసరాల కోసం కొంత మొత్తాన్ని ఖర్చు చేయనుంది.

షిప్‌రాకెట్ @ రూ.2,000-2,500 కోట్లు

ఐపీఓ ద్వారా లాజిస్టిక్స్ కంపెనీ షిప్‌రాకెట్ సుమారు రూ.2,000–2,500 కోట్లు సమీకరించే ప్రణాళికల్లో ఉంది. ఇక గుజరాత్‌కు చెందిన జర్మన్ గ్రీన్ స్టీల్ అండ్ పవర్ రూ.450 కోట్ల విలువైన తాజా షేర్ల జారీతో పాటు ప్రమోటర్లు ఓఎఫ్ఎస్ ద్వారా 20 లక్షల షేర్లు విక్రయించనున్నారు. ఐపీఓ నిధులను గుజరాత్ ప్లాంట్ విస్తరణతో పాటు హైబ్రీడ్ పవన, సౌర విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు, రుణాల తిరిగి చెల్లింపుల కోసం ఉపయోగించుకోనుంది. స్మార్ట్ ఎనర్జీ మీటర్ల తయారీ సంస్థ అలైడ్ ఇంజనీరింగ్ వర్క్స్ తాజా షేర్ల జారీ ద్వారా రూ.400 కోట్ల సమీకరణపై కన్నేసింది. ప్రమోటర్ కూడా ఓఎఫ్ఎస్ రూట్లో 75 లక్షల షేర్లు విక్రయించనున్నారు. మరోపక్క, ఎయిర్ కార్గో, లాజిస్టిక్స్ కంపెనీ స్కైవేస్ ఎయిర్ సర్వీస్ కూడా 3.29 కోట్ల తాజా ఈక్విటీ జారీ చేయనుంది. అలాగే ప్రమోటర్లు, వాటాదారులు ఓఎఫ్ఎస్‌లో 1.33 కోట్ల ఈక్విటీ షేర్లను విక్రయించే ప్రణాళికల్లో ఉన్నారు. రాజ్‌పుటానా స్టెయిన్‌లెస్ 1.46 కోట్ల మేర తాజా ఈక్విటీ జారీతో నిధులు సమీకరించనుంది. ప్రమోటర్ మరో 62.5 లక్షల షేర్లు అమ్మనున్నారు. ముంబైకి చెందిన మానిక ప్లాస్టెక్ రూ.115 కోట్ల విలువైన తాజా షేర్లతో పాటు ఓఎఫ్ఎస్ ద్వారా మరో రూ.1.5 కోట్ల విలువైన షేర్లను విక్రయించే ప్లాన్‌లో ఉంది.

15,000 మెగావాట్ల సోలార్ మాడ్యూళ్ల సరఫరా

అదానీ సోలార్ రికార్డు

న్యూఢిల్లీ: అదానీ సోలార్ 15,000 మెగావాట్ల సోలార్ మాడ్యూళ్ల రికార్డును సాధించింది. దేశీ మార్కెట్‌తోపాటు ఎగుమతి మార్కెట్లకు ఇంత సామర్థ్యం మేర ఎగుమతులు చేసింది. ఈ ఘనత సాధించిన తొలి సంస్థ అదానీ సోలార్ కావడం గమనార్హం. ఇందులో 10,000 మెగావాట్ల సోలార్ మాడ్యూళ్లు దేశీయంగా ఇన్‌స్టలేషన్లకు ఉద్దేశించనవి కాగా, 5,000 మెగావాట్ల మాడ్యూళ్లను ఎగుమతి చేసినట్టు సంస్థ ప్రకటించింది. ఇందులో 70 శాతం మాడ్యూళ్లను సొంత సోలార్ సెల్స్‌తోనే తయారు చేసినట్టు తెలిపింది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి తన ఉత్పత్తి సామర్థ్యాన్ని 4,000 మెగావాట్ల నుంచి 10,000 మెగావాట్లకు పెంచుకోనున్నట్టు ప్రకటించింది.

ఇండస్‌ఇండ్-ఇన్వెస్కో సంయుక్త ఫండ్స్ వ్యాపారం

- ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్‌లో వాటా కొనుగోలు
- అమల్లోకి జాయింట్ వెంచర్ ఏర్పాటు

న్యూఢిల్లీ: హిందుజా గ్రూప్‌నకు చెందిన ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ మ్యూచువల్ ఫండ్స్‌లోకీ అడుగుపెట్టింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రమోటర్ అయిన ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్, అమెరికాకు చెందిన ఇన్వెస్కో సంయుక్తంగా అసెట్ మేనేజ్‌మెంట్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రకటించాయి. ఇన్వెస్కోకు చెందిన ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియాలో ఇండస్‌ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్ (ఐఐహెచ్ఎల్) 60 శాతం వాటా కొనుగోలు చేసింది. మిగిలిన 40 శాతం వాటాను ఇన్వెస్కో కలిగి ఉంటుంది. 2025 సెప్టెంబర్ చివరికి ఇన్వెస్కో అసెట్ మేనేజ్‌మెంట్ ఇండియా రూ.1,48,358 కోట్ల నిర్వహణ ఆస్తులతో (ఏయూఎం) 16వ అతిపెద్ద అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థగా ఉంది. ఇరు సంస్థలు తమదైన బలాబలాలతో అసెట్ మేనేజ్‌మెంట్ వ్యాపార వృద్ధికి కృషి చేయనున్నట్టు ప్రకటించాయి. ఇన్వెస్కోకు అంతర్జాతీయంగా పెట్టుబడుల నిర్వహణలో ఉన్న అపార అనుభవం, ఇండస్ ఇండ్ ఇంటర్నేషనల్ హోల్డింగ్స్‌కు భారత్‌లో ఉన్న బ్యాంక్, బీమా సంస్థల పంపిణీ బలాలతో అసెట్ మేనేజ్‌మెంట్ వ్యాపారాన్ని మరింత మంది ఇన్వెస్టర్లకు చేరువ చేయగలమని ఇవి భావిస్తున్నాయి. సౌరభ్ నానావతి ఆధ్వర్యంలోని ప్రస్తుత మేనేజ్‌మెంట్ ఇక ముందూ కొనసాగుతుందని ఈ సంస్థలు ప్రకటించాయి.

ఆర్థిక సేవల దిగ్గజంగా అవతరిస్తాం..
అసెట్ మేనేజ్‌మెంట్‌ను కూడా చేర్చుకోవడం ద్వారా 2030 నాటికి ఆర్థిక సేవల దిగ్గజంగా అవతరించేందుకు వీలు కలుగుతుందని ఐఐహెచ్ఎల్ చైర్మన్ అశోక్ హిందుజా పేర్కొన్నారు. ''భారత్‌లో ఆదాయాలు పెరుగుతున్నాయి. జనాభా పరమైన అనుకూలతలు ఉన్నాయి. అద్భుతమైన పెట్టుబడుల అవకాశాలు పలకరిస్తున్నాయి. కనుక ఇదొక చక్కని అనుకూల తరుణం''అని అభిప్రాయపడ్డారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

4-11-2025

విశాఖ	570–00
చిత్తూరు	593–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	580–00
విజయవాడ	575–00
రిటైల్ ధర (డజను)	78.00
హైదరాబాద్	570–00
వరంగల్	572–00
రిటైల్ ధర	6.30

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
SHRIRAMFIN	795.15	6.18
TATACONSUM	1,195.50	2.62
APOLLOHOSP	7,835.00	2.00
M& M	3,553.20	1.89
TMPV	417.40	1.80

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
MARUTI	15,634.00	- 3.41
ITC	414.00	- 1.51
TCS	3,019.50	- 1.26
LT	3,980.90	- 1.24
JSWSTEEL	1,194.90	- 0.92

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	7,517
ఎన్ఎస్ఈ	99,211
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,59,704
ఎఫ్ఐఐ	- 1,883
డీఐఐ	+ 3,516

ముడిచమురు... (బ్యారెల్)

	రాత్రి 11.30కు	క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	61.24	$ 60.98
బ్రెంట్	65.06	$ 64.77

అక్టోబర్‌లో రాణించిన తయారీ రంగం

- హెచ్ఎస్‌బీసీ పీఎంఐ 59.2కు చేరిక
- సెప్టెంబర్‌లో ఇది 57.7 పాయింట్లే

న్యూఢిల్లీ: వస్తు, సేవల పన్నులో (జీఎస్‌టీ) తీసుకొచ్చిన సంస్కరణలతో అక్టోబర్ నెలలో తయారీ రంగం బలమైన పనితీరు చూపించింది. హెచ్ఎస్‌బీసీ ఇండియా తయారీ పర్చేజింగ్ మేనేజర్స్ సూచీ (పీఎంఐ) సెప్టెంబర్‌లో ఉన్న 57.7 నుంచి అక్టోబర్‌లో 59.2 పాయింట్లకు పుంజుకున్నది. ఈ వివరాలను హెచ్ఎస్‌బీసీ ఇండియా విడుదల చేసింది. వినియోగ డిమాండ్ బలంగా ఉండడం తయారీ విస్తరణకు దోహదం చేసిందని, ఉపాధి కల్పనకు దారితీసిందని హెచ్ఎస్‌బీసీ ఇండియా ముఖ్య ఆర్థికవేత్త ప్రంజుల్ భండారీ తెలిపారు. కొత్త ఎగుమతి ఆర్డర్లు బలంగా లేకపోయినప్పటికీ, దేశీయంగా వినియోగం (కొనుగోళ్లు) పెరగడం అక్టోబర్‌లో వృద్ధికి దోహదపడినట్టు ఈ సర్వే నివేదిక తెలిపింది. తయారీ రంగంలో పర్చేజింగ్ మేనేజర్ల అభిప్రాయాలను సర్వే చేసి ప్రతి నెలా హెచ్ఎస్‌బీసీ ఇండియా నివేదికను విడుదల చేస్తుంటుంది. తయారీ రంగంలో కార్యకలాపాల తీరును ఇది ప్రతిఫలిస్తుంది. ''మూడో త్రైమాసికం కావడంతో కొత్త ఆర్డర్లు పెరిగాయి. వృద్ధికి జీఎస్‌టీ సంస్కరణలు, డిమాండ్ పుంజుకోవడం, ప్రకటనలు సాయపడినట్టు కంపెనీలు పేర్కొంటున్నాయి. మొత్తానికి తయారీ రంగ పనితీరు అక్టోబర్‌లో ఎంతో బలంగా, చురుగ్గా కనిపించింది''అని హెచ్ఎస్‌బీసీ ఇండియా నివేదిక తెలిపింది. డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తి కోసం కంపెనీలు ముడి సరుకులను, సెమీ ఫినిష్డ్ వస్తువుల కొనుగోలును పెంచినట్టు వెల్లడించింది. తయారీలోకి వినియోగించే వస్తువుల ధరలు సగటున తగ్గగా.. వ్యయ భారాన్నిను వినియోగదారులకు బదలాయించడంతో విక్రయ ధరలు పెరిగినట్టు పేర్కొంది. ఉపాధి కల్పన వరుసగా 20వ నెల అక్టోబర్‌లోనూ సానుకూలంగా ఉన్నట్టు తెలిపింది.

అమెరికాకు ఎగుమతులు 37 శాతం డౌన్

మే–సెప్టెంబర్ మధ్య 8.8 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: అమెరికాకు ఎగుమతులు ఈ ఏడాది మే నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 37.5 శాతం తగ్గి 8.8 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనీషియేటివ్ (జీటీఆర్ఐ) సంస్థ వెల్లడించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో అమెరికా మార్కెట్‌కు ఎగుమతులు 5.5 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు తెలిపింది. ఫార్మా ఎగుమతులు 15.7 శాతం తగ్గి 746 మిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఇండస్ట్రియల్ మెటల్స్, ఆటో విడిభాగాల ఎగుమతులు 16.7 శాతం తగ్గి 0.5 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి. అల్యూమినియం ఎగుమతులు 37 శాతం, కాపర్ ఎగుమతులు 25 శాతం, ఐరన్–స్టీల్ ఎగుమతులు 8 శాతం చొప్పున తగ్గాయి. టెక్స్‌టైల్స్, రత్నాభరణాలు, కెమికల్స్, అగ్రి–ఫుడ్స్, మెషినరీ ఉత్పత్తుల ఎగుమతులు 33 శాతం తగ్గి 3.2 బిలియన్ డాలర్లుగా ఉన్నట్టు జీటీఆర్ఐ తెలిపింది. సోలార్ ప్యానెళ్ల ఎగుమతులు సైతం 61 శాతం తగ్గి 202 మిలియన్ డాలర్లకు పరిమితమైనట్టు పేర్కొంది.

300 బిలియన్ డాలర్లకు బయో ఎకానమీ

- 2030 నాటికి చేరుకుంటుంది
- నీతి ఆయోగ్ నివేదిక అంచనా

న్యూఢిల్లీ: బయో ఎకానమీ 2030 నాటికి 300 బిలియన్ డాలర్లకు (రూ.26.40 లక్షల కోట్లు) విస్తరిస్తుందని నీతి ఆయోగ్ అంచనా వేసింది. వ్యవసాయం, అటవీ ఉత్పత్తులు, ఫిషరీ, ఆక్వాకల్చర్‌ను బయో ఎకానమీగా చెబుతారు. దేశ సార్వభౌమత్వానికి బలమైన వ్యవసాయ రంగం కీలకమని, ఇది ఆహార భద్రతకు భరోసానిస్తుందని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. 2047 నాటికి వికసిత్ భారత్‌గా అవతరించేందుకు వ్యవసాయ రంగంలో పరివర్తన కీలకమని తెలిపింది. బయో ఎకానమీ వేగవంతమైన విస్తరణతో ఆహార భద్రతకు అదనంగా, దేశ ఆర్థిక వృద్ధికి బలమైన చోదకంగా అవతరించగలదని పేర్కొంది. ''సాగులో ప్రతి దశతోనూ టెక్నాలజీని అనుసంధానం చేసేందుకు వీలుగా ఎకోసిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నాం. చీడపీడలను నివారించడం, ఉత్పాదకత పెంపు, తదుపరి తరం విత్తనాల వినియోగంతో వ్యయాలను తగ్గించుకునేందుకు ఈ తరహా ఆవిష్కరణలు సాయపడతాయి''అని ఈ నివేదికను విడుదల చేసిన సందర్భంగా గుజరాత్ సీఎం భూపేంద్రభాయ్ పటేల్ తెలిపారు. డిజిటల్ అనుసంధానత కేవలం సామర్థ్యాలను మాత్రమే పెంచడం కాకుండా, మన రైతులను సాధికారులను చేస్తుందన్నారు. వాతావరణ మార్పులను తట్టుకోగల విత్తనాలు, ప్రెసిషన్ సాగు (యంత్రాలతో), ఏజెంటిక్ ఏఐ, ఉత్పాదకత పెంపునకు అత్యాధునిక పరికరాల వినియోగాన్ని ప్రోత్సహించాలని ఈ నివేదిక సూచించింది. దేశంలో ఏ ఇద్దరు రైతులు ఒకే మాదిరిగా ఉండరంటూ, టెక్నాలజీ పరమైన ఆవిష్కరణలు సైతం ఈ వైవిధ్యానికి అనుగుణంగా ఉండాలని నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రమణ్యం అభిప్రాయపడ్డారు.

క్యూ2 ఫలితాలు

టైటాన్ లాభం హైజంప్ | రూ. 1,120 కోట్లు

న్యూఢిల్లీ: బంగారు ఆభరణాలు, వాచీల తయారీ దిగ్గజం టైటాన్ కంపెనీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 59 శాతం జంప్‌చేసి రూ. 1,120 కోట్లకు చేరింది. అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. టాటా గ్రూప్ దిగ్గజం గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 704 కోట్లు ఆర్జించింది. మొత్తం అమ్మకాలు సైతం 22 శాతం ఎగసి రూ. 16,461 కోట్లను తాకాయి. గత క్యూ2లో రూ. 13,473 కోట్ల టర్నోవర్ అందుకుంది. మొత్తం వ్యయాలు 27 శాతం పెరిగి రూ. 17,316 కోట్లకు చేరాయి. ఇతర ఆదాయంతో కలసి మొత్తం టర్నోవర్ 29 శాతం వృద్ధితో రూ. 18,837 కోట్లుగా నమోదైంది. దీనిలో జ్యువెలరీ విభాగం నుంచి 29 శాతం అధికంగా రూ. 16,522 కోట్లు లభించగా.. వాచీల బిజినెస్ 13 శాతం వృద్ధితో రూ. 1,477 కోట్లు సాధించింది. ఈ కాలంలో కొత్తగా 34 జ్యువెలరీ స్టోర్లను జత చేసుకుంది. వీటిలో 6 తనిష్క్, 28 మియా, 10 క్యారట్‌లేన్ బ్రాండ్ల స్టోర్లు ఉన్నాయి. ఆదాయంలో ఐవేర్ బిజినెస్ నుంచి 9 శాతం వృద్ధితో రూ. 220 కోట్లు సమకూరగా.. పరిమళాలు, వాలెట్లు, దుస్తులు(తనేరియా) తదితర విభాగాల నుంచి 85 శాతం అధికంగా రూ. 557 కోట్లు నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో టైటన్ షేరు బీఎస్ఈలో 0.5% నీరసించి రూ. 3,728 వద్ద ముగిసింది.

అంబుజా సిమెంట్ దూకుడు

రూ. 2,302 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ దిగ్గజం అంబుజా సిమెంట్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 4 రెట్లుపైగా జంప్‌చేసి రూ. 2,302 కోట్లను తాకింది. హైకోర్టు సానుకూల ఆదేశాల నేపథ్యంలో రూ. 1,697 కోట్లమేర ఆదాయపన్ను ప్రొవిజన్ రివర్సల్ కావడం ఇందుకు సహకరించింది. అదానీ గ్రూప్ దిగ్గజం గతేడాది(2024–25) ఇదే కాలంలో కేవలం రూ. 496 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 25 శాతం ఎగసి రూ. 9,130 కోట్లకు చేరింది. గత క్యూ2లో రూ. 7,305 కోట్ల టర్నోవర్ అందుకుంది. ఆదాయంలో సిమెంట్ బిజినెస్ నుంచి 20 శాతం అధికంగా రూ. 8,754 కోట్లు లభించగా.. రెడీ మిక్స్ కాంక్రీట్ విభాగం 57 శాతం వృద్ధితో రూ. 462 కోట్లకు చేరింది. మొత్తం వ్యయాలు 19 శాతం పెరిగి రూ. 8,376 కోట్లను తాకాయి. ఇతర ఆదాయంతో కలసి మొత్తం టర్నోవర్ 19 శాతం పుంజుకుని రూ. 9,432 కోట్లకు చేరింది. ఈ కాలంలో సిమెంట్ అమ్మకాలు 20 శాతం ఎగసి 16.6 మిలియన్ టన్నుల(ఎంటీ)ను తాకాయి. వెరసి కంపెనీ చరిత్రలోనే క్యూ2లో అత్యధిక సిమెంట్ విక్రయాలు సాధించినట్లు అంబుజా పేర్కొంది. కన్సాలిడేటెడ్ ఫలితాలలో అనుబంధ సంస్థ ఏసీసీ పనితీరు కలసి ఉంది. కంపెనీ సంఘీ ఇండస్ట్రీస్, పెన్నా ఇండస్ట్రీస్‌తోపాటు.. ఓరియంట్ సిమెంట్స్‌లో సైతం వాటా కలిగి ఉన్న సంగతి తెలిసిందే. కాగా.. ప్రస్తుత సమీక్షా కాలంలో అంబుజా స్టాండెలోన్ నికర లాభం రెండు రెట్లు ఎగసి రూ. 1,388 కోట్లకు చేరగా.. మొత్తం ఆదాయం 26 శాతం జంప్‌చేసి రూ. 5,139 కోట్లను అధిగమించింది.

ఫలితాల నేపథ్యంలో అంబుజా షేరు బీఎస్ఈలో 2.2 శాతం లాభపడి రూ. 577 వద్ద ముగిసింది.

గ్లాండ్ ఫార్మా లాభం ప్లస్ | రూ. 184 కోట్లు

న్యూఢిల్లీ: ఫార్మాస్యూటికల్ రంగ కంపెనీ గ్లాండ్ ఫార్మా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 12 శాతం వృద్ధితో రూ. 184 కోట్లను తాకింది. అనుబంధ సంస్థ సెనెక్సీ, సీడీఎంవో విభాగాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో హైదరాబాద్ ఫార్మా కంపెనీ రూ. 163 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం రూ. 1,406 కోట్ల నుంచి రూ. 1,487 కోట్లకు బలపడింది. కొత్త ప్రొడక్టుల విడుదల, సెనెక్సీ రికవరీ కారణంగా ద్వితీయార్ధంలో మరింత మెరుగైన పనితీరు చూపే వీలున్నట్లు కంపెనీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ శ్రీనివాస్.ఎస్ తెలియజేశారు. గ్లోబల్ సీడీఎంవో విస్తరణపై పెట్టుబడులు, క్లిష్టతర ఇంజెక్టబుల్స్, అత్యున్నత విభాగాలలో సామర్థ్య విస్తరణ దీర్ఘకాలంలో కంపెనీ వృద్ధికి సహకరించనున్నట్లు పేర్కొన్నారు.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 2.2% లాభపడి రూ. 1,972 వద్ద ముగిసింది.

లాభాల్లోకి వొకార్డ్ | రూ. 82 కోట్లు

న్యూఢిల్లీ: ఫార్మాస్యూటికల్ రంగ కంపెనీ వొకార్డ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2025–26) రెండో త్రైమాసికంలో టర్న్‌అరౌండ్ ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నష్టాలనువీడి రూ. 82 కోట్ల నికర లాభం ఆర్జించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 16 కోట్ల నష్టం ప్రకటించింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 818 కోట్ల నుంచి రూ. 782 కోట్లకు స్వల్ప వెనకడుగు వేసింది. దేశీ బిజినెస్ 3 శాతం వృద్ధితో రూ. 172 కోట్లకు చేరగా.. యూకే నుంచి 4 శాతం అధికంగా రూ. 313 కోట్లు సాధించింది.

ఫలితాల నేపథ్యంలో వొకార్డ్ షేరు బీఎస్ఈలో 10.4% జంప్‌చేసి రూ. 1,415 వద్ద ముగిసింది.

అరవింద్ ఫ్యాషన్స్ లాభం జూమ్ | రూ. 56 కోట్లు

న్యూఢిల్లీ: క్యాజువల్ వేర్, డెనిమ్ దుస్తుల కంపెనీ అరవింద్ ఫ్యాషన్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) రెండో త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 25 శాతం వృద్ధితో రూ. 56 కోట్లను అధిగమించింది. గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 45 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 11 శాతం పుంజుకుని రూ. 1,418 కోట్లకు చేరింది. అయితే మొత్తం వ్యయాలు సైతం 11 శాతం పెరిగి రూ. 1,343 కోట్లకు చేరాయి. కంపెనీ యూఎస్ పోలో అసోసియేషన్, యారో, టామీ హిల్‌ఫిగర్, ఫ్లయింగ్ మెషీన్ తదితర బ్రాండ్లతో రిటైల్ ఔట్‌లెట్లను నిర్వహించే విషయం విదితమే.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 11 శాతం దూసుకెళ్లి రూ. 558 వద్ద ముగిసింది.

టాటా కన్జూమర్ లాభం అప్ | రూ. 407 కోట్లు

న్యూఢిల్లీ: ఎఫ్ఎంసీజీ రంగ దిగ్గజం టాటా కన్జూమర్ ప్రొడక్ట్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025–26) రెండో త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జూలై–సెప్టెంబర్(క్యూ2)లో నికర లాభం 11 శాతం ఎగసి రూ. 407 కోట్లకు చేరింది. దేశీ అమ్మకాలు పుంజుకోవడం ఇందుకు సహకరించింది. టాటా గ్రూప్ దిగ్గజం గతేడాది(2024–25) ఇదే కాలంలో రూ. 367 కోట్లు ఆర్జించింది. మొత్తం ఆదాయం సైతం 18 శాతం జంప్‌చేసి రూ. 4,966 కోట్లను తాకింది. గత క్యూ2లో రూ. 4,214 కోట్ల టర్నోవర్ అందుకుంది. ఇతర ఆదాయంతో కలిసి మొత్తం టర్నోవర్ 17 శాతంపైగా ఎగసి రూ. 5,004 కోట్లను తాకింది. ఆదాయంలో టీ, కాఫీ, వాటర్ తదితర మొత్తం బ్రాండెడ్ బిజినెస్ నుంచి 17 శాతం అధికంగా రూ. 4,271 కోట్లు లభించగా.. వీటిలో దేశీ విభాగం అమ్మకాలు 18 శాతం వృద్ధితో రూ. 3,122 కోట్లను దాటాయి. అంతర్జాతీయ బ్రాండెడ్ బిజినెస్ 15 శాతం బలపడి రూ. 1,288 కోట్లకు చేరగా.. నాన్‌బ్రాండెడ్ విభాగం 27 శాతం జంప్‌చేసి రూ. 590 కోట్లను అధిగమించింది. కాగా.. మొత్తం వ్యయాలు 17 శాతం పెరిగి రూ. 4,481 కోట్లకు చేరాయి.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 3 శాతం లాభపడి రూ. 1,200 వద్ద ముగిసింది.

పోరాడి ఓడిన రాజా రిత్విక్, లలిత్ బాబు

రాజా రిత్విక్

లలిత్ బాబు

పనాజీ: ప్రపంచకప్ పురుషుల చెస్ టోర్నమెంట్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న తెలంగాణ గ్రాండ్‌మాస్టర్ రాజా రిత్విక్... ఆంధ్రప్రదేశ్ గ్రాండ్ మాస్టర్ ఎంఆర్ లలిత్ బాబులకు నిరాశ ఎదురైంది. ఈ ఇద్దరు గ్రాండ్‌మాస్టర్లు తీవ్రంగా పోరాడినా... తొలి రౌండ్ అడ్డంకిని దాటలేకపోయారు. నొగెర్‌బెక్ కాజీ బెక్ (కజకిస్తాన్)తో జరిగిన తొలి రౌండ్‌లో రాజా రిత్విక్ 'టైబ్రేక్'లో 2–4తో... మాక్స్ వార్మెర్‌డామ్ (నెదర్లాండ్స్)తో జరిగిన తొలి రౌండ్‌లో లలిత్ బాబు 'టైబ్రే క్'లో 2–4తో ఓడిపోయారు. ఆదివారం నిర్ణీత రెండు క్లాసికల్ గేమ్‌ల తర్వాత 1–1తో సమంగా ఉండటంతో... విజేతను నిర్ణయించేందుకు సోమవారం 'టైబ్రేక్' గేమ్‌లు ఆడించారు. నిబంధనల ప్రకారం ముందుగా 15 నిమిషాల నిడివిగల రెండు ర్యాపిడ్ గేమ్‌లు నిర్వహించారు. నొగెర్‌బెక్‌తో జరిగిన తొలి గేమ్‌లో రాజా రిత్విక్ 42 ఎత్తుల్లో ఓడిపోయాడు. అయితే రెండో గేమ్‌లో రిత్విక్ 52 ఎత్తుల్లో గెలిచాడు. దాంతో టైబ్రేక్‌లో స్కోరు 1–1తో సమమైంది. దాంతో ఫలితం తేలేందుకు ఈసారి 10 నిమిషాల నిడివిగల మరో రెండు గేమ్‌లు ఆడించారు. తొలి గేమ్‌లో నొగెర్‌బెక్ 43 ఎత్తుల్లో గెలిచి 2–1తో ఆధిక్యంలోకి వెళ్లాడు. కానీ రెండో గేమ్‌లో రిత్విక్ 42 ఎత్తుల్లో గెలవడంతో స్కోరు 2–2తో సమమైంది. దాంతో ఈసారి 5 నిమిషాల నిడివిగల రెండు గేమ్‌లు ఆడించారు. తొలి గేమ్‌లో రిత్విక్ 71 ఎత్తుల్లో ఓడిపోయాడు. బరిలో నిలవాలంటే రెండో గేమ్‌లో రిత్విక్ తప్పనిసరిగా గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయితే రెండో గేమ్‌లో రిత్విక్ 65 ఎత్తుల్లో ఓటమి పాలయ్యాడు. దాంతో నొగెర్‌బెక్ టైబ్రేక్‌లో 4–2తో విజయాన్ని అందుకొని రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టాడు. మరోవైపు వార్మెర్‌డామ్‌తో జరిగిన 15 నిమిషాల నిడివిగల టైబ్రేక్ తొలి గేమ్‌లో లలిత్‌బాబు 30 ఎత్తుల్లో నెగ్గాడు. రెండో గేమ్‌ను 'డ్రా' చేసుకున్నా లలిత్ బాబు ముందంజ వేసేవాడు. కానీ రెండో గేమ్‌లో వార్మెర్‌డామ్ 40 ఎత్తుల్లో గెలిచి స్కోరును 1–1తో సమం చేశాడు. ఇక 10 నిమిషాల నిడివిగల తొలి గేమ్‌లో వార్మెర్‌డామ్ 46 ఎత్తుల్లో నెగ్గి 2–1తో ఆధిక్యంలోకి వెళ్లాడు. అయితే రెండో గేమ్‌లో లలిత్ బాబు 50 ఎత్తుల్లో గెలిచి స్కోరును 2–2తో సమం చేశాడు. ఇక 5 నిమిషాల నిడివిగల తొలి గేమ్‌లో వార్మెర్‌డామ్ 47 ఎత్తుల్లో విజయం సాధించి 3–2తో ఆధిక్యాన్ని సంపాదించాడు. బరిలో నిలవాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన రెండో గేమ్‌లో లలిత్ బాబు 61 ఎత్తుల్లో ఓడిపోయాడు. దాంతో వార్మెర్‌డామ్ 4–2తో గెలిచి రెండో రౌండ్‌లోకి ప్రవేశించాడు. భారత్‌కే చెందిన గ్రాండ్‌మాస్టర్లు ఎస్ఎల్ నారాయణన్, దీప్తాయాన్ ఘోష్ టైబ్రేక్ ర్యాపిడ్ గేముల్లో తమ ప్రత్యర్థులను ఓడించి రెండో రౌండ్‌లోకి అడుగు పెట్టారు.

రిత్విక్ జోడీ సంచలనం

సాక్షి, హైదరాబాద్: మొసెల్లి ఓపెన్ ఏటీపీ–250 టెన్నిస్ టోర్నమెంట్‌లో భారత డేవిస్‌కప్ జట్టు సభ్యుడు, హైదరాబాద్ ప్లేయర్ బొల్లిపల్లి రిత్విక్ చౌదరీ సంచలనం సృష్టించాడు. అర్జున్ ఖడే (భారత్)తో కలిసి ఈ టోర్నీలో పురుషుల డబుల్స్ విభాగంలో పోటీపడుతున్న రిత్విక్ తొలి రౌండ్‌లో టాప్ సీడ్ జోడీని బోల్తా కొట్టించాడు. తొలి రౌండ్‌లో రిత్విక్–అర్జున్ ద్వయం 3–6, 6–3, 10–7తో 'సూపర్ టైబ్రేక్'లో టాప్ సీడ్ ఆండ్రీ గొరాన్సన్ (స్వీడన్)–జాన్ జిలిన్‌స్కీ (పోలాండ్) జంటను ఓడించింది. 73 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్–అర్జున్ జోడీ మూడు ఏస్‌లు సంధించి, ఒక్క డబుల్ ఫాల్ట్ కూడా చేయలేదు. తొలి సర్వీస్‌లో 37 పాయింట్లకుగాను 26 పాయింట్లు... రెండో సర్వీస్‌లో 16 పాయింట్లకుగాను 14 పాయింట్లు సాధించింది. తమ సర్వీస్‌ను ఒకసారి కోల్పోయి, ప్రత్యర్థి సర్వీస్‌ను ఒకసారి బ్రేక్ చేసింది.

విహారి అజేయ శతకం

త్రిపుర 273/7 ● రంజీ ట్రోఫీ రౌండప్

విహారి

అగర్తలా: త్రిపుర జట్టుకు ప్రాతినిథ్యం వహిస్తున్న ఆంధ్రప్రదేశ్ బ్యాటర్ హనుమ విహారి (210 బంతుల్లో 121 బ్యాటింగ్; 17 ఫోర్లు, 1 సిక్స్) అజేయ శతకంతో కదంతొక్కాడు. రంజీ ట్రోఫీలో బెంగాల్‌తో జరుగుతున్న గ్రూప్ 'సి' మ్యాచ్‌లో త్రిపుర జట్టుకు తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం కట్టబెట్టేందుకు ఆంధ్ర బ్యాటర్ ఒంటరి పోరాటం చేస్తున్నాడు. మూడో రోజు ఆట ముగిసే సమయానికి త్రిపుర తొలి ఇన్నింగ్స్‌లో 78 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 273 పరుగులు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు బిక్రమ్ కుమార్ (19), హృతిరాజ్ రాయ్ (5), శ్రీదమ్ పాల్ (6) సహా మిడిలార్డర్‌లో బిక్రమ్‌జీత్ (0), స్వప్నిల్ సింగ్ (4) తీవ్రంగా నిరాశపరిచారు. దీంతో 53 పరుగులకే 5 వికెట్లను కోల్పోయిన త్రిపుర పీకల్లోతు కష్టాల్లో పడింది. ఇలాంటి క్లిష్ట సమయంలో హనుమ విహారి అన్నీతానై ఇన్నింగ్స్‌కు చుక్కానిలా మారాడు. లోయర్ ఆర్డర్ బ్యాటర్లు సెంతూ సర్కార్ (20; 3 ఫోర్లు), విజయ్ శంకర్ (34; 4 ఫోర్లు), మురాసింగ్ (42 బ్యాటింగ్; 7 ఫోర్లు)ల అండతో ఇన్నింగ్స్‌ను నడిపించాడు. మొదట సెంతూ సర్కార్‌తో ఆరో వికెట్‌కు 40 పరుగులు జోడించిన విహారి... ఏడో వికెట్‌కు విజయ్ శంకర్‌తో కలిసి 109 పరుగులు జతచేశాడు. అనంతరం హనుమ విహారి... టెయిలెండర్, కెప్టెన్ మణిశంకర్ మురాసింగ్ (75 బంతుల్లో 42 బ్యాటింగ్; 7 ఫోర్లు)తో కలిసి అబేధ్యమైన ఎనిమిదో వికెట్‌కు 73 పరుగులు జోడించాడు. ప్రస్తుతం త్రిపుర ఇంకా 63 పరుగులు వెనుకడి ఉంది. ఈ పరుగులు సాధించేందుకే విహారి పట్టుదలగా పోరాడుతున్నాడు. కైఫ్‌కు 4 వికెట్లు దక్కాయి. అంతకుముందు 336/9 ఓవర్‌నైట్ స్కోరుతో సోమవారం తొలిఇన్నింగ్స్‌ను కొనసాగించిన బెంగాల్ పరుగు మాత్రమైన జత చేయకుండానే అదేస్కోరు వద్దే ఆలౌటైంది.

దీపక్ హుడా డబుల్ సెంచరీ

జైపూర్: ముంబైతో జరుగుతున్న గ్రూప్ 'డి' మ్యాచ్‌లో రాజస్తాన్ బ్యాటర్ దీపక్ హుడా (335 బంతుల్లో 248; 22 ఫోర్లు, 2 సిక్స్‌లు) తన సెంచరీని డబుల్ సెంచరీగా మలిచాడు. కార్తీక్ శర్మ (192 బంతుల్లో 139; 13 ఫోర్లు, 3 సిక్స్‌లు) శతకం సాధించాడు. దీంతో 337/4 ఓవర్‌నైట్ స్కోరుతో మూడో రోజు ఆట కొనసాగించిన రాజస్తాన్ 153.3 ఓవర్లలో 617/6 స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. ఐదో వికెట్‌కు హుడా, కార్తీక్‌లిద్దరు కలిసి 265 పరుగులు జోడించారు. దీంతో రాజస్తాన్‌కు తొలిఇన్నింగ్స్‌లో 363 పరుగుల కీలక భాగస్వామ్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన ముంబై ఆట నిలిచే సమయానికి వికెట్ నష్టపోకుండా 89 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ (56 బ్యాటింగ్; 8 ఫోర్లు) రెండో ఇన్నింగ్స్‌లోనూ అర్ధసెంచరీ సాధించాడు. మరో ఓపెనర్ ముషీర్ ఖాన్ (32 బ్యాటింగ్; 5 ఫోర్లు), జైస్వాల్ క్రీజులో ఉన్నారు.

హైదరాబాద్ లక్ష్యం 344

మిలింద్

నదౌన్: గ్రూప్ 'డి'లో హైదరాబాద్‌పై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని సంపాదించిన హిమాచల్ ప్రదేశ్ గెలుపే లక్ష్యంగా రెండో ఇన్నింగ్స్‌లో చకచకా పరుగులు చక్కబెట్టింది. మొదట హైదరాబాద్ 274/8 ఓవర్‌నైట్ స్కోరుతో తొలిఇన్నింగ్స్‌ను కొనసాగించిన హైదరాబాద్ కేవలం 4 పరుగులే చేసి 278 వద్ద ఆలౌటైంది. దీంతో హిమాచల్ ప్రదేశ్‌కు 40 పరుగుల ఆధిక్యం లభించింది. అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆడిన హిమాచల్ వన్డేను తలపించేలా వేగంగా పరుగులు రాబట్టింది. కేవలం 70.2 ఓవర్లలోనే 303 పరుగులు చేసి ఆలౌటైంది. ఆకాశ్ వశిష్ట్ (169 బంతుల్లో 101 నాటౌట్; 10 ఫోర్లు) శతక్కొట్టగా, ఏకాంత్ సేన్ (68; 9 ఫోర్లు, 1 సిక్స్), మయాంక్ డాగర్ (52; 6 ఫోర్లు) అర్ధసెంచరీలు సాధించారు. సీవీ మిలింద్ 3, పున్నయ్య 2 వికెట్లు తీశారు. తర్వాత 344 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన హైదరాబాద్ మూడో రోజు ఆట నిలిచే సమయానికి 8 పరుగులు చేసింది. తన్మయ్ (4 బ్యాటింగ్), అభిరత్ (4 బ్యాటింగ్) క్రీజులో ఉన్నారు.

శాసించేస్థితిలో ఆంధ్ర

విజయ్

కటక్: గ్రూప్ 'ఎ'లో ఒడిశాతో జరుగుతున్న మ్యాచ్‌లో ఆంధ్ర జట్టు మ్యాచ్‌ను శాసించేస్థితిలో నిలిచింది. మూడో రోజు 80/4 ఓవర్‌నైట్ స్కోరుతో తొలిఇన్నింగ్స్‌ను కొనసాగించిన ఒడిశా జట్టు ఏటికి ఎదురీదలేక 151 పరుగులకే ఆలౌటైంది. సందీప్ పట్నాయక్ (58; 10 ఫోర్లు) రాణించాడు. సాయితేజ, సౌరభ్, విజయ్ తలా 3 వికెట్లు తీశారు. ఢిల్లీకి 324 పరుగుల భారీ ఆధిక్యం లభించడంతో ఒడిశా ఫాలోఆన్ ఆడాల్సి వచ్చింది. ఆట నిలిచే సమయానికి 58 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. టాపార్డర్ బ్యాటర్లు గౌరవ్ చౌదరి (79 బ్యాటింగ్; 10 ఫోర్లు), స్వస్తిక్ సమల్ (36), సందీప్ రాణించారు. ఒడిశా ఇన్నింగ్స్ పరాభవం నుంచి తప్పించుకోవాలంటే ఇంకా 134 పరుగులు చేయాల్సి వుండగా, చేతిలో 8 వికెట్లున్నాయి.

సినెర్... మళ్లీ నంబర్‌వన్

పారిస్ ఓపెన్ విన్నర్స్ ట్రోఫీతో సినెర్

రోమ్: ఈ ఏడాది అద్భుతమైన ఫామ్‌లో ఉన్న ఇటలీ స్టార్ యానిక్ సినెర్ మళ్లీ ప్రపంచ నంబర్‌వన్ ర్యాంక్‌ను సొంతం చేసుకున్నాడు. సోమవారం విడుదల చేసిన అసోసియేషన్ ఆఫ్ టెన్నిస్ ప్రొఫెషనల్స్ (ఏటీపీ) పురుషుల సింగిల్స్ ర్యాంకింగ్స్‌లో సినెర్ టాప్ ర్యాంక్‌ను అందుకున్నాడు. ఆదివారం ముగిసిన పారిస్ ఓపెన్ మాస్టర్స్ సిరీస్–1000 టోర్నీలో సినెర్ విజేతగా నిలిచాడు. దాంతో రెండు నెలల తర్వాత కార్లోస్ అల్‌కరాజ్ (స్పెయిన్)ను రెండో స్థానానికి నెట్టేసి సినెర్ మళ్లీ అగ్రస్థానానికి చేరుకున్నాడు. ప్రస్తుతం సినెర్ ఖాతాలో 11,500 పాయింట్లు... అల్‌కరాజ్ ఖాతాలో 11,250 పాయింట్లున్నాయి. అయితే సినెర్ 'టాప్' ర్యాంక్‌లో కేవలం వారం రోజులపాటే ఉండనున్నాడు. ఏటీపీ ర్యాంకింగ్స్ పాయింట్ల కూడికలు తీసివేతలతో వచ్చే సోమవారం అల్‌కరాజ్ మళ్లీ నంబర్‌వన్ కానున్నాడు. ఈ ఇద్దరిలో ఈ సీజన్‌ను నంబర్‌వన్ ర్యాంక్‌తో ముగిస్తారో ఏటీపీ ఫైనల్స్ టోర్నీ తర్వాత తెలుస్తుంది.

హాకీ శతాబ్ది వేడుకలకు వేళాయె...

- ఈనెల 7న దేశవ్యాప్తంగా కార్యక్రమాలు
- కేంద్ర క్రీడల మంత్రి మాండవీయ ప్రకటన

న్యూఢిల్లీ: భారత హాకీ శత వసంత వేడుకల్ని ఘనంగా నిర్వహించేందుకు కేంద్ర క్రీడా శాఖ ఏర్పాట్లు చేస్తోంది. 1925లో భారత హాకీ సంఘం జట్టు ఆవిర్భవించింది. ఈ ఏడాదితో సెంచరీ పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో 100 ఏళ్ల మైలురాయిని పురస్కరించుకొని భారత హాకీ శతాబ్ది వేడుకలు నిర్వహించనుంది. హాకీ ఇండియా (హెచ్ఐ)తో కలిసి దేశవ్యాప్తంగా వేడుకలు జరుపుతామని కేంద్ర క్రీడల మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు. ఈ నెల 7న ఇక్కడి మేజర్ ధ్యాన్‌చంద్ జాతీయ స్టేడియంలో భారత హాకీ శతాబ్ది పండగకు జేగంట మోగుతుందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా దేశంలోని 550 పైచిలుకు జిల్లాల్లో ఒకేసారి 1400 హాకీ మ్యాచ్‌ల్ని నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. లింగ సమానత్వం, జట్టు సమష్టి కృషికి నిదర్శనంగా జరిగే ఈ పోటీల్లో 36 వేలకు మందికి పైగా ప్లేయర్లు పాల్గొంటారు. 'మన హాకీ మనకెంతో గర్వకారణం. మన వారసత్వానికి, వైభవానికి సూచిక. జాతి మొత్తానికి పండగ. శతాబ్ది ఉత్సావాలను పురస్కరించుకొని మన హాకీ దిగ్గజాలను మనసారా స్మరించుకోవాలి. వేనోళ్ల కీర్తించాలి. వారి ప్రేరణతో తర్వాతి తరాలు ముందడుగు వేయాలి. భారత్‌లో హాకీ ఓ ఆట మాత్రమే కాదు. అంతకుమించిన వైభోగం. జట్టు స్ఫూర్తికి, సమష్టితత్వానికి నిదర్శనం హాకీ. ఈ వేడుకల ద్వారా మరెంతో మంది బాలబాలికలు హాకీ తారలుగా వెలుగులోకి రావాలని ఆశిద్దాం' అని మాండవీయ అన్నారు. హాకీ ఇండియా అధ్యక్షుడు దిలీప్ టిర్కీ మాట్లాడుతూ శతాబ్ది వేడుకలు భారత హాకీ ఘనమైన వారసత్వానికి ప్రతీకగా నిర్వహిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాకీ ఇండియా జనరల్ సెక్రటరీ భోళానాథ్ సింగ్, ధ్యాన్‌చంద్ కుమారుడు అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రోమ్‌లోని మధ్యయుగం నాటి 'టోర్ డీ కొంటి' టవర్‌లో కొంత ధ్వంసమైంది. సోమవారం ఆ శిథిలాల దుమ్ముధూళి టవర్‌ను కమ్మేశాయి

అమెరికాలోని బోస్టన్‌లో ఉన్న న్యూ ఇంగ్లండ్ అక్వేరియంలో సదరన్ రాక్‌హోపర్ రకం పెంగ్విన్లతో సీనియర్ శిక్షకురాలు మియా లూజియెట్టి

జర్మనీలోని సావర్‌ల్యాండ్ ప్రాంతంలో ఉన్న సుందరమైన ఫర్ చెట్ల ఫాం ఇది. క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ ట్రీలుగా ఇళ్లలో వీటినే అలంకరించుకుంటారు

లోకల్ గ్యాంగ్ హాలీవుడ్ రేంజ్ చోరీ

అది పారిస్‌లోని ప్రపంచంలోనే అత్యధికులు సందర్శించే మ్యూజియం.. కళలు, చరిత్రకు ప్రతీకగా నిలిచే లూవ్రె మ్యూజియం. అలాంటి చోట గత నెలలో జరిగిన 88 మిలియన్ యూరోలు (సుమారు రూ. 760 కోట్లు) విలువైన ఆభరణాల చోరీ యావత్ ఫ్రాన్స్‌ను, ప్రపంచాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. అయితే, ఈ అత్యంత నాటకీయమైన దోపిడీకి పాల్పడింది.. అంతర్జాతీయ వ్యవస్థీకృత నేరగాళ్ల ముఠా కాదని, సాధారణ చిల్లర దొంగలని పారిస్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రకటించడం విస్మయపరిచింది.

సినిమాను తలపించే దొంగతనం

దోపిడీ జరిగిన తీరు చూస్తే, అది పక్కా ప్రొఫెషనల్స్ పనే అని అంతా భావించారు. ఎందుకంటే, ఆ రోజు ఉదయం 9.30 గంటలకు, మ్యూజియాన్ని సందర్శకుల కోసం తెరిచిన కొద్దిసేపటికే దొంగలు లోపలికి చొరబడ్డారు.

లిఫ్ట్‌తో ఎంట్రీ

నలుగురు దొంగలు దొంగిలించిన మెకానికల్ లిఫ్ట్ వాహనం సాయంతో మ్యూజియం బాల్కనీకి చేరుకున్నారు.

4 నిమిషాల్లో క్లీన్ స్వీప్

అక్కడి నుంచి నేరుగా 'గ్యాలరీ డి అపోలో'లోకి దూరి, డిస్క్ కట్టర్ ఉపయోగించి ప్రదర్శన షో కేసులను పగలగొట్టారు. కేవలం నాలుగు నిమిషాల వ్యవధిలో అత్యంత విలువైన 8 నగలను దోచుకున్నారు.

స్కూటర్లపై పరారీ

ఉదయం 9.38 గంటలకు దొంగలు బయట సిద్ధంగా ఉంచిన రెండు స్కూటర్లపై పరారై, ఆ తర్వాత కార్లలోకి మారి పారిపోయారు. ఈ హడావిడిలో దొంగలు దొంగిలించిన ఒక కిరీటాన్ని మాత్రం కింద పడేసి వెళ్లారు. మిగతా ఏడు నగలు ఇప్పటికీ దొరకలేదు.

నలుగురు పట్టివేత

అరెస్ట్ అయిన నలుగురిలో.. ముగ్గురు పురుషులు, ఒక మహిళ పారిస్‌కు ఉత్తరాన ఉన్న పేద ప్రాంతమైన సీన్–సెయింట్–డెనిస్‌లో నివసించే స్థానికులేనని పారిస్ ప్రాసిక్యూటర్ లారె బెకో స్పష్టం చేశారు. అరెస్ట్ అయిన ఇద్దరు పురుషులు గతంలో కూడా అనేక దొంగతనం కేసుల్లో శిక్ష అనుభవించినట్టు పోలీసుల రికార్డుల్లో ఉంది. వీరు వృత్తిపరమైన చిల్లర నేరగాళ్లే తప్ప, అంతర్జాతీయ మాఫియా ముఠాలకు చెందిన వారు కారు. వీరిలో ఒక జంట మాత్రం తమకు ఈ దొంగతనంతో సంబంధం లేదని వాదిస్తోంది. అరెస్టయిన ఇద్దరు పురుషులు మాత్రం.. తమ ప్రమేయాన్ని పాక్షికంగా అంగీకరించారు. ఈ నలుగురు కాక, ఈ దొంగతనాన్ని అమలు చేసిన ఒక వ్యక్తి ఇప్పటికీ పరారీలో ఉన్నాడు.

చారిత్రక నగలు

చోరీ చేసిన ఆభరణాలలో.. ఎంప్రెస్ యూజీనీ (నెపోలియన్ III భార్య) ధరించిన బంగారు కిరీటం, మేరీ–లూయిస్ నెక్లెస్, చెవి పోగులు వంటి అత్యంత చారిత్రక విలువైన వస్తువులు ఉన్నాయి. దొంగిలించిన వస్తువులు ఇప్పటికే విదేశాలకు తరలిపోయి ఉండవచ్చని ఆందోళన చెందుతున్నప్పటికీ.. వాటిని భద్రంగా తిరిగి స్వాధీనం చేసుకుంటామన్న ఆశాభావాన్ని ప్రాసిక్యూటర్ వ్యక్తం చేశారు. ఈ సంఘటన తర్వాత, ఫ్రాన్స్ దేశంలోని ఇతర సాంస్కృతిక సంస్థల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. అంతేకాక, లూవ్రె మ్యూజియం నిర్వాహకులు.. తమ విలువైన ఆభరణాలలో కొన్నింటిని మరింత భద్రత కోసం బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్స్‌కు తరలించారు. ఏదేమైనా, చరిత్రలో, ఈ సైన్–సెయింట్–డెనిస్ గ్యాంగ్ తమ 'మెకానికల్ లిఫ్ట్', 'స్కూటర్ ఎస్కేప్' స్టైయిల్‌తో ఒక నవ్వుల పేజీని లిఖించింది!

– సాక్షి, నేషనల్ డెస్క్

ఇండియా గేట్ గాయబ్!

మసకమసగ్గా కనిపిస్తున్న ఇండియా గేట్

కమ్మేసిన కాలుష్యపు పొగ మంచు
- కనిపించని యుద్ధ స్మారక చిహ్నం
- సోషల్ మీడియాలో వీడియో వైరల్
- ఢిల్లీ కాలుష్యంపై సర్వత్రా ఆందోళన

ఢిల్లీలోని ఇండియా గేట్ అదృశ్యమైంది.. మీరు చదివింది నిజమే.. ఆన్‌లైన్‌లో చక్కర్లు కొడుతున్న ఒక వీడియోను చూస్తే మీరూ ఏకీభవిస్తారు. ఢిల్లీలో గాలి నాణ్యత సూచీ (ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్) ఆందోళనకర స్థాయికి చేరుకుంటోంది. ఢిల్లీలో అక్టోబర్ 1వ తేదీ.. శనివారం ఇండియా గేట్ ప్రాంతంలో ఏక్యూఐ 295గా నమోదైంది. అదే సమయంలో కమ్ముకున్న దట్టమైన పొగమంచు వెనుక ఇండియా గేట్ అదృశ్యమైనట్టు అనిపించింది. దీనికి సంబంధించిన ఒక వీడియో ఆన్‌లైన్‌లో విపరీతంగా వైరల్ అయ్యింది.

కలకలం రేపిన వీడియో

ఇండియా గేట్ దేశంలోనే అత్యంత గర్వించదగిన యుద్ధ స్మారక చిహ్నాలలో ఒకటి. అయితే ఆన్‌లైన్‌లో చక్కర్లు కొట్టిన ఒక వీడియో చూశాక.. ఇండియా గేట్ మాయమైపోయిందా? అన్న ప్రశ్న ఉత్పన్నమైంది. నిజానికి ఇండియా గేట్ ఎక్కడికీ పోలేదు. దట్టమైన పొగమంచులో ఆ కట్టడం చిక్కుపోవడంతో అదృశ్యమైనట్లు అనిపించింది. ఈ వీడియో క్లిప్ మసకగా కనిపించింది. పసుపు రంగు లైట్‌బీమ్‌లు మినహా, ఇండియా గేట్ క్లిప్‌లోని మిగిలిన భాగం మసకగా ఉంది. ఏఎన్‌ఐ వివరాల ప్రకారం, ఈ సంఘటన అక్టోబర్ 1వ తేదీ శనివారం సాయంత్రం జరిగింది. సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ప్రకారం, ఆ సమయంలో గాలి నాణ్యత సూచీ (ఏక్యూఐ) 295 వద్ద నమోదైంది. ఇది అత్యంత సాధారణ స్థాయి కిందకు వస్తుంది.

నెటిజన్ల మండిపాటు

వీడియో వైరలైన వెంటనే నెటిజన్లు స్పందించడం ప్రారంభించారు. చాలా మంది.. కాలుష్యం కారణంగా ఢిల్లీ ప్రజలు, జంతువులలో తలెత్తే అనారోగ్యం, భవిష్యత్తు సమస్యల గురించి ఆందోళన వ్యక్తం చేశారు. మిగిలిన వారు.. కాలుష్య కారకాలపై కఠినమైన చట్టాలు చేయాలని డిమాండ్ చేశారు. 'ప్రభుత్వం సంఖ్యలను తారుమారు చేయడంలో, ఢిల్లీ స్థానాన్ని మార్చడంలో బిజీగా ఉంది. వాళ్లు ఎందుకు పట్టించుకుంటారు?'.. అని ఒక వ్యక్తి ప్రశ్నించాడు. 'మనకు సిగ్గుచేటు.. ఇంకా ఈ రోజు కూడా బాణసంచా కాల్చుతున్నారు'.. అని మరో నెటిజన్ వ్యాఖ్యానించాడు. 'రాజధానిని మార్చడం చాలా అవసరం. కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలను దేశవ్యాప్తంగా తరలించాలి. ఢిల్లీ ప్రవేశానికి తప్పనిసరిగా విద్యుత్ వాహనాలను వినియోగించాలన్న నిబంధన అమలు చేయాలి'.. అని మరొకరు డిమాండ్ చేశారు. 'ఇది ఢిల్లీలో ప్రతి అక్టోబర్–నవంబర్ మాసాల్లో సర్వసాధారణ సమస్యగా మారుతోంది. వరి పొలాల వ్యర్థాలను కాల్చడం, నిర్మాణ ధూళి, వాహనాల ఉద్గారాలు, తక్కువ ఆక్సిజన్ తదితర పరిస్థితుల వల్ల ఏర్పడిన సంక్లిష్టత ఇది. దీనికి నిర్మాణాత్మక పరిష్కారాలు అవసరం'.. అని ఒక నెటిజన్ అభిప్రాయపడ్డాడు. ప్రస్తుతం, ఏక్యూఐ.ఇన్ మానిటర్ ప్రకారం, ఢిల్లీ నగరం మొత్తం ఏక్యూఐ 244గా నమోదైంది. ఇది అత్యంత కాలుష్య తీవ్రతను తెలియజేస్తోంది.

– సాక్షి, నేషనల్ డెస్క్

బందీలైన భారతీయుల కోసం ముమ్మర యత్నాలు

భారత్‌లో సూడాన్ రాయబారి అబ్దల్లా అలీ హామీ

న్యూఢిల్లీ: సూడాన్ సైన్యం, సూడాన్ పారామిలటరీ విభాగాల మధ్య నెలల తరబడి జరుగుతున్న అంతర్యుద్ధంతో రావణకాష్టంగా కాలిపోతున్న సూడాన్‌లో చిక్కుకుపోయిన, బందీలుగా మారిన భారతీయులను విడిపించేందుకు ప్రయత్నిస్తామని ఆ దేశ ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ మేరకు భారత్‌లో సూడాన్ రాయబారి మొహమ్మద్ అబ్దల్లా అలీ ఎల్తోమ్ సోమవారం ఢిల్లీలో మాట్లాడారు. ''పారామిలటరీ అయినా ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్(ఆర్ఎస్ఎఫ్) వద్ద బందీగా ఉన్న భారతీయుడిని విడిపించి సురక్షితంగా తీసుకొచ్చేందుకు భారత విదేశాంగశాఖతో నిరంతరం సంప్రతింపులు జరుపుతున్నాం. గతంలోనూ మా దేశంలోని ఇతర నగరాల్లో భారతీయులు చిక్కుకుపోతే వారిని కాపాడేందుకు భారత విదేశాంగశాఖతో కలిసి పనిచేశాం''అని ఆయన చెప్పారు. అల్ ఫషీర్ పట్టణంలో ఉంటున్న 36 ఏళ్ల భారతీయుడు ఆదర్శ్ బెహెరాను ఆర్ఎస్ఎఫ్ బలగాలు కిడ్నాప్ చేసి తమకు పట్టున్న న్యాలా నగరానికి తరలించాయి. ఆదర్శ్ స్వస్థలం ఒడిశాలోని జగత్‌సింగ్పూర్ జిల్లా. ''ప్రస్తుతం సూడాన్‌లో ఏం జరుగుతుందో ఊహించం అసాధ్యం. అతడిని బలగాలు బాగానే చూసుకుంటాయని ఆశిస్తున్నాం. త్వరలోనే ఆయనను విడుదల చేయగలమని భావిస్తున్నా. సంక్షోభకాలంలోనూ భారత్ మాకు మానవతాసాయం అందించింది. గతంలో వైద్య, ఆహార సామగ్రి అందించి మమ్మల్ని ఆదుకుంది. ఇరుదేశాల మధ్య సత్సంబంధాలే ఉన్నాయి. సూడాన్ త్వరలో పునరుద్దరణ దశకు చేరుకుంటుంది. అప్పుడు పునరుజ్జీవన క్రతువులో భారత్ కీలకపాత్ర పోషిస్తుంది''అని ఆయన అన్నారు.

ఎందుకీ అంతర్యుద్ధం?

2021 అక్టోబర్‌లో సైనిక తిరుగుబాటుతో ప్రజాస్వామ్యం కుప్పకూలింది. ఆ తర్వాత పారామిలిటరీ గ్రూపు ఆర్ఎస్ఎఫ్‌తో సైన్యానికి విభేదాలు పెరిగాయి. రాపిడ్ సపోర్ట్ ఫోర్స్ దళాన్ని సైన్యంలో విలీనం చేసేందుకు ప్రతిపాదన రూపొందించారు. ఇందుకు ఆర్ఎస్ఎఫ్ ససేమిరా అంది. దంతో ఆర్మీ, పారామిలిటరీ బలగాల మధ్య ఘర్షణ పెరిగింది. దీంతో ఇరు వర్గాలు మెషీన్ గన్‌లు అమర్చిన ట్రక్కులు, సైనికులతో పరస్పర కాల్పులు, దాడులకు తెగబడ్డాయి. దంతో ఆనాటి నుంచి ఇప్పటిదాకా వేలాది మంది చనిపోయారు. కోటి మంది సూడాన్‌ను వెళ్లిపోయినట్లు ఓ అంచనా.

రాజకీయాలకు అతీతంగా పనిచేయండి

ఉత్తరాఖండ్ ఎమ్మెల్యేలకు రాష్ట్రపతి ముర్ము పిలుపు

డెహ్రాడూన్: ప్రభుత్వం, ప్రజలకు మధ్య కీలకమైన వారధులు శాసనసభ్యులేనని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చెప్పారు. ప్రజాసంక్షేమానికి, ముఖ్యంగా అణగారిన వర్గాల వారి అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు రాజకీయాలకు అతీతంగా శ్రద్ధతో పనిచేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఉత్తరాఖండ్ శాసనసభ రజతోత్సవాల సందర్భంగా ఏర్పాటైన ప్రత్యేక సమావేశంలో సోమవారం ఆమె ప్రసంగించారు. మన పార్లమెంటరీ విధానంలో శాసన సభ ఎంతో కీలకమైందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు జవాబుదారీతనానికే అత్యధిక ప్రాధాన్యమిచ్చారని వివరించారు. అట్టడుగు స్థాయి వర్గాల ప్రజలకు దగ్గరగా ఉండి సేవ చేసే అవకాశం రావడాన్ని గొప్ప గౌరవంగా భావించాలని ఆమె చెప్పారు. సేవాభావంతో పనిచేస్తూ సమస్యలను చురుగ్గా పరిష్కరించే ఎమ్మెల్యేలకు, ప్రజలకు మధ్య విడదీయరాని విశ్వాసం, నమ్మకం ఏర్పడుతుందని రాష్ట్రపతి ముర్ము అన్నారు. రాజకీయాలను పక్కనబెట్టి ప్రజాసంక్షేమం కోసం అంకిత భావంతో పనిచేయాలని వారిని కోరారు. యువతరానికి అభివృద్ధి కార్యక్రమాల్లో అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. 25 ఏళ్ల ప్రస్థానంలో ఉత్తరాఖండ్ గణనీయమైన అభివృద్ధిని సాధించిందని ముర్ము చెప్పారు. పర్యావరణం, ఇంధనం, పర్యాటకం, ఆరోగ్యం, విద్య, మౌలిక వసతులు, డిజిటల్, అనుసంధానత అంశాల్లో లక్ష్యాలను సాధించిందని వివరించారు. హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండెక్స్‌లో అనేక పరామితులను మెరుగుపర్చుకుందని చెప్పారు. ఉద్యమకారిని సుశీలా బలుని, పర్వతారోహకురాలు బచేంద్రీ పాల్, చిప్కో ఉద్యమ నేత గౌరా దేవి, పర్యావరణవేత్త రాధా భట్, హాకీ క్రీడాకారిణి వందనా కటారియా ఇక్కడి వారేనన్నారు. ఉత్తరాఖండ్ అసెంబ్లీ మహిళా స్పీకర్‌గా రిటు ఖండూరి భూషణ్ పని చేయడం గర్వకారణమని తెలిపారు. అసెంబ్లీ ఇప్పటి దాకా 550కి పైగా బిల్లులను ఆమోదించడం కీలకమైన మైలురాయిగా ఆమె అభివర్ణించారు. ప్రకృతి వనరులను సంరక్షించుకుంటూ రాష్ట్రం ప్రగతి పథంలో మరింత ముందుకు సాగాలని రాష్ట్రపతి ముర్ము ఆకాంక్షించారు.

లా విద్యార్థులకు హాజరు అడ్డంకి కారాదు: ఢిల్లీ హైకోర్టు

న్యూఢిల్లీ: కనీస హాజరు లేదనే కారణంతో కాలేజీలు, యూనివర్సిటీలు లా విద్యార్థులను పరీక్షలు రాయకుండా అడ్డుకోవద్దని ఢిల్లీ హైకోర్టు సోమవారం స్పష్టం చేసింది. ఈ మేరకు తప్పనిసరి హాజరు నిబంధనలపై సమీక్ష చేపట్టాలని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించింది. సర్వ సాధారణంగా విద్యావిధానంలో ఉండే అటెండెన్స్ నిబంధనలను లా విద్యకు సంబంధించిన విషయాల్లో కఠినంగా అమలు చేయరాదంది. 2016లో హాజరు చాలినంత లేదని సెమిస్టర్ పరీక్షలను రాయనివ్వలేదనే నిస్పృహతో సుశాంత్ రొహిల్లా అనే లా విద్యార్థి బలవన్మరణం చెందిన ఘటనపై విచారణ సందర్భంగా హైకోర్టు ఈ మేరకు తీర్పు వెలువరించింది. న్యాయ విద్య కేవలం హాజరు, బోధనకు మాత్రమే పరిమితమైనది కాదని పేర్కొంది. తరగతి గదిలో బోధనతోపాటు ప్రాక్టికల్ శిక్షణ న్యాయవిద్యకు కీలకమని తెలిపింది. హాజరు తప్పనిసరి అనే నిబంధనతో ఒత్తిడికి గురై గతంలో విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడిన ఘటనలు అనేకం ఉన్నాయని తెలిపింది. ఇటువంటి వాటిని అడ్డుకునేందుకు యూజీసీ జారీ చేసిన నిబంధనలను విద్యాసంస్థలు అమలు చేయాలని హైకోర్టు తెలిపింది.

నేటి నుంచి ఓటర్ల జాబితా ప్రక్షాళన షురూ

12 రాష్ట్రాలు, యూటీల్లో మొదలు

న్యూఢిల్లీ: కేంద్ర ఎన్నికల సంఘం తలపోసిన ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) సర్వేలో భాగంగా 12 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మంగళవారం నుంచి ఓటర్ల జాబితాలో తప్పొప్పుల తనిఖీ ప్రక్రియ మొదలుకానుంది. ఈ రాష్ట్రాలు/యూటీల్లో మొత్తం 51 కోట్ల ఓటర్ల జాబితాకు సంబంధించిన ఎస్ఐఆర్ ప్రక్రియను వచ్చే ఏడాది ఫిబ్రవరి ఏడో తేదీకల్లా పూర్తిచేసి తుదిజాబితాను ప్రచురించనున్నారు. 7.42 కోట్ల పేర్లతో సెప్టెంబర్ 30న బిహార్‌లో తొలిసారిగా ఎస్ఐఆర్ పూర్తిచేశాక దేశంలో చేపట్టిన రెండో ఎస్ఐఆర్ ఇదే. అండమాన్ నికోబార్, లక్షద్వీప్ యూటీలు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, మధ్యప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్తాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల్లో ఒకేసారి ఎస్ఐఆర్ ప్రారంభిస్తారు.

ఇటు మూడు.. అటు 45

డెయిర్–అల్–బాలాహ్: ఈజిప్ట్, ఖతార్, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల మధ్యవర్తిత్వంలో అమల్లోకి వచ్చిన హమాస్–ఇజ్రాయెల్ కాల్పుల విరమణ ఒప్పందంలో మరో అడుగు ముందుకు పడింది. నెలల తరబడి తమ వద్ద నిర్బంధంలో ఉన్న ముగ్గురు బందీల మృతదేహాల అవశేషాలను ఇజ్రాయెల్ బలగాలకు హమాస్ అప్పగించిన మరుసటి రోజే ఇజ్రాయెల్ సేనలు 45 మంది పాలస్తీనియన్ల మృతదేహాలను అప్పగించింది. హమాస్ అప్పగించిన మూడు మృతదేహాలు రెండేళ్ల క్రితం వారి దాడిలో చనిపోయిన తమ సైనికులవేనని ఇజ్రాయెల్ ధృవీకరించింది. ''ఇప్పటిదాకా చాలా మృతదేహాలను ఇజ్రాయెల్ సేనల నుంచి స్వీకరించినా ఇప్పటిదాకా 75 మృతదేహాలనే గుర్తించాం. డీఎన్ఏ పరీక్షలు చేపట్టేందుకు సరిపడా కిట్‌లు ఇక్కడ లేవు. మృతదేహాల అవశేషాల ఫొటోలను ఆన్‌లైన్‌లో ఉంచుతున్నాం. తమవారి జాడ కోసం అన్వేషిస్తున్న కుటుంబాలు ఈ ఫొటోలను చూసి గుర్తించాలని కోరుతున్నాం''అని గాజా ఆరోగ్య మంత్రిత్వ శాఖ విజ్ఞప్తిచేసింది. మరోవైపు జైలులో పాలస్తీనియన్ బందీపై ఇజ్రాయెల్ సైనికుల లైంగిక దాడి దృశ్యాలను లీక్‌చేసిన సైనిక మహిళా లాయర్ మేజర్ జనరల్ యిఫాత్ తోమర్ యేరుషల్మీని ఇజ్రాయెల్ అరెస్ట్‌చేసింది.

తమిళనాడులో విద్యార్థినిపై గ్యాంగ్ రేప్

సాక్షి, చెన్నై: తమిళనాడులోని కోయంబత్తూరు విమానాశ్రయం సమీపంలో కారులో తన ప్రియుడితో పాటూ ఉన్న కళాశాల విద్యార్థినిపై ముగ్గురు కామాంధులు పైశాచికత్వం ప్రదర్శించారు. మదురైకి చెందిన 21 ఏళ్ల యువతి కోయంబత్తూరులోని ఓ కళాశాలలో డిగ్రీ చదువుతోంది. ఆదివారం రాత్రి 11 గంటల సమయంలో కోయంబత్తూరు ఒండిపుదుర్ ప్రాంతానికి చెందిన ప్రియుడితో కారులో బయటకు వచ్చింది. పీలమేడు విమానాశ్రయం వెనుక నిర్మానుష్య ప్రాంతంలో కారులో ఉన్న వారి వద్దకు మోటారు సైకిళ్లపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు వచ్చారు. కారులో ఉన్న యువకుడిని స్పృహ తప్పేలా చితకబాదారు. ఆమెపై లైంగిక దాడికి పాల్పడ్డారు. స్పృహలోకి వచ్చిన ఆమె ప్రియుడు పీలమేడు పోలీసులకు ఫోన్ ద్వారా సమాచారం అందించాడు. పోలీసులు యువకుడిని, కొంతదూరంలోని ముళ్లపొదల్లో పడి ఉన్న బాధిత యువతిని ఆస్పత్రికి తరలించారు. నిందితుల కోసం ఏడు పోలీసులు బృందాలు గాలింపు చేపట్టాయి. బాధిత యువతి మాట్లాడలేని స్థితిలో ఉన్నదని పోలీసులు వెల్లడించారు.

బెట్టింగ్ యాప్‌ల నిషేధంపై కేంద్రానికి సుప్రీం నోటీసు

న్యూఢిల్లీ: సోషల్, ఈ–స్పోర్ట్స్ గేమ్స్ ముసుగులో నడిచే ఆన్‌లైన్ గ్యాంబ్లింగ్, బెట్టింగ్ వేదికలపై నిషేధం విధించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు కేంద్రం అభిప్రాయం కోరింది. ఇదే విషయంపై పెండింగ్‌లో ఉన్న మరికొన్ని పిటిషన్లతో కలిపి మంగళవారం దీనిపై విచారణ చేపడతామని జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌ల ధర్మాసనం తెలిపింది. పిటిషనర్ తెలిపిన 2 వేల ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లపై చర్య తీసుకోవాలని కూడా ధర్మాసనం కేంద్రాన్ని కోరింది. ఆన్‌లైన్ బెట్టింగ, గ్యాంబ్లింగ్ యాప్‌లతో దేశానికి సామాజికంగా, ఆర్థికంగా నష్టం జరుగుతోందని సెంటర్ ఫర్ అకౌంటబిలిటీ అండ్ సిస్టమిక్ ఛేంజ్(సీఏఎస్‌సీ) సంస్థకు చెందిన శౌర్య తివారీ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్‌ను నిషేధిస్తూ కేంద్రం తీసుకువచ్చిన చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పలు పిటిషన్లపై ఈ నెల 4వ తేదీన ధర్మాసనం విచారణ జరపనుంది.

బిహార్ బాతాఖాని

ఫొటో మూలన పడేసి పాపాలను దాస్తున్నారు

- ప్రచార పోస్టర్లలో లాలూ ఫొటో చిట్టచివర్లో ముద్రిస్తున్నారు
- తేజస్వీ యాదవ్‌పై ప్రధాని మోదీ విమర్శలు

కతిహార్/సహర్సా: బిహార్‌లో ఆర్జేడీ అగ్రనేత లాలూ ప్రసాద్ యాదవ్ ఆటవిక పరిపాలనలో చేసిన తప్పులను కప్పిపుచ్చేందుకు ఇప్పుడు వాళ్ల ప్రచార పోస్టర్లలో లాలూ ఫొటోను ఓ మూలన ముద్రిస్తున్నారని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు. ఆటవిక పాలనతో రాష్ట్రంలో ఆయన చేసిన పాపాలను దాచిపెట్టేందుకే లాలూ కుమారుడు తేజస్వీ యాదవ్ ప్రయత్నిస్తున్నారని మోదీ ఆరోపించారు. బిహార్ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కతిహార్ జిల్లాలో మోదీ ప్రచారసభలో పాల్గొని ఆర్జేడీ పాలనపై విమర్శనాస్త్రాలు సంధించారు. ''ఆటవిక రాజ్య యువరాజా(తేజస్వీ).. సొంత తండ్రి ఫొటోను పోస్టర్లలో ఎందుకు ప్రముఖంగా ప్రచురించట్లేరు? ఏళ్ల తరబడి ముఖ్యమంత్రిగా అద్భుతంగా పాలిస్తే, అంత పెద్ద నేత అయితే ఆయన ఫొటోలు మీ పోస్టర్‌లలో మూలన ఎందుకు ఉన్నాయి? ఆటవిక పాలనతో పరువు పోగొట్టుకున్నాడని నీకు కూడా తెలుసు కాబట్టే పోస్టర్‌లో తండ్రికి సముచితం ఇవ్వలేదా?''అని మోదీ ప్రశ్నించారు. ఆర్జేడీ పార్టీ బిహార్‌లోనే అత్యంత అవినీతిమయ కుటుంబం చేతిలో ఇరుక్కుంటే, కాంగ్రెస్ ఏకంగా దేశంలోనే అత్యంత అవినీతిమయ కుటుంబం చేతిలో నలిగిపోతోంది. బిహారీలను అవహేళన చేసిన తమిళనాడు, తెలంగాణకు చెందిన ముఖ్యమంత్రులను ప్రచారం కోసం పిలిచి బిహార్ ఓటర్లను మహాగఠ్‌బంధన్ కూటమి అవమానిస్తోంది''అని మోదీ ధ్వజమెత్తారు.

మోదీ, నితీశ్ ఎన్నో ఏళ్లుగా పదవుల్లో ఉంటూ.. ఇప్పటికీ జంగిల్ రాజ్ గురించే మాట్లాడుతున్నారు: ఖర్గే

సీఎం పోస్టును నితీశ్‌కు ఇచ్చే ఛాన్సేలేదని వ్యాఖ్య

పట్నా: ప్రధాని మోదీ, బిహార్ సీఎం నితీశ్ ఎన్నో ఏళ్లుగా పదవుల్లో కొనసాగుతున్నా..ఇప్పటికీ జంగిల్ రాజ్ గురించే మాట్లాడుతుండటంపై కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రధానిగా మోదీ 11ఏళ్లు, సీఎం పోస్టులో నితీశ్ 20 ఏళ్లుగా పదవుల్లో ఉంటున్నారన్నారు. ఇరవయ్యేళ్లుగా ప్రభుత్వాన్ని నడుపుతున్న నితీశ్ జంగిల్ రాజ్ గురించి ఎలా మాట్లాడుతున్నారని ఖర్గే ప్రశ్నించారు. దీనర్థం బిహార్‌కు వీరిద్దరూ చేసిందేమీ లేదన్న విషయం తెలిసిపోతుందన్నారు. ప్రధాని పదవిలో ఉన్న మోదీ విద్య, ఆరోగ్యం, ఉపాధి, ధరల పెరుగుదల, పంటలకు మద్దతు ధర, పెట్టుబడుల గురించి మాట్లాడటమే లేదని ఖర్గే అన్నారు. మోదీని ఆయన అబద్ధాలకోరుల నాయకుడని అన్నారు. గతంలో పకోడీలు వేసుకుని బతకొచ్చని యువతకు సలహా ఇచ్చిన మోదీ ఇప్పుడేమో రీల్స్ చేసుకోమంటున్నారన్నారు. 'ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ప్రధాని మోదీ పక్కన సీఎం నితీశ్ లేరు. పట్నా రోడ్ షోలోనూ ఆయన కన్పించలేదు. నితీశ్ మరోసారి సీఎం అయ్యే ఛాన్సే లేదని దీనర్థం. సీఎం గురించి మోదీ మాట్లాడటమే లేదు. కుమార్‌ను పైకి రాకుండా చేసేందుకు మోదీ ప్రయత్నిస్తున్నారు' అని ఖర్గే వ్యాఖ్యానించారు.

బిహార్‌లో డిఫెన్స్ కారిడార్ ఏర్పాటు చేస్తాం

- వరదలను ఎదుర్కొనేందుకు ప్రత్యేక కమిషన్
- ఎన్నికల ర్యాలీల్లో హోం మంత్రి అమిత్ షా హామీలు

షియోహర్: బిహార్‌లో ఎన్డీయే మరోసారి అధికారంలోకి వస్తే డిఫెన్స్ కారిడార్‌తోపాటు, ప్రతి జిల్లాలో పరిశ్రమలను నెలకొల్పుతుందని, పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేస్తుందని హోం మంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు. షియోహర్, సీతామర్హిల్లో సోమవారం జరిగిన బీజేపీ ఎన్నికల ర్యాలీల్లో ఆయన మాట్లాడారు. బిహార్‌లో మళ్లీ ఎన్డీయే ప్రభుత్వం ఏర్పాటవడం ఖాయమన్నారు. ఎన్నికల ఫలితాలు వెలువడే 14వ తేదీన మధ్యాహ్నం ఒంటి గంటకే ఆర్జేడీ–కాంగ్రెస్ తుడిచిపెట్టుకుపోతుందని ఆయన జోస్యం చెప్పారు. 'చంద్రగుప్త మౌర్య చక్రవర్తి హయాం నుంచి ప్రధాని మోదీ వరకు బిహార్ గండక్, కోశి, గంగా నదుల వరదలతో ఉక్కిరిబిక్కిరవుతోంది. ఎన్డీయేకి ఓటేసి గెలిపిస్తే, రాష్ట్రానికి వరదల నుంచి విముక్తి కల్పించేందుకు కమిషన్ ఏర్పాటు చేస్తాం'అని అమిత్ షా ప్రకటించారు.

అవమానాల శాఖను ఏర్పాటు చేయండి

ప్రధాని మోదీపై ప్రియాంకా గాంధీ విసుర్లు

సహర్సా (బిహార్): ప్రతిపక్ష నాయకులు దేశాన్ని, బిహార్‌ను అవమానిస్తున్నారని తరచూ ఆరోపిస్తున్న ప్రధాని మోదీ, అవమానాల శాఖ (అపమాన్ మంత్రాలయ) పేరుతో ప్రత్యేకంగా ఓ శాఖను ఏర్పాటు చేయడం మంచిదని కాంగ్రెస్ నేత ప్రియాంకా గాంధీ సలహా ఇచ్చారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె సోమవారం సహర్సా, లఖిసరాయ్ జిల్లాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం, అవినీతి, పేదరికం నుంచి ప్రజలను దృష్టి మళ్లించేందుకు ప్రధాని మోదీ నిత్యం ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుంటున్నారని ఆరోపించారు. అభివృద్ధి గురించి మాట్లాడేందుకు బదులుగా ఆయన.. దేశాన్ని అవమానిస్తున్నారంటూ ప్రతిపక్ష నాయకులను విమర్శిస్తూనే ఉన్నారని మండిపడ్డారు. అలా మాట్లాడేందుకు బదులుగా ఆయన అవమానాల మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేస్తే మంచిదని సూచించారు.

పప్పు..టప్పు..అప్పు..!

రాహుల్, తేజస్వీ, అఖిలేశ్‌లపై సీఎం యోగి వ్యంగ్యాస్త్రం



దర్భంగా: ప్రతిపక్ష ఇండియా కూటమి నేతలపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. సోమవారం బిహార్‌లో బీజేపీ ఎన్నికల ప్రచార ర్యాలీల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రాహుల్ గాంధీ, తేజస్వీ యాదవ్, అఖిలేశ్ యాదవ్‌లను పప్పు, టప్పు, అప్పులుగా పేర్కొన్న ఆయన.. వీరు ముగ్గురూ కొత్త కోతులంటూ ఎద్దేవా చేశారు. ఎన్డీయే చేసిన మంచి పనులు పప్పు చూడడు, ఎన్డీయే చేసిన మంచి గురించి టప్పు వినడు, అప్పు మాట్లాడేటప్పుడు వీటిని ప్రస్తావించడు అని వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన దర్భంగ, ముజఫర్‌పూర్, సరన్, పట్నాల్లో ప్రచారం చేశారు.

ఏ ప్రధానమంత్రీ ఇలా మాట్లాడలేదు: తేజస్వీ

పట్నా: బిహార్ ఎన్నికల ర్యాలీలో సోమవారం ప్రధాని మోదీ చేసిన కట్టా వ్యాఖ్యపై ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తీవ్రంగా స్పందించారు. ఏ ప్రధానమంత్రి కూడా గతంలో ఇలాంటి మాటలను మాట్లాడలేదని చెప్పారు. ప్రధాని వ్యాఖ్యలను నేను మాట్లాడేందుకు ఏమీ లేదు. ఇలాంటి మాటలను ఒక ప్రధాని నోట ఇప్పటి వరకు నేనెప్పుడూ వినలేదు. మోదీ ఆలోచనా విధానమేంటో దీన్నిబట్టే అర్థమవుతోంది. గుజరాత్ వెళ్లినప్పుడు ఐటీ ఫ్యాక్టరీలు, సెమీకండక్టర్లు, డేటా సెంటర్లు గురించి మాట్లాడే మోదీ..బిహార్‌కు వచ్చినప్పుడు మాత్రం కట్టా(దేశవాళీ తుపాకీ) గురించే మాట్లాడుతారు'అని తేజస్వీ చెప్పారు. ఇండియా కూటమి సీఎం అభ్యర్థిగా తేజస్వీని అంగీకరించాలని కాంగ్రెస్‌ను నాటు తుపాకీ(కట్టా)తో ఆర్జేడీ బెదిరించిందంటూ ప్రధాని మోదీ పేర్కొనడంపై తేజస్వీ పైవిధంగా స్పందించారు

మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
ఇండియన్ హిస్టరీ

మౌర్యుల అనంతర యుగం -2

మౌర్యుల అనంతరం క్రీ.పూ 200 – క్రీ.శ 300 మధ్య కాలంలో భారతదేశంలో అనేక విదేశీ రాజ్యాలు ఏర్పడ్డాయి. మధ్యాసియా, ఇరాన్ నుంచి వచ్చిన విదేశీ తెగలు స్థానిక పరిస్థితులను ఆసరాగా చేసుకుని స్వతంత్ర రాజ్యాలను ఏర్పాటు చేశాయి. వారిలో ముఖ్యమైన వారు ఇండోగ్రీకులు, శకులు లేదా స్కైథియన్లు, పార్థియన్లు, యూచీలు.

ఇండో గ్రీకులు

వీరు మౌర్యానంతర యుగంలో భారతదేశంపై దండెత్తిన తొలి విదేశీయులు. వీరినే యవనులని, బాక్ట్రియా గ్రీకులని పిలుస్తారు. భారత్‌లో శకాల కేంద్రంగా యూథిడిమస్, తక్షశిల కేంద్రంగా యూక్రటైడ్స్ అనే రెండు రాజ్యాలు ఏర్పడ్డాయి.

డియోడోటస్: ఇతడు మొదట సెల్యూసిడ్ సామ్రాజ్యంలో బాక్ట్రియాకు గవర్నర్‌గా ఉండేవాడు. సెల్యూసిడ్ రాజు రెండో ఆంటియోకస్‌కు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి స్వతంత్ర ఇండో గ్రీకు రాజ్యాన్ని స్థాపించాడు.

యూథిడిమస్ వంశం

యూథిడిమస్: ఇతడు డియోడోటస్‌ను వధించి యూథిడిమస్ వంశ పాలనను ప్రారంభించాడు. ఇండోగ్రీకు సామ్రాజ్యానికి తొలి స్వతంత్ర రాజుగా ఇతణ్ని పరిగణిస్తారు.

డెమిట్రియస్-1: భారతదేశ భూభాగాలను జయించి ఇండోగ్రీకు సామ్రాజ్యంలో భాగంగా చేసినవాడు డెమిట్రియస్. తన సేనాపతి మినాండర్‌తో కలిసి తక్షశిలను జయించాడు. శకాలను నూతన రాజధానిగా చేసుకోవడమే కాక దాని పేరును యూథిడేమియాగా మార్చాడు.

మినాండర్: ఇతడు రెండో డెమిట్రియస్ తర్వాత శకాల రాజ్యాన్ని పరిపాలించాడు. భారతదేశాన్ని పాలించిన ఇండోగ్రీకు రాజులందరికంటే ఇతడు గొప్పవాడు. బౌద్ధ మతస్థుడు. 'మిళింద పన్హ' అనే గ్రంథంలో ఇతనికి, బౌద్ధ తత్త్వవేత్త నాగసేనునికి మధ్య జరిగిన సంభాషణల గురించి వివరంగా ఉంది.

యూక్రటైడ్స్ వంశం

యూక్రటైడ్స్: డెమిట్రియస్ భారతదేశ దండయాత్రలో ఉండగా, యూక్రటైడ్స్ బాక్ట్రియాను ఆక్రమించి తక్షశిల కేంద్రంగా తన పేరుతో స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. తన కుమారుడు హీలియోకిల్స్ చేతిలో హత్యకు గురయ్యాడు.

ఆంటియాల్ సిదాస్: ఇతడు హెలియోడోరస్ అనే తన రాయబారిని మగధరాజు భాగభద్రుని వద్దకు పంపాడు. ఈ హీలియోడోరస్ వేయించినదే బేస్‌నగర్ స్తంభ శాసనం.

హర్మయూస్: యూక్రటైడ్స్ వంశంలో చివరి రాజు. ఇతని తర్వాత వీరి సామ్రాజ్యాన్ని పహ్లవులు(పార్థియన్లు), శకులు ఆక్రమించారు.

శకులు

మధ్యాసియా నుంచి వచ్చి భారతదేశంపై దండెత్తిన మరో విదేశీ తెగ. వీరినే స్కైథియన్లు, క్షాత్రపులు అంటారు. భారతదేశంలో నాలుగు శకరాజ్యాలు ఏర్పడగా, ఆఫ్ఘనిస్తాన్‌లో ఒక రాజ్యం ఏర్పడింది. భారతదేశంలోని నాలుగు శకరాజ్యాల్లో అతి ముఖ్యమైనవి క్షహరాట, కార్ధమక.

తక్షశిల శకులు

మోగా (మౌయోస్): భారతదేశంలో శకుల అధికారాన్ని స్థాపించిన తొలిరాజు ఇతడు. తక్షశిల కేంద్రంగా క్రీ.పూ. 80 నుంచి 20 వరకు పాలించాడు. ఇతడు రాగి, వెండి నాణేలను జారీ చేశాడు. వాటిపై గ్రీకు దేవతలతోపాటు శివుడు, బుద్ధుడి బొమ్మలను ముద్రించాడు. మోగా తర్వాత ఏజెస్, ఎజిలిసెస్, ఏజెస్-2 అనే రాజులు పాలించారు.

క్షహరాట శకులు

వీరు మహారాష్ట్ర, గుజరాత్ మొదలైన ప్రాంతాలను పాలించిన పశ్చిమ క్షాత్రపులు. మొదట కుషాణులకు సామంతులుగా పాలించేవారు.

భూమకుడు: ఇతడు క్షహరాట వంశ స్థాపకుడు. మిన్నాగర (మాందసార్) వీరి రాజధాని. ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను నాణేలపై ఉపయోగించాడు.

నహపాణుడు: ఈ వంశంలో అందరి కంటే గొప్పవాడు. అనేక రాగి, వెండి నాణేలు జారీ చేశాడు. ఇతడి అల్లుడు, సేనాధిపతి ఉషవదత్తుడు జారీ చేసిన శాసనాలు నహపాణుని విజయాలను, సామ్రాజ్య విస్తీర్ణం గురించి తెలుపుతున్నాయి. ఇతడు క్రీ.శ. 124లో శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి చేతిలో మరణించాడు. గౌతమీపుత్ర శాతకర్ణి పేరుతో పునర్ముద్రించిన నహపాణుని నాణేలు జోగల్‌తంబి అనే ప్రాంతంలో భారీ సంఖ్యలో లభించాయి.

కార్దమక శకులు

వీరు ఉజ్జయినీ కేంద్రంగా పశ్చిమ భారతదేశాన్ని పాలించారు.

చష్టానుడు: ఇతడు కార్దమక శకుల వంశంలో మొదటి రాజు. టాలమీ రాసిన 'జాగ్రఫీ' అనే గ్రంథంలో ఇతన్ని టియస్తనీస్ అని పేర్కొన్నారు.

రుద్రదమనుడు: భారతదేశంలోని శకులందరిలోకి అత్యంత గొప్పవాడు. ఇతడు జునాఘడ్ (గిర్నార్ శాసనం) వద్ద సంస్కృత శాసనాన్ని వేయించాడు. శాతకర్ణి అనే రాజును రెండుసార్లు ఓడించినట్లు ఇందులో ప్రస్తావించాడు. చంద్రగుప్త మౌర్యుడి కాలంలో నిర్మించిన సుదర్శన తటాకాన్ని మరమ్మతు చేయించాడు. తన కుమార్తె రుద్రదమనికకు వాశిష్టీపుత్ర శివశ్రీ శాతకర్ణితో వివాహం చేశాడు.

3వ రుద్ర సింహుడు: రుద్రదమనుడి అనంతరం అనేకమంది బలహీన రాజులు పాలించారు. మూడో రుద్ర సింహుడు ఈ వంశంలో చివరివాడు. ఇతడు గుప్తరాజు రెండో చంద్రగుప్తుడి చేతిలో మరణించడంతో భారతదేశంలో ఈ వంశ పాలన ముగిసింది.

పార్థియన్లు

వీరినే పహ్లవులు అని కూడా అంటారు. వీరు ఇరాన్ ప్రాంతానికి చెందినవారు.

గోండోఫెర్నెస్: భారతదేశాన్ని పాలించిన ఇతర పార్థియన్ రాజుల ఆధారాలు అంతగా లభించలేదు. 'తఖ్త్-ఇ-బాహి' అనే శాసనం గోండోఫెర్నెస్ విజయాలను తెలుపుతోంది. ఇతడు అఫ్ఘానిస్తాన్‌ను పాలించిన చివరి శకరాజు హెర్మాయూస్‌ను ఓడించి, రాజ్యాన్ని స్వాధీనం చేసుకున్నాడు. సెయింట్ థామస్ అనే క్రైస్తవ మత బోధకుడు... గోండోఫెర్నెస్‌ను క్రైస్తవంలోకి మార్చాడని 'యాక్ట్స్ ఆఫ్ జూడాస్ థామస్, ది అపోజిల్' అనే సిరియన్ గ్రంథం పేర్కొంటోంది.

కుషాణులు

మధ్యాసియాలోని యూచీ అనే తెగలోని 5 శాఖల్లో ఒక దానికి చెందిన వారు కుషాణులు. వీరినే తొచేరియన్లు అని కూడా పిలుస్తారు. చైనాపై దాడి ద్వారా జీవనాన్ని గడిపే ఈ తెగలు చైనా మహాకుడ్య నిర్మాణం వల్ల ఆ అవకాశం కోల్పోయారు. దీంతో భారతదేశంపై దాడి చేశారు. ఇక్కడ పాలకులుగా ఉన్న పార్థియన్లు, శకుల స్థానాలను కుషాణులు ఆక్రమించారు. ఫలితంగా భారతదేశంలో ఖొరసాన్ నుంచి వారణాసి వరకు వారి సామ్రాజ్యం విస్తరించింది. వీరి మొదటి రాజధాని పురుషపురం. రెండో రాజధాని మధుర.

కాడ్ ఫైసెస్-1: ఇతడినే కుజుల కాడ్ఫైసెస్ అంటారు. భారతదేశంలో కుషాణ సామ్రాజ్యాన్ని స్థాపించిన వాడు ఇతడే. చివరి గ్రీకురాజు హెర్మాయూస్‌కు సామంతుడిగా ఉండి తర్వాత పార్థియన్లను అంతం చేసి స్వతంత్ర రాజ్యాన్ని స్థాపించాడు. ఇతడు కేవలం రాగి నాణేలను మాత్రమే ముద్రించాడు. అవి అగస్టస్ చక్రవర్తి నాణేలను పోలి ఉండేవి. ఇతడికి 'మహా రాజాధిరాజా' అనే బిరుదు ఉంది. ఇతడు బౌద్ధ, శైవ మతాలను ఆదరించినట్లు తెలుస్తోంది.

కాడ్ఫైసెస్-2 (వీమా కాడ్ఫైసెస్): కుషాణ సామ్రాజ్యం భారతదేశం లోపలి ప్రాంతాల వరకు విస్తరించడానికి ఇతడు ప్రధాన కారకుడు. శైవమతాన్ని ఆదరించాడు. బంగారు నాణేలను ముద్రించాడు. శైవాభిమానాన్ని నాణేల ద్వారా ప్రకటించాడు.

కనిష్కుడు: భారతదేశాన్ని పాలించిన కుషాణ రాజుల్లో అందరికంటే గొప్పవాడు కనిష్కుడు. ఇతడు క్రీ.శ. 78లో 'శక' అనే పేరుతో భారతదేశంలో ఒక నూతన శకాన్ని ప్రారంభించాడు. ఇతడిని అశోకుడి తర్వాత అతిపెద్ద సామ్రాజ్య నిర్మాతగా భావిస్తారు. పాటలీపుత్రం మీద దాడి సందర్భంగా ఇతడు అశ్వఘోషుడనే ప్రముఖ బౌద్ధ పండితుడిని తనతో పాటు పురుషపురానికి తీసుకొని వెళ్లాడు. కాశ్మీర్‌లో తన పేరుతో కనిష్కపుర అనే నగరాన్ని నిర్మించాడు. కుండలవనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు. ఇతడి ఆస్థానంలో అనేకమంది పండితులకు ఆశ్రయం లభించింది. వారిలో ముఖ్యమైన వారు పార్శ్వ, వసుమిత్ర, అశ్వఘోష, నాగార్జున, చరకుడు, మాతర మొదలైనవారు. రాగి నాణేలు, బంగారు నాణేలు జారీ చేశాడు. బంగారు నాణేలపై ఒక వైపు రాజు, మరో వైపు దేవత గుర్తులుండేవి. కనిష్కుడు దేవపుత్ర, సీజర్ అనే బిరుదులు పొందాడు. గాంధార శైలిలో బోధిసత్త్వుల విగ్రహాలను చెక్కడం ఇతడి కాలంలోనే ప్రారంభమైంది. మధుర శిల్పకళా శైలిని ప్రోత్సహించాడు.

కనిష్కుని తర్వాతి రాజులు

కనిష్కుడి అనంతరం వశిష్కుడు, హువిష్కుడు, రెండో కనిష్కుడు మొదలైన రాజులు పాలించారు. ఇతని తర్వాత కుషాణ సామ్రాజ్యాన్ని ససానియన్లు, నాగులు, భారశివులు ఆక్రమించారు.

మాదిరి ప్రశ్నలు

1. అలెగ్జాండర్ తర్వాత భారతదేశ లోపలి ప్రాంతాలపై దండయాత్ర చేసిన గ్రీకు రాజు?
   ఎ) యూథిడిమస్
   బి) యూక్రటైడ్స్
   సి) డెమిట్రియస్
   డి) మినాండర్
2. మహేశ్వర అనే బిరుదు పొందిన విదేశీ రాజు?
   ఎ) కుజుల కాడ్ఫైసెస్
   బి) ఆంటియాల్ సిదాస్
   సి) వీమా కాడ్ఫైసెస్
   డి) హెలియో డోరస్
3. వీమా కాడ్ఫైసెస్ ఆదరించిన శైవమత శాఖ?
   ఎ) పాశుపతం బి) కాపాలికం
   సి) కాలాముఖం
   డి) అఘోర శైవం
4. పాంచావొ అనే చైనా సేనాని చేతిలో ఓడిన కుషాణ చక్రవర్తి?
   ఎ) కుజుల కాడ్ఫైసెస్
   బి) కనిష్కుడు
   సి) వీమా కాడ్ఫైసెస్
   డి) హువిష్కుడు
5. కనిష్కుడు ఎవరి సలహా వల్ల కుండల వనంలో నాలుగో బౌద్ధ సంగీతిని నిర్వహించాడు?
   ఎ) వసుమిత్రుడు
   బి) అశ్వఘోషుడు
   సి) శీలభద్రుడు డి) పార్శ్వ
6. శివుడు, నంది గుర్తు కలిగిన నాణేలను జారీ చేసిన కుషాణ చక్రవర్తి?
   ఎ) హువిష్కుడు బి) వాసుదేవుడు
   సి) రెండో కనిష్కుడు
   డి) వశిష్కుడు
7. కశ్యపమాతంగ ఎవరి పాలనా కాలంలో చైనాలో బౌద్ధాన్ని ప్రవేశపెట్టారు?
   ఎ) మౌర్యుల కాలంలో
   బి) శుంగుల కాలంలో
   సి) శకుల కాలంలో
   డి) కుషాణుల కాలంలో
8. మహారాజ మహాత్మా అనే బిరుదున్న శకరాజు?
   ఎ) రుద్ర దమనుడు
   బి) భూమకుడు సి) మోగా
   డి) నహపాణుడు
9. అభిషేక లక్ష్మీ అనే భారతీయ దేవతను తన నాణేలపై ముద్రించిన శకరాజు?
   ఎ) చష్టానుడు బి) ఏజెస్
   సి) నహపాణుడు
   డి) అజిలిసెస్
10. 'పెరిప్లస్ ఆఫ్ ది ఎరిత్రియన్ సీ' గ్రంథంలో మంబారాస్ అనే పేరుతో ఎవరిని పేర్కొన్నారు?
    ఎ) మిళిందుడు బి) నహపాణుడు
    సి) రుద్ర దమనుడు
    డి) భూమకుడు
11. తన నాణేల మీద గ్రీకు, ఖరోష్టి, బ్రాహ్మీ లిపులను ఉపయోగించిన శకరాజు?
    ఎ) చష్టానుడు బి) భూమకుడు
    సి) మోగా డి) రుద్రదమనుడు
12. మహాక్షాత్రప అనే బిరుదు పొందిన రాజు?
    ఎ) నహపాణుడు
    బి) రుద్రదమనుడు
    సి) ఉషవదత్తుడు
    డి) భూమకుడు
13. భారతదేశంలో తొలి సంస్కృత శాసనాన్ని ఎవరి కాలంలో జారీ చేశారు?
    ఎ) సముద్రగుప్తుడు
    బి) కనిష్కుడు సి) రుద్రదమనుడు
    డి) గౌతమీపుత్ర శాతకర్ణి
14. ధర్మతిడ, సచధర్మతిడ అనే బిరుదులు ఉన్న కుషాణ చక్రవర్తి?
    ఎ) కనిష్కుడు
    బి) హువిష్కుడు
    సి) కుజుల కాడ్ఫైసెస్
    డి) వీమా కాడ్ఫైసెస్
15. సెల్యూసిడ్ రాజు 2వ ఆంటియోకస్ చేతిలో ఓడిన భారతీయ రాజు?
    ఎ) సుభాగ సేనుడు
    బి) బిందుసారుడు
    సి) భాగభద్రుడు
    డి) పుష్య మిత్రుడు

సమాధానాలు

1) సి; 2) సి; 3) ఎ; 4) బి; 5) డి; 6) బి; 7) డి; 8) సి; 9) డి; 10) బి; 11) ఎ; 12) బి; 13) సి; 14) సి; 15) ఎ.

దర్పణాలు ఏ ధర్మం ఆధారంగా పనిచేస్తాయి?

ఇంద్రధనస్సు ఎల్లప్పుడూ సూర్యుడికి అభిముఖంగా ఏర్పడుతుంది. ఇందులో ఏడు వర్ణాలు ఉంటాయి. వీటిలో ఒకటైన ఇండిగో రంగును మనం చూడలేం. ఎగురుతున్న విమానంలోని పైలట్‌కు సంపూర్ణంగా గోళాకారంలో ఉన్న ఇంద్రధనస్సు కనిపిస్తుంది. ఒక వ్యక్తి వెనుక భాగం నుంచి వస్తున్న సూర్యకిరణాలు ఎదురుగా ఉన్న నీటి తుంపరలపై 42° కోణంతో పతనమైనప్పుడు కాంతి విశ్లేషణం చెందుతుంది. కాంతి విశ్లేషణం, సంపూర్ణాంతర పరావర్తనం, వక్రీభవన ధర్మాల ఆధారంగా అర్ధగోళాకారంలో ఇంద్రధనస్సు ఏర్పడుతుంది.



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
ఫిజిక్స్

లేజర్ కిరణాలు

లేజర్ కిరణాలను ఉత్పత్తి చేయడానికి కావాల్సిన సూత్రాన్ని 1954లో సీహెచ్ టౌన్స్ అనే శాస్త్రవేత్త ప్రతిపాదించారు. దీని ఆధారంగా 1960లో టైడర్ మెమిన్ అనే శాస్త్రవేత్త తొలిసారిగా లేజర్ కిరణాలను ఉత్పత్తి చేశారు. వీటిని ఘన, ద్రవ, వాయు పదార్థాల నుంచి ఉత్పత్తి చేయవచ్చు. రూబీ స్ఫటికాన్ని ఉపయోగించి లేజర్ కిరణాలను ఉత్పత్తి చేశారు.

జడవాయువులైన హీలియం, నియాన్‌లను ఉపయోగించి హవిజవాన్ అనే అమెరికా శాస్త్రవేత్త లేజర్ కిరణాలను ఉత్పత్తి చేశారు. ఘన పదార్థాలను ఉపయోగించి ఉత్పత్తి చేసిన లేజర్ కిరణాల కంటే జడవాయువును ఉపయోగించి ఉత్పత్తి చేసిన లేజర్ కిరణాల శక్తి ఎక్కువ.

లక్షణాలు

సంబద్ధత: ఒక పదార్థం నుంచి ఉత్పత్తి చేసిన లేజర్ కిరణాల కంపన పరిమితి, తరంగదైర్ఘ్యం సమానంగా ఉంటాయి. ఈ లక్షణాలను సంబద్ధత అంటారు.

దిశానియత: ఒక పదార్థం నుంచి ఉత్పత్తి చేసిన లేజర్ కిరణం అత్యధిక దూరం ఒకే దిశలో ప్రయాణిస్తుంది. ఈ లక్షణాన్నే దిశానియత అంటారు.

ఏకవర్ణీయత: ఒక పదార్థం నుంచి ఉత్పత్తి చేసిన లేజర్ కిరణాల తరంగదైర్ఘ్యం ఎల్లప్పుడూ ఒకే విధంగా ఉండటం వల్ల ఒకే వర్ణాన్ని కలిగి ఉంటాయి. దీన్ని ఏకవర్ణీయత అంటారు.

తీవ్రత: లేజర్ కిరణాల తీవ్రత ఎక్కువగా ఉంటుంది.

అనువర్తనాలు: లేజర్ కిరణాల శక్తిని పెంచుతూ, తగ్గిస్తూ అనేక అవసరాలకు ఉపయోగిస్తారు. ముఖ్య అనువర్తనాలు..

- భూమి నుంచి గ్రహాలు, ఉపగ్రహాల దూరాన్ని కచ్చితంగా లెక్కించడానికి లేజర్ కిరణాలను ఉపయోగిస్తారు.
- భూమి ఆత్మభ్రమణ వేగాన్ని లెక్కించడానికి ఉపయోగిస్తారు.
- ఈ కిరణాల సహాయంతో భూమి చుట్టూ పరిభ్రమిస్తున్న కృత్రిమ ఉపగ్రహాల కక్ష్య, ఎత్తును తెలుసుకోవచ్చు.
- ఘన పదార్థంలోని అణువుల సంఖ్యను లెక్కించడానికి వినియోగిస్తారు.
- అత్యంత దృఢమైన వజ్రం, ఉక్కు తదితర పదార్థాలను కోయడానికి, వాటికి రంధ్రాలు చేయడానికి లేజర్‌ను వినియోగిస్తారు.
- హైడ్రోజన్ బాంబులను విస్ఫోటం చెందించడానికి ఈ కిరణాలు ఉపయోగిస్తారు.
- లేజర్ కిరణాలను ఉపయోగించి పుప్పొడి రేణువుల కదలికలను పరిశీలించవచ్చు.
- సాంస్కృతిక కార్యక్రమాల్లో వాడతారు.
- స్పష్టమైన ప్రింటింగ్, జిరాక్స్ కోసం లేజర్ వినియోగిస్తారు.
- లక్ష్యాలను కచ్చితంగా గురిపెట్టడానికి, యుద్ధ రంగంలో శత్రువులను సంహరించడానికి వీటిని వాడతారు.
- వాహనాల వేగాన్ని లెక్కించే స్పీడ్ గన్‌లో లేజర్‌ను ఉపయోగిస్తారు.
- హాలోగ్రఫీ విధానంలో వాడతారు.
- ఆప్టికల్ ఫైబర్ ద్వారా సమాచార ప్రసారం కోసం వినియోగిస్తారు.
- వైద్యరంగంలో ఎండోస్కోపి, లాప్రోస్కోపి విధానంలో వాడతారు.
- లేజర్ కిరణాలను ఉపయోగించి రెటీనాపై ఏర్పడిన పొరను తొలగించవచ్చు.
- దంతాల చికిత్సలో ఉపయోగిస్తారు.
- మెదడులో ఏర్పడిన కణితులను తొలగించడానికి ఉపయోగిస్తారు.
- గుండె, ఊపిరితిత్తులు, పేగులకు సంబంధించిన వ్యాధులను నయం చేయడానికి వినియోగిస్తారు.
- సీడీ, డీవీడీల్లో సమాచారాన్ని నిల్వ చేసేందుకు లేజర్‌ను ఉపయోగిస్తారు.
- క్షిపణుల్లో మార్గనిర్దేశిత కిరణాలుగా, బార్ కోడ్‌ను ముద్రించడానికి, చదవడానికి లేజర్‌ను ఉపయోగిస్తారు.
- లేజర్ సాయంతో పురాతన కట్టడాలు, విగ్రహాలను శుభ్రపరుస్తారు.
- వాతావరణంలోని వివిధ పొరల మధ్య ఉన్న కాలుష్య గాఢతను లెక్కిస్తారు.
- లేజర్ కిరణాలను ఉపయోగించే పద్ధతిని Lidar (లైట్ డిటెక్షన్ అండ్ రేంజింగ్) అంటారు.

గమనిక: లేజర్ కిరణాల ధర్మాలను అధ్యయనం చేసి, వాటిని ఉత్పత్తి చేయడానికి భారత అణుశక్తి సంఘం రాజా రామన్న సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఏర్పాటు చేసింది. ఇది మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో ఉంది.

వర్ణపటం

- దృశ్య వర్ణపటంలోని వివిధ వర్ణాల తరంగదైర్ఘ్యాన్ని కొలవడానికి వర్ణపట మాపకం (స్పెక్ట్రోమీటర్) ఉపయోగిస్తారు.
- దృశ్య వర్ణపటంలోని ఇండిగో రంగును మానవ కన్ను గుర్తించలేదు. ఊదారంగు వల్ల కంటిలోని రెటీనా దెబ్బతింటుంది. ఈ రెండు రంగులను మినహాయిస్తే మిగతా అయిదు రంగుల్లో(BGYOR)ని పసుపు వర్ణాన్ని 'మాధ్యమిక రంగు' అంటారు.
- వక్రీభవన గుణకం కాంతి తరంగదైర్ఘ్యానికి విలోమానుపాతంలో ఉంటుంది.

$$\mu \propto \frac{1}{\lambda}$$

కాబట్టి దృశ్య వర్ణపటంలో తక్కువ తరంగదైర్ఘ్యం ఉండే ఊదారంగు వక్రీభవన గుణకం ఎక్కువ. తరంగదైర్ఘ్యం ఎక్కువగా ఉన్న ఎరుపు రంగు వక్రీభవనం తక్కువ.

- గాజు పలక ద్వారా చొచ్చుకెళుతున్న కాంతి కిరణాల వేగం వాటి తరంగదైర్ఘ్యానికి అనులోమానుపాతంలో ఉంటుంది. కాంతి గాజు ద్వారా ప్రయాణిస్తున్నప్పుడు VIBGYORలోని ఊదారంగు వేగం తక్కువగా, ఎరుపు రంగు వేగం ఎక్కువగా ఉంటుంది. కానీ శూన్యంలో లేదా గాలిలో ఈ ఏడు రంగుల వేగం కాంతి వేగానికి సమానం.
- కాంతి విశ్లేషణంలో ఏర్పడిన వివిధ వర్ణాల విచలనం తరంగదైర్ఘ్యానికి విలోమానుపాతంలో ఉంటుంది. కాబట్టి తరంగదైర్ఘ్యం తక్కువగా ఉన్న ఊదారంగు ఎక్కువగా విచలనం చెందుతుంది. రుజుమార్గాన్ని వదిలి వంగి ప్రయాణించడమే విచలనం.
- ఎరుపు రంగుకు తరంగదైర్ఘ్యం ఎక్కువగా, విచలనం తక్కువగా ఉండటం వల్ల ఇది దాదాపు రుజుమార్గంలో ప్రయాణిస్తుంది. కాబట్టి ఎరుపు రంగును ఎక్కువ దూరం నుంచి కూడా స్పష్టంగా చూడవచ్చు. అందువల్ల ప్రమాదాల నివారణ కోసం ఉపయోగించే సంకేతాలను సూచించడానికి ఎరుపు రంగును ఉపయోగిస్తారు.
- క్వాంటం సిద్ధాంతం ప్రకారం $\left(E = \frac{hc}{\lambda}\right)$ తరంగదైర్ఘ్యం తక్కువగా ఉన్న ఊదా రంగు శక్తి ఎక్కువగా, తరంగదైర్ఘ్యం ఎక్కువగా ఉన్న ఎరుపు రంగు శక్తి తక్కువగా ఉంటుంది.
- చీకటి గదిలో ఫొటోగ్రాఫిక్ ఫిల్మ్ డెవలప్ చేసే సమయంలో కనీస కాంతి కోసం ఎరుపు రంగు బల్బును ఉపయోగిస్తారు.

గమనిక: ఫొటోగ్రాఫిక్ ఫిల్మ్‌లను డెవలప్ చేయడానికి హైపో ద్రావణం (సోడియం థియోసల్ఫేట్) ఉపయోగిస్తారు.

- ఆకుపచ్చ రంగు తరంగదైర్ఘ్యం 5500 Å. ఈ తరంగదైర్ఘ్యం వల్ల ఆకుపచ్చ రంగుకు కొంత శక్తి లభిస్తుంది. అందువల్ల ఈ వర్ణం మన కంటిని చేరినప్పుడు ఒక రకమైన మానసిక ఉల్లాసాన్ని పొందుతాం.

వర్ణాలు – రకాలు:

రంగులు మూడు రకాలు. అవి:
1) ప్రాథమిక రంగులు
2) గౌణ రంగులు
3) సంపూరక రంగులు

ప్రాథమిక రంగులు: కాంతి విశ్లేషణంలో ఏర్పడిన ఏడు రంగుల్లో నీలం, ఎరుపు, ఆకుపచ్చ రంగులను ప్రాథమిక వర్ణాలు అంటారు.

గౌణ రంగులు: ప్రాథమిక రంగులు ఒకదానితో మరొకటి సమపాళ్లలో కలిస్తే ఏర్పడిన ఫలిత రంగును గౌణ వర్ణం అంటారు.

- ప్రతి ప్రాథమిక రంగు తన ద్వారా చొచ్చుకొని వెళుతున్న ఇతర ప్రాథమిక రంగులు లేదా గౌణ రంగులను పూర్తిగా శోషణం చేసుకుంటుంది. కాబట్టి మన కంటికి ఎలాంటి కాంతి చేరదు. ఫలితంగా వచ్చే రంగు నల్లగా ఉన్నట్లు కనిపిస్తుంది.

ఉదాహరణలు:

i) తెల్లటి సూర్యకిరణాల సమక్షంలో గులాబీ పుష్పం ఎరుపు రంగులో కనిపిస్తుంది. అదే పుష్పాన్ని ఆకుపచ్చ రంగు గాజు పలక ద్వారా పరిశీలిస్తే నలుపు రంగులో కనిపిస్తుంది.
ii) ఉదయించే, అస్తమించే సూర్యబింబం ఎరుపు రంగులో ఉంటుంది. దీన్ని ఆకుపచ్చ రంగు గాజు పలక ద్వారా చూస్తే నలుపు రంగులో కనిపిస్తుంది.
iii) ఆకుపచ్చ రంగు కళ్లద్దాలు ధరించిన వ్యక్తి ట్రాఫిక్ సిగ్నళ్లను పరిశీలిస్తే.. అవి ఆకుపచ్చ, నలుపు రంగుల్లో ఏకాంతరంగా మారుతున్నట్లు కనిపిస్తాయి.
iv) ఎరుపు రంగు గాజుపలక ద్వారా ఎర్రని లేదా తెల్లని వస్తువులను చూసినప్పుడు అవి ఎరుపు రంగులో కనిపిస్తాయి.

సంపూరక రంగులు: రెండు లేదా అంతకంటే ఎక్కువ రంగులు ఒకదానితో మరొకటి కలవడం వల్ల తెలుపు రంగు ఏర్పడితే వాటిని సంపూరక వర్ణాలు అంటారు.

ప్రాథమిక రంగులు ఒకదానితో మరొకటి సమపాళ్లలో కలిసినప్పుడు తెలుపు రంగు ఏర్పడటం దీనికి ఉదాహరణ.

ఎరుపు + నీలం + ఆకుపచ్చ = తెలుపు

- ప్రతి ప్రాథమిక రంగు దాని వ్యతిరేక గౌణ రంగుతో కలిసినప్పుడు తెలుపు రంగు ఏర్పడుతుంది.

మాదిరి ప్రశ్నలు

1. పోలరాయిడ్ కళ్లద్దాలు పనిచేయడంలో ఇమిడి ఉన్న ధర్మం?
   1) ధ్రువణం 2) వివర్తనం
   3) వక్రీభవనం
   4) పరిక్షేపణం
2. కిందివాటిలో ఏ ఖగోళ వస్తువుపై కాంతి పరిక్షేపణం జరగదు?
   1) అంగారకుడు 2) శని
   3) టైటాన్
   4) చంద్రుడు
3. స్పష్టదృష్టి కనిష్ట దూరం విలువ?
   1) 25 మీ. 2) 25 సెం.మీ.
   3) 23 మి.మీ. 4) 1 మీ.
4. అసమ దృష్టి నివారణకు ఉపయోగించే కటకం ఏది?
   1) కుంభాకర 2) పుటాకార
   3) స్థూపాకార
   4) ఏదీకాదు
5. రేచీకటి నివారణకు ఉపయోగించే కటకం?
   1) కుంభాకార 2) స్థూపాకార
   3) పుటాకార
   4) ఏదీకాదు
6. దర్పణాలు ఏ ధర్మం ఆధారంగా పని చేస్తాయి?
   1) రుజువర్తనం 2) పరావర్తనం
   3) వక్రీభవనం 4) వివర్తనం

సమాధానాలు:

1) 1; 2) 4; 3) 2; 4) 3; 5) 4; 6) 2.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. ఆప్టికల్ ఫైబర్ ఏ సూత్రం ఆధారంగా పనిచేస్తుంది? (గ్రూప్-2, 2012)
   1) సంపూర్ణ కాంతి శోషణ
   2) కాంతి సంపూర్ణాంతర పరావర్తనం
   3) వివర్తనం
   4) పరావర్తనం
2. ఎరుపు అద్దంలో ఒక పుస్తకం అట్టను చూసినప్పుడు అది ఎర్రగా కనిపిస్తే వాస్తవానికి ఆ పుస్తకం అట్ట రంగు ఏది? (గ్రూప్-2, 2011)
   1) ఎరుపు 2) తెలుపు
   3) ఆకుపచ్చ
   4) ఎరుపు లేదా తెలుపు

సమాధానాలు: 1) 2; 2) 4.

‘డైనోసార్’ అనే పదానికి అర్థం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

బయాలజీ



మాదిరి ప్రశ్నలు

1. కార్డేటాలలో ఏ నిర్మాణం ఉండటాన్ని ముఖ్య లక్షణంగా పేర్కొంటారు?
1) హృదయం 2) చర్మం
3) మెదడు 4) పృష్ఠవంశం
2. జీవశాస్త్రంలో విచిత్ర జీవులుగా వేటిని పేర్కొంటారు?
1) హెమీ కార్డేట్‌లు 2) సెఫలో కార్డేట్‌లు
3) యూరో కార్డేట్‌లు 4) కార్డేట్‌లు
3. సకశేరుకాల ఉద్భవానికి సంబంధించిన డింభకం ఏది?
1) బైపిన్నేరియా లార్వా
2) బఫియోప్లూటియస్
3) ఆరిక్యులేరియా 4) ఎఖైనోప్లూయస్
4. ‘శీతల రక్త జీవులు (బాహ్యోష్ణ సకశేరుకాలు)’గా వేటిని పేర్కొంటారు?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) పైవన్నీ
5. కింది వాటిలో ‘ఉష్ణరక్త జీవులు (అంతరోష్ణ సకశేరుకాలు)’ ఏవి?
1) సరీసృపాలు 2) పక్షులు
3) క్షీరదాలు 4) 2, 3
6. అధిక సంఖ్యలో ఉన్న సకశేరుకాలేవి?
1) చేపలు 2) ఉభయచరాలు
3) సరీసృపాలు 4) పక్షులు
7. చేపల్లో ఏవిధమైన హృదయం ఉంటుంది?
1) సిరా హృదయం
2) ధమని హృదయం
3) మిశ్రమ హృదయం 4) ఏదీకాదు
8. చేపల హృదయం విశిష్ట లక్షణం ఏది?
1) మంచి రక్తం ప్రవహించడం
2) చెడు రక్తం ప్రవహించడం
3) మిశ్రమ రక్తం ప్రవహించడం
4) ఎలాంటి రక్తం ప్రవహించకపోవడం
9. విచ్ఛిన్న విస్తరణను ప్రదర్శించే చేపలు ఏవి?
1) నియోసెరటోడస్ 2) ప్రోటాప్టిరస్
3) లెపిడో సైరస్ 4) పైవన్నీ
10. కాలేయ నూనెకు ప్రసిద్ధమైన చేప?
1) స్టోన్ ఫిష్ 2) బ్లూవేల్
3) కాడ్ ఫిష్ 4) సిల్వర్ ఫిష్
11. దోమ డింబకాలను ఆహారంగా తీసుకుంటూ మలేరియా వ్యాధి నివారణకు దోహదపడే చేపలు ఏవి?
1) ఎక్సోసీటస్ 2) హిప్పోకాంపస్
3) గాంబూసియా యసినిస్
4) పైవేవీ కావు
12. కింది వాటిలో నిజమైన చేపలు ఏవి?
1) జెల్లీ ఫిష్ 2) సిల్వర్ ఫిష్
3) కటిల్ ఫిష్ 4) షార్క్ ఫిష్
13. ప్రపంచంలో అత్యంత ప్రమాదకరమైన చేప?
1) స్టోన్ ఫిష్ 2) గోల్డెన్ ఫిష్
3) సిల్వర్ ఫిష్ 4) స్టార్ ఫిష్
14. బెంగాలీలకు ప్రీతిపాత్రమైన హిల్సా చేప 1 కిలోల బరువు పెరుగడానికి ఎన్నేళ్లు పడుతుంది?
1) 4 2) 3 3) 2 4) 5
15. ఇక్తియాలజీ అనేది వేటి గురించి అధ్యయనం చేసే శాస్త్రం?
(Tech.Asst. in Archaeology-2012)
1) చేపలు 2) సరీసృపాలు
3) పక్షులు 4) క్షీరదాలు
16. బొటనవేలు లేకపోవడం అనేది కింది వాటిలో ఏ జీవి లక్షణం?
1) కోతి 2) మానవుడు
3) కుందేలు 4) కప్ప
17. భూమి మీద మొదట నివసించిన జీవులు ఏవి?
1) తొండలు 2) డిప్నాయ్ చేపలు
3) కప్పలు 4) సర్పాలు
18. రెడ్ ఇండియన్లు బాణాల చివరన విషంగా ఏ కప్ప చర్మగ్రంథుల స్రావాలను పూస్తారు?
1) హైలా 2) రాకోపోరస్
3) పిల్లోబేటస్ 4) ఎలైటస్
19. కింది వాటిలో ప్రపంచంలో అత్యంత విషపూరిత ఉభయచరాల్లో ఒకటి ఏది? (Gr-II, 2005)
1) బ్లూ డార్ట్ మండూకం 2) రాటిల్ స్నేక్
3) స్పెర్మ్ వేల్ 4) గ్రీన్ టర్టిల్
20. బాహ్య ఫలదీకరణం జరిపే జీవులు ఏవి?
1) చేపలు 2) కప్పలు
3) బల్లులు–పాములు 4) 1, 2
21. టాడ్‌పోల్ లార్వా రూప విక్రియను నియంత్రించే హార్మోన్ ఏది?
1) అడ్రినలిన్ 2) థైరాక్సిన్
3) ఈస్ట్రోజన్ 4) ఆక్సిటోసిన్
22. ‘వేసవి కాల నిద్ర’ అంటే ఏమిటి?
1) శీతాకాల సుప్తావస్థ
2) ప్రతికూల పరిస్థితులు
3) గ్రీష్మకాల సుప్తావస్థ 4) కోమా
23. స్పాన్ అంటే..?
1) కప్ప అండాల సమూహం
2) పుట్టగొడుగుల విత్తనాలు
3) కప్ప శుక్రకణాల సమూహం
4) 1, 2
24. రెండు కర్ణికలు, ఒక జఠరికతో కూడిన హృదయం ఏ జీవుల్లో ఉంటుంది?
1) చేపలు 2) కప్పలు
3) పాములు 4) పక్షులు–క్షీరదాలు
25. కప్పల గురించి అధ్యయనం చేసే శాస్త్రాన్ని ఏమంటారు?
1) ఇక్తియాలజీ 2) బాట్రకాలజీ
3) టార్పిడాలజీ 4) ఓఫియాలజీ
26. రూప విక్రియ ప్రదర్శించే జీవి ఏది?
1) పాము 2) కప్ప
3) హైడ్రా 4) చేప
27. మెడ, తోక, పొలుసులు లోపించిన జీవులు ఏవి?
1) చేపలు 2) కప్పలు
3) సరీసృపాలు 4) పక్షులు
28. సర్పాలకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) కదిలే కనురెప్పలు ఉంటాయి
2) కదలని కనురెప్పలు ఉంటాయి
3) కనురెప్పలు ఉండవు
4) నిమేశక పటలం ఉంటుంది
29. విషసర్పాల్లో విషగ్రంథులు వేటి రూపాంతరం?
1) ఆస్య గ్రంథులు
2) లాలాజల గ్రంథులు
3) తైల గ్రంథులు 4) అశ్రు గ్రంథులు
30. కింది వాటిలో పాము కరిచినప్పుడు విరుగుడుగా పనిచేసే మంచి ఇంజెక్షన్ ఏది?
1) పెన్సిలిన్ 2) యాంటీవీనమ్
3) యాంటీబయాటికిన్
4) స్ట్రెప్టోమైసిన్
31. నాగుపామును దేని ఆధారంగా గుర్తిస్తారు?
1) నలుపురంగు 2) పడగ
3) రాళ్లలో నివసించడం వల్ల
4) పడగ, మూడో అదివోష్ఠ పొలుసు
32. సర్పాల్లో మధ్య చెవి ఉండదు. అవి శబ్దాలను వేటి ద్వారా గ్రహిస్తాయి?
1) నాలుక 2) చర్మం
3) ముట్టె 4) గాలి
33. పాము విషానికి విరుగుడు ఇంజెక్షన్లను ఎక్కడ తయారు చేస్తున్నారు?
1) A.C.D., ఢిల్లీ
2) IICT, హైదరాబాద్
3) హాప్‌కిన్ ఇన్‌స్టిట్యూట్, ముంబై
4) పింపు, పుణే
34. సరీసృపాలన్నింటిలో మొసళ్లలో ఉన్న ప్రత్యేక లక్షణం ఏది?
1) దృఢమైన దవడ కండరాలు
2) నేలమీదకు రాగలిగే శక్తి
3) నాలుగు గదుల గుండె
4) అండం చుట్టూ గట్టి పెంకు ఉండటం
35. పక్షుల్లో ఉండే ప్రధాన లక్షణం?
1) ముక్కు 2) రెక్కలు
3) పొలుసులు 4) ఈకలు
36. పాముల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?
1) ఇక్తియాలజీ 2) ఓఫియాలజీ
3) లెపిడాప్టరాలజీ 4) ఎంటమాలజీ
37. కింది వాటిలో శిశుత్పాదక సర్పం ఏది?
1) కోబ్రా 2) కట్లపాము
3) రక్తపింజర 4) రాట్ సర్పం
38. రక్తపింజర విషం ఏ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది?
1) జీర్ణ వ్యవస్థ 2) రక్తప్రసరణ వ్యవస్థ
3) శ్వాస వ్యవస్థ 4) విసర్జన వ్యవస్థ
39. నాగుపాము విషం ఏ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది?
1) శ్వాస వ్యవస్థ 2) రక్తప్రసరణ వ్యవస్థ
3) నాడీ వ్యవస్థ 4) జీర్ణ వ్యవస్థ
40. చలనంలో సర్పాలకు సహాయపడేవి ఏవి?
1) తల 2) పొలుసులు
3) పర్శుకలు 4) తోక
41. అతి తక్కువ కాలం చూలు మోసే జీవి?
1) మేక 2) గుర్రం
3) అపోజం 4) చుంచెలుక
42. కింది వాటిలో విష సర్పం కానిది?
1) సముద్ర సర్పం 2) కట్లపాము
3) రక్తపింజర 4) పైథాన్
43. కింది వాటిలో విష సర్పం ఏది?
1) పైథాన్ 2) కట్లపాము
3) ట్రి స్నేక్ 4) రాట్ స్నేక్
44. ఒక వ్యక్తి కాలికి ఏదో జీవి కరవడం వల్ల రెండు గాట్లు పడ్డాయి. ఆ గాట్ల ఆధారంగా కింది వాటిలో అది ఏ జీవి అయి ఉండవచ్చు?
1) తేలు 2) ఎలుక
3) విషరహిత సర్పం 4) విషపూరిత సర్పం
45. పరిసరాలను బట్టి రంగులు మార్చేది?
1) పిల్లి 2) ఎలుక
3) ఊసరవెల్లి (కెమీలియాన్) 4) తొండ
46. కింది వాటిలో దీర్ఘకాలం జీవించే జంతువు?
1) ఏనుగు 2) ఒంటె
3) నక్క 4) తాబేలు
47. డైనోసార్ ఒక...? (UPSC-1989)
1) సరీసృపం 2) ఉభయచరం
3) క్షీరదం 4) పక్షి
48. ‘డైనోసార్’ అనే పదానికి అర్థం?
1) ఘోర పాకుడు జంతువు
2) భయంకరమైన పాకుడు జంతువు
3) ఘోర బల్లి
4) అథమ పాకుడు జంతువు
49. కింది వాటిలో ఎగిరే డైనోసార్‌గా ప్రసిద్ధి చెందింది ఏది?
(Polytechnic College, Lecturers)
1) స్పైనోసారస్ 2) టైరోసారస్
3) అర్జంటినో సారస్ 4) ఏదీకాదు
50. విషం గురించి అధ్యయనం చేసే శాస్త్రం?
(Asst.social welfare officer in A.P. 2012)
1) మార్ఫాలజీ 2) ఆస్టియాలజీ
3) టాక్సికాలజీ 4) కాంకాలజీ
51. భూమిపై అతి పెద్ద పక్షి ఏది?
(Asst.social welfare officer in A.P. 2012)
1) ఈము 2) ఆస్ట్రిచ్
3) ఆల్ బట్రాస్ 4) సైబీరియన్ క్రేన్
52. కింది వాటిలో దేనిలో వాతులాస్థులు ఉంటాయి?
1) గబ్బిలం 2) తిమింగలం
3) పక్షులు 4) ఎక్సోసీటస్
53. పక్షుల్లో కనిపించే దృష్టి లక్షణం ఏది?
1) మోనాక్యులార్–టెలిస్కోపిక్ దృష్టి
2) బైనాక్యులర్–మయోపిక్ దృష్టి
3) బైనాక్యులర్–టెలిస్కోపిక్ దృష్టి
4) మోనాక్యులర్– మయోపిక్ దృష్టి
54. పక్షుల గురించి అధ్యయనం చేసే శాస్త్రం? (Gr-II, 2012)
1) హెర్పిటాలజీ 2) ఆర్నిథాలజీ
3) ఇథాలజీ 4) ఫినాలజీ
55. కింది వాటిలో పక్షుల్లో ఏవి ఉండవు? (Gr-II, 2001)
1) నరాలు 2) చెమట గ్రంథులు
3) కనురెప్పలు 4) వాతులాస్థులు
56. నేలపై అతి వేగంగా పరుగెత్తే జంతువు? (Gr-I, 1998)
1) లేడి 2) చిరుతపులి
3) గుర్రం 4) పెద్దపులి
57. స్వేద గ్రంథులు లేని క్షీరదం?
1) కోతి 2) ఆవు
3) తిమింగలం 4) పంది
58. గబ్బిలం, తిమింగలం ఏ వర్గానికి చెందినవి?
1) పక్షులు 2) సరీసృపాలు
3) క్షీరదాలు 4) ఉభయచరాలు
59. కింది వాటిలో క్షీరదాల అత్యంత ప్రధాన లక్షణం ఏది?
1) హెమియోథర్మిక్ 2) విభాజక పటలం
3) శిశు ఉత్పాదకాలు 4) డైకాండైలిక్
60. ఏ జీవికి వేళ్లు ఉండవు కానీ, గోళ్లు ఉంటాయి?
1) కంగారు 2) అపోజం
3) బ్లూవేల్ 4) ఒంటె
61. గుడ్లు పెట్టే క్షీరదం?
1) డక్‌బిల్ ప్లాటిపస్ 2) ఎకిడ్నా
3) గబ్బిలం 4) 1, 2
62. ప్రపంచంలో అతి పెద్ద ప్రాణి ఏది? (Gr-I, 1998)
1) ఇండియా ఏనుగు 2) బ్లూవేల్
3) రైనోడాన్ 4) ఆఫ్రికా ఏనుగు
63. మానవుడి తర్వాత అతి తెలివైన క్షీరదం? (S.I.-2008)
1) బ్లూవేల్–తిమింగలం 2) డాల్ఫిన్
3) ఆఫ్రికా ఏనుగు 4) కంగారు
64. జంతువుల ప్రవర్తనను అధ్యయనం చేసే శాస్త్రం ఏది? (Gr-I, 2010)
1) ఎంటమాలజీ 2) ఇథాలజీ
3) ఎకాలజీ 4) యూజెనిక్స్

సమాధానాలు

1) 4; 2) 3; 3) 3; 4) 4; 5) 4;
6) 1; 7) 1; 8) 3; 9) 4; 10) 3;
11) 3; 12) 4; 13) 1; 14) 2; 15) 1;
16) 4; 17) 3; 18) 3; 19) 1; 20) 4;
21) 2; 22) 3; 23) 4; 24) 2; 25) 2;
26) 2; 27) 2; 28) 3; 29) 2; 30) 2;
31) 4; 32) 2; 33) 3; 34) 3; 35) 4;
36) 2; 37) 3; 38) 2; 39) 3; 40) 3;
41) 3; 42) 4; 43) 2; 44) 4; 45) 3;
46) 4; 47) 1; 48) 2; 49) 2; 50) 3;
51) 2; 52) 3; 53) 1; 54) 2; 55) 2;
56) 2; 57) 3; 58) 3; 59) 2; 60) 3;
61) 4; 62) 2; 63) 2; 64) 2.

The Internet is a worldwide network of networks. It can be defined as a global network of over millions of smaller heterogeneous computer networks consists of a set of national, regional and private. The internet is the common language where by dissimilar computers with various operating systems, are able to communicate with each other using a standard set of protocols.

The Internet is the world's largest computer network, a distinction it has earned by virtue of being a "network of networks." The Internet is an outgrowth of a network (ARPANET) established roughly a quarter-century ago to meet the needs of researchers working in the defense industry in the United States and a few of their colleagues in other countries.

The ARPANET grew slowly, from a handful of computers in 1971 to more than 1000 in 1984. Working with the ARPANET researchers came to regard high-speed computer networks as an indispensable tool for academic research in all fields and in 1986 the US National Science Foundation established NSFNET to provide network connections to more research institutions and improve international network cooperation. In 1987, the Internet served more than 10,000 computers. By 1989 the network had grown to more than 100,000.

Evolution of Internet

» The origin of Internet can be traced to a U.S. Department of Defense (DoD) organization called Advanced Research Projects Agency (ARPA).
» ARPA developed a four node packet switching network called ARPANET in 1969. The network was intended to support the military research on fault tolerant computer networks. DoD wanted to ensure a reliable data transfer in the event of a nuclear war, even if parts of the network has been destroyed.
» As the years pass by, the network grew in size and by 1st January 1983, the ARPANET no longer remained an experimental network but its control was passed over to Defense Communications Agency (DCA).
» The network then became available for the academic research, government employee and contractors.
» The world's fastest and most powerful computers were made available to an academic and scientific community.
» In 1990 the ARPANET was officially decommissioned.

Some of the major networks contributing to the growth of the internet are as follows:

» ARPANET
» USENET (User's network)
» CSNET (Computer science network)
» BITNET (Because it's time network)
» NSFNET (National science foundation network)
» WWW (World Wide Web)
» NREN (National research and education network)
» Intranet

It is said that the Internet is growing at a rate of 20% per month. The data speeds have gone up considerably, which makes the access even faster.

» The event which started as a military assistance program is now largely a private enterprise.

Services on the Internet

The services that are available on the Internet can be classified into two categories:
» Communication services (electronic mail (e-mail))
» Information retrieval services (Web (pages with links and multimedia content of its Web sites))

Applications of Internet

Traditionally the internet has the following applications.
1) E-mail
2) News
3) Remote login
4) File transfer
5) World wide web (www)

Another term for hyperlink is..

BANK EXAMS

COMPUTER AWARENESS

MODEL QUESTIONS

1. A ______ is a named location on a disk where files are stored.
1) Folder 2) Pod
3) Version 4) Bag
5) None of the above
2. The ______ allows you to choose where to go and is located below the Standards Buttons toolbar.
1) System menu
2) Address bar
3) Menu bar
4) Tool bar
5) None of the above
3. A _____ is a set of computer instructions that carry out a task on the computer.
1) Program 2) Database
3) Memory file
4) Folder
5) None of the above
4. An operating system version designed for home use is Microsoft Windows XP______
1) Home Edition
2) Media Center Edition
3) Tablet PC Edition
4) All of the above 5) None
5. A user-interface that is easy to use is considered to be______
1) user-happy
2) user-simple
3) user-friendly
4) Interface
5) None of the above
6. When you press and release the secondary mouse button you are______
1) Right-clicking
2) Left-clicking
3) Either 1 or 2
4) All of the above
5) Neither 1 nor 2
7. Another term for hyperlink is_______
1) Link 2) Source
3) Bar 4) All of the above
5) None of the above
8. A graphical user interface displays_________
1) Graphics
2) Text
3) Both 1 and 2
4) Neither 1 nor 2
5) None
9. The ______ program compresses larger files into a smaller file.
1) Win Zip 2) Win Shrink
3) Win Style 4) Win small
5) None of the above
10. The efficient data structure to insert/delete a number in a stored set of numbers is ________.
1) Queue
2) Linked list
3) Doubly linked list
4) Binary tree
5) None of the above
11. Caps lock, Num-lock are known as _______.
1) Modifier key
2) Toggle key
3) Function key
4) Numeric key
5) None of these
12. Which of the following memories must be refreshed many times per second?
1) Static RAM
2) Dynamic RAM
3) EPROM
4) ROM
5) None of these
13. Anurag is a supercomputer developed in _____
1) China 2) USA 3) India
4) England 5) None of these
14. A result of a computer virus can not lead to______
1) Disk Crash
2) Mother Board Crash
3) Corruption of program
4) Deletion of files
5) None of these
15. Choose the correct way to indicate that a line in a C++ program is a comment line, that is/a line they will not be executed as an instruction.
1) Begin the line with a # sign
2) Begin the line with double slashes (/ /)
3) Begin and end the line with double hyphens (-_-)
4) Indent the line
5) None of these
16. Programming language built into user programs such as Word and Excel are known as_____.
1) 4GLs
2) Macro languages
3) Procedure-oriented languages
4) Visual programming languages
5) None of these
17. Firewalls are used to protect against _______.
1) Unauthorized Attacks
2) Virus Attacks
3) Data Driven Attacks
4) Fire Attacks
5) All of these
18. System software is the set of programs that enables your computer's hardware devices and ______software to work together.
1) Management
2) Processing
3) Utility
4) Application
5) None of these
19. RAM can be thought of as the ________ for the computer's processor.
1) Factory
2) Operating room
3) Waiting room
4) Planning room
5) None of these
20. The CPU and memory are located on the ________.
1) Expansion board
2) Motherboard
3) Storage device
4) Output device
5) None of these
21. Word processing, spreadsheet and photo-editing are examples of ________.
1) Application software
2) System software
3) Operating system software
4) Platform software
5) None of the above
22. To hyperlink on the web page through HTML language, ______ tag is used.
1) <ahref> 2) <a> 3) <link>
4) <hlink> 5) <href>
23. Drop cap option found in which menu?
1) Insert 2) Format 3) Edit
4) Tools 5) None of these
24. A half byte is known as_______.
1) Data 2) Bit 3) Half byte
4) Nibble 5) All of these
25. A piece of computer hardware that is physically placed between two devices each of which manages data in a different way is called________.
1) Modern 2) Interface
3) Clue 4) Data bus
5) All of these
26. ______ tags, when placed on an animal, can be used to record and track in a database all of the animals movements.
1) POS 2) RFID 3) PPS
4) GPS 5) None of these
27. Format for musical data communication between two devices such as computer and synthesizer is called________.
1) HTML 2) MP3 3) MPEG
4) MIDI 5) None of these

KEY

1) 1 2) 2 3) 1 4) 1
5) 3 6) 1 7) 1 8) 3
9) 1 10) 3 11) 2 12) 2
13) 3 14) 2 15) 2 16) 4
17) 1 18) 4 19) 3 20) 2
21) 1 22) 1 23) 1 24) 4
25) 2 26) 2 27) 4